SIVA PURANA
RUDRA SAMHITHA

5



KAUSIKI

శ్రీ శివ మహా పురాణము

రుద్ర సంహితము లోని

కుమార ఖండము

శ్రీ గణేశాయనమః

రుద్ర సంహితా – కుమార ఖండః

శ్రీ గౌరీ శంకరాభ్యాం నమః ।

అథ రుద్ర సంహితాంతర్గతః చతుర్థః ఖండః ప్రారభ్యతే ॥

1 శివవిహారము

వందే వందన తుష్ట మానసమతి ప్రేమ ప్రియం ప్రేమదం పూర్ణం పూర్ణకరం
ప్రపూర్ణ నిఖిలైశ్వర్యైక వాసం శివమ్ ।
సత్యం సత్యమయం త్రిసత్యవిభవం సత్య ప్రియం సత్యదం విష్ణు బ్రహ్మనుతం
స్వకీయకృపయోపాత్తా కృతిం శంకరమ్ ॥

నమస్కారముచే సంతసించే మనస్సు గలవాడు, అతిశయించిన ప్రేమను కలిగి సర్వులకు ప్రియమైన వాడు, ప్రేమను పంచి ఇచ్చువాడు, పూర్ణుడు, పూర్ణునిగా చేయువాడు, సర్వ పూర్ణేశ్వర్యములకు ఏకైక నిధానమైన వోడు, మంగళ స్వరూపుడు, సత్తాఘనుడు, సత్య స్వరూపుడు, త్రికాలముల యందు బాధింపబడని వైభవము గలవాడు, సత్యమునందు ప్రేమ గలవాడు, సత్యమగు మోక్షము నిచ్చువాడు, విష్ణు బ్రహ్మలచే స్తుతింపబడువాడు, స్వీయకృపచే ఆకృతిని స్వీకరించిన వాడు అగు శివుని నమస్కరించు చున్నాను .

నారద ఉవాచ।

వివాహయిత్వా గిరిజాం శంకరో లోకశంకరః ।
గత్వా స్వపర్వతం బ్రహ్మన్ కిమకార్షీద్ధి తద్వద ॥
కథం హి తనయో జజ్ఞే శివస్య పరమాత్మనః ।
యదర్థ మాత్మారామోఽపి సమువాహ శివాం ప్రభుః ॥
తారకస్య కథం బ్రహ్మన్ వధోఽ భూద్దేవశంకరః ।
ఏతత్సర్వ మశేషేణ వధ కృత్వా దయాం మయి ॥

నారదుడిట్లు పలికెను --

ఓ బ్రహ్మా! లోకములకు మంగళములను కలుగజేయు శంకరుడు పార్వతిని వివాహమాడి తన కైలాసమునకు వెళ్లి ఏమి చేసెనో చెప్పుము (2), శివుడు ఆత్మారాముడే అయిననూ పుత్రుని కొరకు ఉమను వివాహమాడెను. అట్టి శివపరమాత్మకు కుమారుడు జన్మించిన విధమెట్టిది? (3) ఓ బ్రహ్మా! దేవతలకు సుఖకరమగు తారక సంహారము ఎట్లు జరిగెను? ఈ వృత్తాంతము నంతనూ నాయందు దయ ఉంచి, పూర్తిగా చెప్పుము.

సూత ఉవాచ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య నారదస్య ప్రజాపతిః ।

సుప్రసన్నమనాస్స్మృత్వా శంకరం ప్రత్యువాచ హ ॥

సూతుడిట్లు పలికెను --

నారదుని ఈ పలుకులను విని మిక్కిలి ప్రసన్నమగు మనస్సు గల ప్రజాపతి శంకరుని స్మరించి ఇట్లు బదులిడెను.

బ్రహ్మోవాచ ।

చరితం శృణు వక్ష్యామి శశిమౌలేస్తు నారద ।

గుహ జన్మ కథాం దివ్యాం తారకాసుర సద్వధమ్ ॥

శ్రూయతాం కథయామ్యద్య కథాం పాపప్రణాశినీమ్ ।

యాం శ్రుత్వా సర్వ పాపేభ్యో ముచ్యతే మానవో ధ్రువమ్ ॥

ఇదమాఖ్యానమనఘం రహస్యం పరమాద్భుతమ్ ।

పాపసంతాపహరణం సర్వవిఘ్న వినాశనమ్ ॥

సర్వమంగలదం సారం సర్వశ్రుతి మనోహరమ్ ।

సుఖదం మోక్ష బీజం చ కర్మ మూలనికృంతనమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

ఓ నారదా! చంద్రశేఖరుని చరితమును, గుహుని దివ్యమగు జన్మ వృత్తాంతమును, తారకాసుర వధను చెప్పెదను వినుము (6). పాపములను పోగొట్టే ఈ కథను ఇప్పుడు చెప్పెదను వినుము. ఈ కథను విన్న మానవుడు సమస్త పాపముల నుండి నిశ్చితముగా విముక్తుడగును (7). పాపహారిణి, రహస్యము, మిక్కిలి అద్భుతము, పాపముల వలన కలిగే దుఃఖమును పోగొట్టునదీ, విఘ్నముల నన్నిటినీ నశింప జేయునది (8), సర్వమంగళముల నిచ్చునది, సారభూతమైనది, అందరికీ వినుటకు ఇంపైనది, సుఖముల నిచ్చునది, మోక్షమునకు బీజమైనది, కర్మమూలమును తెగగొట్టు నది అగు ఈ కథను వినుము .

కైలాసమాగత్య శివాం వివాహ్య శోభాం ప్రపేదే నీతరాం శివోఽపి।

విచారయామాస చ దేవకృత్యం పీడాం జనస్యాపి చ దేవకృత్యే ॥

శివస్య భగవాన్ సాక్షాత్కైలాసమగ మద్యదా ।

సౌఖ్యం చ వివిధం చక్రుర్గణాస్సర్వే సుహర్షితాః ॥

మహోత్సవో మహానాసీచ్ఛివే కైలాసమాగతే ।

దేవాస్స్వ విషయం ప్రాప్తా హర్ష నిర్భర మానసాః ॥

శివుడు పార్వతిని వివాహమాడి కైలాసమునకు వచ్చి మిక్కిలి శోభిల్లెను. ఆయన దేవకార్యమును గురించి, దేవకార్యములో జనులకు కలిగే పీడను గురించి ఆలోచించెను (10). భగవానుడగు శివుడు కైలాసమునకు చేరుకోగానే, గణములందరు మిక్కిలి ఆనందముతో వివిధ సౌఖ్యములనను భవించిరి(11).

శివుడు కైలాసమునకు రాగానే మహోత్సవము ప్రవర్తిల్లెను. దేవతలు ఆనందముతో నిండిన మనస్సు గలవారై తమ ధామములకు వెళ్లిరి .

అథ శంభుర్మహాదేవో గృహీత్వా గిరిజాం శివామ్ ।
జగామ నిర్జనం స్థానం మహాదివ్యం మనోహరమ్ ॥
శయ్యాం రతికరీం కృత్వా పుష్ప చందన చర్చితామ్ ।
అద్భుతాం తత్ర పరమాం భోగవస్త్వన్వితాం శుభామ్ ॥
స రేమే తత్ర భగవాన్ శంభుర్గిరిజయా సహ ।
సహస్ర వర్ష పర్యంతం దేవమానేన మానదః ॥
దుర్గాంగ స్పర్శ మాత్రేణ లీలయా మూర్ఛితశ్శివః ।
మూర్ఛితా సా శివ స్పర్శా ద్బుబుధే న దివానిశమ్ ॥

అపుడు మంగళ స్వరూపుడగు మహాదేవుడు పార్వతిని దోడ్కొని మహాదివ్యము, మనోహరము అగు నిర్జనస్థానమునకు వెళ్లెను (13). అచట పుష్పములతో, గంధముతో కూడినది, పరమాద్భుతమైనది, భోగవస్తువులతో కూడినది, శుభకరము, సంభోగమునకు అనుకూలమైనది అగు శయ్యను ఏర్పాటు చేసి (14), భగవాన్ శంభుడు అచట గిరిజతో గూడి దేవమానముచే వేయి సంవత్సరములు రమించెను. ఇతరుల మానమును రక్షించు (15) ఆ శివుడు తన లీలచే దుర్గాదేవి యొక్క శరీరమును స్పృశించినంత మాత్రాన మూర్ఛితుడయ్యెను. ఆమె శివుని స్పర్శచే మూర్ఛితురాలై రాత్రింబగళ్లను ఎరుగకుండెను.

హరే భోగప్రవృత్తే తు లోకధర్మ ప్రవర్తిని ।
మహాన్ కాలో వ్యతీయాయ తయోః క్షణ ఇవానఘ ॥
అథ సర్వే సురాస్తాత ఏకత్రీ భూయ చైకదా ।
మంత్రయాం చక్రురాగత్య మేరౌ శక్ర పురోగమాః ॥

ఓ పుణ్యాత్మా! లోకాచార ప్రవర్తకుడగు హరుడు భోగమగ్నుడై యుండగా చాలకాలము గడిచిపోయెను (17). ఓ కుమారా! అపుడు ఇంద్రుడు మొదలుగా గల దేవతలందరు మేరు పర్వతముపై ఒక చోట సమావేశమై పరిస్థితిని చర్చించిరి.

సురా ఊచుః ।

వివాహం కృతవాన్ శంభురస్మత్కార్యార్థ మీశ్వరః ।
యోగీశ్వరో నిర్వికారో స్వాత్మారామే నిరంజనః ॥
నోత్పన్న స్తనయస్తస్య న జానామోఽత్ర కారణమ్ ।
విలంబః క్రియతే తేన కథం దేవేశ్వరేణ హ ॥
ఏతస్మిన్నంతరే దేవా నారదాద్దేవ దర్శనాత్।
బుబుదు స్తన్మితం భోగం తయోశ్చ రమమాణయోః ॥
చిరం జ్ఞాత్వా తయార్భోగం చింతామా పుస్సురాశ్చ తే ।
బ్రహ్మాణం మాం పురస్కృత్య యయుర్నారా యణాంతకమ్ ॥

దేవతలిట్లు పలికిరి --

యోగీశ్రేష్ఠుడు, వికారములు లేనివాడు, ఆత్మారాముడు, కర్మఫల లేపము లేనివాడు అగు శంభుప్రభుడు మన కార్యము కొరకే వివాహమాడినాడు (19), ఆయనకు ఇంకనూ కుమారుడు కలుగలేదు. దానికి కారణము తెలియకున్నది. దేవదేవుడగు శివుడు ఇట్లు ఆలస్యము చేయుటకు కారణమేమి? (20) ఇంతలో దేవతలకు నేత్రము వంటి నారదుని వలన దేవతలు పార్వతీ పరమేశ్వరుల వేయి దివ్య సంవత్సరముల ఏకాంత విహారమును గూర్చి తెలుసుకొనిరి (21). ఆ దేవతలు పార్వతీ పరమేశ్వరుల విహారములో చిరకాలము గడిచి పోవుటను గాంచి, చింతిల్లినవారై, బ్రహ్మనగు నన్ను ముందడుకొని, నారాయణుని వద్దకు వెళ్లిరి .

తం నత్వా కథితం సర్వం మయా వృత్తాంత మీప్సితమ్ ।

సంతస్థిరే సర్వదేవా చిత్ర పుత్తలికా యథా ॥

నేను ఆయనకు నమస్కరించి స్వేచ్ఛగా జరిగిన వృత్తాంతమును నివేదించితిని. దేవతలందరు చిత్రపటమునందలి బొమ్మలవలె నిశ్చేష్టులై ఉండిరి .

బ్రహ్మోవాచ ।

సహస్ర వర్ష పర్యంతం దేవమానేన శంకరః ।

రతౌ రతశ్చ నిశ్చేష్టో యోగీ విరమతే న హి ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

శంకరుడు దేవమానముచే వేయి సంవత్సరముల నుండి రమించు చున్నాడు. కాని ఆ యోగి విరమించుట లేదు. దేవకార్యమును చేయుట లేదు .

భగవానువాచ।

చింతా నాస్తి జగద్ధాతస్సర్వం భద్రం భవిష్యతి ।

శరణం వ్రజ దేవేశ శంకరస్య మహాప్రభోః ॥

మహేశ శరణాపన్నా యే జనా మనసా ముదా ।

తేషాం ప్రజేశ భక్తానాం న కుతశ్చిద్భయం క్వచిత్ ॥

విష్ణు భగవానుడిట్లు పలికెను -

ఓ జగత్తును సృష్టించిన బ్రహ్మా! చింతిల్లకుము. సర్వము మంగళము కాగలదు. దేవ దేవుడు, మహాప్రభుడు అగు శంకరుని శరణు వేడుము (25), ఓ బ్రహ్మా! ఏ జనులైతే.మనస్సులో ఆనందముతో మహేశ్వరుని శరణు పొందెదరో, అట్టి భక్తులకు ఎక్కడనైననూ దేని నుండియైననూ భయము ఉండదు .

శృంగార భంగస్సమయే భవితా నాధునా విధే ।

కాల ప్రయుక్తం కార్యం చ సిద్ధిం ప్రాప్నోతి నాన్యథా ॥

శంభోస్సంభో గమిష్టం కో భేదం కర్తు మిహేశ్వరః ।

పూర్ణే వర్ష సహస్రే చ స్వేచ్ఛయా హి విరంస్యతి ॥

స్త్రీ పుంసో రతి విచ్ఛేదముపాయేన కరోతి యః ।

తస్య స్త్రీపుత్రయోర్భేదో భవేజ్జన్మని జన్మని ॥

భ్రష్ట జ్ఞానో నష్టకీర్తి రలక్ష్మీకో భవేదిహ ।

ప్రయాత్యంతే కాలసూత్ర వర్ష లక్షం స పాతకీ ॥

ఓ బ్రహ్మా! విహారము ఇప్పుడు పూర్తి కాదు. సమయము వచ్చినప్పుడు కాగలదు. కార్యము సమయము వచ్చినప్పుడు మాత్రమే సిద్ధించును. కార్యసిద్ధికి మరియొక మార్గము లేదు (27). శంభునకు అభిమతమగు విహారమును అడ్డగించగల సమర్థుడు ఇచట ఎవరున్నారు? వేయి సంవత్సరముల తర్వాత ఆయన స్వేచ్ఛచే విరమించగలడు (28). స్త్రీ పురుషుల విహారమునకు ఉపాయము పన్ని భంగమును కలిగించు వానికి జన్మ జన్మలయందు భార్యాపుత్రుల వియోగము కలుగును (29). అట్టి పాపి భ్రష్టమైన జ్ఞానము గలవాడై, నశించిన కీర్తి గలవాడై, తొలగిన సంపదలు గలవాడై ఇహలోకములో దుఃఖములను పొంది, దేహత్యాగము తరువాత లక్షసంవత్సరములు కాలసూత్రమను నరకమును పొందును.

రంభాయుక్తం శక్రమిమం చకార వ్రతం రతౌ ।

మహామునీంద్రో దుర్వాసా స్తత్ స్త్రీ భేదో బభూవ హ ॥

పునరన్యాం స సంప్రాప్య విషేవ్య శుభపాణికామ్ ।

దివ్యం వర్ష సహస్రం చ విజహౌ విరహజ్వరమ్ ॥

ఘృతాచ్యా సహ సంశ్లిష్టం కామం వారితవాన్ గురుః ।

షణ్మాసాభ్యంతరే చంద్రస్తస్య పత్నీం జహార హ ॥

పునశ్శివం సమారాధ్య కృత్వా తారామయం రణమ్ ।

తారాం సగర్భాం సంప్రాప్య విజహౌ విరహజ్వరమ్ ॥

దుర్వాస మహర్షి ఈ ఇంద్రుడు రంభతో విహరించు చుండగా విఘ్నమును కలిగించి భార్యా వియోగమును పొందెను (31). ఆతడు మరియొక స్త్రీ తో పాణి గ్రహణము. చేసి తొలగిన వీరహ జ్వరము గలవాడై వేయి దివ్యసంవత్సరములు రమించెను (32). కాముడు ఘృతాచితో కూడి యుండగా అడ్డుపడిన బృహస్పతి యొక్క భార్యను ఆరు మాసముల లోపులో చంద్రుడు అపహరించెను (33). ఆయన మరల శివుని ఆరాధించి యుద్ధమును చేసి గర్భవతి యగు తారను పొంది విరహజ్వరమును తొలగించుకొనెను.

మోహినీ సహితం చంద్రం చకార విరతం రతౌ।

మహర్షి ర్గౌతమస్తస్య స్త్రీ విచ్ఛేదో బభూవ హ ॥

హరిశ్చంద్రో హాలికం చ వృషల్యా సహ సంయుతమ్ ।

చారయామాస నిశ్చేష్టం నిర్జనం తత్ఫలం శృణు ॥

భ్రష్టస్త్రీ పుత్రరాజ్యేభ్యో విశ్వామిత్రేణ తాడితః।

తతశ్శివం సమారాధ్య ముక్తో భూతో హి కశ్మలాత్ ॥

దివ్యం వర్షసహస్రం చ శంభోస్సంభోగకర్మ తత్ ।

పూర్ణే వర్షసహస్రే చ గత్వా తత్ర సురేశ్వరాః ॥

గౌతమ మహర్షి మోహినితో కూడి యున్న చంద్రునీ విహారమునకు భంగమును కలిగించగా◌ా, ఆయనకు స్త్రీ వియోగము కలిగెను (35). హరిశ్చంద్రుడు రైతుదంపతులకు వియోగమును కలిగించి నిర్జన స్థానమునకు పంపగా ఆతనికి లభించిన ఫలమును వినుము (36). భార్యను, పుత్రుని, రాజ్యమును పోగొట్టుకొని విశ్వామిత్రునిచే పీడింపబడెను. ఆతడు తరువాత శివుని ఆరాధించి ఆ పాపమును పోగొట్టుకొనేను (37). శివుడు వేయి దివ్యసంవత్సరములు రమించును. ఓ దేవత శ్రేష్ఠురాలా! వేయి సంవత్సరములు కాగానే అచటకు వెళ్ళుడు.

యేన వీర్యం పతేద్భుమౌ తత్కరిష్యథ నిశ్చితమ్ ।

తత్ర వీర్యే చ భవితా స్కందనామా ప్రభోస్సుతః ॥

అధునా స్వగృహం గచ్ఛ విధే సురగణైస్సహా ।

కరోతు శంభుస్సంయోగం పార్వత్యా సహ నిర్జనే ॥

ఆయన తేజస్సును భూమి ధరించునట్లు చేయుడు. ఆ తేజస్సు నుండి ఆ ప్రభువు యొక్క◌్క కుమారుడగు స్కందుడు జన్మించగలడు (39). ఓ బ్రహ్మా! ఇపుడు నీవు దేవతాగణములతో కూడి నీ గృహమునకు వెళ్ళుము. శంభుడు పార్వతితో గూడి ఏకాంతమునందు విహరించును గాక.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా కమలాకాంతశ్శీఘ్రం స్వాంతః పురం యయౌ ।

స్వాలయం ప్రయయుర్దేవా మయా సహ మునీశ్వర ॥

శక్తి శక్తిమతో శ్చాథ విహారేణాతి చ క్షితిః ।

భారాక్రాంతా చకంపే సా సశేషాఽపి సకచ్ఛపా ॥

కచ్ఛపస్య హి భారేణ సర్వాధారస్సమీరణః ।

స్తంభితోఽథ త్రిలో కాశ్చ బభూవుర్భయ విహ్వలాః ॥

అథ సర్వే మయా దేవా హరేశ్చ శరణం యయుః ।

సర్వం నివేదయాం చక్రుస్త ద్వృత్తం దీనమానసాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

లక్ష్మీపతి ఇట్లు పలికి వెంటనే తన అంతఃపురమునకు వెళ్లాను. ఓ మహర్షీ◌ి! దేవతలు నాతో గూడి తమ గృహములకు వెళ్లిరి (41). శక్తిశివుల విహారమును భరించజాలని భూమి శేషునితో, మరియు కూర్మముతో సహా ఆ భారమునకు. కంపించెను (42). కూర్మము యొక్క భారముచే సర్వమునకు ఆధారమగు వాయువు స్తంభించగా ముల్లోకములు భయముతో కల్లోలితములాయెను (43). అపుడు దేవతలందరు దీనమగు మనస్సు గలవారై నాతో గలిసి వెళ్లి విష్ణువును శరణు జొచ్చి ఆ వృత్తాంతము నంతనూ నివేదించిరి .

దేవా ఊచుః।

దేవ దేవ రమానాథ సర్వావనకర ప్రభో ।
రక్ష నశ్శరణాపన్నాన్ భయవ్యాకుల మానసాన్ ॥
స్తంభితస్త్రి జగత్ప్రాణే న జానే కేన హేతునా ।
వ్యాకులం మునిభిర్దేవై స్త్రైలోక్యం సచరాచరమ్ ॥

దేవతలిట్లు పలికిరి --

దేవ దేవా! లక్ష్మీపతీ!. అందరినీ రక్షించువాడా! ప్రభూ! భయ కల్లోలితమైన మనస్సు గల మేము శరణు జొచ్చితిమి. మమ్ములను రక్షించుము (45). ముల్లోకములలో ప్రాణవాయువు స్తంభించినది. కారణము తెలియకున్నది. దేవతలు, మునులు, ముల్లోకములలోని చరాచరప్రాణులు భయముతో కంగారు పడుచున్నారు .

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా సకలా దేవా మయా సహ మునీశ్వర।
దీనాస్తస్థుః పురో విష్ణోర్మౌనీభూతా స్సుదుఃఖితాః ॥
తదాకర్ణ్య సమాదాయ సురాన్నస్సకలాన్ హరిః ।
జగామ పర్వతం శీఘ్రం కైలాసం శివవల్లభమ్ ॥
తత్ర గత్వా హరిర్దేవైర్మయా చ సురవల్లభః ।
యయౌ శివవర స్థానం శంకరం ద్రష్టు కామ్యయా ॥
తత్ర దృష్ట్వా శివం విష్ణుర్న సురై ర్విస్మితోఽ భవత్ ।
తత్ర స్థితాన్ శివగణాన్ పప్రచ్ఛ వినయాన్వితః ॥

బ్రహ్మా ఇట్లు పలికెను --

ఓ మహర్షీ! దేవతలందరు నాతో గూడి ఇట్లు పలికి దీనులై మిక్కిలి దుఃఖితులై విష్ణువు యెదుట మౌనముగా నిలబడిరి (47). విష్ణువు ఆ మాటలను విని నన్ను, సమస్త దేవతలను దోడ్కొని, వెంటనే శివునకు ప్రియమగు కైలాస పర్వతమునకు వెళ్లెను (48). దేవతలకు ఇష్టుడగు విష్ణువు నాతో, మరియు దేవతలతో గూడి అచటకు వెళ్లి శంకరుని చూచు కోరికతో ఆయన నివాసమునకు వెళ్లెను (49). అచట శివుడు కానరాలేదు. దేవతలతో గూడియున్న విష్ణువు ఆశ్చర్యమును పొందెను. ఆయన వినయముతో అచట నున్న శివగణములను ఇట్లు ప్రశ్నించెను.

విష్ణురువాచ।

హే శాంకరాశ్శివః కుత్ర గతస్సర్వ ప్రభుర్గణాః ।

నివేదయత నః ప్రీత్యా దుఃఖితాన్ వై కృపాలవః ॥

విష్ణువు ఇట్లు పలికెను --

ఓ శంకర గణములారా! సర్వేశ్వరుడగు శివుడు ఎచటకు వెళ్లినాడు? దుఃఖితులమగు మాకు దయగలవారై ప్రీతితో ఈ విషయమును చెప్పుడు .

బ్రహ్మోవాచ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య సామరస్య హరేర్గణాః ।

ప్రోచుః ప్రీత్యా గణాస్తే హి శంకరస్య రమాపతిమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

ఆ శంకర గణములు దేవతలతో గూడియున్న లక్ష్మీపతి యొక్క ఆ మాటలను విని ప్రీతితో ఇట్లు నుడివిరి .

శివగణా ఊచుః ।

హరే శృణు శివ ప్రీత్యై యథార్థం బ్రూమహే వయమ్ ।

బ్రహ్మణా నిర్జరై స్సార్ధం వృత్తాంత మఖిలం చ యత్ ॥

సర్వేశ్వరో మహాదేవో జగామ గిరిజాలయమ్ ।

సంస్థాప్య నోఽ త్ర సుప్రీత్యా నానా లీలావిశారదః ॥

తద్గృహాభ్యంతరే శంభుః కిం కరోతి మహేశ్వరః ।

న జానీమో రమానాథ వ్యతీయుర్బహవస్సమాః ॥

శివగణములు ఇట్లు పలికిరి -

హే విష్ణో! శివుని ప్రీతి కొరకై మేము సత్యమును పలికెదము. బ్రహ్మతో, దేవతలతో గూడి వృత్తాంతమునంతనూ వినుము (53). సర్వేశ్వరుడు, అనేక లీలాపండితుడు అగు మహాదేవుడు మమ్ములనిక్కడ ఉంచి ఆనందముతో పార్వతి ఇంటికి వెళ్లినాడు (54) ఓ లక్ష్మీపతీ! ఆ ఇంటిలోపల మహేశ్వరుడు ఏమి చేయుచున్నాడో మేము ఎరుంగము. అనేక సంవత్సరములు గడిచినవి.

బ్రహ్మోవాచ।

శ్రుత్వేతి వచనం తేషాం సవిష్ణుస్సామరో మయా ।

విస్మితోఽతి మునిశ్రేష్ఠ శివద్వారం జగామ హ ॥

తత్ర గత్వా మయా దేవైస్స హరిర్దేవ వల్లభః ।

ఆర్తవాణ్యా మునే ప్రోచే తారస్వరతయా తదా ॥

శంభుమస్తాన్మహో ప్రీత్యా సామరో హి మయా హరిః ।

తత్ర స్థితో మునిశ్రేష్ఠ సర్వలోక ప్రభుం హరమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

ఓ మునిశ్రేష్ఠా! వారి ఈ మాటను విని ఆ విష్ణువు నాతో, మరియు దేవతలతో కూడి మిక్కిలి విస్మితుడై శివుని ద్వారము వద్దకు వెల్లెను (56). ఓ మునీ! నాతో దేవతలతో కలిసి దేవతలకు ఇష్టుడగు ఆ విష్ణువు అచటకు వెళ్లి బిగ్గరగా ఆర్తితో కూడిన కంఠముతో పిలిచెను (57). ఓ మునిశ్రేష్ఠా! విష్ణువు నాతో దేవతలతో కలిసి అచట నిలబడి సర్వలోకములకు ప్రభువగు శివుని మహానందముతో స్తుతించెను .

విష్ణురువాచ।

కిం కరోషి మహాదేవా భ్యంతరే పరమేశ్వర।

తారకార్తాన్ సురాన్ సర్వాన్ పాహి నశ్శరణా గతాన్ ॥

ఇత్యాది సంస్తువన్ శంభుం బహుధా సామరైర్మయా ।

రురో దాతి హరిస్తత్ర తారకార్తై ర్మునీశ్వర॥

దుఃఖకోలాహలస్తత్ర బభూవ త్రిదివౌకసామ్ ।

మిశ్రితశ్శివ సంస్తుత్యాఽ ససురార్తానాం మునీశ్వర ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమారఖండే శివవిహార వర్ణనం నామ ప్రథమోఽధ్యాయః ॥

విష్ణువు ఇట్లు పలికెను --

మహా దేవా! పరమేశ్వరా! లోపల ఏమి చేయుచున్నావు? తారకాసురునిచే పీడితులై నిన్ను శరణు పొందిన దేవతలనందరినీ రక్షించుము (59). ఓ మునీశ్వరా! విష్ణువు నాతో దేవతలతో గూడీ ఈ తీరున శంభుని పరి పరి విధముల స్తుతిస్తూ తారకునిచే పీడింపబడిన దేవతలతో సహా బిగ్గరగా రోదించెను (60). ఓ మునీశ్వరా! అచట రాక్షస పీడితులైన దేవతల దుఃఖము శివుని స్తుతితో మిళితమై కోలాహల మేర్పడెను .

శ్రీ శివ మహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో శివవిహార వర్ణన మనే మొదటి అధ్యాయము ముగిసినది.

2 కుమారస్వామి జననము

బ్రహ్మోవాచ।

తదాకర్ణ్య మహాదేవో యోగజ్ఞాన విశారదః ।

త్యక్తుకామో న తత్యాజ సంభోగం పార్వతీ భయాత్॥

ఆ జగామ గృహద్వారి సురాణాం నికటం శివః ।

దైత్యేన పీడితానాం చ శంకరో భక్తవత్సలః ॥

దేవాస్సర్వే ప్రభుం దృష్ట్వా హరిణా చ మయా శివమ్ ।

బభూవుస్సుఖినశ్చాతి తదా వై భక్త వత్సలమ్ ॥

ప్రణమ్య సుమహాప్రీత్యా నతస్కంధాశ్చ నిర్జరాః ।

తుష్టువు శ్శంకరం సర్వే మయా చ హరిణా మునే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను. --

యోగమునందు, జ్ఞానమునందు విశారదుడగు మహాదేవు◌ుడు ఆ రోదనమును విని విహారమును ముగించగోరియూ, పార్వతి వలని భయముచే ముగించలేదు (1). భక్తవత్సలుడగు శివశంకరుడు రాక్షసునిచే పీడితులైన దేవతలను చూచుటకు గృహ ద్వారము వద్దకు వచ్చెను (2). అపుడు నేను, విష్ణువు, దేవతలందరు భక్తవత్సలుడగు శివుని చూచి మిక్కిలి ఆనందమును పొందితిమి (3). ఓ మునీ! నేను, హరి, మరియు సమస్త దేవతలు మహానందముతో శంకరునకు సాష్టాంగ ప్రణామమాచరించి స్తుతించితిమి.

దేవా ఊచుః ।

జహీ దైత్యాన్ కృపాం కృత్వా తారకాదీన్ మహాప్రభో ।

దేవకార్యం కురు విభో రక్ష దేవాన్ మహేశ్వర ॥

దేవ దేవ మహా దేవ కరుణా సాగర ప్రభో ।

అంతర్యామీ హి సర్వేషాం సర్వం జానాసి శంకర ॥

దేవతలిట్లు పలికిరి --

ఓ మహా ప్రభూ! దయచేసి తారకాది రాక్షసులను సంహరించుము. హే విభూ! దేవకార్యయమును చేయుము. మహేశ్వరా! దేవతలను రక్షించుము (5). ఓ దేవ దేవా! మహాదేవా! కరుణా సముద్రా! ప్రభూ! శంకరా! సర్వుల అంతర్యామివి అగు నీకు సర్వము విదితమే .

ఇత్యాకర్ణ్య వచస్తేషాం సురాణాం భగవాన్ భవః ।

ప్రత్యువాచ విషణ్ణాత్మా దూయమానేన చేతసా ॥

శివభగవానుడు దేవతల ఆ మాటను విని దుఃఖితమైన మనస్సు గలవాడై ఇట్లు బదులిడేను.

శివ ఉవాచ ।

హే విష్ణో హే విధే దేవాస్సర్వేషాం వో మనో గతిః ।
యద్భావి తద్భవత్యేవ కోఽపి నో తన్నివారకః ॥
యజ్జాతం తజ్జాతమేవ ప్రస్తుతం శృణుతాఽమరాః ।
శిరస్తస్ఖలితం వీర్యం కో గ్రహీష్యతి మేఽధునా ॥
స గృహ్ణీయాదితి ప్రోచ్య పాతయామాస తద్భువి।
అగ్నిర్భూత్వా కపోతో హి ప్రేరితస్సర్వ నిర్జరైః ॥
అభక్షచ్ఛాంభవం వీర్యం చంచ్వా తు నిఖిలం తదా ।
ఏతస్మిన్నంతరే తత్రాజగామ గిరిజా మునే ॥

శివుడిట్లు పలికెను --

ఓ విష్ణూ! బ్రహ్మా! దేవతలారా! మీకు అందరికీ మీ మనస్సులే శరణము. జరుగబోయేది జరిగి తీరును. దానిని ఆపగలవారు ఎవ్వరూ లేరు (8). జరిగిన దేదో జరిగినది. దేవతలారా! ప్రకృతమును గురించి వినుడు. ఇపుడు నా తేజస్సును గ్రహించగల వారెవ్వరు? (9) గ్రహించ గల సమర్థుడు గ్రహించుగాక! యని శివుడు చెప్పెను. దేవతలందరిచే ప్రేరితుడైన అగ్ని కపోతరూపమును ధరించి (10), ఆ శివతేజస్సును ముక్కుతో గ్రహించెను. ఓ మునీ! ఇంతలో పార్వతి అచటికి వచ్చెను.

శివాగమ విలంబే చ దదర్శ సురపుంగవాన్ ।
జ్ఞాత్వా తద్వృత్త మఖిలం మహాక్రోధయుతా శివా ॥
ఉవాచ త్రిదశాన్ సర్వాన్ హరిప్రభృతికాంస్త దా ॥

శివుని రాక ఆలస్యమగుటచే అచటకు వచ్చిన పార్వతి దేవశ్రేష్ఠులనందరినీ చూచి, ఆ వృత్తాంతము నంతనూ తెలుసుకొని మహాక్రోధమును పొంది (12), అపుడు విష్ణువు మొదలగు దేవతలనందరినీ ఉద్దేశించి ఇట్లనెను .

దేవ్యువాచ।

రేరే సురగణా స్సర్వే యూయం దుష్టా విశేషతః ।
స్వార్థసంసాధక నిత్యం తదర్థం పరదుఃఖదాః ॥
స్వార్థహేతోర్మహే శానమారాధ్య పరమం ప్రభుమ్ ।
నష్టం చక్రుర్మద్విహారం వంధ్యాఽ భవమహం సురాః॥
మాం విరోధ్య సుఖం నైవ కేషాంచిదపి నిర్జరాః ।
తస్మాద్దుఃఖం భవేద్వో హి దుష్టానాం త్రిదివౌకసామ్ ॥

దేవి ఇట్లు పలికెను --

ఓరీ! దేవతా గణములారా! మీరందరు పరమ దుర్మార్గులు. మీరు నిత్యము స్వా◌ార్థ సాధనాపరులు. స్వార్థము కొరకే ఇతరులకు దుఃఖమును కలిగించెదరు (14). మీ స్వార్థము కొరకై పరమప్రభుడగు మహేశ్వరుని ఆరాధించి నా విహారమును భంగపరిచిరి. ఓ దేవతలారా! నేను వంధ్యను అయితిని (15). ఓ

దేవతలారా! నాతో విరోధించిన వారికి ఎవరికైననూ సుఖము లభించదు. కావున దుష్టులగు దేవతలకు (మీకు) దుఃఖము కలుగుగాక.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా విష్ణు ప్రముఖాన్ సురాన్ సర్వాన్ శశాప సా ।
ప్రజ్వలంతీ ప్రకోపేన శైలరాజసుతా శివా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

శివుని పత్నియగు ఆ పార్వతీ ఇట్లు పలికి కోపముతో మండిపడుతూ విష్ణువు మొదలగు దేవతలనందరినీ శపించెను .

పార్వత్యువాచ।

అద్య ప్రభృతి దేవానాం వంధ్యా భార్యా భవంత్వితి ।
దేవాశ్చ దుఃఖితాస్సంతు నిఖిలా మద్విరోధినః ॥

పార్వతి ఇట్లు పలికెను --

ఈ నాటి నుండియూ దేవతల భార్యలు వంధ్యలు అగుదురు గాక! నన్ను విరోధించిన దేవతలందరు దుఃఖితులగుదురు గాక.

బ్రహ్మోవాచ ।

ఇతి శప్త్వాఖిలాన్ దేవాన్ విష్ణ్వాద్యాన్ సకలేశ్వరీ ।
ఉవాచ పావకం క్రుద్ధా భక్షకం శివరేతసః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

సకలేశ్వరి యగు పార్వతి విష్ణువు మొదలగు దేవతలనందరినీ ఇట్లు శపించి శివతేజస్సును గ్రహించిన అగ్నితో కోపముగా నిట్లనెను .

పార్వత్యువాచ।

సర్వభక్షీ భవ శుచే పీడితాత్మేతి నిత్యశః ।
శివతత్త్వం న జానాసి మూర్ఖోఽసి సురకార్యకృత్ ॥
రేరే శఠ మహాదుష్ట దుష్టానాం దుష్ట బోధవాన్ ।
అభక్షశ్శివ వీర్యం యన్నాకార్షీ రుచితం హి తత్ ॥

పార్వతి ఇట్లు పలికెను --

ఓయీ అగ్నీ! నీవు నిత్యదుఃఖితమగు హృదయము గలవాడవై సర్వభక్షకుడవు కమ్ము్ము. నీవు శివతత్త్వము నెరుంగని మూర్ఖుడవు గనుక దేవకార్యమును చేసినావు (20). ఓరీ మోసగాడా! నీవు మహా దుష్టుడవు. దుష్టుల దుష్ట బోధనలను విని శివవీర్యమును గ్రహించితివి. నీవు ఉచితమగు కార్యమును చేయలేదు .

బ్రహ్మోవాచ ।

ఇతి శప్త్వా శివా వహ్నిం సహేశేన నగాత్మజా ।
జగామ స్వాలయం శీఘ్రమ సంతుష్టా తతో మునే ॥
గత్వా శివం శివా సమ్యక్ బోధయామాస యత్నతః ।
అజీజనత్పరం పుత్రం గణేశాఖ్యం మునీశ్వర ॥
తద్ వృత్తాంతమశేషం చ వర్ణయిష్యే మునేఽ గ్రతః ।
ఇదానీం శృణు సుప్రీత్యా గుహోత్పత్తిం వదామ్యహమ్ ॥
పావకాదితమన్నాది భుంజతే నిర్జరాః ఖలు ।
వేదవాణ్యేతి సర్వే తే సగర్భా అభవాన్ సురాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

ఓ మునీ! శివపత్నియగు పార్వతి ఇట్లు అగ్నిని శపించి వెంటనే దుఃఖముతో శివునితో గూడి తన గృహములోనికి వెళ్లెను (22). ఓ మహర్షీ! లోపలకు వెళ్లి పార్వతి శ్రద్ధతో శివునకు చక్కగా బోధించి గణేశుడనే మరియొక పుత్రునకు జన్మనిచ్చెను (23). ఓ మునీ! ఆ వృత్తాంతమునంతనూ ముందు ముందు వర్ణించగలను. ఇపుడు గుహుని జన్మను చెప్పెదను. ప్రీతితో వినుమ (24). దేవతలు అగ్ని భుజించిన అన్నము మొదలగు వాటిని భుజించెదరు గదా! వేదవాక్కు అట్లు నిర్దేశించు చున్నది. ఆ దేవతలందరు గర్భమును ధరించిరి.

తతోఽసహంతస్త ద్వీర్యం పీడితా హ్యా భవన్ సురాః ।
విష్ణ్వాద్యా నిఖిలాశ్చాతి శివాఽఽ జ్ఞానష్టబుద్ధయః ॥
అథ విష్ణు ప్రభృతికాస్సర్వే దేవా విమోహితాః ।
దహ్యమానా యయు శ్శీఘ్రం శరణం పార్వతీపతేః ॥
శివాలయస్య తే ద్వారి గత్వా సర్వే వినమ్రకాః ।
తుష్టువుస్సశివం శంభుం ప్రీత్యా సాంజలయస్సురాః ॥

పార్వతి యొక్క శాపముచే భ్రష్టమైన బుద్ధులు గల విష్ణువు మొదలగు దేవతలందరు ఆ తేజస్సును సహించ లేనివారై మిక్కిలి పీడితులైరి (26). అపుడు మోహమును పొందిన విష్ణువు మొదలగు దేవతలందరు దహింపబడు చున్నవారై వెంటనే పార్వతీపతిని శరణుజొచ్చిరి (27). దేవతలందరు శివుని గృహద్వారము వద్దకు వెళ్లి వినయముతో చేతులు జోడించి పార్వతితో గూడియున్న శంభుని ప్రీతితో స్తుతించిరి.

దేవా ఊచుః ।

దేవ దేవ మహాదేవ గిరిజేశ మహాప్రభో ।
కింజాత మధునా నాథ తవ మాయా దురత్యయా ॥
సగర్భాశ్చ వయం జాతా దహ్యమానాశ్చ రేతసా ।
తవ శంభో కురు కృపాం నివారయ దశామిమామ్ ॥

దేవతలిట్లు పలికిరి --

ఓ దేవ దేవా! మహాదేవా! పార్వతీ పతీ! మహాప్రభూ! నాథా! మాకు ఇపుడేమైనది? నీ మాయ దాటశక్యము కానిది (29). మేము గర్భములను ధరించి యున్నాము. నీ తేజస్సు మమ్ములను దహించుచున్నది. ఓ శంభూ! దయను చూపుము. ఈ దశను తొలగించుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్యామరనుతిం పరమేశశ్శివా పతిః ।
ఆజగామ ద్రుతం ద్వారి యత్ర దేవాస్స్థితో మునే ॥
ఆగతం శంకరం ద్వారి సర్వే దేవాశ్చ సాచ్యుతాః ।
ప్రణమ్య తుష్టువుః ప్రీత్యా నర్తకా భక్తవత్సలమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

ఓ మునీ! దేవతల ఈ స్తుతిని విని పార్వతీ పతి యగు పరమేశ్వరుడు వెంటనే దేవతలు నిలబడి యున్న ద్వారము వద్దకు వచ్చెను (31). ద్వారము వద్దకు వచ్చిన భక్తవత్సలుడగు శంకరునకు అచ్యుతునితో సహా సర్వదేవతలు ప్రణమిల్లి స్తుతించి ఆనందముతో నర్తించిరి.

దేవా ఊచుః ।

శంభో శివ మహేశాన త్వాం నతాస్స్మ విశేషతః ।
రక్ష నశ్శరణాపన్నాన్ దహ్య మానాంశ్చ రేతసా ॥
ఇదం దుఃఖం హర హర భవామో హి మృతా ధ్రువమ్ ।
త్వాం వినా కస్సమర్థోఽ ద్య దేవదుఃఖ నివారణే ॥

దేవతలిట్లు పలికిరి --

ఓ శంభో! శివా! మహేశ్వరా! నిన్ను మేము శ్రద్ధతో నమస్కరించు చున్నాము. తేజస్సుచే దహింపబడుతూ శరణు జొచ్చిన మమ్ములను రక్షించుము (33). ఓ హరా! ఈ దుఃఖమును హరించుము. లేనిచో, మేము నిశ్చయముగా మరణించెదము. ఓ దేవా! మా ఈ దుఃఖమును నివారించుటలో నీవు తక్క సమర్థుడు మరి ఎవ్వరు గలరు?

బ్రహ్మోవాచ।

ఇతి దీనతరం వాక్య మాకర్ణ్య సురరాట్ ప్రభుః ।
ప్రత్యువాచ విహస్యాథ స సురాన్ భక్తవత్సలః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

దేవోత్తముడు, భక్తవత్సలుడు అగు ఆ ప్రభువు మిక్కిలి దీనమగు ఈ మాటను విని నవ్వి దేవతలతో నిట్లనెను .

శివ ఉవాచ ।

హే హరే హే విధే దేవాస్సర్వే శృణుత మద్వచః ।

భవిష్యతి సుఖం వోఽద్య సావధానా భవంతు హి ॥

ఏతద్వమత మద్వీర్యం ద్రుతమేవాఽఖిలాస్సురాః ।

సుఖినస్తద్విశేషేణ శాసనాన్మమ సుప్రభోః ॥

శివుడిట్లు పలికెను --

ఓ హరీ! విధీ! దేవతలారా! అందరు నా మాటను వినుడు. సావధానులై ఉండుడు. మీకు ఇపుడు సుఖము కలుగగలదు (36). ఓ దేవతలారా! మీరందరు నా తేజస్సును వెంటనే వమనము చేయుడు. మంచి ప్రభుడనగు నా ఆదేశముచే అట్లు చేసి విశేషసుఖమును పొందుడు.

బ్రహ్మోవాచ ।

ఇత్యాజ్ఞాం శిరసాధాయ విష్ణ్వాద్యాస కలాస్సురాః ।

అకార్షుర్వమనం శీఘ్రం స్మరంతశ్శివమ వ్యయమ్ ॥

తచ్ఛంభురేత స్స్వర్ణాభం పర్వతాకారమద్భుతమ్ ।

అభవత్పతితం భూమౌ స్పృశద్ ద్యామేవ సుప్రభమ్ ॥

అభవన్ సుఖినస్సర్వే సురాస్సర్వేఽ చ్యుతాదయః ।

అస్తువన్ పరమేశానం శంకరం భక్తవత్సలమ్ ॥

పావకస్స్య భవన్నైవ సుఖీ తత్ర మునీశ్వర ।

తస్యాజ్ఞాం పరమోఽ దాద్వై శంకరః పరమేశ్వరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను --

విష్ణ్వాది దేవతలందరు ఈ శివుని యాజ్ఞను శిరసా వహించి వినాశరహితుడగు శివుని స్మరిస్తూ వెంటనే వమనమును చేసిరి (38). బంగరు కాంతితో పర్వతాకారముగ నుండి అచ్చెరువును గొలిపే ఆ శివతేజస్సు భూమిపై పడి కాంతులను వెదజల్లుతూ అంతరిక్షమును స్పృశించు చుండెను (39). అచ్యుతుడు మొదలగు దేవతలందరు సుఖమును పొంది భక్తవత్సలుడు, పరమేశ్వరుడు అగు శంకరుని స్తుతించిరి (40). ఓ మహర్షీ! కానీ, వారిలో అగ్నికి సుఖము చిక్కలేదు. పరమేశ్వరుడు, సర్వోత్కృష్టుడు అగు శంకరుడు ఆయనకు మరల ఆజ్ఞనిచ్చెను .

తతస్స వహ్నిర్వికల స్సాంజలిర్నతకో మునే ।

అస్తౌచ్ఛివం సుదీనాత్మా వచనం చేదమబ్రవీత్ ॥

ఓ మునీ! అపుడు ఆ అగ్ని దుఃఖితుడై చేతులు జోడించి నమస్కరించి మిక్కిలి దీనమగు మనస్సు గలవాడై శివుని స్తుతించి ఇట్లు పలికెను .

అగ్నిరువాచ ।

దేవదేవ మహేశాన మూఢోఽహం తవ సేవకః ।

క్షమస్వ మేపరాధం హి మమ దాహం నివారయ ॥

త్వం దీనవత్సల స్వామిన్ శంకరః పరమేశ్వరః ॥

అగ్ని ఇట్లు పలికెను --

దేవదేవా! మహేశ్వరా! మూఢుడనగు నేను నీ సేవకుండను. నాఅపరాధమును క్షమించి, నా తాపమును తొలగించుము (43). ఓ స్వామీ! నీవు దీనవత్సలుడు, పరమేశ్వరుడు అగు శంకరుడవు .

బ్రహ్మోవాచ।

ఇత్యాకర్ణ్య శుచేర్వాణీం స శంభుః పరమేశ్వరః ।

ప్రత్యువాచ ప్రసన్నాత్మా పావకం దీనవత్సలః ॥

బ్రహ్మ ఇట్లు పలికేను -

దీనవత్సలుడు, పరమేశ్వరుడు అగు ఆ శంభుడు అగ్ని యొక్క ఈ పలుకులను విని ప్రసన్నమగు మనస్సు గలవాడై అగ్నితో నిట్లనెను .

శివ ఉవాచ।

కృతం త్వనుచితం కర్మ మద్రేతో భక్షితం హి యత్ ।

అతోఽనివృత్తస్తే దాహః పాపాధిక్యాన్మదాజ్ఞయా ॥

ఇదానీం త్వం సుఖీ నామ శుచే మచ్ఛరణా గతః ।

అతః ప్రసన్నో జాతోఽహం సర్వం దుఃఖం వినశ్యతి ॥

కస్యాంచిత్సుస్త్రియాం యోనౌ మద్రేతస్త్యజ యత్నతః ।

భవిష్యసి సుఖీ త్వం హి నిర్దాహాత్మా విశేషతః ॥

శివుడిట్లు పలికెను -

నీవు నా తేజస్సును గ్రహించి తప్పు పని చేసితివి. అధికపాపమును చేసినావు గాన, నా ఆజ్ఞచే నీకీ తాపము తొలగలేదు (46). ఓ అగ్నీ! ఇపుడు నీవు నన్ను శరణు పొందినావు గాన, నేను ప్రసన్నుడనైతిని. నీకు దుఃఖమంతయూ తొలగి సుఖము లభించ గలదు (47), నా తేజస్సును ఒక యోగ్యమగు స్త్రీ యందు నిక్షేపించుము. నీకు తాపము పూర్తిగా తొలగి, సుఖమును పొందగలవు .

బ్రహ్మోవాచ ।

శంభువాక్యం నిశమ్యేతి ప్రత్యువాచ శనైశ్శుచిః ।
సాంజలిర్నతకః ప్రీత్యా శంకరం భక్త శంకరమ్ ॥
దురాసదమిదం తేజస్తవ నాథ మహేశ్వర ।
కాచిన్నాస్తి వినా శక్త్యా ధర్తుం యోనౌ జగత్త్రయే ॥
ఇత్థం యదాబ్రవీద్వహ్ని స్తదా త్వం మునిసత్తమ ।
శంకర ప్రేరితః ప్రాత్థ హృదాగ్ని ముపకారకః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శంబుని ఈ మాటను విని, అగ్ని చేతులు జోడించి నమస్కరించి భక్తులకు. సుఖములనొసంగు శంకరునితో ప్రీతి పూర్వకముగా నిట్లనెను (49). ఓ నాథా! మహేశ్వరా! ధరింప శక్యము కాని ఈ నీ తేజస్సును ధరించ గల స్త్రీ ముల్లోకములలో శక్తి తక్క మరియొకరు లేరు (50). ఓ మహర్షీ! అగ్ని ఇట్లు పలుకగా, హృదయములో శంకరునిచే ప్రేరితుడవైన నీవు అగ్నికి ఉపకారమును చేయగోరి ఇట్లు పలికితివి .

నారద ఉవాచ ।

శృణు మద్వచనం వహ్నే తవ దాహహరం శుభమ్ ।
పరమానందదం రమ్యం సర్వకష్ట నివారకమ్ ॥
కృత్వోపాయమిమం వహ్నే సుఖీ భవ విదాహకః ।
శివేచ్ఛయా మయా సమ్యగుక్తం తాతేదమాదరాత్ ॥
తపోమాస స్నాన కర్త్ర్య స్త్రీ యో యాస్స్యుః ప్రగే శుచే ।
తద్దేహేషు స్థాపయ త్వం శివరేతస్త్విదం మహత్ ॥

నారదుడిట్లు పలికెను -

ఓ అగ్నీ! నీ తాపమును పోగొట్టునది, శుభకరము, మిక్కిలి ఆనందమును ఇచ్చునది ి, రమ్యమైనది, కష్టములనన్నిటినీ నివారించునది అగు నా మాటను వినుము (52). ఓ అగ్నీ! ఈ ఉపాయమునాచరించి తాపమును పోగొట్టి కొని సుఖపడుము. వత్సా! నేనీ ఉపాయమును శివుని ఇచ్ఛచే సాదరముగా నీకు చెప్పుచున్నాను (53). ఓ అగ్నీ! ఈ గొప్ప శివతేజస్సును నీవు మాఘమాసములో తెల్లవారు జామున స్నానమును చేయు స్త్రీలయందు ఉంచుము.

బ్రహ్మోవాచ।

తస్మిన్నవసరే తత్రాగతాస్సప్త మునిస్త్రియః ।

తపోమాసి స్నానకామాః ప్రాతస్సన్నియమా మునే ॥

స్నానం కృత్వా స్త్రియస్తా హి మహాశీతార్దితాశ్చ షట్ ।

గంతుకామా మునే యతా వహ్నిజ్వాలా సమీపతః ॥

విమోహితాశ్చ తా దృష్ట్వారుంధతీ గిరిశాజ్ఞయా ।

నిషిషేధ విశేషేణ సుచరిత్ర సుబోధినీ ॥

తాః షట్ మునిస్త్రియో మోహాద్ధఠాత్తత్ర గతా మునే ।

స్వశీతవినివృత్త్యర్థం మోహితా శ్శివమాయయా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ సమయములో అచటకు సప్తర్షుల భార్యలు వచ్చిరి. ఓ మునీ! వారు మాఘమాసములో ఉదయము మంచి నియమముతో స్నానమును చేయుటకై వచ్చిరి (55). ఆ స్త్రీలు స్నానమును చేసిరి. వారిలో ఆర్గురు వణికించే చలిచే పీడింపబడి అగ్ని వద్దకు వెళ్లవలేనని తలంచిరి. ఓ మునీ! వారు అగ్ని జ్వాల సమీపమునకు వెళ్లిరి (56). చక్కని శీలము, మంచి జ్ఞానముగల అరుంధతి శివుని ఆజ్ఞచే, విమోహితలై యున్న ఆ స్త్రీలను చూచి గట్టిగా వారించేను (57), ఓ మునీ! శివమాయచే మోహింపబడిన ఆ ఆర్గురు ముని పత్నులు మోహముచే, మొండి పట్టుదలచే చలిని తొలగించు కొనుట కొరకై అచటకు వెళ్లిరి .

తద్రేతః కణికాస్సద్యస్త ద్దేహాన్ వివిశుర్మునే ।

రోమద్వారాఽ ఖిలా వహ్నిరభూద్దాహ వివర్జితః ॥

అంతర్ధాయ ద్రుతం వహ్నిర్జ్వాలా రూపో జగామ హ ।

సుఖీ స్వలోకం మనసా స్మరంస్త్వాం శంకరం చ తమ్ ॥

సగర్భాస్తా స్త్రి యస్సాధోఽ భవన్ దాహప్రపీడితాః ।

జగ్ముస్స్వభవనం తాతారుంధతీ దుఃఖితాఽగ్నినా ॥

దృష్ట్వా స్వస్త్రీ గతిం తాత నాథా క్రోధాకులా ద్రుతమ్ ।

తత్య జుస్తా స్త్రి యస్తాత సుసమంత్ర్య పరస్పరమ్ ॥

ఓ మునీ! శివుని తేజస్సు అంతయూ వెంటనే రోమకూపముల ద్వారా వారి దేహములో ప్రవేశించెను. అగ్నికి తాపము తొలగిపోయెను (59). జ్వాలారూపములో నున్న అగ్ని సుఖమును పొందినవాడై మనస్సులో నిన్ను ఆ శంకరుని స్మరిస్తూ వెంటనే అంతర్ధానము చెంది తన లోకమునకు వెళ్లాను (60). అపుడా స్త్రీలు గర్భవతులై తాపపీడితలై తమ గృహములకు వెళ్లిరి. కుమారా! అగ్ని చేసిన పనికి అరుంధతి దుఃఖించెను (61). ఓ వత్సా! ఆ మహర్షులు తమ భార్యలకు పట్టిన గతిని చూచి కోపమును, దుఃఖమును పొంది ఒకరితో నొకరు సంప్రదించుకొని ఆ స్త్రీలను పరిత్యజించిరి .

అథ తాః షట్ స్త్రియస్సర్వా దృష్ట్వా స్వవ్యభిచారకమ్ ।

మహా దుఃఖాన్వితాస్తాతాఽ భవన్నాకుల మానసాః ॥

తత్య జుశ్శివరేతస్తద్గర్భ రూపం మునిస్త్రియః ।

తా హిమాచల పృష్ఠేఽ థా భవన్ దాహవివర్జితాః ॥

అసహన్ శివరేతస్తద్ధిమాద్రిః కంపముద్వహన్ ।

గంగాయాం ప్రాక్షిపత్తూర్ణ మసహ్యం దాహపీడితః ॥

గంగయాఽపి చ తద్వీర్యం దుస్సహం పరమాత్మనః ।

నిక్షిప్తం హి శరస్తంబే తరంగైస్స్వై ర్మునీశ్వర ॥

ఓ కుమారా! ఆ ఆర్గురు ఋషిపత్నులు తమకు పాతివ్రత్య లోపము కలిగినదని గమనించి మహా దుఃఖమును పొందిరి. వారి మనస్సులు అల్లకల్లోలమయ్యెను (63). ఆ మునిపత్నులు గర్భరూపమున నున్న శివతేజస్సును హిమవత్పర్వతముపై విడిచి పెట్టి తాపశాంతిని పొందిరి (64), హిమవంతుడా శివతేజస్సును సహింప జాలక వణకి పోయెను. ఆయన తాపముచే పీడింపబడిన వాడి సహింప శక్యముకాని ఆ శివతేజస్సును వెంటనే గంగలో పడవైచెను (65). ఓ మహర్షీ! గంగ కూడ సహింప శక్యము కాని ఆ పరమాత్మ తేజస్సును తన తరంగములతో రెల్లుగడ్డి యందు భద్రము చేసెను .

పతితం తత్ర తద్రేతో ద్రుతం బాలో బభూవ హ ।

సుందరస్సు భగ▪మాన్ తేజస్వీ ప్రీతి వర్ధనః ॥

మార్గమాసే సితే పక్షే తిథౌ షష్ఠ్యాం మునీశ్వర ।

ప్రాదుర్భావోఽ భవత్తస్య శివపుత్రస్య భూతలే ॥

తస్మి న్నవసరే బ్రహ్మన్ అకస్మాద్ధిమ శైలజా ।

అభూతస్సుఖినౌ తత్ర స్వగిరౌ గిరీశోఽపి చ ॥

శివాకుచా భ్యాం సుస్రావ పయ ఆనంద సంభవమ్ ।

తత్ర గత్వా చ సర్వేషాం సుఖమాసీన్మహా మునే ॥

అచట నిక్షిప్తమైన ఆ శివ తేజస్సు వెంటనే సుందరుడు, సౌభాగ్యవంతుడు, శోభాయుక్తుతుడు, తేజశ్శాలి, ప్రీతిని వర్ధిల్ల జేయువాడు అగు బాలకునిగా మారిపోయెను (67). ఓ మహర్షీ! మార్గశీర్ష శుక్లపక్షములో షష్ఠినాడు ఆ శివపుత్రుడు భూమండలముపై అవతరించేను (68), అదే సమయములో కైలాసము నందు శివపార్వతులు అకస్మాత్తుగా సుఖ భావనను పొందిరి (69). పార్వతీ స్తనముల నుండి ఆనందముచే స్తన్యము స్రవించెను. ఓ మహర్షీ! అచటకు వెళ్లిన వారందరికీ ఆనందము కలిగెను.

మంగలం చాభవత్తాత త్రైలోక్యం సుఖదం సతామ్ ।

ఖలానా మభవద్విఘ్నో దైత్యానాం చ విశేషతః ॥

అకస్మాద భవద్వ్యోమ్ని పరమో దుందుభిధ్వనిః ।

పుష్పవృష్టిః పపాతాశు బాలకోపరి నారద ॥

విష్ణ్వాదీనాం సమస్తానాం దేవానాం మునిసత్తమ ।

అభూదకస్మాత్పరమ ఆనందః పరమోత్సవః ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమారఖండే శివపుత్ర జనన వర్ణనం నామ ద్వితీయోఽ ధ్యాయః ॥

కుమారా! ముల్లో కములు సత్పురుషులకు సుఖములనిచ్చి మంగళ మయములాయెను. దుష్టులకు, విశేషించి రాక్షసులకు విఘ్నము కలిగెను (71). అకస్మాత్తుగా ఆకాశమునందు గొప్ప దుందుభిధ్వని బయల్వెడలేను. ఓ నారదా! ఆ పిల్లవానిపై వెంటనే పుష్పవృష్టి గురిసెను (72). ఓ మహర్షీ! విష్ణువు మొదలగు దేవతలందరికీ అకస్మాత్తుగా పరమానందము, పరమోత్సాహము కలిగెను .

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో శివపుత్ర జననమనే రెండవ అధ్యాయము ముగిసినది.

3 కార్తికేయుని లీలలు

నారద ఉవాచ ।

దేవ దేవ ప్రజానాథ బ్రహ్మన్ సృష్టికర ప్రభో ।

తతః కిమభవత్తాత తద్వదాఽ ద్య కృపాం కురు ॥

నారదుడిట్లు పలికెను -

ఓ దేవదేవా! ప్రజాపతీ! బ్రహ్మా! సృష్టిని చేయు ప్రభూ! తరువాత ఏమాయెను? దయయుంచి అచటి విశేషములను ఇపుడు చెప్పుము .

బ్రహ్మోవాచ।

తస్మిన్నవసరే తాత విశ్వామిత్రః ప్రతాపవాన్ ।

ప్రేరితో విధినా తత్రాగచ్ఛత్ప్రీతో యదృచ్ఛయా ॥

సదృష్ట్వాఽలౌకికం ధామ తత్సుతస్య సుతేజసః ।

అభవత్పూర్ణకామస్తు సుప్రసన్నో ననామ చ ॥

అకరోత్సునుతిం తస్య సుప్రసన్నేన చేతసా ।

విధిప్రేరితవాగ్భిశ్చ విశ్వామిత్రః ప్రభావవిత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

కుమారా! ఆ సమయములో ప్రతాపశాలియగు విశ్వామిత్రుడు విధిచోదితుడై అనుకోకుండగా అచటకు ఆనందముతో విచ్చేసెను (2). తేజశ్శాలియగు శివపుత్రుని అలౌకిక ప్రకాశమును గాంచి ఆయన ఆనందముతో నిండిన హృదయము గలవాడై ప్రసన్న చిత్తముతో నమస్కరించేను (3). ఆ బాలుని ప్రభావము నెరింగిన విశ్వామిత్రుడు ప్రసన్నమగు మనస్సు గలవాడై విధి దితములగు వాక్కులతో ఆ బాలకుని స్తుతించెను.

తతస్సోఽ భూ త్సుతస్తత్ర సుప్రసన్నో మహోతికృత్ ।

సుప్రహస్యాద్భుత మహో విశ్వామిత్ర మువాచ హ ॥

అపుడా బాలకుడు అచట మిక్కిలి ప్రసన్నుడై అనేక లీలలను ప్రదర్శించేను. ఏమి ఆశ్చర్యము! అద్భుతము. ఆ శివసుతుడు బిగ్గరగా నవ్వి విశ్వామిత్రునితో నిట్లనెను. **శివసుత ఉవాచ ।**

శివేచ్ఛయా మహాజ్ఞానిన్నకస్మాత్త్వ మహాగతః ।

సంస్కారం కురు మే తాత యథావర్వేద సమ్మితమ్ ॥

అద్యారభ్య పురోధాస్త్వం భవ మే ప్రీతిమావహన్ ।

భవిష్యసి సదా పూజ్యస్సర్వేషాం నాత్ర సంశయః ॥

శివసుతుడిట్లు పలికెను –

ఓ మహాజ్ఞానీ! నీవు శివుని ఇచ్ఛచే ఇచటకు అకస్మాత్తుగా విచ్చేసితివి. తండ్రీ! నాకు వేదవిహితమగు సంస్కారమును యథావిధిగా చేయుము (6). ఈనాటి నుండియూ నీవు నాకు పురోహితుడవై ఆనందమును కలిగించుము. నీవు అందరికీ పూజ్యుడవు కాగలవు. ఈ విషయములో సందేహము లేదు .

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య సుప్రసన్నో హి గాధిజః ।

తమువాచానుదాత్తేన స్వరేణ చ సువిస్మితః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆ బాలకుని మాటలను విని మిక్కిలి ఆశ్చర్యమును, ప్రసన్నతను పొందిన గాధికుమారుడగు విశ్వామిత్రుడు మెల్లగా ఆ బాలకునితో నిట్లనెను .

విశ్వామిత్ర ఉవాచ।

శృణు తాత న విప్రోఽహం గాధి క్షత్రియ బాలకః ।

విశ్వామిత్రేతి విఖ్యాతః క్షత్రియో విప్రసేవకః ॥

ఇతి స్వచరితం ఖ్యాతం మయా తే వర బాలక ।

కస్త్వం స్వచరితం బ్రూహి విస్మితాయాఖిలం హి మే ॥

విశ్వామిత్రుడిట్లు పలికెను –

కుమారా! వినుము. నేను విప్రుడను కాను. గాధియను క్షత్రియుని కుమారుడను. నేను విశ్వామిత్రుడని ప్రసిద్ధిగాంచిన క్షత్రియుడను. విప్రులను సేవించువాడను (9). ఓ శ్రేష్ఠ బాలకా! నేను నీకు నా చరిత్ర నంతనూ చెప్పి యుంటిని. నీవెవరివి? నాకాశ్చర్యము కలుగుచున్నది. నాకు నీ చరిత్రను పూర్తిగా చెప్పుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య తత్స్వవృత్తం జగాద హ ।

తతశ్చోవాచ సుప్రీత్యా గాధిజం తం మహోతికృత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆతని ఈ మాటను విని ఆ బాలుడు తన వృత్తాంతమును చెప్పెను. తరువాత గొప్పలీలలను ప్రదర్శించు ఆ బాలకుడు గాధి కుమారుడగు విశ్వామిత్రుని ఉద్దేశించి ప్రేమతో నిట్లు పలికెను.

శివసుత ఉవాచ।

విశ్వామిత్ర వరాన్మే త్వం బ్రహ్మర్షిర్నాత్ర సంశయః ।

వసిష్ఠాద్యాశ్చ నిత్యం త్వాం ప్రశంసిష్యన్తి చాదరాత్ ॥

అతస్త్వమాజ్ఞయా మే హి సంస్కారం కర్తు మర్హసి ।

ఇదం సర్వం సుగోప్యం తే కథనీయం న కుత్రచిత్ ॥

శివకుమారుడిట్లు పలికెను -

విశ్వామిత్రా! నీవు నా వరముచే బ్రహ్మర్షివైనావు. సంశయించకుము. వసిష్ఠాది మునులు నిన్ను నిత్యము ఆదరముతో కొనియాడ గలరు (.12). కావున, నీవు నా ఆజ్ఞచే సంస్కారమును చేయవలెను. ఈ విషయమునంతనూ నీవు పరమరహస్యముగా నుంచుము. ఎచ్చటనైననూ చెప్పవద్దు.

బ్రహ్మోవాచ।

తతోఽకార్షీత్స సంస్కారం తస్య ప్రీత్యాఽ ఖిలం యథా ।

శివబాలస్య దేవర్షే వేదోక్తవిధినా పరమ్ ॥

శివబాలోఽపి సుప్రీతో దివ్యజ్ఞానమదాత్పరమ్ ।

విశ్వామిత్రాయ మునయే మహోతికారకః ప్రభుః ॥

పురోహితం చకారాసౌ విశ్వామిత్రం శుచేస్సుతః ।

తదారభ్య ద్విజవరో నానాలీలా విశారదః ॥

ఇత్థం లీలా కృతా తేన కథితా సా మయా మునే ।

తల్లీలామపరాం తాత శృణు ప్రీత్యా వదామ్యహమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ దేవర్షి! అపుడాయన ఆనందముతో ఆ శివసుతునకు వేదోక్త విధానములో సంస్కారమును చేసెను (14). గొప్ప లీలలను ప్రదర్శించే ప్రభువగు ఆ శివసుతుడు ఆనందించి విశ్వామిత్ర మహర్షికి శ్రేష్ఠమగు దివ్యజ్ఞానము నిచ్చెను (15). ద్విజశ్రేష్ఠుడు, నానా లీలా పండితుడు అగు ఆ అగ్నిపుత్రుడు ఆ నాటి నుండియూ విశ్వామిత్రుని పురోహితునిగా చేసుకొనేను (16). ఓ మహర్షీ! ఆయన ప్రదర్శించిన ఈ లీలలను నీకు చెప్పితిని. కుమారా! ఆ బాలకుని మరియొక లీలను చెప్పెదను. ప్రీతితో వినుము.

తతస్తం పావకో గత్వా దృష్ట్వాలింగ్య చుచుంబ చ ।

పుత్రేతి చోక్త్వా తస్మైస శస్త్రం శక్తిం దదౌ చ సః ॥

గుహస్తాం శక్తిమాదాయ తచ్ఛృంగం చారురోహ హ ।

తం జఘాన తయా శక్త్యా శృంగో భువి పపాత సః ॥

దశ పద్మమితా వీరా రాక్షసాః పూర్వమాగతాః ।

తద్వధార్థం ద్రుతం నష్టా బభూవుస్తత్ప్రహారతః ॥

హాహాకారో మహానాసీచ్చకంపే సాచలా మహీ ।

త్రైలోక్యం చ సురేశాన స్సదేవ స్తత్ర చాగమత్ ॥

తరువాత అగ్ని అచటకు వెళ్లి ఆ బాలుని చూచి 'పుత్రా!' అని ఆలింగనము చేసుకొని ముద్దిడి శక్తి అనే ఆయుధమును ఆతనికి ఇచ్చెను (18). గుహుడు ఆ శక్తిని చేత బట్టి పర్వత శిఖరము నెక్కి ఆ శక్తితో కొట్టగా ఆ శిఖరము నేలగూలెను (19). పదికోట్ల వీరులగు రాక్షసులు ముందుగా ఆతనిని సంహరించుటకై వచ్చిరి. ఆ బాలకుడు శక్తితో కొట్టగా వారు వెంటనే నశించిరి (20). గొప్ప హాహాకారము చేలరేగెను. పర్వతములతో సహా భూమి కంపించేను. ముల్లోకములు వణికి పోయేను. అపుడు ఇంద్రుడు దేవతలతో గూడి అచటకు వచ్చెను.

దక్షిణే తస్య పార్శ్వే చ వజ్రేణ స జఘాన చ ।

శాఖనామా తతో జాతః పుమాంశ్చైకో మహాబలః ॥

పునశ్శక్రో జఘానాశు వామపార్శ్వే హి తం తదా ।

వజ్రేణాన్యః పుమాన్ జాతో విశాఖాఖ్యోఽపరో బలీ ॥

తతస్తద్ధృదయం శక్రో జఘాన పవినా తదా ।

పరోఽ భూన్నైగ మోపాఖ్యః పుమాంసద్వన్మహాబలః ॥

తదా స్కందాది చత్వారో మహావీరా మహాబలాః॥

ఇంద్రం హంతుం ద్రుతం జగ్ముస్సోఽయం తచ్ఛరణం యయౌ ॥

ఆతడా బాలకుని కుడి పార్శ్వమునందు వజ్రముతో కొట్టెను. అచట నుండి మహాబలశాలియగు శాఖుడనే పురుషుడొకడు పుట్టెను (22). అపుడు మరల ఇంద్రుడు ఆ బాలుని ఎడమ పార్శ్వమునందు వజ్రముతో కొట్టెను. అపుడు విశాఖుడను పేరు గల మరియొక బలశాలియగు పురుషుడు పుట్టెను (23). అపుడు ఇంద్రుడు వజ్రముతో ఆ బాలుని హృదయముపై కొట్టగా, అదే తీరున మహా బలశాలి, నైగముడను పేరు గలవాడు అగు మరియొక పురుషుడు జన్మించెను (24). అపుడు మహావీరులు, మహాబలులు అగు ఆ స్కందాదీ నల్గురు పురుషులు వెంటనే ఇంద్రుని సంహరించుటకు ఉద్యమించగా, ఇంద్రుడు వారిని శరణు పొందెను.

శక్రస్స సామరగణో భయం ప్రాప్య గృహం తతః ।

యయౌ స్వలోకం చకితో న భేదం జ్ఞాతవాన్మునే ॥

స బాలకస్తు తత్రైవ తస్థావానంద సంయుతః ।

పూర్వవన్నిర్భయస్తాత నానాలీలాకరః ప్రభుః ॥

తస్మిన్నవసరే తత్ర కృత్తికాఖ్యాశ్చ షట్ స్త్రియః ।

స్నాతుం సమాగతా బాలం దదృశుస్తం మహా ప్రభుమ్ ॥

గ్రహీతుం తం మనశ్చ క్రుస్సర్వాస్తాః కృత్తికాస్త్రియః ।

వాదో బభూవ తాసాం తద్గ్రహణేచ్ఛా పరో మునే ॥

ఓ మహర్షీ! ఇంద్రునకు ఆ నల్గురిలో గల భేదము తెలియలేదు. ఆతడు భయపడి దేవతాగణములతో గూడి ఆశ్చర్యముతో తన లోకములోని స్వగృహమునకు వెళ్లెను (26). కుమారా! అనేక లీలలను ప్రదర్శించే సమర్థుడగు ఆ బాలకుడు పూర్వమువలెనే నిర్భయుడై ఆనందముతో అచటనే నిలబడి యుండెను (27). ఆ సమయములో అచటకు కృత్తికలనే ఆర్గురు. స్త్రీలు స్నానము కొరకై వచ్చి కాంతులను వెదజల్లే ఆ బాలకుని గాంచిరి (28). కృత్తికలనే ఆ స్త్రీలు అందరు ఆ బాలుని తీసుకొనగోరిరి. ఓ మునీ! ఆ బాలుని ఎవరు తీసుకొనవలెననే విషయములో వారి మధ్య వాదము చెలరేగెను .

తద్వాదశమనార్థం స షణ్ముఖాని చకార హ ।

పపౌ దుగ్ధం చ సర్వాసాం తుష్టాస్తా అభవన్మునే ॥

తన్మనో గతిమాజ్ఞాయ సర్వాస్తాః కృత్తికాస్తదా ।

తమాదాయ యయుర్లోకం స్వకీయం ముదితా మునే ॥

ఓ మునీ! వారి వాదమును తొలగించుటకై ఆ బాలుడు ఆరు ముఖములను పొంది వారందరి స్తన్యమును త్రాగగా వారు ఆనందించిరి (30). ఆ బాలుని మనస్సులోని ఆలోచనను ఎరింగి ఆ కృత్తిలందరు అపుడా బాలకుని తీసుకొని ఆనందముతో తమ లోకమునకు వెళ్లిరి.

తం బాలకం కుమారాఖ్యం స్తనం దత్త్వా స్తనార్థినే ।

వర్ధయామా సురీశస్య సుతం సూర్యాధిక ప్రభమ్ ॥

న చక్రుర్బాలకం యశ్చ లోచనానా మగోచరమ్ ।

ప్రాణేభ్యోఽపి ప్రేమపాత్రం యః పోష్టా తస్య పుత్రక ॥

యాని యాని చ వస్త్రాణి త్రైలోక్య దుర్లభాని చ ।

దదుస్తస్మై చ తాః ప్రేమ్ణా భూషణాని వరాణి వై ॥

దినే దినే తాః పుపుషుర్బాలకం తం మహా ప్రభుమ్।

ప్రశంసితాని స్వాదూని భోజయిత్వా విశేషతః ॥

బాలకుడు, కుమారుడను పేరు గలవాడు, సూర్యుని కంటే అధిక తేజశాలి యగు ఆ శివపుత్త్రురుని వారు పాలు కావలసినపుడు స్తన్యము నిచ్చి పెంచిరి (32). ఓ కుమారా! వారు తమ కళ్ల ఎదుట నుండి ఆ బాలకుడు క్షణమైననూ మరుగు కాని విధముగా పెంచిరి. ఆ బాలుని ఎవరు పెంచితే వారికి అతడు ప్రాణములకంటే అధిక ప్రేమాస్పదుడయ్యెను (33). వారు ఆ బాలకునకు ముల్లో కములలో దుర్లభమగు వస్త్రములను, శ్రేష్ఠములగు ఆభరణములను ప్రేమతో నిచ్చిరి (34). మహా ప్రభుడగు ఆ బాలకునకు వారు ప్రశంసార్హ్యములు, రుచ్యములు అగు పదార్ధములను శ్రద్ధతో భుజింపజేసి దిన దిన ప్రవర్ధమానుడగునట్లు పోషించిరి .

అథైకస్మిన్ దినే తాత స బాలః కృత్తికాత్మజః ।

గత్వా దేవసభాం దివ్యాం సుచరిత్రం చకార హ ॥

స్వమహో దర్శయామాస దేవేభ్యో హి మహాద్భుతమ్ ।

సవిష్ణుభ్యోఽ ఖిలేభ్యశ్చ మహోతికర బాలకః ॥

తం దృష్ట్వా సకలాస్తే వై సాచ్యుతాస్సర్షయస్సురాః ।

విస్మయం ప్రాపురత్యంతం పప్రచ్ఛుస్తం చ బాలకమ్ ॥

కో భవానితి తచ్ఛృత్వా న కించిత్స జగదా హ ।

స్వాలయం జగామాశు గుప్తస్తస్థౌ పూర్వవత్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే కార్తికేయలీలా వర్ణనం నామ తృతీయోఽధ్యాయః ॥

కుమారా! తరువాత ఒకనాడు కృత్తికా పుత్రుడగు ఆ బాలుడు దేవసభకు వెళ్లి చక్కని వృత్తాంతమును ఘటిల్ల జేసెను (36). గొప్ప లీలలను ప్రదర్శించే ఆ బాలకుడు విష్ణువుతో కూడియున్న దేవతలందరికీ తన మహిమను చూపెను (37). అచ్యుతునితో మరియు ఋషులతో గూడియున్న దేవతలు గొప్ప ఆశ్చర్యమును పొంది ఆ బాలకుని ప్రశ్నించిరి (38). నీవెవరివి? అని వారు ప్రశ్నించగా ఆతడేమియూ పలుకకుండగా వెంటనే తన నివాసమునకు వెళ్లి పూర్వమువలెనే రహస్యముగా నుండెను (39).

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో కార్తికేయుని లీలలు అనే మూడవ అధ్యాయము ముగిసినది.

4 కార్తికేయుని కొరకై అన్వేషణ

నారద ఉవాచ ।

దేవ దేవ ప్రజానాథ తతః కిమభవద్విధే ।
వదేదానీం కృపాతస్తు శివలీలా సమన్వితమ్ ॥

నారదుడిట్లు పలికెను –

ఓ దేవ దేవా! ప్రజాపతీ! విధీ! తరువాత ఏమాయెను? శివలీలలతో కూడిన వృత్తాంతమును దయతో ఇప్పుడు చెప్పుము .

బ్రహ్మోవాచ ।

కృత్తికాభిర్గృహీతే వై తస్మిన్ శంభుసుతే మునే ।
కశ్చిత్కాలో వ్యతీయాయ బుబోధ న హిమాద్రిజా ॥
తస్మి న్నవసరే దుర్గా స్మేరానన సరోరుహా ।
ఉవాచ స్వామినం శంభుం దేవ దేవేశ్వరం ప్రభుమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మునీ! కృత్తికలు ఆ శివసుతుని తీసుకు వెళ్లిన తరువాత కొంత కాలము గడిచేను. కాని పార్వతికి ఏమియూ తెలియకుండెను (2). ఆ సమయములో చిరునవ్వుతో ప్రకాశించే ముఖపద్మము గల దుర్గ దేవదేవుడు, సర్వేశ్వరుడు అగు శంభు స్వామితో నీట్లనెను .

పార్వత్యువాచ ।

దేవ దేవ మహాదేవ శృణు మే వచనం శుభమ్ ।
పూర్వపుణ్యాతిభారేణ త్వం మయా ప్రాప్త ఈశ్వర ॥
కృపయా యోగిషు శ్రేష్ఠో విహారైస్తత్పరోఽ భవః ।
రతిభంగః కృతో దేవై స్తత్ర మే భవతా భవ ॥
భూమౌ నిపతితం వీర్యం నోదరే మమ తే విభో ।
కుత్ర యాతం చ తద్దేవ కేన దేవేన నిహ్నుతమ్॥
కథం మత్స్వామినో వీర్యమమోఘం తే మహేశ్వర ।
మోఘం యాతం చ కిం కిం వా శిశుర్జాతశ్చ కుత్రచిత్ ॥

పార్వతి ఇట్లు పలికెను –

దేవదేవా! మహాదేవా! నా శుభవచనమును వినుము. ఓ ఈశ్వరా! అతిశయించిన పూ ార్వపుణ్యవిశేషముచే నీవు నాకు లభించినావు (4). యోగి శ్రేష్ఠుడవగు నీవు దయతో నాతో గలిసి విహారము నందు నిమగ్నమై యుండగా దేవతలు మన విహారమునకు భంగము కలిగించిరి. ఓ శివా! (5) విభో! నీ తేజస్సు నాలో ప్రవేశించలేదు. ఓ దేవా! ఆ తేజస్సు ఏమైనది? ఏ దేవత దానిని దాచినాడు? (6) మహేశ్వరా! అమోఘమగు నా స్వామి యొక్క తేజస్సు వ్యర్థమైనది. ఆ తేజస్సు శిశురూపమును దాల్చినదా? అయినచో, ఆ శిశువు ఎక్కడ?

బ్రహ్మోవాచ ।

పార్వతీవచనం శ్రుత్వా ప్రహస్య జగదీశ్వరః ।
ఉవాచ దేవానాహూయ మునీంశ్చాపి మునీశ్వర ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మునీశ్వరా! ఆ జగదీశ్వరుడు పార్వతి యొక్క మాటలను విని నవ్వి దేవతలను మరియు మునులను ఆహ్వానించి ఇట్లు పలికెను .

మహేశ్వర ఉవాచ ।

దేవాశ్శృణుత మద్వాక్యం పార్వతీవచనం శ్రుతమ్ ।
అమోఘం కుత్ర మే వీర్యం యాతం కేన చ నిహ్నుతమ్ ॥
సభయం నావదత్ క్షిప్రం స చేద్దండం న చార్హతి ।
శక్తౌ రాజా న శాస్తా యః ప్రజా బాధ్యశ్చ భక్షకః ॥
శంభోస్తద్వచనం శ్రుత్వా సమాలోచ్య పరస్పరమ్ ।
ఊచుస్సర్వే క్రమేణైవ త్రస్తాస్తు పురతః ప్రభోః ॥

మహేశ్వరుడిట్లు పలికెను –

దేవతలారా! నా మాటను వినుడు. పార్వతి యొక్క ప్రశ్నను వింటిరి గదా! అమోఘమగు నా తేజస్సు నుండి జన్మించిన శిశువును దాచిన వారెవరు? (9) వెంటనే భయముతో సత్యమును వెల్లడించ లేకపోయిన వ్యక్తి దండమునకు అర్హుడు కాబోడు. దండించవలసిన వానిని ఏ రాజు దండించడో, ఏ రాజు ప్రజాధనమును భక్షించునో, వాడు ప్రజలచే బాధితుడగును (10). శంభుప్రభుని ఆ మాటలను విని పరస్పరము సంప్రదించు కొని వారందరు భయపడుతూ శంభుని ఎదుట వరుసగా నిట్లు పలికిరి .

విష్ణురువాచ ।

తే మిథ్యావాదినస్సంతు భారతే గురుదారికాః ।
గురు నిందా రతాశ్శశ్వత్త్వద్వీర్యం యైశ్చ నిహ్నుతమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను –

భరత ఖండమునందు ఎవరైతే నీ శిశువుని దాచియుంచినారో వారు మిథ్యావాదులు, గురుదారా సమాగమమును చేయువారు, గురువును నిందించుట యందు ఆసక్తి గలవారుగా శాశ్వతముగా నగుదురు గాక.

బ్రహ్మోవాచ।

త్వద్వీర్యం నిహ్నుతం యేన పుణ్యక్షేత్రే చ భారతే ।
స నాన్వితో భవేతత్ర సేవనే పూజనే తవ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

నీ తేజస్సును దాచియుంచిన వ్యక్తి భారత దేశములోని పుణ్య క్షేత్రములో నిన్ను సేవించుటకు, పూజించుటకు అర్హతను గోల్పోవును .

లోకపాలా ఊచుః।

త్వద్వీర్యం నిహ్నుతం యేన పాపినా పతిత భ్రమాత్।

భాజనం తస్య సోఽ త్యంతం తత్తపం కర్మ సంతతిమ్ ॥

లోకపాలురు ఇట్లు పలికిరి –

నీ తేజస్సంజాతుడగు శిశువును దాచిన పాపి పతీతుడగును. వాని తపస్సు, పుణ్య కర్మలు వ్యర్థమగును. వాని సంతానము నష్టమగును.

దేవా ఊచుః ।

కృత్వా ప్రతిజ్ఞాం యో మూఢో నాపాదయతి పూర్ణతామ్ ।

భాజనం తస్య పాపస్య త్వద్వీర్యం యేన నిహ్నుతమ్ ॥

దేవతలిట్లు పలికిరి –

నీ శిశువుని దాచిన వానికి, వాగ్దానమును చేసి నెరవేర్చని మూర్ఖునకు లభించు పాపము చుట్టు కొనును.

దేవపత్న్య ఊచుః ।

యా నిందతి స్వభర్తారం పరం గచ్ఛతి పూరుషమ్ ।

మాతృ బంధు విహీనా చ త్వద్వీర్యం నిహ్నుతం యయా ॥

దేవ పత్నులు ఇట్లు పలికిరి –

ఏ స్త్రీ నీ శిశువును దాచి యుంచునో, అట్టి స్త్రీకి, భర్తను నిందించి పరపురుషునితో సమాగ మమును చేసి తల్లి వైపు బంధువులకు కూడా దూరమైన పాపాత్మురాలి పాపము చుట్టుకొనును.

బ్రహ్మోవాచ।

దేవానాం వచనం శ్రుత్వా దేవదేవేశ్వరో హరః ।

కర్మణాం సాక్షిణశ్చాహ ధర్మాదీన్ సభయం వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

దేవ దేవుడగు శివప్రభుడు దేవతల మాటను విని ధర్ముడు మొదలగు కర్మ సాక్షులనుద్దేశించి భయముతో ఇట్లు పలికెను .

శ్రీ శివ ఉవాచ ।

దేవైర్న నిహ్నుతం కేన తద్వీర్యం నిహ్నుతం ధ్రువమ్ ।
తదమోఘం భగవతో మహేశస్య మమ ప్రభోః ॥
యూయం చ సాక్షిణో విశ్వే సతతం సర్వకర్మణామ్ ।
యుష్మాకం నిహ్నుతం కిం వా కిం జ్ఞాతుం వక్తు మర్హథ ॥

శ్రీ శివుడు ఇట్లు పలికెను -

దేవతలెవ్వరూ నా తేజస్సును దాచిపెట్టలేదు. కాని భగవంతుడను, మహేశ్వరుడను, ప్రభుడను అగు నా అమోఘమగు తేజస్సును ఎవరో ఒకరు దాచి పెట్టినారనుట నిశ్చయము (18). మీరందరు సర్వకర్మలకు సర్వకాలములలో సాక్షులై యున్నారు. మీకు తెలియని దాపరికముండునా? కాన మీరు తెలుసుకున్న సత్యమును చెప్పుడు .

బ్రహ్మోవాచ।

ఈశ్వరస్య వచ శ్శృత్వా సభ్యాం కంపితాశ్చ తే।
పరస్పరం సమాలోక్య క్రమేణోచుః పురః ప్రభోః॥
రతే తు తిష్ఠతో వీర్యం పపాత వసుధా తలే।
మయా జ్ఞాతమమోఘం తచ్ఛంకరస్య ప్రకోపతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఈశ్వరుని మాటను విని వారి సభలో వణికిపోయిరి. వారు ఒకరి ముఖముల నొకరు చూచుకొని ప్రభువు ఎదుట వరుసగా నిట్లు పలికిరి (20). కోపించిన శంకరుని అమోఘమైన తేజస్సారము భూతలముపై పడినది. నాకు అంతవరకు మాత్రమే తెలియుననీ నేను (బ్రహ్మ) చెప్పితిని .

క్షితిరువాచ ।

వీర్యం సోఢుమశక్తాహం తద్వహ్నౌ న్యక్షేపం పురా ।
అతోఽత్ర దుర్వహం బ్రహ్మన్నబలం క్షంతుమర్హసి ॥

ఓ పరమాత్మా ! నేను సహింప శక్యము కాని ఆ తేజస్సును ధరించుటకు శక్తి లేని దాననై అగ్ని యందు నిక్షేపించితిని. నేను అబలను. నన్ను క్షమించవలెను .

వహ్నిరువాచ ।

వీర్యం సోఢుమశక్తోఽహం తవ శంకర పర్వతే ।
కైలాసే న్యక్షిపం సద్యః కపోతాత్మా సుదుస్సహమ్ ॥

అగ్ని ఇట్లు పలికెను -

ఓ శంకరా! పావురము రూపములో నున్న నేను దుస్సహమగు నీ తేజస్సును ధరింప జాలక కైలాస పర్వతమునందు వెను వెంటనే నిక్షేపించితిని .

గిరిరువాచ ।

వీర్యం సోఢుమశక్తోఽహం తవ శంకర లోకప।

గంగాయాం ప్రాక్షిపం సద్యో దుస్సహం పరమేశ్వర ॥

పర్వతము ఇట్లు పలికెను -

లోకములను రక్షించు ఓ శంకరా! పరమేశ్వరా! దుస్సహమగు నీ తేజస్సును సహింప జాలక నేను వెంటనే గంగ యందు నిక్షేపించితిని .

గంగో వాచ।

వీర్యం సోఢు మశక్తాహం తవ శంకర లోకప।

వ్యాకులాఽతి ప్రభో నాథ న్యక్షపం శరకాననే ॥

గంగ ఇట్లు పలికెను —

లోకములను రక్షించు ఓ శంకరా! ప్రభూ! నాథా! నీ తేజస్సును సహింపజాలని నేను చాల కంగారు పడి రెల్లుగడ్డి యందు నిక్షేపించితిని .

వాయురువాచ ।

శరేషు పతితం వీర్యం సద్యో బాలో బభూవ హ ।

అతీవ సుందరశ్శంభో స్వర్నద్యాః పావనే తటే ॥

వాయువు ఇట్లు పలికెను -

ఓ శంభూ! ఆ తేజస్సు రెల్లు గడ్డి యందు వెంటనే బాలకుడాయెను. గంగానదీపావన తీరమునందు ఆ సుందర బాలకుడు మిక్కిలి ప్రకాశించెను .

సూర్య ఉవాచ ।

రుదంతం బాలకం దృష్ట్వా గమమస్తాచలం ప్రభో ।

ప్రేరితః కాల చక్రేణ నిశాయాం స్థాతుమక్షమః ॥

సూర్యుడిట్లు పలికెను -

ఓ ప్రభూ! కాలచక్రముచే ప్రేరితుడనగు నేను ఏడ్చుచున్న బాలకుని చూచి రాత్రియందు అచట నిలిచి యుండుటకు సామర్థ్యము లేనివాడనగుటచే అస్తాద్రికి వెళ్లితిని.

చంద్ర ఉవాచ ।

రుదంతం బాలకం ప్రాప్య గృహీత్వా కృత్తికాగణః ।

జగామ స్వాలయం శంభో గచ్ఛన్ బదరికాశ్రమమ్ ॥

చంద్రుడిట్లు పలికెను -

ఓ శంభూ! బాలుడు ఏడ్చు చుండుటను గాంచి కృత్తికలు తీసుకొని బదరికాశ్రమములోని తమ గృహమునకు వెళ్లిరి .

జలమువాచ ।

అముం రుదంతమానీయ స్తన్యపానేన తాః ప్రభో ।

వర్ధయామాసురీశస్య సుతం తవ రవి ప్రభమ్ ॥

జలాధి దేవత ఇట్లు పలికెను -

ఓ ప్రభూ! వారు సూర్యకాంతితో వెలుగొందే ఆ శివసుతుని ఏడ్చుచుండగా తీసుకొని వెళ్లి స్తన్యము నిచ్చి పెంచిరి .

సంధ్యోవాచ ।

అధునా కృత్తికానాం చ వనం తం పోష్య పుత్రకమ్ ।

తన్నామ చక్రుస్తాః ప్రేమ్ణా కార్తికశ్చేతి కౌతుకాత్ ॥

సంధ్య ఇట్లు పలికెను -

ఆ కృత్తికలు అడవిలో దొరికిన ఆ బాలకుని ప్రేమతో పోషించి, ఆతనికి ఉత్సాహముతో కార్తికుడని పేరు పెట్టిరి .

రాత్రిరువాచ ।

న చక్రుర్బాలకం తాశ్చ లోచనానామ గోచరమ్ ।

ప్రాణేభ్యోఽపి ప్రీతిపాత్రం యః పోష్టా తస్య పుత్రకః ॥

రాత్రి ఇట్లు పలికెను -

వారా బాలకుని తమ దృష్టి పథమునుండి తప్పుకోని విధముగా పెంచిరి. ఆ బాలకు◌డు వారికి ప్రాణముల కంటే ఎక్కువ ప్రియమయ్యెను. ఎవరు శిశువును పోషించెదరో, వారికే ఆ శిశువు పుత్రుడగును.

దినమువాచ।

యాని యాని చ వస్త్రాణి భూషణాని వరాణి చ ।

ప్రశంసితాని స్వాదూని భోజయామాసుదేవ తమ్ ॥

దినాధి దేవత ఇట్లు పలికెను -

వారా బాలకునిచే శ్రేష్ఠములగు వస్త్రములను, అలంకారములను ఏరి కోరి ధరింపజేసిరి. రుచ్యములు, శ్రేష్ఠములు అగు పదార్థములను తినిపించిరి .

బ్రహ్మోవాచ ।

తేషాం తద్వచనం శ్రుత్వా సంతుష్టః పురసూదనః ।

ముదం ప్రాప్య దదౌ ప్రీత్యా విప్రేభ్యో బహుదక్షిణమ్ ॥

పుత్రస్య వార్తాం సంప్రాప్య పార్వతీ హృష్ట మానసా ।

కోటి రత్నాని విప్రేభ్యో దదౌ బహుధనాని చ ॥

లక్ష్మీ సరస్వతీ మేనా సావిత్రీ సర్వయోషితః ।

విష్ణుస్సర్వే చ దేవాశ్చ బ్రాహ్మణేభ్యో దదుర్ధనమ్ ॥

ప్రేరితస్స ప్రభుర్దేవైర్మునిభిః పర్వతైరథ ।

దూతాన్ ప్రస్థాపయామాస స్వపుత్రో యత్ర తాన్ గణాన్॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

త్రిపురారి యగు శివుడు వారి ఆ మాటలను విని ఆనందించి బ్రాహ్మణులకు ప్రీతితో అనేక దక్షి ణల నిచ్చెను (33). పుత్రుని వార్తను వినిన పార్వతి అంతరంగములో మిక్కిలి సంతసించి బ్రాహ్మణులకు కోటి రత్నములను, వివిధ ధనములను ఇచ్చేను (34). లక్ష్మీ సరస్వతి, మేన, సావిత్రి, మరియు ఇతర దేవతా స్త్రీలు, విష్ణువు మొదలుగా గల సర్వ దేవతలు బ్రాహ్మణులకు ధనము నిచ్చిరి (35). తరువాత దేవతలు, మునులు, పర్వతములు ప్రోత్సహించగా, ఆ ప్రభుడు తన పుత్రుడు ఉన్న చోటికి గణములను దూతలుగా పంపెను .

వీర భద్రం విశాలాక్షం శంకుకర్ణం కరాక్రమమ్ ।

నందీశ్వరం మహాకాలం వజ్రదంష్టం మహోన్మదమ్ ॥

గోకర్ణాస్యం దధిముఖం జ్వలదగ్ని శిఖోపమమ్ ।

లక్షం చ క్షేత్ర పాలానాం భూతానాం చ త్రిలక్షకమ్ ॥

రుద్రాంశ్చ భైరవాంశ్చైవ శివతుల్య పరాక్రమాన్ ।

అన్యాంశ్చ వికృతాకారానసంఖ్యా నపి నారద ॥

తే సర్వే శివదూతాశ్చ నానాశస్త్రాస్త్ర పాణయః ।

కృత్తికానాం చ భవనం వేష్టయామాసురుద్ధతాః ॥

వీరభద్రుని; విశాలాక్షుని, శంకుకర్ణుని, కరాక్రముని, నందీశ్వరుని, మహాకాలు ని, వజ్రదంష్ట్రుని, మహోన్మదుని (37), గోకర్ణాస్యుని, దధీముఖుని, అగ్ని జ్వాలలవలె ప్రకాశించు లక్ష క్షేత్ర పాలకులను, మూడు లక్షల భూతములను (38), రుద్రులను, శివునితో సమానమగు పరాక్రమము గల భైరవులను, వికృతరూపము గల ఇతరులను లెక్కలేనంత మందిని పంపేను. ఓ నారదా! (39) అనేక శస్త్రాస్త్రములను చేతులయందు ధరించి గర్వించి యున్న ఆ శివదూతలు అందరు కృత్తికల భవనమును చుట్టు ముట్టిరి .

దృష్ట్వా తాన్ కృత్తికాస్సర్వా భయవిహ్వల మానసాః ।

కార్తికం కథయామాసుర్జ్వలంతం బ్రహ్మతేజసా ॥

ఆ కృత్తికలు వారిని చూచి భయముతో కంగారుతో నిండిన మనస్సు గలవారై, బ్రహ్మ తేజస్సుతో వెలిగి పోవుచున్న కార్తికునితో చెప్పిరి.

కృత్తికా ఊచుః ।

వత్స సైన్యానసంఖ్యాని వేష్టయామాసురాలయమ్ ।

కిం కర్తవ్యం క్వ గంతవ్యం మహా భయముపస్థితమ్ ॥

కృత్తికలిట్లు పలికిరి –

కుమారా! లెక్క లేనన్ని సైన్యములు ఇంటిని చుట్టు ముట్టినవి. ఏమి చేయవలెను? ఎచటకు పోవలెను? గొప్ప భయము సంప్రాప్తమైనది .

కార్తికేయ ఉవాచ ।

భయం త్యజత కల్యాణ్యో భయం కిం వా మయి స్థితే ।

దుర్నివార్యోఽస్మి బాలశ్చ మాతరః కేన వార్యతే ॥

కార్తికేయుడిట్లు పలికెను –

ఓ మంగళ మూర్తులారా! భయమును విడనాడుడు. నేను ఉండగా భయమేల? తల్లు◌ులారా! నేను ఆప శక్యము గాని బాలకుడను. నన్ను ఎవరు ఆపగలరు?

బ్రహ్మోవాచ।

ఏతస్మిన్నంత తత్ర సైన్యేంద్రో నందికేశ్వరః ।

పురతః కార్తికేయస్యోపవిష్ట స్సమువాచ హ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఇంతలో సేనాధి పతియగు నందీశ్వరుడు అచట కార్తికేయుని ఎదుట గూర్చుండి ఇట్లు పలికెను .

నందీశ్వర ఉవాచ ।

భ్రాతః ప్రవృత్తిం శృణు మే మాతరశ్చ శుభావహామ్ ।

ప్రేరితోఽహం మహే శేన సంహర్తా శంకరేణ చ ॥

కైలాసే సర్వదేవాశ్చ బ్రహ్మా విష్ణు శివాదయః ।

సభాయాం సంస్థితాస్తాత మహత్యుత్సవ మంగలే ॥

తదా శివా సభాయాం వై శంకరం సర్వశంకరమ్ ।

సంబోధ్య కథయామాస తవాన్వేషణ హేతుకమ్ ॥

పప్రచ్ఛ తాన్ శివో దేవాన్ క్రమాత్త్వత్ప్రాప్తి హేతవే ।

ప్రత్యుత్తరం దదుస్తే తు ప్రత్యేకం చ యథోచితమ్ ॥

నందీశ్వరుడిట్లు పలికెను –

ఓ తల్లులారా! సోదరా! నా వృత్తాంతమును చెప్పెదను. వినుము. లయకర్త, మహేశ్వ్వరుడు అగు శంకరుడు నన్ను పంపినాడు (45). కుమారా! బ్రహ్మ విష్ణు శివులు, సమస్త దేవతలు కైలాసమునందు మహోత్సాహముతో మంగళకరమగు సందర్భములో సభను దీర్చి యున్నారు (46). అపుడు పార్వతి సభ యందు సర్వులకు శుభమును కలిగించే శంకరుని సంబోధించి నిన్ను వెతికించు మని చెప్పెను (47). అపుడు శివడు దేవతలను నీ గురించి ప్రశ్నించగా, వారు ఒకరి తరువాత మరియొకరు సముచితమగు సమాధానముల నిచ్చిరి.

త్వామత్ర కృత్తికాస్థానే కథయామాసురీశ్వరమ్ ।

సర్వే ధర్మాదయో ధర్మా ధర్మస్య కర్మ సాక్షిణః ॥

ప్రబభూవ రహః క్రీడా పార్వతీ శివయోః పురా ।

దృష్టస్య చ సురేశ్శంభోర్వీర్యం భూమౌ పపాత హ ॥

భూమిస్తదక్షిపద్వహ్నౌ వహ్ని శ్చాద్రౌ స భూధరః ।

గంగాయాం సాక్షిపద్వేగాత్ తరంగైశ్శరకాననే ॥

తత్ర బాలోఽభవస్త్వం హి దేవకార్య కృతే ప్రభుః ।

తత్ర లబ్ధః కృత్తికాభిస్త్వం భూమిం గచ్ఛ సాంప్రతమ్ ॥

ధర్మా ధర్మములగు కర్మలకు సాక్షులుగా ఉండే ధర్ముడు మొదలగు వారందరు ఈశ్వరునితో నీవు కృత్తికల గృహములో ఇచట ఉన్నావని చెప్పిరి (49). పూర్వము పార్వతీ పరమేశ్వరులు ఏకాంతములో విహరించు చుండిరి. దేవతలు వారి ఏకాంతమునకు భంగము కలిగించగా శివుని తేజస్సు భూమికి సంక్రమించేను (50). భూమీ అగ్ని యందు, అగ్ని కైలాస పర్వతమునందు, కైలాసుడు గంగయందు, గంగ తన తరంగముల వేగముచే రెల్లు గడ్డి వనమునందు నిక్షేపించిరి (51). అపుడు సమర్థుడవగు నీవు దేవకార్యము కొరకై బాలుడవై జన్మించితివి. కృత్తికలు నిన్ను అచట కనుగొనిరి. ఇప్పుడ నీవు కైలాసమునకు వెళ్లుము.

తవాభిషేకం శంభుస్తు కరిష్యతి సురైస్సహ ।

లప్స్యసే సర్వశస్త్రాణి తారకాఖ్యం హనిష్యసి ॥

పుత్రస్త్వం విశ్వసంహర్తు స్త్వాం ప్రాప్తుం చాక్షమా ఇమాః ।

నాగ్నిం గోప్తుం యథాశక్త శ్శుష్క వృక్షస్స్వ కోటరే ॥

దీప్త వాంస్త్వం చ విశ్వేషు నాసాం గేహేషు శోభసే ।

యథా పతన్మహాకూపే ద్విజరాజో న రాజతే ॥

కరోషి చ యథాఽ లోకం నాఽఽచ్ఛన్నోఽస్మాసు తేజసా ।

యథా సూర్యః కలాచ్ఛన్నో న భవేన్మానవస్య చ ॥

శంభుడు దేవతలతో గూడి నీకు అభిషేకమును చేయగలడు. నీకు ఆయుధములన్నియు లభించగలవు. తారకాసురుని సంహరించగలవు. నీవు జగత్తును లయము చేయు రుద్రుని కుమారుడవు. నిన్ను దాచే సామర్థ్యము ఈ కృత్తికలకు లేదు. ఎండిన మ్రాను తన తొర్రలో అగ్నిని దాచియుంచలేదు.

బ్రహ్మాండములన్నింటిలో అధిక ప్రకాశము గల. నీవు వీరి ఇంటిలో నుండుట బాగుండలేదు. నూతిలో నున్న మదపుటేనుగు ప్రకాశించదు. మానవుని దృష్టికి సూర్యుడు కానరాకుండగా చంద్రకాంతి కప్పి వేయజాలదు. అటులనే నీ తేజస్సు నిన్ను దాగి ఉండనీయదు. నీవు మా సన్నిధికి రమ్ము.

విష్ణుస్త్వం జగతాం వ్యాపీ నాన్యో జాతోఽసి శాంభవ ।
యథా న కేషాం వ్యాప్యం చ తత్సర్వం వ్యాపకం నభః ॥
యోగీంద్రో నానులిప్తశ్చ భాగీ చేత్పరిపోషణే ।
నైవ లిప్తో యథాత్మా చ కర్మయోగేషు జీవినామ్ ॥
విశ్వారంభస్త్వమీశశ్చ నాసు తే సంభవేత్ స్థితిః ।
గుణానాం తేజసాం రాశిర్యథాత్మానం చ యోగినః ॥
భ్రాతర్యే త్వాం న జానంతి తే నరా హతబుద్ధయః ।
నాద్రియంతే యథా భేకాస్త్వేకవాసాశ్చ పంకజాన్ ॥

ఓ శంభుపుత్రా! జగత్తులను వ్యాపించి యుండు విష్ణువు నీవే. నీ వంటి వాడుః మరియొకడు పుట్టలేదు. పరిచ్ఛిన్నములగు వస్తువులనన్నిటినీ ఆకాశము వ్యాపించి యుండు తీరున నీవు సర్వమును వ్యాపించెదవు. కానీ, జ్ఞానులు కర్మలనాచరించు చున్ననూ కర్మఫలముతో సంగమును పొందని తీరున, యోగీంద్రుడవగు నీకు కూడా సంసారలేపము లేదు. జగత్తును పోషించు నీవు జగత్తుతో సంపర్కమును పొందవు. యోగి యొక్క ఆత్మ త్రిగుణాతీతమై యుండును. అటులనే ఈ జగత్తును సృజించి రక్షించే తేజోరాశి వగు నీవు ఈ త్రిగుణములకు అంతర్గతుడవై లేవు . ఓ సోదరా! నిన్ను ఎరుంగని మానవులు భ్రష్టమైన బుద్ధి గలవారు. కప్పలు, పద్మములు ఒకే సరస్సులో నుండును. కాని కప్పలు పద్మములను ఆదరించవు.

కార్తికేయ ఉవాచ ।

భ్రాతస్సర్వం విజానాసి జ్ఞానం త్రైకాలికం చ యత్ ।

జ్ఞానీ త్వం కా ప్రశంసా తే యతో మృత్యుంజయా శ్రితః ॥

కర్మణా జన్మ యేషాం వా యాసు యాసు చ యోనిషు ।

తాసు తే నిర్వృతిం భ్రాతః ప్రాప్నువంతీహ సాంప్రతమ్ ॥

కృత్తికా జ్ఞానవత్యశ్చ యోగిన్యః ప్రకృతేః కలాః ।

స్తన్యేనాసాం వర్ధితోఽహ ముపకారేణ సంతతమ్ ॥

ఆసామహం పోష్యపుత్రో మద్వంశ్యా యోషితస్త్విమాః ।

తస్యాశ్చ ప్రకృతే రంశాస్త తస్తత్స్వామి వీర్యజః ॥

కార్తికేయుడిట్లు పలికెను -

సోదరా! నీకు సర్వము దెలియును. నీవు త్రికాల జ్ఞానీ. మృత్యుంజయుడగు శివుని ఆశ్రయించిన నిన్ను ఏమని ప్రశంసించవలెను? సోదరా! ప్రాణులు తమ పూర్వకర్మాను సారముగా ఏయే యోనులయందు జన్మింతురో, వాటి యందే ఆనందమును పొందుచుందురు. ప్రకృతి యొక్క అంశములగు ఈ కృత్తికలు జ్ఞానము గల యోగినులు. నేను వీరి స్తన్యము చేత, మరియు వీరు చేసిన నిరంతర సేవ చేత పెరిగి పెద్దవాడనైతిని. నేను వీరి పెంపుడు కొడుకును. ఈ స్త్రీలు నా వంశమునకు చెందిన వారే. వీరు ఆ ప్రకృతి యొక్క అంశలు. నేను ఆ స్వామి యొక్క తేజస్సు నుండి జన్మించితిని.

న మద్భంగో హి శైలేంద్రకన్యయా నందికేశ్వర ।

సా చ మే ధర్మతో మాతో యథేమాస్సర్వ సమ్మతాః ॥

శంభునా ప్రేషితస్త్వం చ శంభోః పుత్రసమో మహాన్ ।

ఆగచ్ఛామి త్వయా సార్ధం ద్రక్ష్యామి దేవతాకులమ్ ॥

ఇత్యేవముక్త్వా తం శీఘ్రం సంబోధ్య కృత్తికా గణమ్ ।

కార్తికేయః ప్రతస్థే హి సార్ధం శంకరపార్షదైః ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమార ఖండే

కార్తికేయాన్వేషణం నామ చతుర్థోఽధ్యాయః ॥

ఓ నందీశ్వరా! పార్వతితో నా బంధుత్వమునకు భంగము లేదు. ఆమె నాకు ధర్మసిద్ధమైన తల్లి. వీరు కూడా నాకు తల్లులు అను విషయము సర్వసమ్మతము. నిన్ను శంభుడు పంపెను. మహాత్ముడవగు నీవు శంభుని పుత్రునితో సమానమైన వాడవు. నేను నీతో వచ్చి దేవతలనందరినీ చూచెదను. ఆతనితో ఇట్లు పలికి కార్తికేయుడు కృత్తికల అనుమతిని పొంది శంకరుని గణములతో బాటు పయనమయ్యెను.

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమారఖండములో కార్తికేయుని వెదుకుట అనే నాల్గవ అధ్యాయము ముగిసినది.

5 కుమారాభిషేకము

బ్రహ్మోవాచ ।

ఏతస్మిన్నంతరే తత్ర దదర్శ రథ ముత్తమమ్ ।
అద్భుతం శోభితం శశ్వత్ విశ్వకర్మ వినిర్మితమ్ ॥
శతచక్రం సువిస్తీర్ణం మనోయాయి మనోహరమ్ ।
ప్రస్థాపితం చ పార్వత్యా వేష్టితం పార్షదైర్వరైః ॥
సమారోహత్తతోఽనంతో హృదయేన విదూయతా ।
కార్తికః పరమ జ్ఞానీ పరమేశాన వీర్యజః ॥
తదైవ కృత్తికాః ప్రాప్య ముక్త కేశ్య శ్శుచాతురాః ।
ఉన్మత్తా ఇవ తత్రైవ వక్తు మారేభిరే వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఇంతలో ఉత్తమమైనది, అద్భుతమైనది, నిత్యశోభ గలది, విశ్వకర్మచే నిర్మించబడినది, వంద చక్రములు గలది, మిక్కిలి విస్తీర్ణమైనది, మనోవేగముతో పయనించునది, మనోహరమైనది, పార్వతిచే పంపబడినది, శ్రేష్ఠగణములచే చుట్టు వారబడి యున్నది అగు రథము అచట కనబడెను. అనంతుడు, గొప్ప జ్ఞాని, పరమేశ్వర తేజస్సంభూతుడు అగు కార్తీకుడు దుఃఖముతో నిండిన హృదయముతో రథము నేక్కెను. అదే సమయములో దుఃఖపీడితలైన కృత్తికలు ఉన్మత్త స్త్రీ లవలె జుట్టు విరబోసుకొని అచటకు వచ్చి ఇట్లు పలికిరి.

కృత్తికా ఊచుః ।

విహాయాస్మాన్ కృపాసింధో గచ్ఛసి త్వం హి నిర్దయః ।
నాయం ధర్మో మాతృవర్గాన్ పాలితో యత్ సుతస్త్యజేత్ ॥
స్నేహేన వర్ధితోఽస్మాభిః పుత్రోఽస్మాకం చ ధర్మతః ।
కిం కుర్మః క్వ చ యాస్యామో వయం కిం కరవామ హ ॥
ఇత్యుక్త్వా కృత్తికాస్సర్వాః కృత్వా వక్షసి కార్తికమ్ ।
ద్రుతం మూర్ఛామవాపుస్తాస్సుత విచ్ఛేద కారణాత్ ॥

కృత్తికలిట్లు పలికిరి -

ఓ దయాసముద్రా! నీవు నిర్దయుడవై మమ్ములను విడచి వెళ్లుచున్నావు. పెంచిన తల్లులను ఈ తీరున కుమారుడు విడిచి వెళ్లుట ధర్మము కాదు (5). నిన్ను మేము ప్రేమతో పెంచినాము గనుక, ధర్మము ప్రకారంగా నీవు మా కుమారుడవు: మేము ఏమి చేయుదుము? ఎచటకు వెళ్లేదము? ఇట్లు పలికి ఆ కృత్తికలందరు కార్తీకుని గుండెలకు హత్తు కొని కుమారుని వియోగము కారణంగా వెంటనే మూర్ఛిల్లిరి.

తాః కుమారో బోధయిత్వా అధ్యాత్మ వచనేన వై ।

తాభిశ్చ పార్షదైస్సార్ధ మారురోహ రథం మునే ॥

దృష్ట్వా శ్రుత్వా మంగలాని బహూని సుఖదాని వై ।

కుమారః పార్ష దైస్సార్ధం జగామ పితృమందిరమ్ ॥

దక్షేణ నందియుక్తశ్చ మనోయాయి రథేన చ ।

కుమారః ప్రాప కైలాసం న్యగ్రోధాక్షయ మూలకే ॥

తత్ర తస్థౌ కృత్తి కాభిః పార్షద ప్రవరైస్సహ ।

కుమారశ్శాంకరిః ప్రీతో నానాలీలా విశారదః ॥

ఓ మునీ! కుమారుడు వారికి అధ్యాత్మ వచనములను బోధించి, వారిని దోడ్కొని శివగణములతో బాటు రథము నధిష్ఠించెను. కుమారుడు శివగణములతో బాటు అనేక సుఖకరములగు మంగళములను చూస్తూ, వింటూ, తండ్రి యొక్క మందిరమునకు వెళ్లెను, కుమారుడు మనో-వేగముతో పయనింప సమర్థమగు రథముపై నందీశ్వరునితో గూడి అక్షయవట వృక్ష మూలము. నందు గల కైలాసమును చేరెను. అనేక లీలలను ప్రదర్శించుటలో సమర్థుడగు ఆ శివ పుత్రుడైన కుమారుడు కృత్తికలతో, శివగణములతో కూడి ఆనందముగా అచట ఉండేను.

తదా సర్వే సురగణా ఋషయస్సిద్ధ చారణాః ।

విష్ణునా బ్రహ్మణా సార్ధం సమాచఖ్యు స్తదాగమమ్ ॥

తదా దృష్ట్వా చ గాంగేయం యయౌ ప్రముదితశ్శివః ।

అన్యైస్సమేతో హరిణా బ్రహ్మణా చ సురర్షిభిః ॥

శంఖాశ్చ బహవో నేదుర్భేరీతూర్యాణ్యనేకశః ।

ఉత్సవస్సు మహానాసీద్దేవానాం తుష్ట చేతసామ్ ॥

తదానీమేవ తం సర్వే వీరభద్రాదయో గణాః ।

కుర్వంతస్స్వన్వయుః కేళిం నానాతాల ధరస్వరాః ॥

అపుడు దేవతా గణములు, ఋషులు, సిద్ధులు, చారణులు అందరు విష్ణువుతో బ్రహ్మతో గూడి కుమారుని రాకను శివునకు చెప్పిరి. అపుడు గొప్ప హర్షముతో గూడిన శివుడు విష్ణు బ్రహ్మలతో, దేవతలతో, ఋషులతో మరియు ఇతరులతో కలిసి కుమారునిచూచి వెళ్లాను. అనేక శంఖములు, భేరీలు, తూర్యములు వివిధరీతులలో మ్రోగింపబడినవి. ఆనందముతో నిండిన మనస్సులు గల దేవతలు గొప్ప ఉత్సవమును చేసిరి . అదే సమయములో వీరభద్రుడు మొదలగు గణములన్నియూ ఆడుతూ పాడుతూ అనేక తోలములను వాయించుచూ శివుని వెనుక నడచిరి.

స్తావకాస్సూయమానాశ్చ చక్రుస్తే గుణకీర్తనమ్ ।
జయశబ్దం నమశ్శబ్దం కుర్వాణాః ప్రీతమానసాః ॥
ద్రష్టుం యయుస్తం శరజం శివాత్మజ మనుత్తమమ్ ॥
పార్వతీ మంగలం చక్రే రాజమార్గం మనోహరమ్ ।
పద్మరాగాది మణీభిస్సంస్కృతం పరితః పురమ్ ॥
పతిపుత్ర వతీభిశ్చ సాధ్వీభిస్త్రీ భిరన్వితా ।
లక్ష్మ్యాదిత్రింశద్దేవీశ్చ పురః కృత్వా సమాయయౌ ॥

సంతసించిన మనస్సులు గలవారు, ఇతరులచే స్తుతింపబడుచున్నవారు అగు శివగణములు జయశబ్దములను, నమశ్శబ్దములను పలుకుతూ శివుని గుణములను కీర్తిస్తూ స్తుతించిరి. సర్వశ్రేష్ఠుడు, రెల్లుగడ్డి యందు పుట్టినవాడు అగు ఆ శివపుత్రుని చూచుటకు వారు వెళ్లిరి. పార్వతి నగరమంతటా రాజమార్గమును పద్మరాగము మొదలగు మణులచే అలంకరింపజేసి, సుందరముగా మంగళకరముగా చేసెను. ఆమె భర్త, పుత్రులు గల పతివ్రతలగు స్త్రీలతో కూడియున్నదై, లక్ష్మి మొదలగు ముప్పది దేవీమూర్తులు ఎదుట నడువగా విచ్చేసెను.

రంభాద్యప్సరసో దివ్యాస్సస్మితా వేషసంయుతాః ।
సంగీతనర్తనపరా బభూవుశ్చ శివాజ్ఞయా ॥
యే తం సమీక్షయామాసుర్గాంగేయం శంకరోపమమ్ ।
దదృశుస్తే మహత్తేజో వ్యాప్త మాసీజ్జగత్త్రయే ॥
తత్తేజసావృతం బాలం తప్త చామీకర ప్రభమ్ ।
వవందిరే ద్రుతం సర్వే కుమారం సూర్యవర్చసమ్ ॥
జహర్షుర్వినత స్కంధా నమశ్శబ్ద రతాస్తదా ।
పరివార్యో పతస్థుస్తే వామ దక్షిణమాగతాః ॥

శివుని ఆజ్ఞచే రంభ మొదలగు అప్సరసలు దివ్యవేషములను ధరించి నవ్వుతూ పాడుతూ నర్తించిరి. శంకరునితో పోల్చదగిన గంగా పుత్రుడగు కుమారుని చూచినవారందరు ముల్లోకములలో వ్యాపించు చున్న గొప్ప తేజస్సును చూచిరి. అట్టి తేజస్సుచే చుట్టు వారబడి యున్నవాడు, బాలుడు, పుటము పెట్టిన బంగారము వంటి కాంతి గలవాడు, సూర్యునితో సమమగు వర్చస్సు గలవాడు అగు కుమారునకు అందరు వెంటనే నమస్కరించిరి. వారు ఆతని ఎడమ వైపున, కుడి వైపున చేరి శిరస్సులను వంచి నమస్కరిస్తూ నమశ్శబ్దమును పలుకుతూ నిలబడిన వారై హర్షమును పొందిరి.

అహం విష్ణుశ్చ శక్రశ్చ తథా దేవాదయోఽ ఖిలాః ।

దండవత్పతితా భూమౌ పరివార్య కుమారకమ్ ॥

ఏతస్మిన్నంతరే శంభుర్గిరిజా చ ముదాన్వితా ।

మహోత్సవం సమాగమ్య దదర్శ తనయం ముదా ॥

పుత్రం నిరీక్ష్య చ తదా జగదేక బంధుః ప్రీత్యాన్వితః పరమయా పరయా భవాన్యా ।

స్నేహాన్వితో భుజగభోగయుతో హి సాక్షాత్ సర్వేశ్వరః పరివృతః ప్రమథైః పరేశః ॥

అథ శక్తి ధరస్స్కందో దృష్ట్వా తౌ పార్వతీ శివౌ ।

అవరుహ్యా రథాత్తూర్ణం శిరసా ప్రణనామ హ ॥

నేను, విష్ణువు, ఇంద్రుడు, మరియు సర్వదేవతలు కుమారుని చుట్టు ముట్టి భూమిపై దండమువలె సాష్టాంగ ప్రణామమును చేసితిమీ. ఇంతలో శివుడు, మహానందముతో నున్న పార్వతియు కలిసి మహోత్సవపురస్సరముగా విచ్చేసి ఆనందముతో కుమారుని చూచిరి. జగత్తునకు ఏకైక బంధువు, ప్రేమ స్వరూపుడు, పాములే అలంకారముగా గలవాడు, పరమాత్మ అగు శివుడు పరాభట్టారిక యగు భవానీతో గూడి పుత్రుని గాంచి చాల ఆనందించెను. అపుడు శక్తిని ధరించియున్న స్కందుడు ఆ పార్వతీ పరమేశ్వరులను చూచి రథము నుండి వెను వెంటనే క్రిందకు దిగి శిరస్సు వంచి నమస్కరించెను.

ఉపగుహ్యా శివః ప్రీత్యా కుమారం మూర్ధ్ని శంకరః ।

జఘ్రౌ ప్రేమ్ణా పరమేశానః ప్రసన్న స్నేహకర్తృకః ॥

ఉపగుహ్యా గుహం తత్ర పార్వతీ జాతసంభ్రమా ।

ప్రస్నుతం పాయయామాస స్తనం స్నేహపరిప్లుతా ॥

తదా నీరాజితో దేవై స్వకలత్రైర్ముదానితైః ।

జయశబ్దేన మహతా వ్యాప్తమాసీన్నభస్స్థలమ్ ॥

ఋషయో బ్రహ్మఘోషేణ గీతేనైవ చ గాయకాః ।

వాద్యైశ్చ బహవస్తత్రో పతస్థుశ్చ కుమారకమ్ ॥

మంగళకరుడు, పరమేశ్వరుడు, స్నేహ స్వరూపుడు అగు శివుడు ప్రసన్నుడై ప్రేమతో కుమారుని కౌగిలించు కొని శిరస్సుపై ముద్దిడెను. మిక్కిలి తొందరతో కూడిన పార్వతి గుహుని కౌగిలించుకొని ప్రేమతో నిండిన హృదయము గలదై స్తన్యము నిచ్చెను. అపుడు దేవతలు భార్యలతో గూడి ఆనందముతో నీరాజనమిచ్చిరి. ఆకాశము జయఘోషతో నిండి పోయెను. ఋషులు వేదధ్వనితో, గాయకులు గానము చేయుచూ, అనేకులు వాద్యములతో కుమారుని వద్దకు విచ్చేసిరి.

స్వాంకమా రోప్య తదా మహేశః కుమారకం తం ప్రభయా సముజ్జ్వలమ్ ।

బభౌ భవానీపతిదేవ సాక్షాత్ శ్రియాన్వితః పుత్రవతాం వరిష్ఠః ॥

కుమారస్స్వగణై స్సార్ధమాజగామ శివాలయమ్ ।

శివాజ్ఞయా మహోత్సాహై స్సహ దేవైర్మహాసుఖీ ॥

దంపతీ తౌ తదా తత్రైకపద్యేన విరేజతుః ।

వివంద్యమానా వృషిభిరావృతౌ సురసత్తమైః ॥

కుమారః క్రీడయామాస శివోత్సంగే ముదాన్వితః ।

వాసుకిం శివకంఠస్థం పాణిభ్యాం సమపీడయత్ ॥

భవానీ పతియగు మహేశ్వరుడు అపుడు దివ్య కాంతులతో వెలుగొందుచున్న కుమారుని తన తొడపై కూర్చుండ బెట్టుకొనెను. కుమారుడు కూర్చుండుటచే సాక్షాత్తు శివుడు శోభను పొంది పుత్రుడు గలవారిలో శ్రేష్ఠుడాయెను . మహాసుఖమును పొందిన కుమారుడు శివుని ఆజ్ఞచే మహోత్సాహవంతులగు తన గణములతో మరియు దేవతలతో గూడి శివుని మందిరమునకు విచ్చేసెను. దేవతోత్తములు చుట్టు వారియుండగా, ఋషులు నమస్కరించు చుండగా ఒక్కచోటనున్న ఆ ఇద్దరు దంపతులు అపుడెంతయో ప్రకాశించిరి. కుమారుడు శివుని ఒడిలో ఆనందముతో నాడు కొనెను. శివుని కంఠము నందున్న వాసుకిని చేతులతో పీడించెను.

ప్రహస్య భగవాన్ శంభుశ్శశంస గిరిజాం తదా ।

నిరీక్ష్య కృపయా దృష్ట్యా కృపాలుర్లీలయా కృతిమ్ ॥

మందస్మితేన చ తదా భగవాన్మహేశః ప్రాప్తో ముదం చ పరమాం గిరిజాసమేతః ।

ప్రేమ్ణా స గద్గదగిరో జగదేకబంధుః నోవాచ కించన విభుర్భువనైక భర్తా ॥

అథ శంభుర్జగన్నాథో హృష్టో లౌకిక వృత్తవాన్ ।

రత్నసింహాసనే రమ్యే వాసయామాస కార్తికమ్ ॥

వేదమంత్రాభి పూతైశ్చ సర్వతీర్థోద పూర్ణకైః ।

సద్రత్నకుంభశతకైస్స్నాపయామాస తం ముదా ॥

దయానిధియగు శంభుడు దయా దృష్టితో ఆ బాలుని చూచి నవ్వి గిరిజతో ఆ విషయమును చెప్పెను. శివుడు లీలచేత ఆ ఆకారమును ధరించెను. అపుడు పార్వతీ సమేతుడు, జగత్తునకు ఏకైక బంధువు, సర్వవ్యాపి, ముల్లోకములకు ఏకైక ప్రభుడు అగు మహేశ్వర భగవానుడు మహానందమును పొంది చిరునవ్వులను వెదజల్లెను. ప్రేమచే కంఠము బొంగురుపోవుట వలన ఆయన ఏమియూ మాటలాడలేదు. అపుడు జగన్నాథుడగు శంభుడు లోకాచారము ననుసరించి ఆనందముతో కార్తికుని సుందరమగు రత్నసింహాసనముపై కూర్చుండబెట్టెను. సర్వతీర్థముల జలములు రత్నములు పొదిగిన వంద ఘటములలో నుండెను. వేదమంత్రములచే పవిత్రములైన ఆ జలముతో శివుడు ఆనందముతో కుమారుని అభిషేకించెను .

సద్రత్న సారరచిత కిరీట ముకుటాంగదమ్ ।
వైజయంతీం స్వమాలాం చ తస్మై చక్రం దదౌ హరిః ॥
శూలం పినాకం పరశుం శక్తిం పాశుపతం శరమ్ ।
సంహారాస్త్రం చ పరమాం విద్యాం తస్మై దదౌ శివః ॥
అదామహం యజ్ఞ సూత్రం వేదాంశ్చ వేదమాతరమ్ ।
కమండలుం చ బ్రహ్మాస్త్రం విద్యాం చైవారి మర్దినీమ్ ॥

మిక్కిలి శ్రేష్ఠమగు రత్నములతో అలంకరింపబడిన కిరీటమును, అంగదములను, వైజయంతీ మాలను, మరియు చక్రమును విష్ణువు ఆతనికి ఇచ్చెను . శివుడు శూలమును, పినాకమనే ధనస్సును, పరశువును, శక్తిని, పాశుపత సంహారాస్త్రములను, పరమ విద్యను ఆతనికి ఇచ్చెను. నేను యజ్ఞ సూత్రమును, వేదములను, వేదమాతను, కమండలమును, బ్రహ్మాస్త్రమును మరియు శత్రు సంహార విద్యను ఇచ్చితిని .

గజేంద్రం చైవ వజ్రం చ దదౌ తస్మై సురేశ్వరః ।
శ్వేతచ్ఛత్రం రత్నమాలాం దదౌ వస్త్రం జలేశ్వరః ॥
మనోయాయిరథం సూర్యస్సన్నాహం చ మహోచయమ్ ।
యమదండం యమశ్చైవ సుధాకుంభం సుధానిధిః ॥
హుతాశనో దదౌ ప్రీత్యా మహాశక్తిం స్వసూనవే ।
దదౌ స్వశస్త్రం నిర్ఋుతర్వాయ వ్యాస్త్రం సమీరణః ॥
గదాం దదౌ కుబేరశ్చ శూలమీశో దదౌ ముదా ।
నానాశస్త్రాణ్యుపాయాంశ్చ సర్వే దేవా దదుర్ముదా ॥

ఇంద్రుడు ఐరావతమును మరియు వజ్రమును అతనికి ఇచ్చెను. వరుణుడు తెల్లని గొడుగును, రత్నమాలను ఇచ్చెను. సూర్యుడు మనోవేగముతో పరుగెత్తే రథమును, గొప్ప శక్తిగల కవచమును, యముడు యమదండమును, చంద్రుడు అమృతకలశమును ఇచ్చెను. అగ్ని తన కుమారునకు ప్రేమతో మహాశక్తిని ఇచ్చెను. నిర్ఋతి తన శస్త్రమును, వాయువు వాయవ్యాస్త్రమును ఇచ్చెను. కుబేరుడు గదను, ఈశుడు శూలమును ఇచ్చెను. దేవతలందరు అనేక శస్త్రాస్త్రములను ప్రీతితో నిచ్చిరి .

కామాస్త్రం కామదేవోఽథ దదౌ తస్మై ముదాన్వితః ।

గదాం దదౌ స్వవిద్యాశ్చ తస్మై చ పరయా ముదా ॥
క్షీరోదోఽమూల్య రత్నాని విశిష్టం రత్ననూపురమ్ ।
హిమాలయో హి దివ్యాని భూషణాన్యంశుకాని చ ॥
చిత్ర బర్హణ నామానం స్వపుత్రం గరుడో దదౌ ।
అరుణ స్తామ్ర చూడాఖ్యం బలినం చరణాయుధమ్ ॥
పార్వతీ సస్మితా హృష్టా పరమైశ్వర్య ముత్తమమ్ ।
దదౌ తస్మై మహాప్రీత్యా చిరంజీవిత్వ మేవ చ ॥

తరువాత కామదేవుడు ఆతనికి కామాస్త్రమును, గదను, తన విద్యలను పరమానందము ◌తో నిచ్చెను. క్షీరసముద్రుడు అమూల్యములగు రత్నములను గొప్ప రత్ననూపురమును, హిమవంతుడు దివ్యములగు అలంకారములను, వస్త్రములను, గరుడుడు చిత్ర బర్హణడను పేరు గల తన కుమారుని ఇచ్చిరి. పాదములే ఆయుధములుగా గలవాడు, బలశాలి అగు తా మ్రచూడు డను పేరుగల వానిని అరుణుడు ఇచ్చెను. మహానందముతో నవ్వుచున్న పార్వతి ఆతనికి పరమైశ్వర్యమును, చిరంజీవి త్వమును ప్రీతితో నిచ్చెను .

లక్ష్మీశ్చ సంపదం దివ్యాం మహాహారం మనోహరమ్ ।

సావిత్రీ సిద్ధ విద్యాం చ సమస్తాం ప్రదదౌ ముదా ॥

అన్యాశ్చాపి మునే దేవ్యో యా యాస్తత్ర సమాగతాః ।

స్వాత్మవస్తు దదుస్తస్మై తథైవ శిశు పాలికాః ॥

మహామహోత్సవస్తత్ర బభూవ మునిసత్తమ ।

సర్వే ప్రసన్నతాం యాత్రా విశేషాచ్చ శివాశివౌ ॥

ఏతస్మి న్నంతరే కాలే ప్రోవాచ ప్రహసన్ముదా ।

మునే బ్రహ్మాదికాన్ దేవాన్ రుద్రో భర్గః ప్రతాపవాన్ ॥

లక్ష్మి దివ్యసంపదను, రమణీయమగు గొప్ప హారమును, సావిత్రి సంపూర్ణసిద్ధ విద్యను ఆనందముతో నిచ్చిరి. ఓ మునీ! అచటకు వచ్చిన ఇతరదేవీ మూర్తులు, ఆతడు శిశువుగా నుండగా పాలించిన కృత్తికలు తమకు ప్రియమగు వస్తువులను ఆతనికి ఇచ్చిరి (52). ఓ మహర్షీ! అచట గొప్ప ఉత్సవము జరిగెను. అందరు ప్రసన్నులైరి. పార్వతీ పరమేశ్వరులు విశేషముగా సంతోషించిరి. ఆ సమయములో ప్రతాపశాలి, తేజశ్శాలి అగు రుద్రుడు ఆనందముతో నవ్వి బ్రహ్మా మొదలగు దేవతలతో నిట్లనెను.

శివ ఉవాచ ।

హే హరే హే విధే దేవాస్సర్వే శృణుత మద్వచః ।

సర్వథాహం ప్రసన్నో ఽస్మి వరాన్ వృణుత ఐచ్ఛికాన్ ॥

శివుడిట్లు పలికెను -

ఓ హరీ! బ్రహ్మా! దేవతలారా! మీరందరు నా మాటను వినుడు. నేను అన్ని విధములుగా ప్రసన్నుడనైతిని. మీకు నచ్చిన వరములను కోరుకొనుడు .

బ్రహ్మో వాచ ।

తచ్ఛృత్వా వచనం శంభోర్మునే విష్ణ్వాదయస్సురాః ।

సర్వే ప్రోచుః ప్రసన్నాస్యా దేవం పశుపతిం ప్రభుమ్ ॥

కుమారేణ హతో హ్యేష తారకో భవితా ప్రభో ।

తదర్థమేవ సంజాతమిదం చరితముత్తమమ్ ॥

తస్మా దద్యైవ యాస్యామస్తారకం హంతు ముద్యతాః ।

ఆజ్ఞాం దేహి కుమారాయ స తం హంతు సుఖాయ నః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మునీ! విష్ణువు మొదలగు దేవతలందరు ఆ శంభుని వచనమును విని ప్రసన్నమగు ముఖము గలవారై ప్రభువగు పశుపతి దేవునితో నిట్లనిరి. ఓ ప్రభూ! ఈ కుమారుని చేతిలో తారకుడు సంహరింబడ గలడు. ఈ ఉత్తమ చరిత్రము అందుకొరకు మాత్రమే ఘటిల్లినది. కావున తారకుని సంహరించుటకు సన్నద్ధులమై ఈనాడే బయలుదేరెదము. కుమారునకు అనుమతినిమ్ము, ఆతడు వానిని వధించి మాకు సుఖమును కలుగజేయుగాక!

తథేతి మత్వా స విభుర్దత్త వాంస్తనయం తదా ।

దేవేభ్య స్తారకం హంతుం కృపయా పరిభావితః ॥

శివాజ్ఞయా సురాస్సర్వే బ్రహ్మవిష్ణు ముఖాస్తదా ।

పురస్కృత్య గుహం సద్యో నిర్జగ్ముర్మిలితా గిరేః ॥

బహిర్నస్సృత్య కైలాసాత్ త్వష్టా శాసనతో హరేః ।

విరేచే నగరం రమ్యమద్భుతం నికటే గిరేః ॥

తత్ర రమ్యం గృహం దివ్యమద్భుతం పరమోజ్జ్వలమ్ ।

గుహార్థం నిర్మమే త్వష్టా తత్ర సింహాసనం వరమ్ ॥

అటులనే అని అంగీకరించి ఆ విభుడు అపుడు దయతో నిండిన హృదయము గలవాడై, తారకాసుర సంహారము కొరకు కుమారుని దేవతలకు అప్పగించెను, విష్ణువు బ్రహ్మ మొదలగు దేవతలందరు అపుడు శివుని అనుమతిని పొంది గుహుని ముందిడు కొని వెంటనే కైలాసము నుండి బయలు దేరిరి. శివుని శాసనముచే విశ్వకర్మ కైలాసమునుండి బయటకు వచ్చి ఆ పర్వతమునకు సమీపములో సుందరము, అద్భుతము అగు నగరమును నిర్మించెను. దానిలో సుందరము, దివ్యము, అద్భుతము, గొప్ప ప్రకాశము గలది అగు గృహమును గుహుని కొరకు నిర్మించెను. విశ్వకర్మ ఆ గృహములో గొప్ప సింహాసనమును నిర్మించెను.

తదా హరిస్సధీర్భక్త్యా కారయామాస మంగలమ్ ।

కార్తికస్యాభిషేకం హి సర్వతీర్థ జలై స్సురైః ॥

సర్వధా సమలం కృత్య వాసయామాస సంగ్రహమ్ ।

కార్తికస్య విధిం ప్రీత్యా కారయామాస చోత్సవమ్ ॥

బ్రహ్మాండాధిపతిత్వం హి దదౌ తస్మై ముదా హరిః ।

చకార తిలకం తస్య సమానర్చ సురైస్సహ ॥

అపుడు బుద్ధిశాలియగు హరి దేవతలచే సర్వతీర్థముల జలములతో కార్తికునకు భక్తితో మంగళాభిషేకమును చేయించెను. కార్తికుని అన్ని విధములుగా అలంకరించి ప్రత్యేకముగా సంపాదించిన వస్త్రములను ధరింపజేసి ఆనందముతో ఉత్సవమును యథావిధిగా చేయించెను, విష్ణువు ఆతనికి ఆనందముతో బ్రహ్మాండాధిపత్యము నిచ్చి, తిలకము దిద్ది, దేవతలతో కలిసి పూజించెను .

ప్రణమ్య కార్తికం ప్రీత్యా సర్వదేవర్షిభిస్సహ ।

తుష్టావ వివిధై స్తోత్రై శ్శివరూపం సనాతనమ్ ॥

వరసింహాసనస్థో హి శుశుభేఽ తీవ కార్తికః ।

స్వామీభావం సమాపన్నో బ్రహ్మాండస్యాపి పాలకః ॥

ఇతి శ్రీ శివమహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం కుమార ఖండే

కుమారాభిషేక వర్ణనం నామ పంచమోఽధ్యాయః ॥

ఆతడు దేవతలతో, ఋషులతో గూడి, శివస్వరూపుడు, సనాతనుడు అగు కార్తికుని అనేక స్తోత్రములతో ప్రీతి పూర్వకముగా స్తుతించెను. గొప్ప సింహాసనము నందున్న వాడు, బ్రహ్మాండమునకంతకు ప్రభువు, రక్షకుడు అగు కార్తికుడు మిక్కిలి ప్రకాశించెను .

శ్రీ శివమహాపురాణములో రుద్ర సంహితయందు కుమారఖండలో కుమారాభిషేకమనే అయిదవ అధ్యాయము ముగిసినది.

6 కుమారుని లీల

బ్రహ్మోవాచ ।

అథ తత్ర స గాంగేయో దర్శయామాస సూతికామ్ ।
తామేవ శృణు సుప్రీత్యా నారద త్వం స్వభక్తిదామ్ ॥
ద్విజ ఏకో నారదాఖ్య ఆజగామ తదైవ హి ।
తత్రాధ్వరకర■మాన్ శరణార్థం గుహస్య వై ॥
స విప్రః ప్రాప్య నికటం కార్తికస్య ప్రసన్నధీః ।
స్వాభిప్రాయం సమాచఖ్యౌ సుప్రణమ్య శుభస్తవైః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడచట ఆ గంగా పుత్రుడు తన యందు భక్తిని కలిగించే ఒక చక్కని లీలను ప్రదర్శించేను. ఓ నారదా! ఆ లీలను ప్రీతితో వినుము. అదే సమయములో అచటకు యజ్ఞమును చేసిన శోభాయుక్తుడగు నారదుడనే ఒక బ్రాహ్మణుడు గుహుని శరణు పొందుటకు వచ్చేను. ప్రసన్నమగు మనస్సు గల ఆ బ్రాహ్మణుడు కార్తికుని సమీపమునకు వచ్చి శుభస్తోత్రములతో ప్రణమిల్లి తన అభిప్రాయమును చెప్పెను.

విప్ర ఉవాచ ।

శృణు స్వామిన్ వచో మేఽద్య కష్టం మే వినివారయ ।
సర్వ బ్రహ్మాండ నాథస్య మతస్తే శరణం గతః ॥
అజమేధాధ్వరం కర్తు మారంభం కృతవానహమ్ ।
సోఽజో గతో గృహాన్మే హి త్రోటయిత్వా స్వబంధనమ్ ॥
న జానే స గతః కుత్రాఽన్వేషణం తత్కృతం బహు ।
న ప్రాప్తోఽ తస్స బలవాన్ భంగో భవతి మే క్రతోః ॥
త్వయి నాథే సతి విభో యజ్ఞభంగః కథం భవేత్ ।
విచార్యైవాఖిలేశాన కామం పూర్ణం కురుష్వ మే ॥
త్వాం విహాయ శరణ్యం కం యాయాం శివసుత ప్రభో ।
సర్వబ్రహ్మాండనాథం హి సర్వామరసు సేవితమ్ ॥

బ్రాహ్మణుడిట్లు పలికెను -

ఓ స్వామీ! నా మాటను వినుము. నాకిపుడు కలిగిన కష్టమును తొలగించుము. బ్రహ్మాం◌ాండములన్నింటికీ ప్రభువు నీవే. అందువలననే నిన్ను శరణు జొచ్చితినీ. నేను వైదిక కర్మను చేయ నారంభించితిని. నా ఇంటి వద్ద నున్న మేక త్రాటిని తెంపుకొని పారిపోయినది. అది ఎచటకు పోయినదో తెలియకున్నది. నేను చాల వెదికీతిని. కాని దొరకలేదు. దీనివలన నా క్రతువునకు పెద్ద ఆటంకము వాటిల్లినది. విభూ! నీవు ప్రభువై యుండగా యజ్ఞము భగ్నమగుట ఎట్లు సంభవము? ఓ అఖిలేశ్వరా! నీవు ఆలోచించి నా కోర్కెను పరిపూర్ణము చేయుము. ఓ శివపుత్రా! ప్రభూ! బ్రహ్మాండములన్నింటికీ ప్రభుడు, దేవతలందరిచే సేవింపబడువాడు అగు నిన్ను విడిచి నేను ఎవరిని శరణు పొందగలను?

దీన బంధుర్దయాసింధుస్సు సేవ్యో భక్తవత్సలః ।

హరి బ్రహ్మాది దేవైశ్చ సుస్తుతః పరమేశ్వరః ॥

పార్వతీ నందన స్కందః పరమేకః పరంతపః ।

పరమాత్మాऽఽత్మదస్స్వామీ సతాం చ శరణార్థినామ్ ॥

దీననాథ మహేశ శంకరసుత త్రైలోక్యనాథ ప్రభో మాయాధీశ సమాగతోఽస్మి

శరణం మాం పాహి విప్రప్రియ ।

త్వం సర్వ ప్రభు ప్రియోఽఖిల విద్ బ్రహ్మాది దేవైస్స్తుతః త్వం మాయాకృతి రాత్మ

భక్త సుఖదో రక్షాపరో మాయికః ॥

నీవు దీనబంధుడవు. దయాసముద్రుడవు. సేవింపదగిన వాడవు. భక్తుల యందు ప్రేమ గలవాడవు. విష్ణు బ్రహ్మాది దేవతలచే స్తుతింపబడే పరమేశ్వరుడవు, పార్వతీ తనయుడవగు స్కందుడవు. అద్వయుడవు. శత్రువులను తపింప జేయువాడవు. పరమాత్మవు. శరణు గోరు సత్పురుషుల ఆత్మను రక్షించు స్వామివి. దీనుల ప్రభువగు మహేశ్వరా! శివపుత్రా! ముల్లోకములకు తండ్రియగు ప్రభూ! మాయను వశము చేసుకున్న వాడా ! నిన్ను శరణు పొందితిని. విప్రులు నీకు ప్రియమైన వారు. నన్ను రక్షించుము. నీవు అందరికీ ప్రియుడగు ప్రభుడవు. నీవు సర్వజ్ఞుడవు. బ్రహ్మాది దేవతలు నిన్ను స్తుతించెదరు. మాయకు అధీశ్వరుడవగు నీవు మాయచే ఆకారమును దాల్చి, నీ భక్తులను రక్షించి సుఖముల నిచ్చుచున్నావు.

భక్త ప్రాణగుణాకరస్త్రి గుణతో భిన్నోఽసి శంభు ప్రియః శంభుశ్శంభు సుతః

ప్రసన్నసుఖదస్సచ్చిత్స్వరూపో మహాన్ ।

సర్వజ్ఞస్త్రీ పురఘ్న శంకరసుతస్సత్ప్రేమవశ్యస్సదా షడ్వక్త్రః ప్రియసాధు రానత

ప్రియ స్సర్వేశ్వర శ్శంకరః ॥

సాధుద్రోహకరఘ్న శంకరగురో బ్రహ్మాండనాథః ప్రభుః

సర్వేషామమరాదిసేవితపదో మాం పాహి సేవాప్రియ ॥

వైరిభయంకర శంకర జనశరణస్య వందే తవ పాదపద్మం సుఖకరణస్య ।

విజ్ఞప్తిం మమ కర్ణే స్కంద నిధేహి నిజభక్తిం జన చేతసి సదా విధేహి ॥

భక్తుల ప్రాణప్రియులైన వాడా! సద్గుణ నిలయుడవగు నీవు త్రిగుణాతీతుడవు. శంభునకు ప్రియసుతుడవగు నీవు శంభు స్వరూపుడవు. సచ్చిదానందరూపుడవగు నీవు ప్రసన్నుడవై సుఖములని చ్చెదవు. త్రిపురారి యగు శంకరుని కుమారుడవగు నీవు సర్వము తెలిసిన వాడవు. పవిత్ర ప్రేమకు నీవు సర్వదా వశుడవై యుందువు. ఆరు మోములు గల నీకు సాధువులు, భక్తులు ప్రీతీ పాత్రులు. సర్వేశ్వరుడవగు నీవు సుఖముల నిచ్చెదవు. సాధువులకు ద్రోహము చేయువారిని నీవు సంహరించేదవు. శంకరుడు నీ తండ్రి. నీవు బ్రహ్మాండములను పాలించు ప్రభుడవు. దేవతలు మొదలగు వారందరు నీ పాదములను సేవించెదరు. నీకు సేవ ప్రియమైనది. నన్ను రక్షించుము, శత్రువులకు భయమును కలిగించువాడా! శంకర స్వరూపా! జనులకు శరణునొసగి సుఖములనిచ్చే నీ పాదపద్మములకు నమస్కరించు చున్నాను. ఓ స్కందా! నా విన్నపమును నీ చెవిలో వేసుకొనుము. జనుల మనస్సులో నీ భక్తి సర్వదా ఉండునట్లు చేయుము .

కరోతి కిం తస్య బలీ విపక్షో దక్షోఽపి పక్షోభయపార్శ్వ గుప్తః ।

కిం తక్షకోఽప్యామిష భక్షకో వా త్వం రక్షకో యస్య సదక్ష మానః ॥

వివిధ గురురపి త్వాం స్తోతుమీశో నహి స్యాత్ కథమహం స్యాం మందబుద్ధి ర్వరార్చ్య ।

శుచిరశుచిరనార్యో యాదృశస్తా దృశో వా పదకమల పరాగం స్కంద తే ప్రార్థయామి ॥

సర్వసమర్థుడవగు నీవు ఎవనికి రక్షకుడవో, వానిని బలవంతుడు, సమర్థుడు, రెండు పార్శ్వములయందు దృఢమగు రక్షణ నేర్పరుచుకున్నవాడు అగు శత్రువైననూ, తక్షకుడే అయిననూ, రాక్షసుడైననూ ఏమి చేయగలడు? అనేక గురువులను శుశ్రూష చేసినవాడైననూ నిన్ను స్తుతింప సమర్థుడు గాడు. మంద బుద్ధి అగు నేను ఎట్లు స్తుతించగలను? గొప్ప వారిచే పూజింపబడే ఓ స్కందా! నేను శుచియైననూ, కాక పోయిననూ, ఎట్లున్ననూ, నీ పాదపద్మముల పరాగమును ప్రార్థించుచున్నాను .

హే సర్వేశ్వర భక్తవత్సల కృపాసింధో త్వదీయోఽస్మ్యహం భృత్యస్స్వస్య న సేవకస్య గణయస్యాగశ్శతం సత్ప్రభో ।

భక్తిం క్వాపి కృతాం మనాగపి విభో జానాసి భృత్యార్తిహో త్వత్తో నాస్త్యపరోఽవితా న భగవాన్ మత్తో నరః పామరః ॥

కల్యాణ కర్తా కలికల్మషఘ్నః కుబేర బంధుః కరుణార్ద్ర చిత్తః ।

త్రిషట్క నేత్రో రస వక్త్ర శోభీ యజ్ఞం ప్రపూర్ణం కురు మే గుహత్వమ్ ॥

రక్షకస్త్వం త్రిలోకస్య శరణాగతవత్సలః ।

యజ్ఞ కర్తా యజ్ఞ భర్తా హరసే విఘ్న కారిణామ్ ॥

ఓ సర్వేశ్వరా! భక్తవత్సలా! కరుణా సముద్రా! నేను నీ వాడను. సేవకుడను. ఓ మహాప్ర ◌ ిభూ! నీ సేవకుని వంద తప్పులనైననూ నీవు లెక్కించవు. ఓ విభూ! భక్తుని అల్పమగు భక్తిని కూడా నీవు గుర్తించెదవు. నీవు భృత్యుల దుఃఖములను పోగొట్టెదవు. ఓ భగవాన్! నీ కంటే వేరుగా రక్షకుడు లేడు. నా కంటే ఎక్కువ మూర్ఖుడగు మానవుడు లేడు . ఓ గుహా! నీవు కల్యాణములనిచ్చి కలి దోషములను పోగొట్టేదవు. కుబేరుని బంధువగు నీ మనస్సు కరుణార్ద్రమై యుండును. మూడు ఆరుల నేత్రములతో, ఆరు ముఖములతో ప్రకాశించు నీవు నా యజ్ఞమును పూర్ణము చేయుము. ముల్లోకములను రక్షించు వాడవు, శరణు జొచ్చిన వారిని ప్రేమించువాడవు, యజ్ఞ కర్తవు, యజ్ఞమును రక్షించు వాడవు అగు నీవు యజ్ఞమునకు విఘ్నమును కలిగించు వారిని సంహరించెదవు.

విఘ్నవారణ సాధూనాం సర్గకారణ సర్వతః ।
పూర్ణం కురు మమేశాన సుత యజ్ఞం నమోఽస్తు తే ॥
సర్వత్రాతా స్కంద హి త్వం సర్వ జ్ఞాతా త్వమేవ హి ।
సర్వేశ్వరస్త్వమీశానో నివేశస కలావనః ॥
సంగీతజ్ఞ స్త్వమేవాసి వేదవిజ్ఞః పరః ప్రభుః ।
సర్వస్థాతా విధాతా త్వం దేవదేవస్సతాం గతిః ॥
భవానీ నందన శ్శంభు తనయో వయునస్స్వరాట్ ।
ధ్యాతా ధ్యేయః పితౄణాం హి పితా యోనిస్సదాత్మనామ్ ॥

సాధువుల విఘ్నములను నివారించు వాడా! సర్వ సృష్టికి కారణమైనవాడా! ఈశాన పుత్రా! నా యజ్ఞమును పూర్ణము చేయుము. నీకు నమస్కారమగు గాక! ఓ స్కందా! సర్వులను రక్షించునది నీవే. సర్వజ్ఞుడవు నీవే. సర్వేశ్వరుడవు నీవే. బ్రహ్మాండముల నన్నిటినీ పాలించునదీ నీవే. సర్వమును సృష్టించి రక్షించునది నీవే. దేవ దేవుడవగు నీవే సత్పురుషులకు గతీ. పార్వతీ పరమేశ్వరుల పుత్రుడవగు నీవు సర్వజ్ఞుడవు, ముల్లోకముల కధిపతివి. ధ్యానము చేయువాడవు నీవే. ధ్యానింపబడేది నీవే. నీవు తండ్రులకు తండ్రి.. సత్పురుషులకు శరణ్యస్థానము నీవే .

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య దేవసమ్రాట్ శివాత్మజః ।
స్వగణం వీరబాహ్వాఖ్యం ప్రేషయా మాస తత్కృతే ॥
తదాజ్ఞయా వీరబాహు స్తదన్వేషణ హేతవే ।
ప్రణమ్య స్వామినం భక్త్యా మహావీరో ద్రుతం యయౌ ॥
అన్వేషణం చకారాసౌ సర్వ బ్రహ్మాండ గోళకే ।
న ప్రాప తమజం కుత్ర శుశ్రావ తదుపద్రవమ్ ॥
జగామాథ సవైకుంఠం తత్రాజం ప్రదదర్శ తమ్ ।
ఉపద్రవం ప్రకుర్వంతం గలయూపం మహాబలమ్ ॥

బ్రహ్మా ఇట్లు పలికెను -

దేవ దేవుడగు శివపుత్రుడు ఆతనీ ఈ మాటను విని వీరబాహుడను పేరు గల తన గణమును ఆతని పనికొరకే పంపెను. ఆయన ఆజ్ఞను పొంది మహావీరుడగు వీర బాహుడు భక్తితో ఆ స్వామికి నమస్కరించి మేకను వెదుకుట కొరకై వెంటనే బయలు దేరెను . ఆతడు బ్రహ్మాండములన్నింటినీ వెదికిననూ ఆ మేక దొరకలేదు. అపుడాతడు ఆ మేక చేసిన అలజడిని వినెను. అతడు అపుడు వైకుంఠమునకు వెళ్లగా అచట అది కనబడెను. మహాబలశాలియగు ఆ మేక మేడలో యూపము వ్రేలాడు చుండెను. అది అలజడిని కలిగించు చుండెను.

ధృత్వా తం శృంగయోర్వీరో ధర్షయిత్వాతి వేగతః ।

ఆనినాయ స్వామి పురో వికుర్వంతం రవం బహు ॥

దృష్ట్వా తం కార్తీకస్యోఽర మారురోహ స తం ప్రభుః ।

ధృత బ్రహ్మాండ గరిమా మహాసూతికరో గుహః ॥

ముహూర్త మాత్రతస్సోఽ జో బ్రహ్మాండం సకలం మునే ।

బభ్రమాశ్రమ ఏవాశు పునస్తత్ స్థానమాగతః ॥

తత ఉత్తీర్య స స్వామీ సముదాస స్వమాసనమ్ ।

సోఽజస్స్థి తస్తు తత్రైవ స నారద ఉవాచ తమ్ ॥

ఆ వీరుడు దానిని మిక్కిలివేగముగా కొమ్ములయందు పట్టుకొని కుమారస్వామి ఎదుటకు దోడ్కొని వచ్చెను. అది పెద్ద ధ్వనిని చేయుచుండెను. దానిని చూచి, బ్రహ్మాండమునంతనూ ధరించిన మహిమ గలవాడు, గొప్ప లీలలను ప్రదర్శించువాడు, గుహశబ్దవాచ్యుడు అగు ఆ కార్తిక ప్రభుడు వెంటనే దానిని అధిరోహించేను. ఓ మునీ! ఆ మేక శ్రమ లేకుండగనే ముహూర్తకాలములో బ్రహ్మాండమునంతనూ చుట్ట బెట్టి శీఘ్రముగా మరల అదే స్థానమునకు వచ్చెను. అపుడా స్వామీ దాని నుండి దిగీ తన ఆసనమునధిష్ఠించెను. ఆ మేక అక్కడనే నిలబడి యుండగా, నారదుడు ఆయనతో నిట్లనెను.

నారద ఉవాచ ।

నమస్తే దేవ దేవేశ దేహి మేఽజం కృపానిధే ।

కుర్యామధ్వరమానందాత్స ఖాయం కురు మామహో ॥

నారదుడిట్లు పలికెను —

ఓ దేవదేవా! నీకు నమస్కారము. ఓ దయానిధీ! నాకు మేకను ఇమ్ము. నేను ఆనందముతో యజ్ఞమును చేసెదను. నన్ను మిత్రునిగా చేసుకొనుము.

కార్తీక ఉవాచ ।

వధయోగ్యో న విప్రాజస్స్వగృహం గచ్ఛ నారద ।

పూర్ణోస్తు తే ధ్వరస్సర్వః ప్రసాదాదేవ మే కృతః ॥

కార్తికుడిట్లు పలికెను -

ఓ విప్రా! మేకను వధించుట తగదు. నారదా! నీ ఇంటికి పొమ్ము. నీ యజ్ఞము నా అనుగ్రహముచే పరిపూర్ణము అగుగాక!

బ్రహ్మోవాచ ।

ఇత్యా కర్ణ్య ద్విజస్స్వామి వచనం ప్రీతమానసః ।

జగామ స్వాలయం దత్త్వా తస్మా ఆశిషముత్తమామ్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమారఖండే కుమారాద్భుత చరిత వర్ణనం నామ షష్ఠోఽ ధ్యాయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ బ్రాహ్మణుడు ప్రభుని ఈ మాటను విని సంతసించిన మనస్సు గలవాడై ఆయనకు ఉత్తమమగు ఆశీస్సులనిచ్చి తన గృహమునకు వెళ్లెను .

శ్రీ శివమహాపురాణములోని రుద్రసంహిత యందు కుమారఖండలో కుమారుని అద్భుత చరితమును వర్ణించే ఆరవ అధ్యాయము ముగిసినది.

7 యుద్ధారంభము

బ్రహ్మోవాచ ।

హర్యాదయస్సు రాస్తే చ దృష్ట్వా తచ్చరితం విభోః ।

సుప్రసన్నా బభూవుర్హి విశ్వాసాసక్త మానసాః ॥

వల్గంతః కుర్వతో నాదం భావితాశ్శివ తేజసా ।

కుమారం తే పురస్కృత్య తారకం హంతు మాయయుః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

విష్ణువు మొదలగు ఆ దేవతలు ప్రభుని ఆ చరితమును గాంచి మిక్కిలి సంతసిల్లిరి. వారి మనస్సులో విశ్వాసము నెలకొనెను, శివుని తేజస్సుచే ప్రేరితులైన ఆ దేవతలు కుమారుని ముందిడు కానీ గెంతుతూ సింహనాదమును చేయుచూ తారకుని సంహరించుటకు బయలు దేరిరి.

దేవానాముద్యమం శ్రుత్వా తారకోఽపి మహాబలః ।

సైన్యేన మహతా సద్యో యయౌ యోద్ధుం సురాన్ ప్రతి ॥

దేవా దృష్ట్వా సమాయాంతం తారకస్య మహాబలమ్ ।

బలేన బహుకుర్వంత స్సింహనాదం విసిస్మియుః ॥

తదా నభోంగనా వాణీ జగాదోపరి సత్వరమ్ ।

శంకర ప్రేరితా సద్యో హర్యాదీన ఖిలాన్ సురాన్ ॥

దేవతల యుద్ధసన్నాహమును గురించి విన్న మహాబలశాలియగు తారకుడు కూడా వెంటనే పెద్ద సైన్యముతో దేవతలు ఉన్నచోటికి బయలు దేరెను. తారకుని మహా సైన్యము వచ్చు చుండగా చూచి దేవతలు బలముగా అనేకపర్యాయములు సింహనాదమును చేసిరి. ఆ సైన్యమును చూచి వారి ఆశ్చర్యమును పొందిరి. అపుడు శంకరునిచే ప్రేరేపింపబడిన ఆకాశవాణి వెంటనే విష్ణువు మొదలగు దేవతలనందరినీ ఉద్దేశించి ఆకసమునుండి ఇట్లు పలికెను.

వ్యోమ వాణ్యువాచ ।

కుమారం చ పురస్కృత్య సురా యూయం సముద్యతాః ।

దైత్యాన్ విజిత్య సంగ్రామే జయినోఽ థ భవిష్యథ ॥

ఆకాశవాణి ఇట్లు పలికెను -

ఓ దేవతలారా! మీరు కుమారుని ఎదుట నిడుకొని యుద్ధమునకు సన్నద్ధులై రాక్షసులను జయించి విజయమును పొందుడు .

బ్రహ్మోవాచ ।

వాచం తు ఖేచరీం శ్రుత్వా దేవాస్సర్వే సముత్సుకాః ।
వీరశబ్దాన్ ప్రకుర్వంతో నిర్భయా హ్యాభవంస్తదా ॥
కుమారం చ పురస్కృత్య సర్వే తే జాతసా ధ్వసాః ।
యోద్ధుకామాస్సురా జగ్ముర్మహీ సాగరసంగమమ్ ॥
ఆజగామ ద్రుతం తత్ర యత్ర దేవాస్స తారకః ।
సైన్యేన మహతా సార్ధం సురైర్బహుభిరావృతః ॥
రణదుందుభయో నేదుః ప్రలయాంబుదనిస్స్వనాః ।
కర్కశాని చ వాద్యాని పరాణి చ తదాగమే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడా ఆకాశవాణిని విని దేవతలందరు భయమును వీడి ఉత్సాహముతో పరాక్రమ సూచకములగు మాటలను పలికిరి. భయమును పొంది యున్న ఆ దేవతలందురు కుమారుని ముందీడుకొని యుద్ధమును చేయగోరీ భూమీ, సముద్రముల సంగమస్థానమునకు చేరిరి. ఆ తారకుడు గొప్ప సైన్యముతో గూడి దేవతలు ఉన్న స్థలమునకు శీఘ్రముగా వచ్చెను. ఆ స్థలమంతయూ దేవతలతో నిండియుండెను. ఆ సైన్యము రాగానే ప్రళయకాలమునందలి మేఘముల వలె ధ్వని చేయు యుద్ధదుందుభులు, కర్ణ కఠోరమగు ఇతరవాద్యములు మ్రోగజొచ్చెను.

గర్జమానాస్తదా దైత్యాస్తారకేణాసురేణ హ ।
కంపయంతో భువం పాదక్రమై ర్వల్గున కారకాః ॥
తచ్ఛ్రుత్వా రవమత్యుగ్రం సర్వే దేవా వినిర్భయాః ।
ఐకపద్యేన చోత్తస్థు ర్యోద్దు కామాశ్చ తారకమ్ ॥
గజమా రోప్య దేవేంద్రః కుమారం హ్యగ్రతోఽభవత్ ।
సురసైన్యేన మహతా లోకపాలై స్సమావృతః ॥
తదో దుందుభయో నేదుర్భేరీతూర్యాణ్యనేకశః ।
వీణా వేణు మృదంగాని తథా గంధర్వనిస్స్వనాః ॥

అపుడు తారకాసురునితో సహా రాక్షసులు గర్జిస్తూ గెంతవోచ్చిరి. వారి గెంతులకు భూమి కంపించేను. ఆ మిక్కిలి భయంకరమగు శబ్దమును విని దేవతలందరు నిర్భయులై తారకునితో యుద్ధమును చేయ గోరి ఒక్కుమ్మడిగా లేచి నిలబడిరి. దేవేంద్రుడు కుమారుని ఏనుగుపై ఎక్కించి, లోకపాలురతో మరియు దేవతల పెద్ద సైన్యముతో గూడి ముందు నడిచెను. అపుడు దుందుభులు, అనేక విధముల భేరీలు, తూర్యములు, వీణలు, వేణువులు, మద్దెలలు మ్రోగినవి. గంధర్వులు పాడజొచ్చిరి.

గజం దత్త్వా మహేంద్రాయ కుమారో యానమారుహత్ ।
అనేకాశ్చర్య సంభూతం నానారత్నసమన్వితమ్ ॥
విమాన మారుహ్య తదా మహాయశాః స శాంకరిస్సర్వ గుణైరుపేతః ।
శ్రియా సమేతః పరయా బభౌ మహాన్ సంవీజ్య మానశ్చమరైర్మహార్గ్ర భైః ॥
ప్రాచేతసం ఛత్ర మతీవ సుప్రభం రత్నై రుపేతం వివిధైర్వి రాజితమ్ ।
ధృతం తదా తచ్చ కుమార మూర్ధ్ని వై హ్యనంత చాంద్రైః కిరణైర్మహాప్రభైః ॥

కుమారుడు ఏనుగును ఇంద్రునకిచ్చి, అనేక వింతలతో గూడినది, నానావిధ రత్నములచే పొదగబడినది అగు విమానము నధిష్ఠించెను. గొప్ప కీర్తి గలవాడు, సర్వ సద్గుణ సంపన్నుడు, శోభా యుక్తుడు అగు ఆ శంకరపుత్రుడు విమానము నధిష్ఠించెను. అపుడు గొప్ప ప్రకాశము గల వింజామరలచే వీచు చుండగా ఆ మహాత్ముడు గొప్పగా ప్రకాశించెను. మిక్కిలి శోభ గలది, రత్నములతో పొదిగినది అగు వరుణచ్ఛత్రమును కుమారుని శిరస్సుపై పట్టిరి. అపుడా ఛత్రము చంద్రకిరణముల వంటి గొప్ప కాంతులను అనంతముగా వెదజల్లెను.

మిలితాస్తే తదా సర్వే దేవాశ్శక్ర పురోగమాః ।
స్వైః స్వైర్బలైః పరివృతా యుద్ధ కామ మహాబలాః ॥
ఏవం దేవాశ్చ దైత్యాశ్చ యోద్ధుకామాస్స్థితా భువి ।
సైన్యేన మహతా తేన వ్యూహం కృత్వా పృథక్ పృథక్ ॥
తే సేనే సురదైత్యానాం శుశుభాతే పరస్పరమ్ ।
హంతుకామే తదాన్యోన్యం స్తూయమానే చ బందిభిః ॥
ఉభే సేనే తదా తేషామగర్జేతాం వనోపమే ।
భయంకరేఽత్య వీరాణామితయేషాం సుఖావహే ॥

అపుడు ఇంద్రాది దేవతలందరు తమ తమ సైన్యములతో గూడి యుద్ధమును చేయు కోరికతో ఒక చోట చేరిరి. మహాబలశాలురగు దేవతలు, రాక్షసులు ఈ విధముగా యుద్ధమును చేయు కోరికతో భూమిపై నిలబడి యుండిరి. వారు తమ మహాసైన్యములను వేర్వేరు వ్యూహములలో తీర్చిదిద్దిరి. స్తోత్రపాఠకులచే స్తుతింపబడుచున్న ఆ దేవదానవ సైన్యములు పరస్పరము సంహరించు కోరిక గలవై ఆ సమయములో విరాజిల్లినవి. వీరులు కాని వారికి మహాభయమును, వీరులకు ఆనందమును కలిగించు, అరణ్యముల వలే వ్యాపించియున్న ఆ రెండు సేనలు అపుడు గర్జించినవి.

ఏతస్మిన్నంతరే తత్ర బలోన్మత్తాః పరస్పరమ్ ।
దైత్యా దేవో మహావీరా యుయుధుః క్రోధవిహ్వలాః ॥
ఆసీత్సు తుములం యుద్ధం దేవదైత్య సమాకులమ్ ।
రుండ ముండాంకితం సర్వం క్షణేన సమపద్యత ॥
భూమౌ నిపతితాస్తత్ర శతశోఽథ సహస్రశః ।
నికృత్తాంగా మహాశస్త్రైర్నిహతా వీర సంమతాః ॥

కేషాంచిద్బాహవశ్ఛిన్నాః ఖడ్గ పాత్రే స్సుదారుణైః ।

కేషాంచి దూరవశ్ఛిన్నా వీరాణాం మానినాం మృధే ॥

అపుడచట మహావీరులు, బలముచే మదించి యున్నవారు, క్రోధముతో మండిపడు◌ు చున్నవారునగు దేవదానవులు ఒకరితో నొకరు యుద్ధమును చేయ మొదలిడిరి. దేవదానవులకు భయంకరమగు యుద్ధము ఆరంభమయ్యేను. అచటి ప్రదేశమంతయూ క్షణములో మొండెములతో తలలతో నిండెను. అపుడు వేలాది వీరులు గొప్ప ఆయుధములచే తెగకొట్ట బడిన అవయవములు గలవారై నేల గూలిరి. భయంకరమగు కత్తి వ్రేటులచే కొందరి చేతులు తెగినవి. ఆ యుద్ధములో వీరాభిమానము గల మరికొందరి వీరుల తొడలు తెగినవి.

కేచిన్మథితసర్వాంగా గదాభిర్ముధరే స్తథా ।

కేచిన్నిర్భిన్నహృదయాః పాశైర్భల్లైశ్చ పాతితాః ॥

కేచిద్విదారితాః పృష్ఠే కుంతైర్ ఋష్టిభి రంకుశైః ।

ఛిన్నాన్యపి శిరాంస్యేవ పతితాని చ భూతలే ॥

బహూని చ కబంధాని నృత్యమానాని తత్ర వై ।

వల్గ మానాని శతశ ఉద్యతాస్త్ర కరాణి చ ॥

నద్యః ప్రవర్తితాస్తత్ర శతశోఽసృజ్ వహాస్తదా ।

భూతప్రేతా దయస్తత్ర శతశశ్చ సమాగతాః ॥

కొందరు గదలచే, ముద్గరములచే సర్వావయములు మథితము కాగా నేలగూలిరి. మరికొందరు పాశములచే, భల్లములచే పగిలిన హృదయములతో, కత్తులతో, అంకుశములతో చీల్చి వేయబడిరి. తెగిన తలలు నేలపై పడుచుండెను. ఆ యుద్ధరంగములో వందలాది మొండెములు చేతులలో ఆయుధములను ధరించి గెంతుతూ నాట్యమాడెను. వందలాది రక్త ప్రవాహములు నిర్మాణమయ్యెను. వందలాది భూతములు, ప్రేతములు మొదలగునవి అచటకు చేరుకొనేను.

గోమాయవశ్శివాస్తత్ర భక్షయంతః పలం బహు ।

తథా గృధ్రవటా శ్యేనా వాయసా మాంసభక్షకాః ॥

బుభుజుః పతితానాం చ పలాని సుబహూని వై ॥

ఏతస్మిన్నంతరే తత్ర తారకాఖ్యో మహాబలః ।

సైన్యేన మహతా సద్యో యయౌ యోద్ధుం సురాన్ ప్రతి ॥

దేవా దృష్ట్వా సమాయాంతం తారకం యుద్ధ దుర్మదమ్ ।

యోద్ధుకామం తదా సద్యో యయు శ్శక్రాదయస్తద ।

బభూవాథ మహోన్నాదస్సేనయోరు భయోరపి ॥

మాంసమును భక్షిస్తూ నక్కలు అచట విహరించేను. మరియు గ్రద్దలు, రాబందులు, మాంసమును భక్షించే కాకులు నేలగూలీన వారి శరీరములను భక్షించెను. ఇంతలో మహాబలుడగు తారకుడు పెద్ద సైన్యముతో దేవతలపై యుద్ధము కొరకు వచ్చెను. ఇంద్రాది దేవతలు కూడా అతిశయించిన యుద్ధ గర్వము గల తారకుడు యుద్ధము చేయు కోరికతో వచ్చుచుండుటను గాంచి వెంటనే సన్నద్ధులైరి. అపుడు రెండు సైన్యముల యందు పెద్ద నాదము బయల్వెడలెను.

అథా భూద్ద్వంద్వయుద్ధం హి సురాసుర విమర్ధనమ్ ।
యం దృష్ట్వా హర్షితా వీరాః క్లీబాశ్చ భయమాగతాః ॥
తారకో యుయుధే యుద్ధే శక్రేణ దితిజో బలీ ।
అగ్నినా సహ సంప్రాదో జంభేనైవ యమస్స్వయమ్ ॥
మహా ప్రభుర్నైర్ ఋతేన పాశీ సహ బలేన చ ।
సువీరో వాయునా సార్ధం పవమానేన గుహ్యారాట్ ॥
ఈశానేన సమం శంభుర్యుయుధే రణవిత్తమః ।
శుంభశ్శేషేణ యుయుధే కుంభశ్చంద్రేణ దానవః ॥

తరువాత దేవదానవుల మధ్య వినాశకరమగు ద్వంద్వ యుద్ధము జరిగెను. దానిని చూచి వీరులు ఆనందించిరి. వీరులు కానివారు భయపడిరి. ఆ యుద్ధములో బలవంతుడగు తారకాసురుడు ఇంద్రునితో, సంప్రదుడు అగ్నితో, జంభుడు యమునితో, మహా ప్రభుడు నైరృతునితో, బలుడు వరుణునితో, సువీరుడు వాయువుతో, పవవనుడు కుబేరునితో, రణవిద్యావిశారదుడగు శుంభుడు ఈశానునితో, శుంభుడు శేషునితో, కుంభాసురుడు చంద్రునితో యుద్ధమును చేసిరి.

కుంబరో మిహిరేణాజౌ మహాబల పరాక్రమః ।
యుయుధే పరమాస్త్రైశ్చ నానాయుద్ధ విశారదః ॥
ఏవం ద్వంద్వేన యుద్ధేన మహతా చ సురాసురాః ।
సంగరే యుయుధుస్సర్వే బలేన కృతనిశ్చయాః ॥
అన్యోన్యం స్పర్ధ మానాస్తేఽమరా దైత్యా మహాబలాః ।
తస్మిన్ దేవాసురే యుద్ధే దుర్జయా అభవన్మునే ॥

మహాబలుడు, పరాక్రమశాలీ, అనేక యుద్ధముల పాండిత్యము గలవాడునగు కుంబరుడు ఆ సంగ్రామములో మిహిరునితో పోరాడెను. దృఢమగు నిశ్చయము గల దేవదానవులు ఈ తీరున ఆ సంగ్రామములో బలమును ప్రదర్శించి గొప్ప ద్వంద్వయుద్ధమును చేసిరి. ఓ మునీ! ఆ దేవాసుర సంగ్రామములో మహాబలురగు దేవతలు, దానవులు ఒకరిని మించి మరియొకరు పోరాడిరి. కాని ఒకరినొకరు జయించలేక పోయిరి .

తదా చ తేషాం సురదానవానాం బభూవ యుద్ధం తుములం జయైషిణామ్ ।

సుఖావహం వీర మనస్వినాం వై భయావహం చైవ తథేతరేషామ్ ॥

మహీ మహారౌద్రతరా వినష్టకైః సురాసురైర్వై పతితై రనేకశః ।

తస్మిన్నగమ్యాతి భయానకా తదా జాతా మహాసౌఖ్యవహా మనస్వినామ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే రుద్రసంహితాయాం కుమారఖండే యుద్ధ ప్రారంభ వర్ణనం నామ సప్తమోఽధ్యాయః ॥

అపుడు జయమును గోరు ఆ దేవదానవులకు తుముల (పక్షముల తేడా తెలియని) యుద్ధము జరిగేను. అభిమానవంతులగు వీరులకు ఆనందమును కలిగించు ఆ యుద్ధము ఇతరులకు భయమును గోలేను. వేలాదిగా నేలగూలీన దేవదానవులతో భూమీ మిక్కిలి భయంకరముగా నుండీ, అడుగు పెట్టుటకు చోటు లేకుండెను. అయిననూ వీరులకు మహాసౌఖ్యమే కలిగెను.

శ్రీ శివమహాపురాణములో రుద్ర సంహితయందు కుమార ఖండలో యుద్ధ ప్రారంభ వర్ణనమనే ఏడవ అధ్యాయము ముగిసినది.

8 దేవాసుర యుద్ధము

బ్రహ్మోవాచ ।

ఇతి తే వర్ణితస్తాత దేవదానవ సేనయోః ।
సంగ్రామస్తుములోఽతీవ తత్ప్రభ్వోః శృణు నారద ॥
ఏవం యుద్ధేఽతితుములే దేవదానవ సంక్షయే ।
తారకేణైవ దేవేంద్రశ్శక్త్యా పరమయా సహ ॥
సద్యః పపాత నాగశ్చ ధరణ్యాం మూర్ఛితోఽ భవత్ ।
పరం కశ్మల మాపేదే వజ్రధారీ సురేశ్వరః ॥
తథైవ లోకపాస్సర్వేఽసురైశ్చ బలవత్తరైః ।
పరాజితా రణే తాత మహారణ విశారదైః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

పుత్రా! నారదా! దేవదానవుల సేనలకు, వాటి అధీశ్వరులగు ఇంద్ర తారకులకు జరిగిన తుముల యుద్ధమును నీకు ఇంతవరకు చెప్పితిని. మరల వినుము, ఈ విధముగా దేవదానవులను వినాశము చేయు తుముల యుద్ధము జరుగుచుండగా తారకుడు దేవేంద్రుని గొప్ప శక్తి అను ఆయుధముతో మోదెను. వెంటనే ఐరావతము మూర్ఛిల్లి నేలపై బడెను. వజ్రధారి యగు ఇంద్రుడు మిక్కిలి ఖేదమును పొందెను. పుత్రా! అదే విధముగా లోకపాలురందరు వారి కంటే అధిక బలశాలులైన, రణవిద్యా పారంగతులైన రాక్షసుల చేతిలో పరాజయమును పొందిరి.

అన్యేఽపి నిర్జరా దైత్యైర్యుధ్యమానాః పరాజితాః ।
అసహంతో హి తత్తేజః పలాయన పరాయణాః ॥
జగర్జురసు రాస్తత్ర జయినస్సు కృతో ద్యమాః ।
సింహ నాదం ప్రకుర్వంతః కోలాహల పరాయణాః ॥
ఏతస్మిన్నంతరే తత్ర వీరభద్రో రుషాన్వితః ।
ఆససాద గణైర్వీరే స్తారకం వీరమానినమ్ ॥
నిర్జరాన్ పృష్ఠతః కృత్వా శివకోపోద్భవో బలీ ।
తత్సమ్ముఖో బభూవాథ యోద్ధుకామో గణా గ్రణీః ॥

దానవులతో యుద్ధము చేయుచున్న ఇతర దేవతలు కూడా వారి తేజస్సును సహింపలేని వారై పరాజయమును పొంది పలాయనమును చిత్తగించిరి. ఆ సమయములో గొప్ప పరాక్రమమును ప్రదర్శించి విజయమును సాధించిన దానవులు సింహనాదములను చేయుచూ కోలాహలముగా గర్జించిరి, అదే సమయములో క్రోధావిష్టుడైన వీరభద్రుడు వీరులగు గణములతో గూడి తాను వీరుడనని తలపోయు తారకుని ఎదుర్కొనెను. శివుని కోపము నుండి పుట్టినవాడు, బలవంతుడు, గణాధ్యక్షుడునగు వీరభద్రుడు దేవతలను వెనుకకు పంపి యుద్ధము చేయు ఆకాంక్షతో తారకుని ఎదుట నిలబడెను.

తదా తే ప్రమథాస్సర్వే దైత్యాశ్చ పరమోత్సవాః ।

యుయుధుస్సంయుగే ఒన్యోన్యం ప్రసక్తాశ్చ మహారణే ॥

త్రిశూలైరృష్టిభిః పాశైః ఖడ్గైః పరశు పట్టిశైః ।

నిజఘ్నుస్సమరేఒ న్యోన్యం రణే రణవిశారదాః ॥

తారకో వీరభద్రేణ స త్రిశూలాహతో భృశమ ।

పపాత సహసా భూమౌ క్షణం మూర్ఛా పరిప్లుతః ॥

ఉత్థాయ స ద్రుతం వీరస్తారకో దైత్యసత్తమః ।

లబ్ధసంజ్ఞో బలాచ్ఛక్త్యా వీరభద్రం జఘాన హ ॥

అపుడా ప్రమథులు, రాక్షసులు పరమోత్సాహముతో ఆ మహారణరంగమునందు పరస్పరము యుద్ధమును చేసిరి. యుద్ధ పండితులగు వారు ఆ యుద్ధములో ఒకరి నొకరు త్రిశూలములతో, రెండువైపుల పదును గల కత్తులతో, పాశములతో, ఖడ్గములతో, గొడ్డళ్లతో మరియు పట్టేశములతో హింంచుకొనిరి. వీరభద్రునిచే త్రిశూలముతో గట్టిగా కొట్టబడిన తారకుడు క్షణకాలము మూర్ఛను పొంది శీఘ్రమే భూమిపై పడెను . వీరుడు, రాక్షసశ్రేష్ఠుడు అగు ఆ తారకుడు తెలివిని దేచ్చుకొని వెంటనే లేచి నిలబడి శక్తి అను ఆయుధముతో వీరభద్రుని బలముగా కొట్టెను.

వీరభద్రస్తథా వీరో మహా తేజో హి తారకమ్ ।

జఘాన త్రి శిఖేనాశు ఘోరేణ నిశితేన తమ్ ॥

సోఒపి శక్త్యా వీరభద్రం జఘాన సమరే తతః ।

తారకో దితిజాధీశః ప్రబలో వీరసంమతః ॥

ఏవం సంయుధ్య మానౌ తౌ జఘ్నతుశ్చేతరేతరమ్ ।

నానాస్త్ర శస్త్రై స్సమరే రణవిద్యా విశారదే ॥

వీరుడు, గొప్ప తేజశ్శాలి యగు వీరభద్రుడు కూడా భయంకరమైన వాడియైన త్రిశూలముతో◌ో వెంటనే తారకుని కొట్టెను, రాక్షసశ్రేష్ఠుడు, బలశాలి, వీరులకు ఆదరణీయుడు అగు ఆ తారకుడు కూడా తరువాత యుద్ధములో వీరభద్రుని శక్తితో , కొట్టెను. యుద్ధ విద్యలో నేర్పరులగు వారిద్దరు ఈ విధముగా యుద్ధరంగములో అనేక విధములగు శస్త్రాస్త్రములతో యుద్ధమును చేయుచూ పరస్పరము హింసించుకొనిరి.

తయోర్మహాత్మనో స్తత్ర ద్వంద్వయుద్ధ మభూత్తదా ।

సర్వేషాం పశ్య తామేవ తుములం రోమహర్షణమ్ ॥

తతో భేరీమృదంగాశ్చ పటహానక గోముఖాః ।

వినే దుర్భిహతా వీరై శ్శృణ్వతాం సుభయానకాః ॥

యుయుధాతేతి సన్నద్ధౌ ప్రహారైర్జర్జరీ కృతౌ ।

అన్యోన్యమతి సంరబ్ధౌ తౌ బుధాంగారకావివ ॥

ఏవం దృష్ట్వా తదా యుద్ధం వీరభద్రస్య తేన చ ।

తత్ర గత్వా వీరభద్ర మహోచస్త్వం శివప్రియః ॥

అపుడచట అందరు చూచుచుండగా ఆ ఇద్దరు మహావీరుల మధ్య శరీరము గగుర్పొడిచే భయంకరమగు యుద్ధము జరిగేను. అపుడు భేరీలు, మృదంగములు, పటహములు, ఆనకములు, గోముఖములు అను వాద్యములను వీరులు మ్రోగించిరి. ఆ శబ్దము వినువారలకు మిక్కిలి భీతిని గొల్పెను. దెబ్బలతో శిథిలమైన దేహములు గల వారిద్దరు యద్ధమునకు మరల సన్నద్ధులై బుధాంగారకుల వలె మహావేగముతో ద్వంద్వయుద్ధమును చేసిరి . వీరభద్రునకు వానితో జరుగు చున్న ఈ యుద్ధమును చూచి, శివునకు ప్రియుడవగు నీవు అచటకు వెళ్లి వీరభద్రునితో ఇట్లు పలికితివి .

నారద ఉవాచ ।

వీరభద్ర మహావీర గణానామగ్రణీర్భవాన్ ।
నివర్తస్వ రణా దస్మా ద్రోచతే న వధస్త్వయా ॥
ఏవం నిశమ్య త్వద్వాక్యం వీరభద్రో గణా గ్రణీః ।
అవదత్స రుషా విష్టస్త్వాం తదా తు కృతాంజలిః ॥

నారదుడిట్లు పలికెను -

వీరభద్రా! మహావీరా! నీవు గణములలో అగ్రేసరుడవు. ఈ యుద్దమునుండి వెనుకకు మరలుము. నీవు వధించగలవని తోచుట లేదు. నీ ఈ మాటను విని గణాధ్యక్షుడు, కోపముతో ఆవేశమును పొంది యున్నవాడు అగు వీరభద్రుడు అపుడు చేతులను జోడించి నీతో ఇట్లు పలికెను.

వీరభద్ర ఉవాచ ।

మునివర్య మహా ప్రాజ్ఞ శృణు మే పరమం వచః ।
తారకం చ వధిష్యామి పశ్య మేఽద్య పరాక్రమమ్ ॥
ఆనయంతి చ యే వీరాస్స్వామినం రణసంసది ।
తే పాపినో మహాక్లీబా వినశ్యంతి రణం గతాః ॥
అసద్గతిం ప్రాప్నువంతి తేషాం చ నిరయో ధ్రువమ్ ।
వీరభద్రో హి విజ్ఞేయో న వాచ్యస్తే కదాచన ॥
శస్త్రా స్త్రైర్భిన్నగాత్రా యే రణం కుర్వంతి నిర్భయాః ।
ఇహాముత్ర ప్రశస్యాస్తే లభంతే సుఖమద్భుతమ్ ॥

వీరభద్రుడిట్లు పలికెను -

ఓ మహర్షీ! మహాప్రాజ్ఞా! నా శ్రేష్ఠమగు మాటను వినుము. ఇపుడు నేను తారకుని వధించెదను. నాపరా క్రమమును చూడుము. ఏ వీరులు తమ ప్రభువు రణరంగమునకు రాదగిన ఆవశ్యకతను కల్పించెదరో, అట్టి పాపులు నపుంసకులనబడుదురు. వారు యుద్ధరంగములో నశించెదరు. వారు పాపుల గతిని పొందెదరు. వారికి నరకము నిశ్చయము. వీరభద్రుడు ఏనాడైనను నిందార్హమగు పనిని చేయడని నీవు ఎరుంగుము. ఎవరైతే శస్త్రములచే మరియు అస్త్రములచే శిథిలమైన దేహము గలవారైననూ భయము లేకుండగా యుద్ధమును

చేసెదరో, వారు ఇహపరలోకములలో ప్రశంసలనంది అద్భుత సుఖములను పొందెదరు.

శృణ్వంతు మమ వాక్యాని దేవా హరిపురోగమాః ।

అతారకాం మహీమద్య కరిష్యే స్వామి వర్జితామ్ ॥

ఇత్యుక్త్వా ప్రమథైస్సార్థం వీరభద్రో హి శూలధృక్ ।

విచింత్య మనసా శంభుం యుయుధే తారకేణ హి ॥

వృషారూఢైరనే కైశ్చ త్రిశూలవరధారిభిః ।

మహావీరై స్త్రినేత్రైశ్చ స రేజే రణ స్సంగతః ॥

కోలాహలం ప్రకుర్వంతో నిర్భయాశ్శతశో గణాః ।

వీరభద్రం పురస్కృత్య యుయుధుర్దానవైస్సహ ॥

విష్ణువు మొదలగు దేవతలు నా మాటలను వినెదరు గాక! నేనీ◌ీనాడు కుమారస్వామి సహాయత లేకుండగనే భూమిపై తారకుడు లేకుండునట్లు చేసెదను. ఇట్లు పలికి వీరభద్రుడు శూలమును ధరించి ప్రమథులతో గూడి మనస్సులో శంభుని స్మరించి తారకునితో యుద్ధమును చేసెను. వృషభములనధిష్ఠించి శ్రేష్ఠమగు త్రిశూలములను ధరించినవారు, మహావీరులు, మూడు కన్నుల వారు అగు గణములచే రణరంగము ప్రకాశించేను. అసంఖ్యాకములగు గణములు భయము లేనివారై కోలాహలమును చేయుచూ వీరభద్రుని ముందెడు కొని రాక్షసులతో యుద్ధమును చేసిరి.

అసురాస్తేఽపి యుయుధు స్తారకాసుర జీవినః ।

బలోత్కటా మహావీరా మర్దయంతో గణాన్ రుషా ॥

పునః పునశ్చైవ బభూవ సంగరో మహోత్కటో దైత్యవరైర్గణానామ్ ।

ప్రహర్ష మాణాః పరమాస్త్ర కోవిదాః తదా గణాస్తే జయినో బభూవుః ॥

గణైర్జితాస్తే ప్రబలై రసురా విముఖా రణే ।

పలాయనపురా జాతా వ్యథితా వ్యగ్రమానసాః ॥

బలముతో గర్వించి ఉన్నవారు, మహావీరులు, తారకాసురుని అనుచరులు అగు ఆ రాక్షసులు కూడా గణములను కోపముతో మర్ధించుచూ యుద్ధమును చేసిరి. గణములకు దానవ వీరులతో మిక్కిలి ఉగ్రమగు యుద్ధము అనేక పర్యాయములు జరిగెను. అపుడు గొప్ప అస్త్రవిద్యావిశారదులగు ఆ గణములు విజయమును పొంది ఆనందించిరి, బలశాలురగు గణములచే పరాజితులైన ఆ రాక్షసులు యుద్ధమునందు రుచిని గోల్పోయిరి. వారు దుఃఖితులై కల్లోలితమనస్కులై పలాయనమును చిత్తగించిరి.

ఏవం భ్రష్టం స్వసైన్యం దృష్ట్వా తత్పాలకోఽసురః ।
తారకో హి రుషావిష్టో హంతుం దేవగణాన్ యయౌ ॥
భుజానామయుతం కృత్వా సింహమారుహ్య వేగతః ।
పాతయామాస తాన్ దేవాన్ గణాంశ్చ రణమూర్ధని ॥
స దృష్ట్వా తస్య తత్కర్మ వీరభద్రో గణా గ్రణీః ।
చకార సుమహత్కోపం తద్వధాయ మహాబలీ ॥
స్మృత్వా శివపదాంభోజం జగ్రాహ త్రి శిఖం పరమ్ ।
జజ్వలుస్తేజసా తస్య దిశస్సర్వా నభస్తథా ॥

ఈ విధముగా తన సైన్యము భగ్నమగుటను గాంచి, దాని పాలకుడగు తారకాసురుడు కోపావేశము గలవాడై దేవతలను, గణములను సంహరించుటకు ఉద్యుక్తుడాయెను. ఆతడు రణరంగములో పదివేల చేతులు గలవాడై సింహమునెక్కి వేగముగా దేవతలను, మరియు గణములను పడగొట్టు చుండెను. మహాబలుడు, గణాధ్యక్షుడునగు ఆ వీరభద్రుడు వాని ఆ యుద్ధకర్మను చూచి మిక్కిలి కోపమును పొంది వానిని వధించుటకు ఉద్యుక్తుడాయెను. ఆతడు శివుని పాదపద్మములను స్మరించి గొప్ప త్రిశూలమును చేతబట్టెను. ఆతని తేజస్సుచే సర్వ దిక్కులు మరియు ఆకాశము ప్రకాశించెను.

ఏతస్మిన్నంతరే స్వామీ వారయామాస తం రణమ్ ।
వీరబాహు ముఖాత్ సద్యో మహాకౌతుక దర్శకః ॥
తదాజ్ఞయా వీరభద్రో నివృత్తోఽ భూద్రణాత్తదా ।
కోపం చక్రే మహావీరస్తారకోఽసుర నాయకః ॥
చకార బాణవృష్టిం చ సురోపరి తదాఽసురః ।
తస్తోఽప్యే సీత్సురాన్ సద్యో నానాస్త్ర రణకోవిదః ॥
ఏవం కృత్వా మహత్కర్మ తారకోఽసురపాలకః ।
సర్వేషామపి దేవానా మశక్యో బలినాం వరః ॥

ఇంతలో గొప్ప ఉత్కంఠతో చూచుచున్న కుమారస్వామి వెంటనే వీరబాహునితో చెప్పిం౦్పించి ఆ యుద్ధమును ఆపించెను. అపుడు వీరభద్రుడు ఆయన ఆజ్ఞకు తలఒగ్గి యుద్ధము నుండి వెనుకకు మరలెను. మహావీరుడు, అసురనాయకుడు అగు తారకుడు కోపించెను. అపుడా రాక్షసుడు కోపముతో మండిపడుతూ దేవతలపై బాణవర్షమును కురిపించేను. అనేక అస్త్రములతో యుద్ధమును చేయుటలో నిపుణుడగు ఆతడు వెంటనే దేవతలను యుద్ధమునకు పురిగొల్పెను. అందరు దేవతలు కలిసిననూ లొంగనివాడు, బలవంతులలో శ్రేష్ఠుడు, రాక్షసరాజు అగు తారకుడు ఈ తీరున గొప్ప యుద్ధమును చేసెను.

ఏవం నిహన్యమానాన్ తాన్ దృష్ట్వా దేవాన్ భయాకులాన్ ।

కోపం కృత్వా రణాయాశు సంనద్ధోఽభవదచ్యుతః ॥

చక్రం సుదర్శనం శార్ఙ్గం ధనురాదాయ సాయుధః ।

అభ్యుద్యయౌ మహాదైత్యం రణాయ భగవాన్ హరిః ॥

తతస్సమ భవద్యుద్ధం హరితారకయోర్మహత్ ।

లోమహర్షణమత్యుగ్రం సర్వేషాం పశ్యతాం మునే ॥

గదాముద్యమ్య స హరిర్జఘానాసుర మోజసా ।

ద్విధా చకార తాం దైత్యస్త్రి శిఖేన మహాబలీ ॥

ఈ విధముగా సంహరింపబడుతూ భయముతో కంగారు పడుతున్న ఆ దేవతలను చూచి అచ్యుతుడు కోపించి వెంటనే యుద్ధమునకు సన్నద్ధుడాయెను . విష్ణుభగవానుడు సుదర్శన చక్రము, శార్ఙ్గ ధనస్సు అను ఆయుధములను చేతబట్టి ఆ రాక్షసునితో యుద్ధమును చేయుటకొరకు ముందున కురికేను. ఓ మునీ! అపుడు అందరు చూచుచుండగా, శరీరమునకు గగుర్పాటును కలిగించునది, మిక్కిలి భయంకరమైనది అగు మహాయుద్ధము విష్ణురకుల మధ్య ప్రవర్తిల్లెను. విష్ణువు గదను పైకెత్తి ఆ రాక్షసుని బలముగా కొట్టగా, మహాబలశాలి యగు ఆతడు దానిని త్రిశూలముతో రెండు ముక్కలుగా చేసెను.

తతస్స క్రుద్ధో భగవాన్ దేవానామ భయంకరః ।

శార్ఙ్గచ్యుతైశ్శరవ్యూహై ర్జఘానాసురనాయకమ్ ॥

సోఽపి దైత్యో మహావీర స్తారకః పరవీరహా ।

చిచ్ఛేద సకలాన్ బాణాన్ స్వశరైర్నిశితైర్ద్రుతమ్ ॥

అథ శక్త్యా జఘానాశు మురారిం తారకాసురః ।

భూమౌ పపాత స హరిస్తత్ప్రహారేణ మూర్ఛితః ॥

జగ్రాహ స రుషా చక్ర ముత్థితః క్షణతోఽచ్యుతః ।

సింహనాదం మహత్ కృత్వా జ్వలజ్జ్వాలా సమాకులమ్ ॥

దేవతలకు అభయమునిచ్చే విష్ణుభగవానుడు అపుడు కోపించి, శార్ఙ్గ ధనస్సును నుండి విడువబడిన వేలాది బాణములతో రాక్షసరాజును కొట్టెను, మహావీరుడు, శత్రు వీరులను సంహరించు వాడు అగు ఆ తారకాసురుడు కూడా వెంటనే తనవాడి బాణములతో ఆ బాణములనన్నింటినీ ముక్కలుగా చేసెను. అపుడు తారకాసురుడు వెంటనే మురారిని శక్తితో కొట్టెను. విష్ణువు ఆ దెబ్బకు మూర్ఛిల్లి భూమిపై బడెను. అచ్యుతుడు క్షణములో లేచి కోపముతో చక్రమును చేతబట్టి పెద్ద సింహనాదమును చేసేను. ఆ చక్రము మండే అగ్ని శిఖలతో ప్రకాశించెను.

తేన తం చ జఘానాసౌ దైత్యానామధిపం హరిః ।

తత్ప్రహారేణ మహతా వ్యథితో న్యపతద్భువి ॥

పునశ్చోత్థాయ దైత్యేంద్ర స్తారకోఽసురనాయకః ।

చిచ్ఛేద త్వరితం చక్రం స్వశక్త్యాతి బలాన్వితః ॥

పునస్తయా మహాశక్త్యా జఘనా మరవల్లభమ్ ।

అచ్యుతోఽపి మహావీరో నందకేన జఘాన తమ్ ॥

ఏవమన్యోన్యమసురో విష్ణుశ్చ బలవానుభౌ ।

యుయుధాతే రణే భూరి తత్రాక్షత బలౌ మునే ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే దేవ దైత్య సామాన్యయుద్ధ వర్ణనం నామ అష్టమోఽధ్యాయః ॥

అపుడు విష్ణువు రాక్షసేశ్వరుని దానితో కొట్టెను. ఆ పెద్ద దెబ్బచే మిక్కిలి పీడను పొందిన తారకుడు నేలపై బడెను. రాక్షస శ్రేష్ఠుడు, రాక్షస నాయకుడు, మహాబలశాలి అగు తారకుడు మరల లేచి వెంటనే తన శక్తితో చక్రమును ముక్కలుగా చేసెను. మరియు ఆ మహాశక్తితో దేవతల ప్రభువగు విష్ణువును కొట్టెను. మహావీరుడగు విష్ణువు కూడా నందకఖడ్గముతో వానిని కొట్టెను. ఓ మునీ! ఈ తీరున బలవంతులు, తగ్గిపోని బలము గలవారు అగు విష్ణుతారకులిద్దరు రణరంగములో పరస్పరము గొప్ప యుద్ధమును చేసిరి.

శ్రీ శివ మహాపురాణములో రుద్ర సంహితయందు కుమారఖండలో దేవాసుర సంగ్రామమనే ఎనిమిదవ అధ్యాయము ముగిసినది.

9 దేవాసుర సంగ్రామము

బ్రహ్మోవాచ ।

దేవ దేవ గుహ స్వామిన్ శాంకరే పార్వతీసుత ।
న శోభతే రణో విష్ణుతారకాసురయో ర్వృథా ॥
విష్ణునా నహి వధ్యోఽసౌ తారకో బలవానతి ।
మయా దత్తవరస్త స్మాత్సత్యం సత్యం వదామ్యహమ్ ॥
నాన్యో హంతాస్య పాపస్య త్వాం వినా పార్వతీసుత ।
తస్మాత్త్వయా హి కర్తవ్యం వచనం మే మహాప్రభో ॥
సన్నద్ధో భవ దైత్యస్య వధాయాశు పరంతప ।
తద్వధార్థం సముత్పన్న శ్శంకరాత్త్వం శివాసుత ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దేవ దేవా! గుహా! స్వామీ! పార్వతీ పరమేశ్వర సుతా! వ్యర్థమగు ఈ విష్ణుతారకుల యుద్ధము శోభించుట లేదు. అతిబలవంతుడగు ఈ తారకుడు విష్ణువు చేతిలో మరణించడు. నేను వానికి వరమునిచ్చితిని. అందువలననే ముమ్మాటికీ సత్యమును పలుకుచున్నాను. ఓ పార్వతీ పుత్రా! నీవు తక్క మరియొకరు ఈ పాపిని సంహరించలేరు. ఓ మహాప్రభూ! కావున నీవు నా మాటను నిలబెట్టుము. శత్రువులను తపింపజేయు పార్వతీపుత్రా! ఆ రాక్షసుని వధించుటకు నీవు సంసిద్ధుడవు కమ్ము, నీవు వాని వధకొరకై శంకరుని నుండి జన్మించితివి.

రక్ష రక్ష మహావీర త్రిదశాన్ వ్యథితాన్ రణే ।
న బాలస్త్వం యువా నైవ కిం తు సర్వేశ్వరః ప్రభుః ॥
శక్రం పశ్య తథా విష్ణుం వ్యాకులం చ సురాన్ గణాన్ ।
ఏనం జహి మహాదైత్యం త్రైలోక్యం సుఖినం కురు ॥
అనేన విజిత శ్చేంద్రో లోకపాలైః పురా సహ ।
విష్ణుశ్చాపి మహావీరో తర్జితస్తపసో బలాత్ ॥
త్రైలోక్యం నిర్జితం సర్వమసురేణ దురాత్మనా ।
ఇదానీం తవ సాన్నిధ్యాత్పుతర్యుద్ధం కృతం చ తైః ॥

మహావీరా! యుద్ధము నందు వ్యథను పొందియున్న దేవతలను రక్షించుము. నీవు బాలుడవు ఁ గాని, యువకుడవు గాని కావు. నీవు సర్వేశ్వరుడవు, ప్రభుడవు, ఆదుర్దా పడు చున్న ఇంద్రుని, విష్ణువును, దేవతలను, మరియు గణములను చూడుము. ఈ మహా రాక్షసుని సంహరించి ముల్లోకములకు సుఖమును కలుగజేయుము. వీడు ఇంద్రుని, మరియు లోకపాలకులను జయించినాడు. వీడు తపోబలముచే మహావీరుడగు విష్ణువును కూడ బెదిరించినాడు. దుష్టుడగు ఈ రాక్షసుడు ముల్లోకములను జయించినాడు. ఇపుడు నీవు ప్రక్కన ఉండుటచే వారు ఆతనితో యుద్ధమునకు దిగినారు.

తస్మాత్త్వయా నిహంతవ్యస్తారకః పాపపూరుషః ।

అన్యవధ్యో న చైవాయం మద్వరాచ్ఛంకరాత్మజ ॥

ఇతి శ్రుత్వా మమ వచః కుమారశ్శంకరాత్మజః ।

విజహాస ప్రసన్నాత్మా తథాస్త్వితి వచోఽ బ్రవీత్ ॥

వినిశ్చిత్యాసురవధం శాంకరిస్స మహాప్రభుః ।

విమానాదవతీర్యాథ పదాతిర భవత్తదా ॥

పద్భ్యాం తదాసౌ పరిధావమానో రేజేఽతి వీరశ్శివజః కుమారః ।

కరే సమాదాయ మహాప్రభాం తాం శక్తిం మహోల్కా మివ దీప్తి దీప్తామ్ ॥

ఓ శంకరపుత్రా ! కావున నీవు పాపాత్ముడగు తారకుని సంహరించవలెను. వీ◌ీడు ఇతరుల చేతిలో మరణించకుండునట్లు నేను వరమును ఇచ్చితిని. శంకరపుత్రుడగు కుమారుడు నా ఈ మాటను విని ప్రసన్నమగు మనస్సు గలవాడై నవ్వి 'అటులనే అగుగాక!' అని పలికెను. మహా ప్రభుడగు ఆ శంకర పుత్రుడు రాక్షసుని సంహరింప నిశ్చయించి విమానము నుండి దిగి పాదచారి ఆయెను. మహావీరుడు, శివపుత్రుడు అగు కుమారుడు పెద్ద ఉల్క వలె గొప్ప కాంతులను విరజిమ్ముచున్న శక్తిని చేతబట్టి ఇటునటు వేగముగా నడచుచూ విరాజిల్లెను.

దృష్ట్వా తమాయాంత మతి ప్రచండం అవ్యాకులం షణ్ముఖమ ప్రమేయమ్ ।

దైత్యో బభాషే సురసత్తమాన్ స కుమార ఏష ద్విషతాం ప్రహంతా ॥

అనేన సాకం హ్యహమేకవీరో యోత్స్యే చ సర్వానహమేవ వీరాన్ ।

గణాంశ్చ సర్వానపి ఘాతయామి సలోకపాలాన్ హరినాయకాంశ్చ ॥

ఇత్యేవముక్త్వా స తదా మహాబలః కుమారముద్దిశ్య యయౌ చ యోద్ధుమ్ ।

జగ్రాహ శక్తిం పరమాద్భుతాం చ స తారకో దేవవరాన్ బభాషే ॥

మిక్కిలి భయంకరాకారుడు, కంగారు లేనివాడు, ఆరు మోములవాడు, ఇంతటివా◌ాడు అని చెప్ప వీలుకానివాడు అగు ఆతడు వచ్చుచుండగా చూచి ఆ రాక్షసుడు దేవతలతో నిట్లనెను : ఈతడు శత్రుసంహారకుడగు కుమారుడు. ఏకైక వీరుడనగు నేను ఈతనితో యుద్ధమును చేసెదను. వీరులనందరినీ, మరియు సర్వగణములను, లోకపాలకులను, హరి మొదలగు నాయకులను సంహరించెదను. మహాబలుడగు ఆతడు అపుడు ఇట్లు పలికి యుద్ధము చేయుట కొరకు కుమారుని వైపునకు వెళ్లాను. ఆ తారకుడు మహాద్భుతమగు శక్తిని చేతబట్టి దేవతలతో నిట్లనెను.

తారక ఉవాచ ।

కుమారో మేఽ గ్రతశ్చాద్య భవద్భిశ్చ కథం కృతః ।
యూయం గత త్రపా దేవా విశేషాచ్చ క్రమేశ్వరౌ ॥
పురైతాభ్యాం కృతం కర్మ విరుద్ధం వేదమార్గతః ।
తచ్ఛృణుధ్వం మయా ప్రోక్తం వర్ణయామి విశేషతః ॥
తత్ర విష్ణుశ్ఛలీ దోషీ హ్యవివేకీ విశేషతః ।
బలిర్యేన పురా బద్ధశ్ఛల మాశ్రిత్య పాపతః ॥
తేనైవ యత్నతః పూర్వమసురౌ మధుకైటభౌ ।
శిరోహీనౌ కృతౌ దౌర్త్యాద్వేదమార్గే వివర్జితః ॥

తారకుడిట్లు పలికెను -

మీరు నా యెదుటకు ఇప్పుడు కుమారుని ఎట్లు పంపగల్గితిరి? ఓ దేవతలారా! మీరు సిగ్గు లేని వారు. ఇంద్రవిష్ణువులు అసలే సిగ్గులేనివారు . వీరిద్దరు పూర్వము వేదమార్గ విరుద్ధ మగు కర్మను చేసినారు. నేను దానిని విశేషముగా వర్ణించెదను. వినుడు. వారిద్దరిలో విష్ణువు విశేషించి మోసగాడు, దోషి వివేకము లేనివాడు. అతడు పూర్వము పాపమార్గములో మోసము చేసి బలిని బంధించినాడు. వేదమార్గ విహీనుడగు నాతడు పూర్వము మధుకైటభులను రాక్షసులను మోసముచే శిరస్సుల నపహరించి సంహరించినాడు.

మోహినీరూపతోఽనేన పంక్తి భేదః కృతో హివై ।
దేవా సుర సుధాపానే వేదమార్గో విగర్హితః ॥
రామో భూత్వా హతా నారీ వాలీ విధ్వంసితో హి సః ।
పునర్వైశ్రవణో విప్రో హతో నీతిర్హతా శ్రుతేః ॥
పాపం వినా స్వకీయా స్త్రీ త్యక్తా పాపరతేన యత్ ।
తత్రాపి శ్రుతిమార్గశ్చ ధ్వంసిత స్స్వార్థ హేతవే ॥
స్వ జనన్యాశిరశ్ఛిన్న మవతారే రసాఖ్యకే ।
గురుపుత్రాపమానశ్చ కృతో ఒనేన దురాత్మనా ॥

దేవదానవులు అమృతపానము చేసే సందర్భములో ఈతడు మోహినీరూపమును దాల్చి పంక్తి భేదమును చేసి వేదమార్గమును కళంకితము చేసినాడు (20). ఇతడు రాముడై స్త్రీని చంపి, వాలిని వధించి, మరియు బ్రాహ్మణుడగు రావణుని చంపి వైదిక నీతిని చెడగొట్టినాడు. ఈతడు స్వార్థము కొరకు పాపియే ఏ పాపము నెరుంగని ఇల్లాలిని విడనాడి వేదమార్గమును ధ్వంసము చేసినాడు. ఇతడు పరశు రామావతారములో తన తల్లి యొక్క తలను నరకినాడు. ఈ దుష్టుడు గురుపుత్రుని అవమానించినాడు,

కృష్ణో భూత్వాన్య నార్యశ్చ దూషితాః కులధర్మతః ।

శ్రుతిమార్గం పరిత్యజ్య స్వవిహహాః కృతాస్తథా ॥

పునశ్చ వేదమార్గో హి నిందితో నవమే భవే ।

స్థాపితం నాస్తికమతం వేదమార్గ విరోధకృత్ ॥

ఏవం యేన కృతం పాపం వేదమార్గం విసృజ్య వై ।

స కథం విజయద్యుద్ధే భవేద్ధర్మ వతాం వరః ॥

భ్రాతా జ్యేష్ఠశ్చ యస్తస్య శక్రః పాపీ మహాన్ మతః ।

తేన పాపాన్యనేకాని కృతాని నిజహేతుతః ॥

ఈతడు కృష్ణుడై వేదమార్గమును విడనాడి ఇతరస్త్రీల కులధర్మమును చెడగొట్టి తాను వివాహమాడినాడు. మరల తొమ్మిదవ అవతారములో వేదమార్గమును విరోధించే నాస్తిక మతమును స్థాపించి వేదమార్గమును నిందించినాడు. ఈ విధముగా ఎవడైతే వేదమార్గమును వీడి పాపమును చేసినాడో, అట్టివాడు ధర్మవేత్తలలో శ్రేష్ఠుడుగా పరిగణింపబడుచున్నాడు. అట్టివాడు యుద్ధములో విజయమునేట్లు పొందును? ఆతని పెద్ద అన్నగారు, పాపాత్ముడు అగు ఇంద్రుడు మహాత్మునిగా పరిగణింపబడు చున్నాడు. వాడు స్వార్థము కొరకై అనేక పాపములను చేసియుండెను.

నికృత్తో పా దితేర్గర్భ స్స్వార్థ హేతో ర్విశేషతః ।

ధర్షితా గౌతమస్త్రీ వై హతో వృత్రశ్చ విప్రజః ॥

విశ్వరూపద్విజాతేర్వై భాగినేయస్య యద్గురోః ।

నికృత్తాని చ శీర్షాణి తదధ్వా ధ్వంసితశ్శ్రుతేః ॥

కృత్వా బహూని పాపాని హరిశ్శక్రః పునః పునః ।

తేజోభిర్విహతావేవ నష్ట వీర్యౌ విశేషతః ॥

తయోర్బలేన నో యూయం సంగ్రామే జయమాప్స్యథ ।

కిమర్థం మూఢతాం ప్రాప్య ప్రాణాంస్త్యక్తు మిహాగతాః ॥

ఇతడు పచ్చి స్వార్థమును గోరి దితి గర్భమును నరికినాడు. గౌతముని భార్యను చెడగొట్టి, బ్రాహ్మణవంశములో పుట్టిన వృత్రుని సంహరించినాడు. బ్రాహ్మణుడు, సోదరియొక్క కుమారుడు, గురువు అగు విశ్వరూపుని తలలను నరికి ఈతడు వేదమార్గమును భ్రష్టమొనర్చినోడు. ఇంద్రుడు, విష్ణువు అనేక పర్యాయములు అనేక పాపములను చేసి తేజస్సును, పరాక్రమమును పూర్తిగా పోగొట్టు కొనిరి. మీరు వారిద్దరి బలముతో యుద్ధములో విజయమును పొందజాలరు. మీరు మూర్ఖులై ప్రాణములను పోగొట్టు కొనుటకు ఇచటకు ఏల వచ్చితిరి?

జానంతౌ ధర్మమేతౌ న స్వార్థలంపటమానసౌ

ధర్మం వినాఽమరాః కృత్యం నిష్ఫలం సకలం భవేత్ ॥

మహోధృష్టావిమౌ మేఽద్య కృతవంతౌ పురశ్శిశుమ్ ।

అహం బాలం వధిష్యామి తయోస్సోఽపి భవిష్యతి ॥

కిం బాల ఇతో యాయాద్దూరం ప్రాణపరీప్సయా ।

ఇత్యుక్త్వోద్దిశ్య చ హరీ వీరభద్రమువాచ సః ॥

పురా హతాస్త్వయా విప్రా దక్షయజ్ఞే హ్యనేకశః ।

తత్కర్మణః ఫలం చాద్య దర్శయిష్యామి తేఽనఘ ॥

స్వార్థముచే కలుషితమైన మనస్సు గల వీరిద్దరు ధర్మమునేరుంగరు. ఓ దే◌వేతలారా! ధర్మ విహీనమైన కార్యములన్నియూ నిష్ఫలమగును. మిక్కిలి గర్వితులైన వీరిద్దరు ఈనాడు శిశువును నా ఎదుట ఉంచినారు. నేనీ శిశువును వధించెదను. ఆ పాపమును కూడ వారిద్దరూ పొందగలరు. ప్రాణములను రక్షించు కొన గోరి ఈ బాలుని ఇంత దూరము తీసుకొని వచ్చి తీరా? అని ఇంద్ర విష్ణువులతో పలికి, ఆతడు వీరభద్రునితో నిట్లనెను. నీవు పూర్వము దక్ష యజ్ఞములో అనేక విప్రులను సంహరించితివి. ఓ పుణ్యాత్మా! ఆ కర్మ యొక్క ఫలమును నీకీనాడు చూపించెదను .

బ్రహ్మోవాచ ।

ఇత్యేవముక్త్వా తు విధూయ పుణ్యం నిజం స తన్నిందన కర్మణా వై ।

జగ్రాహ శక్తిం పరమాద్భుతాం చ స తారకో యుద్ధవతాం వరిష్ఠః ॥

తం బాలాంతిక మాయాంతం తారకాసురమోజసా ।

ఆజఘాన చ వజ్రేణ శక్రో గుహపురస్సరః ॥

తేన వజ్రప్రహారేణ తారకో జర్జరీకృతః ।

భూమౌ పపాత సహసా నిందాహతబలః క్షణమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆతడిట్లు పలికి వారిని నిందించుట వలన తన పుణ్యమును పోగొట్టు కొనెను. యుద్ధవీరులలో శ్రేష్ఠుడగు ఆ తారకుడు అత్యద్భుతమగు శక్తిని చేతబట్టెను. ఇంద్రుడు గుహుని ముందడుకోని ఆ బాలుని సమీపమునకు వచ్చుచున్న తారకాసురుని బలముగా వజ్రముతో కొట్టెను. నిందచే నష్టమైన బలము గల ఆ తారకుడు ఆ వజ్రపు దెబ్బచే శిథిలమైన అవయవములు గలవాడై వెంటనే క్షణ కాలము నేలపై బడెను.

పతితోఽపి సముత్థాయ శక్త్యా తం ప్రాహరద్రుషా ।

పురందరం గజస్థం హి పాతయా మాస భూతలే ॥

హాహాకారో మహానాసీత్పతితే చ పురందరే ।

సేనాయాం నిర్జరాణాం హీ తద్దృష్ట్వా క్లేశ ఆవిశత్ ॥

తారకేణాపి తత్రైవ యత్కృతం కర్మ దుఃఖదమ్ ।

స్వనాశకారణం ధర్మ విరుద్ధం తన్నిబోధ మే ॥

పతితం చ పదాక్రమ్య హస్తాద్వజ్రం ప్రగృహ్యా వై ।

పునరుద్వజ్ర ఘాతేన శక్రమాతాడయద్భృశమ్ ॥

ఆతడు క్రిందపడిననూ మరల పైకి లేచి ఏనుగుపై నున్న ఆ ఇంద్రుని కోపముతో శక్తితో కొట్టి నేలపై బడవేసెను. ఇంద్రుడు పడుటను గాంచిన దేవసేనలో పెద్ద హాహాకారము బయల్వెడలెను. దేవతలను దుఃఖము ఆవేశించెను. తారకుడా సమయములో దుఃఖము నిచ్చునది, తన నాశమునకు హేతువు అయినది, ధర్మమునకు విరుద్ధమైనది అగు కర్మను ఆచరించినాడు. దానిని నేను చెప్పెదను. తెలుసుకొనుము. పడియున్న ఇంద్రుని ఆతడు కాలితో తన్ని వజ్రమును చేతినుండి లాగుకొని దానితో మిక్కుటముగా ఆతనిని కొట్టెను.

ఏవం తిరస్కృతం దృష్ట్వా శక్రం విష్ణుః ప్రతాపవాన్ ।

చక్రముద్యమ్య భగవాంస్తారకం స జఘాన హ ॥

చక్రప్రహారాభిహతో నిపపాత క్షితౌ హి సః ।

పునరుత్థాయ దైత్యేంద్ర శ్శక్త్యా విష్ణుం జఘాన తమ్ ॥

తేన శక్తి ప్రహారేణ పతితో భువి చాచ్యుతః ।

హాహాకారో మహానాసీచ్చు క్రుశుశ్చాతి నిర్జరాః ॥

నిమేషేణ పునర్విష్ణు ర్యావదుత్తిష్ఠతే స్వయమ్ ।

తావత్స వీరభద్రోహి తత్క్షణా దాగతోఽ సురమ్ ॥

ఈ విధముగా ఇంద్రుడు అవమానింపబడుటను గాంచి ప్రతాపశీలుడగు విష్ణు భగవానుడు చక్రమును ు పైకెత్తి తారకుని కొట్టేను. చక్రముతో గొట్టిన దెబ్బకు ఆతడు నేలపై బడెను. కానీ ఆ రాక్షసరాజు మరల లేచి శక్తితో విష్ణువును కొట్టెను. ఆ శక్తి యొక్క దెబ్బకు అచ్యుతుడు నేలపై బడెను. అపుడు దేవతలు పెద్ద హాహాకారముతో అధికముగా ఆక్రోశించిరి. కాని ఒక నిమేషకాలములో విష్ణువు స్వయముగా లేచి నిలబడెను. ఇంతలో వీరభద్రుడు తత్క్షణమే రాక్షసుని పైకి వెళ్లెను

త్రిశూలం చ సముద్యమ్య వీరభద్రః ప్రతాపవాన్ ।
తారకం దితిజాధీశం జఘాన ప్రసభం బలీ ॥
తత్త్రిశూల ప్రహారేణ స పపాత క్షితౌ తదా ।
పతితోఽపి మహాతేజాస్తారకః పునరుత్థితః ॥
కృత్వా క్రోధం మహావీరస్సకలా సురనాయకః ।
జఘాన పరయా శక్త్యా వీరభద్రం తదోరసి ॥
వీరభద్రోఽపి పతితో భూతలే మూర్ఛితః క్షణమ్ ।
తచ్ఛక్త్యా పరయా క్రోధాన్నిహతో వక్షసి ధ్రువమ్ ॥

ప్రతాపశాలి, బలవంతుడు అగు వీరభద్రుడు త్రిశూలమునెత్తి రాక్షసరాజగు తారకుని గట్టిగా కొట్టెను. అపుడాతడు ఆ త్రిశూలపు దెబ్బచే నేలపై బడెను. మహాతేజశ్శాలియగు తారకుడు క్రింద బడిననూ మరల లేచి నిలబడెను. మహావీరుడు, సమస్త రాక్షసులకు నాయకుడు అగు తారకుడు కోపించి అపుడు గొప్ప శక్తితో వీరభద్రుని వక్షస్థలముపై గొట్టెను. ఆ గొప్ప శక్తిచే క్రోధముతో వక్షస్థలము నందు బలముగా కొట్టబడిన వీరభద్రుడు క్షణకాలము మూర్ఛిల్లి నేలపై బడెను.

సగణాశ్చైవ దేవాస్తే గంధర్వోరగ రాక్షసాః ।
హాహాకారేణ మహతో చుక్రుశుశ్చ ముహుర్ముహుః ॥
నిమేష మాత్రాత్సహసా మహౌజాః స వీరభద్రో ద్విషతాం నిహంతా ।
త్రిశూలముద్యమ్య తడిత్ప్రకాశం జాజ్వల్య మానం ప్రభయా విరేజే ॥

గణములు, దేవతలు, గంధర్వులు, నాగులు, రాక్షసులు కూడా పెద్ద హాహాకారములను చేసి అనేక పర్యాయములు ఆక్రోశించిరి. గొప్ప బలశాలి, శత్రునాశకుడు అగు ఆ వీరభద్రుడు క్షణకాలములో లేచి మెరుపు వలె ప్రకాశిస్తూ నిప్పులను వెదజల్లే త్రిశూలమును చేత బట్టి విరాజిల్లెను.

స్వరోచిషా భాసిత దిగ్వితానం సూర్యేందు బింబాగ్ని మండలమ్ ।
మహా ప్రభం వీరభయావహం పరం కాలాఖ్య మత్యంతకరం మహోజ్జ్వలమ్ ॥
యావత్త్రిశూలేన తదా హంతుకామో మహాబలః ।
వీరభద్రోఽ సురం యావత్కుమారేణ నివారితః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే దేవాసుర యుద్ధ వర్ణనం నామ నవమోఽధ్యాయః ॥

ఆ త్రిశూలము తన కాంతులచే దిక్కులనన్నిటినీ ప్రకాశింప జేయుచూ సూర్యచం◌ంద్ర బింబములవలె, అగ్ని మండలమువలె గొప్ప ప్రభలు గలదై, ప్రళయ కాలాగ్ని వలె మహో జ్వలముగా నున్నది వీరులకు గొప్ప భయమును కలిగించెను. మహాబలుడగు వీరభద్రుడు త్రిశూలముతో ఆ రాక్షసుని చంపుటకు ఉద్యుక్తుడగుచుండగా కుమారస్వామి నివారించెను.

శ్రీ శివ మహాపురాణములో రుద్ర సంహితయందు కుమారఖండలో దేవాసురసంగ్రామ వర్ణన మనే తొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

10 తారకాసుర వధ

బ్రహ్మోవాచ ।

నివార్య వీరభద్రం తం కుమారః పరవీరహా ।

సమైచ్ఛత్తారకవధం స్మృత్వా శివపదాంబుజౌ ॥

జగర్జాథ మహాతేజాః కార్తికేయో మహాబలః ।

సన్నద్ధసో௨ భవత్క్రుద్ధ స్సైన్యేన మహతా వృతః ॥

తదా జయ జయేత్యుక్తం సర్వై ర్దేవైర్గణైస్తథా ।

సంస్తుతో వాగ్భి రిష్టాభిస్తదైవ చ సురర్షిభిః ॥

తారకస్య కుమారస్య సంగ్రామో௨తీవ దుస్సహః ।

జాతస్తదా మహాఘోర స్సర్వభూత భయంకరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

శత్రు సంహారకుడగు కుమారస్వామి ఆ వీరభద్రుని ఆపి, శివుని పాదపద్మములను స్మరించి తారకుని వధించుటకు సంకల్పించెను. అపుడు మహాతేజస్వి, మహాబలశాలి యగు కార్తికేయుడు గర్జించి, పెద్ద సైన్యముతో కూడిన వాడై కోపముతో యుద్ధమునకు సన్నద్ధుడాయెను. అపుడు. దేవతలు, గణములు జయజయ ధ్వానములను చేసిరి. దేవరులు తమకు సమ్మతమైన వాక్కులతో అదే సమయములో స్తోత్రములను పలికిరి. అపుడు తారక కుమారులకు మిక్కిలి సహింప శక్యము కానిదీ, సర్వప్రాణులకు పెద్ద భయమును కలిగించునది అగు మహాయుద్ధము జరిగెను.

శక్తిహస్తౌ చ తౌ వీరౌ యుయుధాతే పరస్పరమ్ ।

సర్వేషాం పశ్యతాం తత్ర మహాశ్చర్యవతాం మునే ॥

శక్తినిర్భిన్నదేహౌ తౌ మహాసాధన సంయుతౌ ।

పరస్పరం వంచయంతౌ సింహావివ మహాబలౌ ॥

వైతాలికం సమాశ్రిత్య తథా ఖేచరకం మతమ్ ।

పాపంతం చ సమాశ్రిత్య శక్త్యా శక్తిం విజఘ్నతుః ॥

ఏభిర్మంత్రైర్మహావీరౌ చక్రతుర్యుద్ధ మద్భుతమ్ ।

అన్యోన్యం సాధకౌ భూత్వా మహాబల పరాక్రమౌ ॥

ఓ మునీ! అందరు మహాశ్చర్యముతో చూచుచుండగా ఆ ఇద్దరు వీరులు శక్తులను చేతబట్టి ఒకరితో నొకరు యుద్ధమును చేసిరి. వారిద్దరి దేహములకు శక్తి ప్రహారములచే గాయములయ్యెను. మహాబలురగు వారు గొప్ప సాధనములు గలవారై ఒకరిపై నొకరు సింహములవలె లంఘించిరి, వైతాలిక, ఖేచర, పాపంత ఇత్యాది యుద్ధగతులను చేపట్టి శక్తితో శక్తిని కొట్టుచూ వారు యుద్ధమును చేసిరి. మహాబలపరాక్రమవంతులు, మహావీరులునగు వారిద్దరు ఈ యుక్తులతో పరస్పరము కొట్టుకొనుచూ అద్భుతమగు యుద్ధమును చేసిరి.

మహాబలం ప్రకుర్వంతౌ పరస్పరవధైషిణౌ ।

జఘ్నతుశ్శక్తిధారాభీ రణే రణవిశారదౌ ॥

మూర్ధ్ని కంఠే తథా చోర్వోర్జాన్వోశ్చైవ కటీతటే ।

వక్షస్యురసి పృష్ఠే చ చిచ్ఛిదుశ్చ పరస్పరమ్ ॥

తదా తౌ యుద్ధ్యమానౌ చ హంతుకామౌ మహాబలౌ ।

వల్గంతౌ వీరశబ్దైశ్చ నానాయుద్ధ విశారదౌ ॥

అభవన్ ప్రేక్షకాస్సర్వే దేవా గంధర్వకిన్నరాః ।

ఊచుః పరస్పరం తత్ర కో ఽస్మిన్ యుద్ధే విజేష్యతే ॥

యుద్ధపండితులగు వారిద్దరు ఒకరినొకరు వధించగోరి మహాబలమును ప్రదర్శిస్తూ యుద్ధములో శక్తి ధారలతో కొట్టుకొనిరి. ఒకరినొకరు శిరస్సుపై, కంఠమునందు, తొడలయందు, మోకాళ్లపై, నడుముపై, వక్షస్సలముపై, వెనుక భాగమునందు ఛేదించుకొనిరి. అనేకరకముల యుద్ధములలో దక్షులగు వారిద్దరు మహాబలము గలవారై ఒకరినొకరు సంహరించగోరి యుద్ధము చేయుచూ బిగ్గరగా సింహనాదములను చేసిరి. దేవతలు, గంధర్వులు, కిన్నరులు అందరు ప్రేక్షకులైరి. ఈ యుద్ధములో విజేతలెవరు? అని వారిలో వారు చర్చించు కోవీరి.

తదా నభోగతా వాణీ జగౌ దేవాంశ్చ సాంత్వయన్ ।

అసురం తారకం చాత్ర కుమారోఽయం హనిష్యతి ॥

మా శోచ్యతాం సురైస్సర్వైస్సు ఖేన స్థీయతామితి ।

యుష్మదర్థం శంకరో హి పుత్రరూపేణ సంస్థితః ॥

శ్రుత్వా తదా తాం గగనే సమీరితాం వాచం శుభాం సప్రమథైస్సమావృతః ।

నిహంతు కామస్సుఖితః కుమారకో దైత్యాధిపం తారకమాశ్వభూత్తదా ॥

అపుడు ఆకాశవాణి దేవతలనోదార్చుచూ నిట్లనెను :

తారకాసురునీ ఈ యుద్ధములో ఈ కుమారుడు సంహరించగలడు. దేవతలందరు దుఃఖించుట మాని సుఖముగా నుందురు గాక! మీకొరకై శంకరుడు పుత్రరూపమును దాల్చి యున్నాడు. అపుడా ఆకాశవాణి చెప్పిన శుభవచనములను విని కుమారుడు ఆనందించెను. ఆతడు ప్రమథ గణములచే చుట్టు చేరబడి యుండెను. అపుడు కుమారుడు వెంటనే రాక్షసరాజగు తారకుని సంహరించుటకు నిర్ణయించెను .

శక్త్యా తయా మహో బాహురాజఘాన స్తనాంతరే ।
కుమారస్స్మ రుషావిష్ట స్తారకాసుర మోజసా ॥
తం ప్రహారమనాదృత్య తారకో దైత్యపుంగవః ।
కుమారం చాపి సంక్రుద్ధ స్స్వశక్త్యా సంజఘాన సః ॥
తేన శక్తి ప్రహారేణ శాంకరిర్మూర్ఛితోఽ భవత్ ।
ముహూర్తాచ్చేతనాం ప్రాప స్తూయమానో మహర్షిభిః ॥
యథా సింహో మదోన్మత్తో హంతు కామస్తథాసురమ్ ।
కుమారస్తారకం శక్త్యా స జఘాన ప్రతాపవాన్ ॥

మహాబాహుడగు కుమారుడు మిక్కిలి కోపించి ఆ శక్తితో తారకాసురుని వక్షస్థలము నందు, బలముగా కొట్టెను. రాక్షసశ్రేష్ఠుడగు ఆ తారకుడు కూడా ఆ దెబ్బను లెక్కజేయక, మిక్కిలి కోపించి తన శక్తితో కుమారుని కొట్టెను. ఆ శక్తియొక్క ప్రహారమునకు శంకరపుత్రుడు మూర్ఛిల్లెను. కాని ఆయన మహర్షులు స్తుతించుచుండగా క్షణములో తెలివిని పొందెను. మదించిన సింహము వలే ప్రతాపశాలియై ఉన్న కుమారుడు తారకాసురుని సంహరించగోరి తారకుని శక్తితో కొట్టెను.

ఏవం పరస్పరం తౌ హి కుమారశ్చాపి తారకః ।
యుయుధాతేఽతి సంరబ్ధౌ శక్తియుద్ధ విశారదౌ ॥
అభ్యాసపరమావాస్తామన్యోన్య విజిగీషయా ।
పదాతినౌ యుధ్యమానౌ చిత్రరూపౌ తరస్వినౌ ॥
వివిధైర్ఘా తపుంజైస్తావన్యోన్యం వినిజఘ్నతుః ।
నానామార్గాన్ ప్రకుర్వంతౌ గర్జంతౌ సుపరాక్రమౌ ॥
అవలోకపరాస్సర్వే దేవగంధర్వ కిన్నరాః ।
విస్మయం పరమం జగ్ముర్నోచుః కించన తత్ర తే ॥

ఈ విధముగా శక్తి యుద్ధములో నిష్ణాతులగు కుమారతారకులు ఒకరితో నొకరు మిక్కి◌ిలివేగముగా యుద్ధమును చేసిరి. వారిద్దరు యుద్ధమును బాగుగా అభ్యాసము చేసినవారే. ఒకరి నొకరు జయించగోరి చిత్రగతులతో వేగముగా పదాతులై యుద్ధమును చేసిరి. అనేక యుద్ధరీతులను పాటించువారై పరాక్రమవంతులగు వారిద్దరు గర్జిస్తూ ఒకరిపై నొకరు వివిధ రకముల దెబ్బలను వేసిరి. దేవ గంధర్వ కిన్నరులందరు యుద్ధమును చూస్తూ గొప్ప విస్మయమును పొంది ఆ సమయములో ఏమియూ మాటలాడకుండిరి.

న వవౌ పవమానశ్చ నిష్ప్రభోఽ భూద్ది వాకరః ।

చచాల వసుధా సర్వా సశైలవనకాననా ॥

ఏతస్మిన్నంతరే తత్ర హిమాలయముఖా ధరాః ।

స్నేహార్దితా స్తదా జగ్ముః కుమారం చ పరీప్సవః ॥

తతస్స దృష్ట్వా తాన్ సర్వాన్ భయభీతాంశ్చ శాంకరిః ।

పర్వతాన్ గిరిజాపుత్రో బభాషే పరిబోధయన్ ॥

వాయువు వీచలేదు. సూర్యుడు వెలవెల బోయెను. పర్వతములతో, అడవులతో సహా భూమి అంతయూ కంపించెను, ఇంతలో హిమవంతుడు మొదలుగా గల పర్వతములు కుమారుని వియోగముచే పీడితులై కుమారుని చూడగోరి అచటకు అప్పుడు విచ్చేసిరి. అపుడు పార్వతీ పరమేశ్వరుల పుత్రుడగు ఆ కుమారుడు భయభీతులై ఉన్న వారినందరినీ గాంచి, పర్వతములను కూడ చూచి వారిని ఓదార్చుచూ నిట్లనెను.

కుమార ఉవాచ ।

మా ఖిద్యతాం మహాభాగా మా చింతాం కుర్వతాం నగాః ।

ఘాతయామ్యద్య పాపిష్ఠం సర్వేషాం వః ప్రపశ్యతామ్ ॥

ఏవం సమాశ్వాస్య తదా పర్వతాన్నిర్జన్ గణాన్ ।

ప్రణమ్య గిరిజాం శంభు మాదదే శక్తిముత్ప్రభామ్ ॥

తం తారకం హంతుమనాః కరశక్తిర్మహాప్రభుః ।

విరరాజ మహావీరః కుమారశ్శంభు బాలకః ॥

శక్త్యా తయా జఘనాథ కుమారస్తారకాసురమ్ ।

తేజసాఢ్యశ్శంకరస్య లోకక్లేశకరం చ తమ్ ॥

కుమారుడిట్లు పలికెను –

మహాత్మురాలగు పార్వతి దుఃఖించకుండు గాక! చింతిల్లకుడు. మీరందరు చూచుచుండగా ఇపుడీ పాపాత్ముని సంహరించెదను. ఆతడీ తీరున పర్వతులను, దేవతలను, గణములను ఓదార్చి పార్వతీ పరమేశ్వరులకు ప్రణమిల్లి అపుడు గొప్ప కాంతులు గల శక్తిని తీసుకొనెను, శంభుపుత్రుడు, మహావీరుడు, మహాప్రభుడునగు కుమారుడు తారకుని చంపుటకై శక్తిని చేత బట్టి మిక్కిలి ప్రకాశించెను. శంకరుని తేజస్సు నిండియున్న కుమారుడు అపుడు లోకకంటకుడగు తారకాసురుని ఆ శక్తితో కొట్టెను.

పపాత సద్య స్సహసా విశీర్ణాంగోఽసురః క్షితౌ ।

తారకాఖ్యో మహావీరస్సర్వాసుర గణాధిపః ॥

కుమారేణ హతస్సోఽతి వీరస్స ఖలు తారకః ।

అయం యయౌ చ తత్రైవ సర్వేషాం పశ్యతాం మునే ॥

తథా తం పతితం దృష్ట్వా తారకం బలవత్తరమ్ ।

న జఘాన పునర్వీరస్స గత్వా వ్యసుమాహవే ॥

హతే తస్మిన్ మహాదైత్యే తారకాఖ్యే మహాబలే ।

క్షయం ప్రణీతా బహవోఽసురా దేవగణైస్తదా ॥

మహావీరుడు, రాక్షసగణములన్నింటికీ ప్రభువు అగు తారకాసురుడు శిథిలమైన అవయవములు గలవాడై వెంటనే నేలగూలెను, ఓ మునీ ! అందరు చూచుచుండగా కుమారునిచే కొట్టబడిన మహావీరుడగు ఆ తారకుడు అచటనే మరణించెను. యుద్ధములో ప్రాణములను వీడి నేలగూలిన బలశాలియగు తారకుని వీరుడగు ఆ కుమారుడు చూచి మరల కోట్టలేదు. మహారాక్షసుడు, మహాబలశాలి యగు ఆ తారకాసురుడు సంహరింపబడగానే, అనేక రాక్షసులు దేవతలచే మరియు గణములచే సంహరింపబడిరి.

కేచిద్భీతాః ప్రాంజలయో బభూవుస్తత్ర చాహవే ।

ఛిన్న ఛిన్నాంగకాః కేచిన్మృతా దైత్యాస్సహస్రశః ॥

కేచిజ్జ్ఞాతాః కుమారస్య శరణం శరణార్థినః ।

వదంతః పాహి పాహీతి దైత్యాసాంజలయ స్తదా ॥

కియంతశ్చ హతాస్తత్ర కియంతశ్చ పలాయితాః ।

పలాయమానా వ్యథితాస్తాడితా నిర్జరైర్గణైః ॥

సహస్రశః ప్రవిష్టాస్తే పాతాలే చ జిజీషవః ।

పలాయమానాస్తే సర్వే భగ్నాశా దైన్యమాగతాః ॥

ఆ యుద్ధములో కొందరు రాక్షసులు భయముతో చేతులు జోడించిరి. వేలా◌ాది రాక్షసులు తెగిన అవయవములు గలవారై మరణించిరి. కొందరు రాక్షసులు అపుడు చేతులు జోడించి 'రక్షించుము, రక్షించుము' అని పలుకుచూ దిక్కుతోచక కుమారుని శరణు గోరిరి. కొందరు అచటనే సంహరింపబడగా, మరికొందరు పారిపోయిరి. పారిపోవు వారిని దేవతలు, గణములు తన్ని పీడించిరి, ఆశలు భగ్నము కాగా, దైన్యమును పొందియున్న ఆ రాక్షసులు వేలాది మంది బ్రతుకు తీపితో పారిపోయి పాతాళములో ప్రవేశించిరి.

ఏవం సర్వం దైత్య సైన్యం భ్రష్టం జాతం మునీశ్వర ।

న కేచిత్తత్ర సంతస్థు ర్గణదేవ భయాత్తదా ॥

ఆసీన్నిష్కంటకం సర్వం హతే తస్మిన్ దురాత్మని ।

తే దేవాస్సుఖమాపన్నా సర్వే శక్రాదయస్తదా ॥

ఏవం విజయమాపన్నం కుమారం నిఖిలాస్సు రాః ।

బభూవుర్యుగపద్దృష్టా స్త్రిలోకాశ్చ మహాసుఖాః ॥

తదా శివోఽపి తం జ్ఞాత్వా విజయం కార్తికస్య చ ।

తత్రా జగామ సముదా సగణః ప్రియయా సహ ॥

ఓ మహర్షీ! ఈ విధముగా రాక్షస సైన్యమంతయూ చెల్లాచెదరయ్యెను. గణములకు, దేవతలకు భయపడి అపుడచట ఒక్కరైననూ నిలబడలేదు. ఆ దుర్మార్గుడు సంహరింపబడగానే అంతయూ నిష్కంటకమాయెను. ఇంద్రాది దేవతలందరు అపుడు సుఖించిరి. ఈ విధముగా కుమారుడు విజయమును పొందెను. సమస్త దేవతలు, మరియు ముల్లోకములు ఏకకాలములో మహానందమును పొందెను. అపుడు శివుడు కూడా కార్తీకుని ఆ విజయమునేరింగి గణములతో కూడి ప్రియురాలితో సహా ఆనందముతో అచటకు వచ్చెను.

స్వాత్మజం స్వాంకమారోప్య కుమారం సూర్యవర్చసమ్ ।

లాలయామాస సుప్రీత్యా శివా చ స్నేహ సంకులా ॥

హిమాలయస్తదాగత్య స్వపుత్రైః పరివారితః ।

సబంధు స్సానుగ శ్శంభుం తుష్టావ చ శివాం గుహమ్ ॥

తతో దేవగణాస్సర్వే మునయస్సిద్ధ చారణాః ।

తుష్టువు శ్శాంకరిం శంభుం గిరిజాం తుషితాం భృశమ్ ॥

పుష్ప వృష్టిం సుమహతీం చక్రుశ్చోపసురా స్తదా ।

జగుర్గంధర్వ పతయో ననృతుశ్చాప్సరో గణాః ॥

పార్వతి ప్రేమతో నిండిన హృదయము గలదై సూర్యునితో సమమగు తేజస్సు గల తన పుత్రురుడగు కుమారుని తన ఒడిలో కూర్చుండబెట్టుకొని మిక్కిలి ప్రీతితో లాలించెను. అపుడు హిమవంతుడు తన పుత్రులతో, బంధువులతో, అనుచరులతో కూడి వచ్చి శంభుని, పార్వతిని, గుహుని స్తుతించెను. అపుడు దేవతలు, గణములు, మునులు, సిద్ధులు, చారణులు అందరు మిక్కిలి సంతోషముతో నున్న గిరిజను, శంకరపుత్రుని, శంభుని స్తుతించిరి. అపుడు ఉపదేవతలు గొప్ప పుష్ప వృష్టిని కురిపించిరి. గంధర్వరాజులు పాడిరి. అప్సరసల గణములు నాట్యమాడిరి.

వాదిత్రాణి తథా నేదుస్తదానీం చ విశేషతః ।
జయశబ్దో నమశ్శబ్దో బభూవోచ్చైర్ముహుర్ముహుః ॥
తతో మయాచ్యు తశ్చాపి సంతుష్టోఽ భూద్విశేషతః ।
శివం శివాం కుమారం చ సంతుష్టావ సమాదరాత్ ॥
కుమారమగ్రతః కృత్వా హరికేంద్ర ముఖాస్సురాః ।
చక్రుర్నీరాజనం ప్రీత్యా మునయశ్చాపరే తథా ॥
గీతవాదిత్ర ఘోషేణ బ్రహ్మ ఘోషేణ భూయసా ।
తదోత్సవో మహానాసీ త్కీర్తనం చ విశేషతః ॥

అపుడు వాద్యములు అధికముగా మ్రోగినవి, అనేక పర్యాయములు జయధ్వానములు, నమశ్శబ్దములు బిగ్గరగా బయల్వెడలినవి. అపుడు నేను, మరియు విష్ణువు మిక్కిలి సంతసించి పార్వతీ పరమేశ్వరులను ఆదరముతో స్తుతించితిమి. బ్రహ్మ, విష్ణువు మొదలగు దేవతలు, మహర్షులు మరియు ఇతరులు కుమారుని ఎదుట నుంచుకొనీ ప్రీతితో వారికి నీరాజనము నిచ్చిరి. అపుడు గీతములు, వాద్యములు, వేదపఠనము మొదలగు వాటి శబ్దము అధికముగా నుండెను. గొప్ప ఉత్సవము జరిగెను. భగవానుని మహిమలను కీర్తించిరి.

గీతవాద్యైస్సు ప్రసన్నై స్తథా సాంజలిభిర్మునే ।
స్తూయమానో జగన్నాథ స్సర్వైర్దే వగణైర భూత్ ॥
తతస్స భగవాన్రుద్రో భవాన్యా జగదంబయా ।
సర్వై స్స్తుతో జగామాథ స్వగిరిం స్వగణైర్వృతః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమారఖండే తారకాసురవధో నామ దశమోఽధ్యాయః ॥

మిక్కిలి ప్రసన్నులైన దేవతలు, గణములు అందరు చేతులు జోడించి గీత వాద్యములతో జగన్నాథుడగు శివుని స్తుతించిరి. ఓ మునీ! అపుడా భగవానుడు రుద్రుడు జగన్మాతయగు భవానితో కూడి అందరిచే స్తుతింపబడుచూ తన గణములతో కూడిన వాడై కైలాసమునకు వెళ్లాను.

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో తారకాసుర వధ అను పదవ అధ్యాయము ముగిసినది.

11 బాణ ప్రలంబవధ

బ్రహ్మోవాచ ।

ఏతస్మిన్నంతరే తత్ర క్రౌంచనామాచలో మునే ।
ఆజగామ కుమారస్య శరణం బాణపీడితః ॥
పలాయమానో యో యుద్ధాద సోఢా తేజ ఐశ్వరమ్ ।
తుతో హితీవ స క్రౌంచం కోట్యాయుత బలాన్వితః ॥
ప్రణిపత్య కుమారస్య స భక్త్యా చరణాంబుజమ్ ।
ప్రేమనిర్భరయా వాచా తుష్టావ గుహమాదరాత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఇంతలో అచటకు క్రౌంచుడను పర్వతుడు బాణాసురునిచే పీడింపబడిన వాడై వచ్చి కుమారుని శరణు జొచ్చెను. యుద్ధములో ఈశ్వరుని తేజోరూపమగు కుమారుని ధాటికి తాళలేక ఆతడు తన పదివేల సైన్యముతో గూడి పారిపోవుచూ క్రౌంచపర్వతమును ఆయుధము యొక్క అగ్రభాగముతో నుగ్గు నుగ్గు చేసెను. ఆ క్రౌంచుడు కుమారుని పాదపద్మములకు భక్తితో ప్రణమిల్లి ప్రేమతో నిండిన వాక్కులతో గుహుని సాదరముగా నిట్లు స్తుతించెను.

క్రౌంచ ఉవాచ ।

కుమార స్కంద దేవేశ తారకాసుర నాశక ।
పాహి మాం శరణాపన్నం బాణాసురని పీడితమ్ ॥
సంగరాత్తే మహాసేన సముచ్ఛిన్నః పలాయితః ।
న్యపీడయచ్చ మాగత్య హే నాథ కరుణాకర ॥
తత్పీడితస్తే శరణమాగతోఽహం సుదుఃఖితః ।
పలాయమానో దేవేశ శరజన్మన్ దయాం కురు ॥
దైత్యం తం నాశయ విభో బాణాహ్వం మాం సుఖీకురు ।
దైత్యఘ్నస్త్వం విశేషేణ దేవావనకరస్స్వరాట్ ॥

క్రౌంచుడిట్లు పలికెను –

కుమారా! స్కందా! దేవదేవా! తారకాసురుని చంపినవాడా! బాణాసురునిచే పీడింపబడి శరణుపొందిన నన్ను రక్షించుము. గొప్పసేన గల వాడా! నాథా ! దయానిధీ! నీచే సంగరములో తన్నులు తిని పారిపోయిన బాణుడు నా వద్దకు వచ్చి నన్ను పీడించినాడు. ఓ దేవదేవా! రెల్లు గడ్డి యందు పుట్టిన వాడా! వానిచే పీడింపబడి మిక్కిలి దుఃఖితుడనైన నేను పారిపోయి నిన్ను శరణు జొచ్చితిని. దయను చూపుము. ఓ ప్రభూ! ఆ బాణాసురుని సంహరించి నాకు సుఖమును కలిగించుము. నీవు దైత్యులను సంహరించి దేవతలను రక్షించే విశిష్ట ప్రభుడవు.

బ్రహ్మోవాచ ।

ఇతి క్రౌంచస్తుతస్స్కందః ప్రసన్నో భక్త పాలకః ।

గృహీత్వా శక్తిమతులాం స్వాం సస్మార శివం ధియా ॥

చిక్షేప తాం సముద్దిశ్య స బాణం శంకరాత్మజః ।

మహాశబ్దో బభూవాథ జజ్వలుశ్చ దిశో నభః ॥

స బలం భస్మ సాత్కృత్వాసురం తం క్షణమాత్రతః ।

గుహోపకంఠం శక్తిస్సా జగామ పరమా మునే ॥

తతః కుమారః ప్రోవాచ క్రౌచం గిరివరం ప్రభుః ।

నిర్భయ స్స్వగృహం గచ్ఛ నష్టస్స సబలోఽసురః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

భక్తులను పాలించే స్కందుడు, ఇట్లు క్రౌంచుడు స్తుతించగా ప్రసన్నుడై, సాటిలేని తన శక్తిని చేతబట్టి మనస్సులో శివుని స్మరించెను, శంకరుని పుత్రుడగు ఆ కుమారుడు దానిని బాణాసురునిపైకి ప్రయోగించెను. అపుడు పెద్దశబ్దమాయేను. దిక్కులు, ఆకాశము మంటలతో నిండెను. ఓ మునీ! ఆ గొప్ప శక్తి క్షణకాలములో బలవంతుడగు ఆ రాక్షసుని మరియు ఆతని సేనను భస్మము చేసి గుహుని వద్దకు తిరిగి వచ్చేను. అపుడు కుమార ప్రభుడు పర్వతశ్రేష్ఠుడగు క్రౌంచునితో, 'నిర్భయముగా నీ ఇంటికి వెళ్లుము. అ రాక్షసుడు సైన్యముతో సహా నశించినాడు' అని చెప్పెను.

తచ్ఛృత్వా స్వామివచనం ముదితో గిరిరాట్ తదా ।

స్తుత్వా గుహం తదా రాతిం స్వధామ ప్రత్యపద్యత ॥

తతస్స్కందో మహేశస్య ముదే స్థాపితవాన్మునే ।

త్రీణి లింగాని తత్రైవ పాపఘ్నాని విధానతః ॥

ప్రతి జ్ఞేశ్వరనామాదౌ కపాలేశ్వర మాదరాత్ ।

కుమారేశ్వరమేవాథ సర్వసిద్ధి ప్రదం త్రయమ్ ॥

పునస్సర్వేశ్వర స్తత్ర జయస్తంభ సమీపతః ।

స్తంభేశ్వరాభిధం లింగం గుహస్స్థా పితవాన్ముదా ॥

అప్పుడు ఆ పర్వతుడు కుమారస్వామి యొక్క ఆ వచనమును విని ఆనందించినవాడై షణ్ముఖుడగు గుహుని స్తుతించి తన లోకమును చేరుకొనెను. ఓ మహర్షీ! అపుడు స్కందుడు మహేశ్వరుని ఆనందము కొరకు అచటనే పాపములను హరించు మూడు లింగములను యథావిధిగా స్థాపించెను. ప్రతిజ్ఞేశ్వర, కపాలేశ్వర, కుమారేశ్వర అను నామములు గల ఆ లింగములు మూడు భక్తులకు సర్వ సిద్ధుల నిచ్చును. సర్వేశ్వరుడగు గుహుడు మరల జయస్తంభమునకు సమీపములో స్తంభేశ్వరుడను పేరు గల లింగమును ఆనందముతో స్థాపించెను.

తతస్సర్వే సురాస్తత్ర విష్ణు ప్రభృతయో ముదా ।

లింగం స్థాపితవంతస్తే దేవదేవస్య శూలినః ॥

సర్వేషాం శివలింగానాం మహిమా భూత్తదాద్భుతః ।

సర్వకామ ప్రదశ్చాపి ముక్తిదో భక్తి కారిణామ్ ॥

తతస్సర్వే సురా విష్ణు ప్రముఖాః ప్రీతమానసాః ।

ఐచ్ఛన్ గిరివరం గంతుం పురస్కృత్య గుహం ముదా ॥

తస్మిన్నవసరే శేషపుత్రః కుముదనామకః ।

ఆజగామ కుమారస్య శరణం దైత్యపీడితః ॥

అపుడు విష్ణువు మొదలగు దేవతలందరు అచట దేవదేవుడు, శూలధారి యగు శివుని◌ి లింగమును ఆనందముతో స్థాపించిరి. ఆ శివలింగములన్నింటికీ అద్భుతముగు మహిమ కలిగెను. వాటిని అర్చించు భక్తులకు కోర్కెలన్నియు ఈడేరుటయే గాక, మోక్షము కూడ లభించును. అపుడు విష్ణువు మొదలగు దేవతలందరు ఆనందముతో నిండిన మనస్సులు గలవారై గుహుని ముందడు కొని కైలాసమునకు ఆనందముతో వెళ్లుటకు సంకల్పించిరి. ఆ సమయములో శేషుని కుమారుడగు కుముదుడు రాక్షసులచే పీడింపబడినవాడై కుమారుని శరణు జొచ్చెను.

ప్రలంబాఖ్యోఽసురో యో హిరణాదస్మాత్పలాయితః ।

స తత్రోపద్రవం చక్రే ప్రబలస్తార కానుగః ॥

సోఽథ శేషస్య తనయః కుముదోఽహిపతేర్మహాన్ ।

కుమారశ్శరణం ప్రాప్తస్తుష్టావ గిరిజాత్మజమ్ ॥

తారకుని అనుచరుడు, మిక్కిలి బలశాలియగు ప్రలంబాసురుడు ఈ యుద్ధము నుండి పారిపోయి మరియొక చోట ఉపద్రవమును కలిగించెను. అపుడు సర్పాధిపతి యగు శేషుని తనయుడగు కుముదుడు పార్వతీ తనయుడగు కుమారుని శరణు జొచ్చి స్తుతించెను.

కుముద ఉవాచ ।

దేవ దేవ మహాదేవవర తాత మహాప్రభో ।

పీడితోఽహం ప్రలంబేన త్వాహం శరణమాగతః ॥

పాహి మాం శరణాపన్నం ప్రలంబాసుర పీడితమ్ ।

కుమార స్కంద దేవేశ తారకారే మహాప్రభో ॥

త్వం దీనబంధుః కరుణా సింధురానత వత్సలః ।

ఖల నిగ్రహకర్త హి శరణ్యశ్చ సతాం గతిః ॥

కుముదేన స్తుతశ్చేత్థం విజ్ఞప్తస్తద్వధాయ హి ।

స్వాం చ శక్తిం స జగ్రాహ స్మృత్వా శివపదాంబుజౌ ॥

కుముదుడిట్లు పలికెను –

దేవదేవా! మహాదేవా! శ్రేష్ఠపురుషా! తండ్రీ! మహాప్రభూ! ప్రలంబునిచే హింసిం◌ిపబడిన నేను నిన్ను శరణు జొచ్చితిని. ప్రలంబాసురునిచే పీడింపబడి నిన్ను శరణుజొచ్చిన నన్ను రక్షించుము. కుమారా! స్కందా! దేవ దేవా! తారకుని సంహరించిన మహాప్రభూ! నీవు దీనులకు బంధువు. కరుణా సముద్రుడవు. ప్రణమిల్లిన వారియందు ప్రేమ గలవాడవు. దుష్టులను దండించువాడవు. శరణు పొంద దగినవాడవు. సత్పురుషులకు నీవే గతి. ఇట్లు కుముదుడు స్తుతించి ఆ రాక్షసుని వధించుమని విన్నవించగా, ఆయన శివుని పాదపద్మములను స్మరించి తన శక్తిని చేతిలోనికి తీసుకొనెను.

చిక్షేప తాం సముద్దిశ్య ప్రలంబం గిరిజాసుతః ।

మహాశబ్దో బభూవాథ జజ్వలుశ్చ దిశో నభః ॥

తం సాయుతబలం శక్తిర్ద్రుతం కృత్వా చ భస్మసాత్ ।

గుహోపకంఠం సహజగామా క్లిష్ట కారిణీ ॥

తతః కుమారః ప్రోవాచ కుముదం నాగబాలకమ్ ।

నిర్భయస్స్వ గృహం గచ్ఛ నష్టస్స సబలోఽసురః ॥

తచ్ఛ్రుత్వా గుహవాక్యం స కుముదోఽహిపతేస్సుతః ।

స్తుత్వా కుమారం నత్వా చ పాతాలం ముదితో యయౌ ॥

పార్వతీ తనయుడు దానిని ప్రలంబుని ఉద్దేశించి విసిరెను. అపుడు పెద్ద శబ్దము పుట్టి దిక్కులు, ఆకాశము మండెను ఎంతటి పనులనైననూ తేలికగా చేయు ఆ శక్తి ఆ రాక్షసుని, వాని పదివేల సైన్యమును శీఘ్రముగా భస్మము చేసి గుహుని సమీపమునకు వెంటనే వచ్చి చేరుకొనెను. అపుడు కుమారుడు సర్ప బాలకుడగు కుముదునితో "నీవు నిర్భయముగా నీ ఇంటికి వెళ్ళుము. ఆ రాక్షసుడు సైన్యముతో సహా మరణించినాడు' అని చెప్పెను. శేషుని కుమారుడగు కుముదుడు ఆ స్కందుని మాటను విని కుమారస్వామికి నమస్కరించి స్తుతించి, ఆనందముతో పాతాళమునకు వెళ్లాను.

ఏవం కుమారవిజయం వర్ణితం తే మునీశ్వర ।
చరితం తారకవధం పరమాశ్చర్య కారకమ్ ॥
సర్వ పాపహరం దివ్యం సర్వకామప్రదం నృణామ్ ।
ధన్యం యశస్య మాయుష్యం భక్తి ముక్తి ప్రదం సతామ్ ॥
యే కీర్తయంతి సుయశోఽమిత భాగ్యయుతా నరాః ।
కుమారచరితం దివ్యం శివలోకం ప్రయాంతి తే ॥
శ్రోష్యంతి యే చ తత్కీర్తిం భక్త్యా శ్రద్ధాన్వితా జనాః ।
ముక్తిం ప్రాప్స్యంతి తే దివ్యా మిహ భుక్త్వా పరం సుఖమ్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమార ఖండే బాణ
ప్రలంబవధో నామ ఏకాదశోకఽధ్యాయః ॥

ఓ మహర్షీ! నీకీ తీరున కుమార విజయము, తారక వధ అనే మిక్కిలి ఆశ్చర్యమును ◌ు గొల్పు వృత్తాంతమును వర్ణించితిని. ఇదీ పాపములనన్నిటినీ పోగొట్టి మానవులకు కోర్కెల నన్నిటినీ ఈడేర్చు దివ్యగాథ. పవిత్రము, కీర్తిని ఇచ్చునది, ఆయుర్దాయమును కలిగించునది అగు ఈ గాథ సత్పురుషులకు భుక్తిని మరియు ముక్తిని ఇచ్చును. ఏ మానవులు దివ్యమగు ఈ కుమారస్వామి యొక్క కీర్తిని గానము చేయుదురో వారు అంతులేని భాగ్యముల ననుభవించి శివలోకమును పొందెదరు. ఏ జనులు ఆ దివ్య కీర్తిని శ్రద్ధతో, భక్తితో వినెదరో, వారు ఇచట గొప్ప సుఖముల ననుభవించి మోక్షమును పొందగలరు.

శ్రీ శివ మహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండములో బాణ ప్రలంబవధ అనే పదకొండవ అధ్యాయము ముగిసినది.

12 కార్తికేయ స్తుతి

బ్రహ్మోవాచ ।

నిహతం తారకం దృష్ట్వా దేవా విష్ణు పురోగమాః ।
తుష్టువు శ్శాంకరిం భక్త్యా సర్వేఽన్యే ముదితాననాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు మొదలగు దేవతలు మరియు ఇతరులు అందరు ఆనందముతో వెల్లి విరిసిన ముఖములు గలవారై తారకుడు సంహరింపబడుటను గాంచి భక్తితో శంకర తనయుని స్తుతించిరి.

దేవా ఊచుః ।

నమః కల్యాణ రూపాయ నమస్తే విశ్వమంగల ।
విశ్వ బంధో నమస్తేఽస్తు నమస్తే విశ్వభావన ॥
నమోఽస్తు తే దానవ వర్య హంత్రే బాణాసుర ప్రాణ హరాయ దేవ ।
ప్రలంబనాశాయ పవిత్ర రూపిణే నమో నమశ్శంకర తాత తుభ్యమ్ ॥
త్వమేవ కర్తా జగతాం చ భర్తా త్వమేవ హర్తా శుచిజ ప్రసీద ।
ప్రపంచ భూతస్తవ లోక బింబః ప్రసీద శంభ్వాత్మజ దీనబంధో ॥

దేవతలిట్లు పలికిరి -

కల్యాణ స్వరూపుడు, జగత్తునకు మంగళముల నిచ్చువాడు, విశ్వమునకు బంధువు, వి◌శ్వమును సంకల్పించి సృష్టించువాడు అగు నీకు అనేక నమస్కారములగు గాక! ఓ దేవా! రాక్షసశ్రేష్ఠుడగు తారకుని, బాణాసురుని సంహరించిన నీకు నమస్కారము. ఓ శంకర పుత్రా! ప్రలంబుని సంహరించిన, పవిత్ర స్వరూపుడవగు నీకు అనేక నమస్కారములు. ఓ అగ్ని పుత్రా! జగత్తుల సృష్టిస్థితిలయములకు కర్తవు నీవే. ప్రసన్నుడవు కమ్ము, ఓ శంభు పుత్రా! దీనబంధూ! నీవు ప్రపంచ రూపుడవై విస్తరించగా, ప్రాణులన్నియూ బింబరూపుడవగు నీకు ప్రతిబింబములైనవి.

దేవరక్షాకర స్వామిన్ రక్ష నస్సర్వదా ప్రభో ।
దేవ ప్రాణావనకర ప్రసీద కరుణాకర ॥
హత్వా తే తారకం దైత్యం పరివారయుతం విభో ।
మోచితాస్సకలా దేవా విపద్భ్యః పరమేశ్వర ॥

స్వామీ! ప్రభూ! దేవతలను రక్షించు నీవు మమ్ములను సర్వదా రక్షింపుము. కరుణా◌ా నిధీ! దేవతల ప్రాణములను రక్షించిన వాడా! ప్రసన్నుడవు కమ్ము. ప్రభూ! పరమేశ్వరా! నీవు తారకాసురుని వాని పరివారముతో సహా సంహరించి దేవతల నందరినీ కష్టములనుండి గట్టెక్కించినావు.

బ్రహ్మోవాచ ।

ఏవం స్తుతః కుమారోఽసౌ దేవైర్విష్ణుముఖైః ప్రభుః ।

వరాన్ దదావభినవాన్ సర్వేభ్యః క్రమశో మునే ॥

శైలాన్నిరీక్ష్య స్తువతస్తతస్స గిరిశాత్మజః ।

సుప్రసన్నతరో భూత్వా ప్రోవాచ ప్రదదద్వరాన్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మునీ! విష్ణువు మొదలగు దేవతలు ఈ విధముగా స్తుతించగా, కుమార ప్రరభుడు వారందరికీ క్రమముగా కొత్త వరములనిచ్చెను. ఆ శంకర పుత్రుడు స్తోత్రము చేయుచున్న పర్వతులను గాంచి మిక్కిలి ప్రసన్నుడై వారికి వరములనిచ్చి ఇట్లు పలికెను.

స్కంద ఉవాచ ।

యూయం సర్వే పర్వతా హి పూజనీయా స్తపస్విభిః ।

కర్మిభిః జ్ఞానిభిశ్చైవ సేవ్యమానా భవిష్యథ ॥

శంభోర్వై శిష్టరూపాణి లింగరూపాణి చైవ హి ।

భవిష్యథ న సందేహః పర్వతా వచనాన్మమ ॥

యోఽయం మాతామహో మేఽద్య హిమవాన్పర్వతోత్తమః ।

తపస్వినాం మహాభాగః ఫలదో హి భవిష్యతి ॥

స్కందుడిట్లు పలికెను –

పర్వతులు అగు మీరందరు తపశ్శాలులకు పూజింపదగినవారు, కర్మిష్ఠులచే మరియు జ్ఞా◌ా్నానులచే సేవింపదగినవారు కాగలరు. ఓ పర్వతులారా! నా వచనముచే మీరు శంభులింగాకారమును పొందెదరు. సందేహము వలదు. నా మాతామహుడు, పర్వతరాజు అగు హిమవంతుడు మహాత్ముడై తపశ్శాలులకు ఫలముల నిచ్చువాడు కాగలడు.

దేవా ఊచుః ।

ఏవం దత్త్వా వరాన్ హత్వా తారకం చాసురాధిపమ్ ।

త్వయా కృతాశ్చ సుఖినో వయం సర్వే చరాచరాః ॥

ఇదానీం ఖలు సుప్రీత్యా కైలాసం గిరిశాలయమ్ ।

జననీజనకౌ ద్రష్టుం శివాశంభూ త్వమర్హసి ॥

దేవతలిట్లు పలికిరి –

ఈ తీరున వరములనిచ్చి, రాక్షసరాజగు తారకుని సంహరించి నీవు మమ్ములనందరినీ మా◌ాత్రమే గాక, చరాచరప్రాణులనన్నిటినీ సుఖపెట్టితివి. ఇపుడు నీవు ప్రీతితో శివుని నివాసమగు కైలాసమును, తల్లి దండ్రులగు పార్వతీ పరమేశ్వరులను చూడదగుదువు.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా నిఖిలా దేవా విష్ణ్వాద్యాః ప్రాప్త శాసనాః ।

కృత్వా మహోత్సవం భూరి కుమారా యయుర్గిరిమ్ ॥

కుమారే గచ్ఛతి విభౌ కైలాసం శంకరాలయమ్ ।

మహామంగలముత్తస్థౌ జయశబ్దో బభూవ హా ॥

ఆరురోహ కుమారోఽసౌ విమానం పరమర్ధిమత్ ।

సర్వతోఽలంకృతం రమ్యం సర్వోపరి విరాజితమ్ ॥

అహం విష్ణుశ్చ సముదౌ తదా చామరధారిణౌ ।

గుహమూర్ధ్ని మహాప్రీత్యా మునేఽ భూవ హ్యతంద్రితౌ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు మొదలగు దేవతలందరు ఇట్లు పలికి కుమారుని అనుమతిని పొంది, పెద్ద ఉత్సవమును చేసి కుమారునితో బాటు కైలాసమునకు వెళ్లిరి. కుమార ప్రభుడు శంకరుని నివాసము, మహా మంగలకరము అగు కైలాసమునకు వెళ్లు చుండగా జయజయధ్వనులు బయల్వెడలినవి. గొప్ప సంపదలతో విరాజిల్లునది, సర్వత్రా అలంకరింపబడినది, సుందరమైనది, అన్నింటిపైన ఆకాశము నందు విరాజిల్లునది అగు విమానమును కుమారుడు ఎక్కెను. ఓ మునీ! నేను, విష్ణువు ఆ సమయములో గుహుని శిరస్సుపై మహానందముతో చామరములను జాగ్రత్తగా పట్టుకొని యుంటిమి.

ఇంద్రాద్యా అమరాస్సర్వే కుర్వంతో గుహసేవనమ్ ।

యథోచితం చతుర్దిక్షు జగ్మశ్చ ప్రముదాస్తదా ॥

శంభోర్జయం ప్రభాషంతః ప్రాపుస్తే శంభుపర్వతమ్ ।

సానందా వివిశుస్తత్రోచ్చరితో మంగలధ్వనిః ॥

దృష్ట్వా శివం శివాం చైవ సర్వే విష్ణ్వాదయో ద్రుతమ్ ।

ప్రణమ్య శంకరం భక్త్యా కరౌ బద్ధ్వా వినమ్రకాః ॥

కుమారోఽపి వినీతాత్మా విమానాదవతీర్య చ ।

ప్రణనామ ముదా శంభుం శివాం సింహాసనస్థితామ్ ॥

అపుడు ఇంద్రాది దేవతలందరు నలువైపులా నిలబడి తగు విధముగా గుహుని సేవిస్తూ ఆనందముగా వెళ్లిరి. వారు ఆనందముతో శంభుని జయమును బిగ్గరగా పలుకుచూ కైలాసమును ప్రవేశించి, మరల మంగళ శబ్దములను అచట పలికిరి. విష్ణువు మొదలగు దేవతలందరు వెంటనే శివపార్వతులను దర్శించి, భక్తితో చేతులు జోడించి ప్రణమిల్లి వినయముతో నిలబడిరి, కుమారుడు కూడా వినయముతో కూడిన మనస్సు గలవాడై విమానము నుండి దిగి ఆనందముతో సింహాసనమునందున్న శివపార్వతులకు ప్రణమిల్లెను.

అథ దృష్ట్వా కుమారం తం తనయం ప్రాణవల్లభమ్ ।

తౌ దంపతీ శివౌ దేవౌ ముముదాతేఽతి నారద ॥

మహాప్రభుస్సముత్థాప్య తముత్సంగే న్యవేశయత్ ।

మూర్ధ్ని జఘ్రౌ ముదా స్నేహాత్తం పస్పర్శ కరేణ హ ॥

మహానందభర శ్శంభుశ్చకార ముఖచుంబనమ్ ।

కుమారస్య మహాస్నేహాత్ తారకారేర్మహా ప్రభోః ॥

శివాపి తం సముత్థాప్య స్వోత్సంగే సన్న్యవేశయత్ ।

కృత్వా మూర్ధ్ని మహా స్నేహాత్ తన్ముఖాబ్జం చుచుంబ హి ॥

ఓ నారదా! ఆది దంపతులగు పార్వతీ పరమేశ్వరులు ప్రాణప్రియమైన తమ పుత్రుడగు కుమారుని చూచి మిక్కిలి ఆనందించిరి, మహాదేవుడు నమస్కరించిన కుమారుని లేవదీసి ఒడిలో కూర్చుండ బెట్టుకొని ఆనందముతో లలాటమునందు ముద్దిడి ప్రేమపూర్వకముగా చేతితో స్పృశించెను, మహానందముతో నిండిన శంభుడు తారకుని సంహరించిన మహాప్రభుడగు కుమారుని ముఖము నందు మహాప్రేమతో ముద్దను. పార్వతీ దేవి కూడా ఆతనిని లేవదీసి తన ఒడిలో కూర్చుండబెట్టుకొని మహాప్రేమతో లలాటమునందు ముద్దిడెను.

తయోస్తదా మహామోదో వవృధేఽతీవ నారద ।

దంపత్యోశ్శివయో స్తాత భవాచారం ప్రకుర్వతోః ॥

తదోత్సవో మహానాసీన్నానావిధి శ్శివాలయే ।

జయశబ్దో నమశ్శబ్దో బభూవాతీత సర్వతః ॥

తతస్సుర గణాస్సర్వే విష్ణ్వాద్యా మునయస్తథా ।

సుప్రణమ్య ముదా శంభుం తుష్టువుస్సశివం మునే ॥

ఓ నారదా! వత్సా! లోకాచారమును పాటించే, ఆది దంపతులగు ఆ పార్వతీ పరమేశ్వరులకు ఆ సమయములో మహానందము క్షణక్షణ ప్రవర్ధమానమయ్యెను. అపుడు శివుని నివాసములో పెద్ద ఉత్సవము జరిగెను. సర్వత్రా జయధ్వానములు, నమస్కారశబ్దములు వినవచ్చెను. ఓ మునీ! అపుడు విష్ణువు మొదలుగా గల సర్వదేవతలు, మరియు మునులు పార్వతీ పరమేశ్వరులను ఆనందముతో ప్రణమిల్లి స్తుతించిరి.

దేవా ఊచుః ।

దేవ దేవ మహాదేవ భక్తానామభయ ప్రద ।
నమో నమస్తే బహుశః కృపాకర మహేశ్వర ॥
అద్భుతా తే మహాదేవ మహాలీలా సుఖ ప్రదా ।
సర్వేషాం శంకర సతాం దీనబంధో మహాప్రభో ॥
ఏవం మూఢధియశ్చాజ్ఞాః పూజాయాం తే సనాతనమ్ ।
ఆవాహనం న జానీమో గతీం నైవ ప్రభోఽద్భుతామ్ ॥
గంగాసలిలధారాయ హ్యాధారాయ గుణాత్మనే ।
నమస్తే త్రిదశేశాయ శంకరాయ నమో నమః ॥

దేవతలిట్లు పలికిరి –

దేవే దేవా! మహాదేవా! భక్తులకు అభయము నిచ్చువాడా! నీకు అనేక నమస్కారములు. కృపానిధీ! మహేశ్వరా! మహాదేవా! నీ గొప్ప లీల అద్భుతమైనదీ; సత్పురుషులందరికీ సుఖమును కలిగించునది. దీనులకు బంధువైన మహాప్రభూ! సనాతనుడవగు నీ విషయములో మరియు నీ పూజ విషయములో మేము ఈ తీరున వ్యామోహమును పొందిన బుద్ధి కలిగి అజ్ఞానులమై ఉన్నోము. ఓ ప్రభూ! నిన్ను ఆవాహన చేయుట గాని, నీ అద్భుత లీల గానీ మాకు తెలియదు. గంగాజలమును ధారగా ఇచ్చినవాడు, జగత్తునకు ఆధారమైనవాడు, త్రిగుణస్వరూపుడు, దేవతలకు ప్రభువు, శుభమును కలిగించువాడు అగు నీకు అనేక నమస్కారములు.

వృషాంకాయ మహేశాయ గణానాం పతయే నమః ।
సర్వేశ్వరాయ దేవాయ త్రిలోకపతయే నమః ॥
సంహర్త్రే జగతాం నాథ సర్వేషాం తే నమో నమః ।
భర్త్రే కర్త్రే చ దేవేశ త్రిగుణేశాయ శాశ్వతే ॥
విసంగాయ పరేశాయ శివాయ పరమాత్మనే ।
నిష్ప్రపంచాయ శుద్ధాయ పరమాయావ్యయాయ చ ॥
దండహస్తాయ కాలాయ పాశహస్తాయ తే నమః ।
వేదమంత్ర ప్రధానాయ శతజిహ్వాయ తే నమః ॥

వృషభధ్వజుడు, మహేశ్వరుడు, గణములకు ప్రభువు, సర్వేశ్వరుడు, ము ల్లోకములకు ప్రభువు అగు మహాదేవునకు నమస్కారము, ఓ నాథా! త్రిగుణ స్వరూపుడవై లోకములనన్నిటిని సృష్టించి, పాలించి, పోషించి, సంహరించు నీకు నమస్కారము. నీవు శాశ్వతుడవు. సంగము లేని వాడు, పరమేశ్వరుడు, మంగళకరుడు, పరమాత్మ, ప్రపంచాతీతుడు, శుదుడు, సర్వకారణుడు, నాశము లేనివాడు, చేతి యందు దండమును ధరించు మృత్యు స్వరూపుడు, చేతి యందు పాశమును ధరించు వాడు, వేద మంత్రములచే ప్రతిపాదింపబడువాడు, ప్రలయ కాలములో అనేక విధములుగా ప్రాణులను భక్షించువాడు అగు నీకు నమస్కారము.

భూతం భవ్యం భవిష్యచ్చ స్థావరం జంగమం చ యత్ ।

తవ దేహాత్సముత్పన్నం సర్వథా పరమేశ్వర ॥

పాహి నస్సర్వదా స్వామిన్ ప్రసీద భగవన్ ప్రభో ।

వయం తే శరణాపనాస్సర్వథా పరమేశ్వర ॥

శితికంఠాయ రుద్రాయ స్వాహాకారాయ తే నమః ।

అరూపాయ సరూపాయ విశ్వరూపాయ తే నమః ॥

శివాయ నీలకంఠాయ చితాభస్మాంగ ధారిణే ।

నిత్యం నీలశిఖండాయ శ్రీకంఠాయ నమో నమః ॥

ఓ పరమేశ్వరా! భూత వర్తమాన భవిష్యత్కాలములకు చెందిన పదార్థములు మరియు స్థావర జంగమ ప్రాణులు నీ దేహమునుండియే పుట్టుచున్నవి. స్వామీ! మమ్ములను ఎల్లవేళలా రక్షించుము. భగవాన్! ప్రభూ! ప్రసన్నుడవు కమ్ము, పరమేశ్వరా! మేము నిన్ను అన్ని విధములుగా శరణు పొంది యున్నాము. తెల్లని కంఠము (నీలభాగమును విడచి) గలవాడు, స్వాహాకారస్వరూపుడు, రూపములేని వాడైననూ రూపమును స్వీకరించి సర్వరూపములు తానే అయినవాడు అగు రుద్రునకు నమస్కారము. విషమును ధరించుటచే నీలవర్ణముతో కూడిన కంఠము గలవాడు, చితాభస్మను అవయవములపై ధరించినవాడు, నిత్యము నల్లని కేశములు గలవాడు అగు శివునకు అనేక నమస్కారములు.

సర్వ ప్రణతదేహాయ సంయమి ప్రణతాయ చ ।

మహాదేవాయ శర్వాయ సర్వార్చిత పదాయ చ ॥

త్వం బ్రహ్మా సర్వదేవానాం రుద్రాణాం నీలలోహితః ।

ఆత్మా చ సర్వభూతానాం సాంఖ్యైః పురుష ఉచ్యతే ॥

పర్వతానాం సుమేరుస్త్వం నక్షత్రాణాం చ చంద్రమాః ।

ఋషీణాం చ వశిష్ఠస్త్వం దేవానాం వాసవస్తథా ॥

ఓంకారస్సర్వ వేదానాం త్రాతా భవ మహేశ్వర ।

త్వం చ లోక హితార్థాయ భూతాని పరిపించసి ॥

అందరిచే నమస్కరింపబడు రూపముగలవాడు, యోగులచే ఉపాసింపబడువాడు, లయకాలములో ప్రాణులను సంహరించువాడు, అందరిచే పూజింపబడే పాదములు గలవాడు అగు మహాదేవునకు వందనము. నీవు దేవతలందరిలో బ్రహ్మవు. రుద్రులలో కంఠమునందు నీలవర్ణము, ఇతర దేహము నందు రక్తవర్ణము గల శివుడవు. సర్వప్రాణులలోనీ ఆత్మవు నీవే. సాంఖ్యులు నిన్ను పురుషుడని వర్ణింతురు. పర్వతములలో మేరువు నీవే. నక్షత్రములలో చంద్రుడవు నీవే. ఋషులలో వసిష్టుడవు నీవే. మరియు దేవతలలో ఇంద్రుడవు నీవే. వేదములన్నింటిలో ఓంకారము నీవే. మహేశ్వరా! రక్షించుము. నీవు లోకహితమును గోరి ప్రాణులకు రసమును, పుష్టిని ఇచ్చి రక్షించుచున్నావు.

మహేశ్వర మహాభాగ శుభాశుభ నిరీక్షక ।

ఆప్యాయాస్మాన్ హి దేవేశ కర్త్యాన్ వై వచనం తవ ॥

రూపకోటి సహస్రేషు రూపకోటి శతేషు చ ।

అంతం గంతుం న శక్తాస్స్మ దేవదేవ నమోఽస్తుతే ॥

మహేశ్వరా! మహాత్మా! ప్రాణుల పుణ్యపాపములకు సాక్షివి నీవే. ఓ దేవ దేవా! నీ వచనమును పాలించు మమ్ములను ఆనందింపజేయుము. కోట్లాది రూపములలో నిన్ను దర్శించి యున్నాము. కాని నీ విభూతులకు అంతమును కనలేకపోయినాము.ఓ దేవదేవా! నీకు నమస్కారము.

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుత్వాఖిలా దేవా విష్ణ్వాద్యాః ప్రముఖే స్థితాః ।

ముహుర్ముహుస్సు ప్రణమ్య స్కందం కృత్వా పురస్స రమ్ ॥

దేవస్తుతిం సమాకర్ణ్య శివస్సర్వేశ్వర స్స్వరాట్ ।

సుప్రసన్నో బభూవాథ విజహాస దయాపరః ॥

ఉవాచ సుప్రసన్నాత్మా విష్ణ్వాదీన్ సురసత్తమాన్ ।

శంకరః పరమేశానో దీనబంధుస్సతాం గతిః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు మొదలగు దేవతలందరు స్కందుని ఎదుట నిడుకొని శివుని ఎదుట నిలబడి ఇట్లు స్తుతించి అనేక నమస్కారములను చేసిరి. సర్వేశ్వరుడు, జగన్నాథుడు, దయానిధి అగు శివుడు దేవతల స్తోత్రమును విని మిక్కిలి ప్రసన్నుడై నవ్వెను. పరమేశ్వరుడు, దీనులకు బంధువు, సత్పురుషులకు గతి అగు శంకరుడు మిక్కిలి ప్రసన్నమైన మనస్సు గలవాడై దేవ శ్రేష్ఠులగు విష్ణువు మొదలగు వారితో నిట్లనెను.

శివ ఉవాచ ।

హే హరే హే విధే దేవా వాక్యం మే శృణుతాదరాత్ ।

సర్వథాహం సతాం త్రాతా దేవానాం వః కృపానిధిః ॥

దుష్టహంతా త్రిలోకేశ శ్శంకరో భక్తవత్సలః ।

కర్తా భర్తా చ హర్తా చ సర్వేషాం నిర్వికారవాన్ ॥

యదా యదా భవేద్దుఃఖం యుష్మాకం దేవసత్తమాః ।

తదా తదా మాం యూయం వై భజంతు సుఖహేతవే ॥

శివుడిట్లు పలికెను -

ఓ హరీ! ఓ బ్రహ్మ! దేవతలారా! నా మాటను శ్రద్ధగా వినుడు. దయానిధి యగు నేను సత్పురుషులను, దేవతలగు మీమ్ములను అన్నివిధములుగా రక్షించెదను. నేను దుష్టులను దండించి, భక్తులను ప్రేమించే త్రిలోకనాథుడనగు శంకరుడను. నేను ప్రాణులనన్నిటినీ సృష్టించి, పోషించి, పాలించి, సంహరించెదను. అయిననూ నాకు వికారము లేదు. ఓ దేవ శ్రేష్టులారా! మీకు దుఃఖము కలిగిన సందర్భము లన్నింటిలో సుఖమును పొందుట కొరకై మీరు నన్ను సేవించెదరు గాక!

బ్రహ్మోవాచ ।

ఇత్యాజ్ఞప్తాస్తదా దేవా విష్ణ్వాద్యాస్స మునీశ్వరాః ।
శివం ప్రణమ్య సశివం కుమారం చ ముదాన్వితాః ॥
కథయంతో యశో రమ్యం శివయోశ్శాంకరేశ్చ తత్ ।
ఆనందం పరమం ప్రాప్య స్వధామాని యయుర్మునే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు మొదలగు దేవతలు మరియు మునిశ్రేష్ఠులు అపుడు శివునిచే ఈ విధముగా ఆజ్ఞాపించబడిన వారై, ఆనందముతో శివపార్వతులకు, కుమార స్వామికి ప్రణమిల్లిరి. ఓ మునీ! వారు పార్వతీ పరమేశ్వరుల యొక్క, మరియు శంకర పుత్రుని యొక్క సుందరమగు కీర్తిని గానము చేయుచూ పరమానందమును పొంది తమ స్థానములకు వెళ్ళిరి.

శివోఽపి శివయా సార్ధం సగణః పరమేశ్వరః ।
కుమారేణ యుతః ప్రీత్యోవాస తస్మిన్ గిరౌ ముదా ॥
ఇత్యేవం కథితం సర్వం కౌమారం చరితం మునే ।
శైవం చ సుఖదం దివ్యం కిమన్య చ్ఛ్రోతుమిచ్ఛసి ॥
ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే
కార్తికేయస్తుతిర్నామ ద్వాదశోఽధ్యాయః ॥

పరమేశ్వరుడగు శివుడు పార్వతితో, కుమార స్వామితో, గణములతో కూడి ఆ పర్వతము నందు ఆనందముతో నివసించెను. ఓ మునీ! నీకు కుమారుని చరితమును, సుఖకరము దివ్యము అగు శివుని చరితమును పూర్ణముగా చెప్పితిని. ఇంకనూ ఏమి వినగోరు చున్నావు?

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో కార్తికేయకస్తుతి అనే పన్నెండవ అధ్యాయము ముగిసినది.

13 గణేశుని పుట్టుక

సూత ఉవాచ ।

తారకారేరితి శ్రుత్వా వృత్తమద్భుత ముత్తమమ్ ।
నారదస్తు ప్రసన్నోఽథ పప్రచ్ఛ ప్రీతితో విధిమ్ ॥

సూతుడిట్లు పలికెను -

తారకుని సంహరించిన కుమారుని ఈ అద్భుత, ఉత్తమ వృత్తాంతమును విని నారదుడు మిక్కిలి ప్రసన్నుడై, బ్రహ్మను ప్రేమతో ఇట్లు ప్రశ్నించెను.

నారద ఉవాచ ।

దేవ దేవ ప్రజానాథ శివజ్ఞాననిధే మయా ।
శ్రుతం కార్తిక సద్వృత్త మమృతాదపి చోత్తమమ్ ॥
అధునా శ్రోతుమిచ్ఛామి గాణేశం వృత్తముత్తమమ్ ।
తజ్జన్మ చరితం దివ్యం సర్వమంగల మంగలమ్ ॥

నారదుడిట్లు పలికెను -

దేవదేవా! ప్రజానాథా! నీవు శివజ్ఞానమునకు నిధివి. అమృతము కంటే గొప్పది, పవిత్రము అగు కార్తికేయ చరిత్రను నేను వింటిని. ఇపుడు గణేశుని ఉత్తమ చరిత్రను, దివ్యము మంగళములలోకెల్లా అతిమంగళమునగు ఆయన జన్మ వృత్తాంతమును వినగోరు చున్నాను.

సూత ఉవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్తస్య నారదస్య మహామునేః ।
ప్రసన్న మానసో బ్రహ్మా ప్రత్యువాచ శివం స్మరన్ ॥

సూతుడిట్లు పలికెను -

మహాముని యగు ఆ నారదుని ఈ మాటను విని బ్రహ్మ ప్రసన్నమగు మనస్సు గలవాడై శివుని స్మరించి ఇట్లు బదులిడెను.

బ్రహ్మోవాచ ।

కల్ప భేదాద్గణేశస్య జనిః ప్రోక్తా విధేః పురా ।
శనిదృష్టం శిరశ్ఛిన్నం సంచితం గజమాననమ్ ॥
ఇదానీం శ్వేతకల్పోక్తా గణేశోత్పత్తి రుచ్యతే ।
యత్ర ఛిన్నం శిరస్తస్య శివేన చ కృపాలునా ॥
సందేహో నాత్ర కర్తవ్య శ్శంకరసూతికృన్మునే ।
స హి సర్వాధిపశ్శంభుర్నిర్గుణస్స గుణోఽపి హి ॥
తల్లీలయాఖిలం విశ్వం సృజ్యతే పాల్యతే తథా ।
వినాశ్యతే మునిశ్రేష్ఠ ప్రస్తుతం శృణు చాదరాత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

గణేశుని వృత్తాంతమును పూర్వము నేను యథావిధిగా చెప్పియుంటిని. గణేశుఁడు పుట్టుట, శని చూచుటచే ఆతని శిరస్సు భగ్నమగుట, ఏనుగు తలను అతికించుట అనుగాథను చెప్పితిని. ఆ గాథ మరియొక కల్పమునకు సంబంధించినది. ఇపుడు శ్వేత వరాహకల్పమునకు సంబంధించిన గణేశుని పుట్టుక చెప్పబడు చున్నది. ఈ గాథలో దయాళువు అగు శివుడు ఆతని శిరస్సును నరుకును. ఓ మునీ! ఈ విషయములో నీవు సందేహమును పొందకుము. శంకరుడు గొప్ప లీలలను చేయును. ఆ శంభుడు సర్వేశ్వరుడు. నిర్గుణుడే అయిననూ సగుణుడు కూడా. ఓ మహర్షీ! ఆయన లీలచేతనే జగత్తు సృజించబడి, పాలించబడి, సంహరింపబడు చున్నది. ప్రస్తుత గాథను శ్రద్ధగా వినుము.

ఉద్వాహితే శివే చాత్ర కైలాసం చ గతే సతి ।

కియతా చైవ కాలేన జాతో గణపతేర్భవః ॥

ఏకస్మిన్నేవ కాలే చ జయా చ విజయా సఖీ ।

పార్వత్యా చ మిలిత్వా వై విచారే తత్పరాభవత్ ॥

రుద్రస్య చ గణాస్సర్వే శివస్యా జ్ఞాపరాయణాః ।

తే సర్వేఽప్యస్మదీయాశ్చ నంది భృంగి పురస్సరాః ॥

ప్రమథాస్తే హ్యసంఖ్యాతా అస్మదీయో న కశ్చన ।

ద్వారి తిష్ఠంతి తే సర్వే శంకరాజ్ఞా పరాయణాః ॥

తే సర్వేష్యస్మదీయాశ్చ తథాపి న మిలేన్మనః ।

ఏకశ్చైవాస్మదీయో హి రచనీయ స్త్వయానఘే ॥

శివుడు వివాహమాడి కైలాసమునకు వెళ్లిన కొంత కాలమునకు గణపతి జన్మించేను. ఒక సమయములో జయ, విజయ అను సఖురాండ్రు పార్వతిని కలిసిరి. ఆమె వారితో చర్చించ మొదలిడేను. రుద్రుని గణములన్నియు మంగళకరుడగు ఆయన ఆజ్ఞను పాలించుచుందురు. వారిలో నంది, భృంగి మొదలగు వారు మనవారే. కాని ప్రమథులు లెక్కలేనంత మంది గలరు. వారిలో మనవాడు ఒక్కడైననూ లేడు. వారందరు శంకరుని ఆజ్ఞను పాలిస్తూ ద్వారమునందు నిలబడి యుందురు. వారందరు మన వారే అయినా వారితో మనస్సు కలియుట లేదు. ఓ పుణ్యాత్మురాలా! నీవు మన వానిని ఒకనిని ద్వారము వద్ద ఏర్పాటు చేయవలెను.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తా పార్వతీ దేవీ సఖీభ్యాం సుందరం వచః ।

హితం మేనే తదా తచ్చ కర్తుం స్మాప్యధ్యవస్యతి ॥

తతః కదాచిన్మజ్జత్యాం పార్వత్యాం వై సదాశివః ।

నందినం పరిభర్త్స్యాథ హ్యాజగామ గృహాంతరమ్ ॥

ఆయాంతం శంకరం దృష్ట్వాఽసమయే జగదంబికా ।

ఉత్తస్థౌ మజ్జతీ సా వై లజ్జితా సుందరీ తదా ॥

తస్మిన్నవసరే దేవీ కౌతుకేనాతి సంయుతా ।

తదీయం తద్వచశ్చైవ హితం మేనే సుఖావహమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలిలెను –

సఖురాండ్రిద్దరు పలికిన ఈ సుందరమగు మాటను విని పార్వతీ దేవి అదియే హితమని భావించి అట్లు చేయుటకు నిశ్చయించెను. తరువాత ఒకనాడు పార్వతి స్నానమాడు చుండగా సదా శివుడు ద్వారపాలకుడగు నందిని గద్దించి ఇంటిలోపలికి వచ్చెను. సమయము కానీ సమయములో విచ్చేసిన శంకరుని చూచి జగన్మాతయగు ఆ సుందరి స్నానము చేయుచున్నది సిగ్గుపడి లేచి నిలబడెను. ఆ సమయములో మిక్కిలి ఉత్కంఠను పొందిన పార్వతీ దేవి సఖురాండ్ర వచనము హితమును, సుఖమును కలిగించునది యని తలపోసెను.

ఏవం జాతే సదో కాలే కదాచిత్పార్వతీ శివా ।

విచింత్య మనసా చేతి పరమా యా పరేశ్వరీ ॥

మదీయస్సేవకః కశ్చిద్భవేచ్ఛుభతరః కృతీ ।

మదాజ్ఞయా పరం నాన్య ద్రేఖామాత్రం చలేదిహ ॥

విచార్యేతి చ సా దేవీ వపుషో మలసంభవమ్ ।

పురుషం నిర్మ మౌ సా తు సర్వలక్షణ సంయుతమ్ ॥

సర్వావయవ నిర్దోషం సర్వావయ వసుందరమ్ ।

విశాలం సర్వశో భాఢ్యం మహాబలపరాక్రమమ్ ॥

ఇట్లు జరుగగా ఒకప్పుడు శివపత్నియగు పార్వతీ దేవీ మనుస్సులో ఆలోచించెను. సర్వోత్కృష్టురాలగు ఆ పరమేశ్వరి మనస్సులో ఇట్లు తలపోసెను. సమర్థుడగు నా వ్యక్తి ఒకడు సేవకుడుగా నున్నచో చాల బాగుండును. అట్టి వ్యక్తి నా ఆజ్ఞను ఇసుమంతైననూ జవదాటకుండగా పాలించగలడు. ఆ దేవి ఇట్లు విచారించి తన శరీరమునుండి రాలిన నలుగుడు పిండితో లక్షణములన్నింటితో కూడిన పురుషుని నిర్మించెను. ఆతని అవయవములలో దోషమేమీయూ లేకుండెను. అవయవములన్నియూ సుందరముగా నుండెను. సమర్థుడు, సర్వశోభలతో నిండియున్నవాడు అగు ఆ పురుషుడు మహాబలమును, పరాక్రమమును కలిగియుండెను.

వస్త్రాణి చ తదా తస్మై దత్త్వా సా వివిధాని హి ।

నానాలంకరణం చైవ బహ్వాశిషమనుత్తమామ్ ॥

మత్పుత్ర స్త్వం మదీయోఽసి నాన్యః కశ్చిదిహాస్తి మే ।

ఏవముక్తస్స పురుషో నమస్కృత్య శివాం జగౌ ॥

ఆమె అపుడు ఆ పురుషునకు అనేక వస్త్రములను, అలంకారములను ఇచ్చి సర్వోత్తమమగు అనేక ఆశీర్వచనములను పలికెను. నీవు నా పుత్రుడవు. నీవు తక్క నావాడు మరియొకడిచట లేడు. పార్వతీదేవి ఇట్లు పలుకగా ఆ పురుషుడు నమస్కరించి ఇట్లు పలికెను.

గణేశ ఉవాచ ।

కిం కార్యం విద్యతే తేఽద్య కరవాణి తవోదితమ్ ।

ఇత్యుక్తా సా తదా తేన ప్రత్యువాచ సుతం శివా ॥

గణేశుడిట్లు పలికెను -

ఇపుడు నీకు చేయదగిన పనియేమి? నీ మాటను నేను నెరవేర్చెదను. ఆ పురుషుని ఈ మాటను విని పార్వతి తన ఆ పుత్రునికి ఇట్లు బదులీడెను.

శివోవాచ ।

హే తాత శృణు మద్వాక్యం ద్వారపాలో భవాద్యమే ।

మత్పుత్రస్త్వం మదీయోఽసి నాన్యథా కశ్చిదస్తి మే ॥

వినా మదాజ్ఞాం మత్పుత్ర నైవయాన్మద్గృహాంతరమ్ ।

కేపి క్వాపి హఠాత్తాత సత్యమేతన్మ యోదితమ్ ॥

పార్వతి ఇట్లు పలికెను -

ఓ పుత్రా! నా మాటను వినుము. ఇప్పుడు నీవు నా ద్వారమును రక్షించుము. నీవు నా పుత్రుడవు గనుక నా వాడవు. నీవు తక్క మరియొకడు నా వాడు లేడు. పుత్రా! ఎవ్వరైననూ ఎప్పుడైననూ నా ఆజ్ఞ లేనిదే హఠాత్తుగా నా గృహములోపలికి రారాదు. నేను నీకు సత్యమును చెప్పు చున్నాను.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా చ దదౌ తస్మై యష్టిం చాతిదృఢాం మునే ।

తదీయం రూపమాలోక్య సుందరం హర్ష మాగతా ॥

ముఖమాచుంబ్య సుప్రీత్యాలింగ్య తం కృపయా సుతమ్ ।

స్వ ద్వారి స్థాపయామాస యష్టిపాణిం గణాధిపమ్ ॥

అథ దేవీసుతస్తాత గృహద్వారి స్థితో గణః ।

యష్టి పాణిర్మహావీరః పార్వతీ హితకామ్యయా ॥

స్వద్వారి స్థాపయిత్వా తం గణేశం స్వసుతం శివా ।

స్వయం చ మజ్జతీ సా వై సంస్థితాసీత్స ఖీయుతా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మునీ! ఆమె ఇట్లు పలికి ఆతనికి మిక్కిలి దృఢమగు కర్రను ఇచ్చెను. ఆమె ఆతని సుందరరూపమును గాంచి ఆనందించెను. ఆమె తన కుమారుడగు గణాధిపుని ముఖమును ప్రీతితో ముద్దాడి దయతో ఆలింగనము చేసుకొని చేతికి కర్రనిచ్చి తన ద్వారము నందు నిలబెట్టెను, కుమారా! అపుడు మహావీరుడగు దేవీపుత్రుడు పార్వతికి హితమును చేయు కోరికతో కర్రను చేతబట్టి ఇంటి ద్వారము నందు నిలబడెను. తన కుమారుడగు గణేశుని తన ఇంటి ద్వారము వద్ద నిలబెట్టి ఆ పార్వతీ దేవి సఖురాండ్రతో గూడి స్నానమును చేయుచుండెను.

ఏతస్మిన్నేవ కాలే తు శివో ద్వారి సమాగతః ।

కౌతుకీ ముని శార్దూల నానాలీలా విశారదః ॥

ఉవాచ చ శివేశం తమవిజ్ఞాయ గణాధిపః ।

మాతురాజ్ఞాం వినా దేవ గమ్యతాం న త్వయాధునా ॥

మజ్జనార్థం స్థితా మాతా క్వ యాసీతో ప్రజాధునా ।

ఇత్యుక్త్వా యష్టికాం తస్య రోధనాయ తదా గ్రహీత్ ॥

తం దృష్ట్వా తు శివః ప్రాహ కం నిషేధసి మూఢధీః ।

మాం న జానాస్యసద్బుద్ధే శివోహమితి నాన్యథా ॥

ఓ మహర్షీ! ఇంతలోనే అనేక లిలా పండితుడగు శివుడు ఉత్కంఠతో ద్వారము వద్దకు వచ్చెను. ఆయన శివప్రభుడని తెలియని గణాధిపుడు ఇట్లనెను : దేవా! తల్లి ఆజ్ఞ లేనిదే నీవిపుడు లోనికి పోరాదు. తల్లి స్నానమునకు వెళ్లినది. నీవు ఎచటకు వెళ్లుచుంటివి? ఇటు పొమ్ము. ఇట్లు పలికి ఆతడు ఆయనను నిలువరించుటకై చేతిలోనికి కర్రను తీసుకొనెను. వానిని చూచి శివుడిట్లు పలికెను : నీవు ఎవరిని అడ్డుచున్నావు? నీవు మూర్ఖబుద్ధివి. ఓరీ దుర్బుద్ధీ! నీవు నన్ను ఎరుంగవా? నేను శివుడను. సందేహము వలదు.

తాడితస్తేన యష్ట్యా హి గణేశేన మహేశ్వరః ।

ప్రత్యువాచ స తం పుత్రం బహులీలశ్చ కోపితః ॥

గణేశుడు అనేక లీలలను ప్రదర్శించే మహేశ్వరుని కర్రతో కొట్టగా ఆయన కోపించి ఆ పుత్రునితో నిట్లనెను.

శివ ఉవాచ ।

మూర్ఖోఽసి త్వం న జానాసి శివోఽహం గిరిజాపతిః ।

స్వగృహం యామి రే బాల నిషేధసి కథం హి మామ్ ॥

ఇత్యుక్త్వా ప్రవిశంతం తం మహేశం గణనాయకః ।

క్రోధం కృత్వా తతో విప్ర దండేస్తాడయత్పునః ॥

తతశ్శివశ్చ సంక్రుద్ధో గణానాజ్ఞాపయన్నిజాన్ ।

కో వాయం వర్తతే కిం చ క్రియతే పశ్యతాం గణాః ॥

శివుడిట్లు పలికెను –

నీవు మూర్ఖుడవు. నేను పార్వతీపతియగు శివుడనని యెరుంగవు. ఓరీ బాలకా! నేను నా ఇంటికి వెళ్లుచుండగా నీవు నన్నేల అడు కొనెదవు? ఇట్లు పలికి లోపలకు ప్రవేశించుచున్న ఆ మహేశ్వరుని గణేశుడు కోపించి మరల కర్రతో కొట్టెను. ఓ విప్రా!. అపుడు శివుడు మిక్కిలి కోపించి తన గణములను ఇట్లు ఆజ్ఞాపించెను : గణములారా! వీడెవడు? ఇక్కడ ఉండి ఏమి చేయుచున్నాడు? చూడుడు.

ఇత్యుక్త్వా తు శివస్తత్ర స్థితః క్రుద్ధో గృహాద్బహిః ।

భవాచార రతస్స్వామీ బహ్వద్భుత సులీలకః ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే గణేశోత్పత్తి వర్ణనం నామ త్రయో దశోఽధ్యాయః ॥

శివుడిట్లు పలికి ఇంటిబయట క్రోధముతో నిలబడి యుండెను. లోకాచారముల నిష్టపడే ఆ ప్రభుడు అనేక అద్భుత లీలలను ప్రదర్శించును.

శ్రీ శివమహాపురాణములో రుద్ర సంహితయందు కుమారఖండలో గణేశుని పుట్టుక అనే పదమూడవ అధ్యాయము ముగిసినది.

14 గణ వివాదము

బ్రహ్మోవాచ ।

గణాస్తే క్రోధసంపన్నా స్తత్ర గత్వా శివాజ్ఞయా ।
పప్రచ్ఛుర్గిరిజాపుత్రం తం తదా ద్వార పాలకమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆ గణములు కోపముతో నిండిన వారై శివుని ఆజ్ఞానుసారముగా అచటకు వెళ్లి, ద్వారపాలకుడై యున్న ఆ పార్వతీ తనయుని ఇట్లు ప్రశ్నించిరి.

శివగణా ఊచుః ।

కోఽసి త్వం కుత ఆయాతః కిం వా త్వం చ చికీర్షసి ।
ఇతోఽద్య గచ్ఛ దూరం వై యది జీవితుమిచ్ఛసి ॥

శివగణములు ఇట్లు పలికిరి –

నీవెవరివి? ఎచటనుండి వచ్చితివి? నీవేమి చేయ గోరుచున్నావు? నీవు బ్రతుక దలచినచో ఇపుడు ఇచటి నుండి దూరముగా పొమ్ము .

బ్రహ్మోవాచ ।

తదీయం తద్వచశ్శ్రుత్వా గిరిజాతనయస్స వై ।
నిర్భయో దండపాణిశ్చ ద్వారపానిదమ బ్రవీత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వారి ఆ మాటలు విని పార్వతీ పుత్రుడు భయము లేనివాడై చేత కర్ర బట్టుకొని ద్వారపాలకులతో నిట్లు పలికెను.

గణేశ ఉవాచ ।

యూయం కే కుత ఆయాతా భవంత స్సుందరా ఇమే ।
యాత దూరం కిమర్థం వై స్థితా అత్ర విరోధినః ॥

గణేశుడిట్లు పలికెను –

మీరెవరు? ఎచట నుండి వచ్చిరి? మీరు సుందరముగా నున్నారు. దూరముగా పొండు. ఇచట మీరు విరోధమును గోరి నిలబడి యుండుటకు కారణమేమి?

బ్రహ్మోవాచ ।

ఏవం శ్రుత్వా వచస్తస్య హాస్యం కృత్వా పరస్పరమ్ ।
ఊచుస్సర్వే శివగణా మహావీరా గతస్మయాః ॥
పరస్పరమితి ప్రోచ్య సర్వే తే శివపార్షదాః ।
ద్వారపాలం గణేశం తం ప్రత్యూచుః క్రుద్ధమానసాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

మహావీరులు, తొలగిన గర్వము గలవారు అగు శివగణములందరు వాని ఈ మాటలను విని ఒకరిలో నొకరు నవ్వుకొని ఇట్లు పలికిరి, శివ గణములందరు ఒకరితో నొకరు సంప్రదించుకొని క్రోధముతో నిండిన మనస్సు గలవారై ద్వారపాలుడగు ఆ గణేశునితో నిట్లనిరి.

శివగణా ఊచుః ।

శ్రూయతాం ద్వారపాలా హి వయం శివగణా వరః ।
త్వాం నివారయితుం ప్రాప్తాశ్శంకర స్యాజ్ఞయా విభోః ॥
త్వామపీహ గణం మత్వా న హన్యామోఽన్యథా హతః ।
తిష్ఠ దూరే స్వతస్త్వం చ కిమర్థం మృత్యు మీహసే ॥

శివగణములు ఇట్లు పలికిరి -

వినుము. మేము శ్రేష్ఠులగు శివగణములము. ద్వారపాలకులము. శంకరప్రభుని ఆజ్ఞచే నిన్ను తప్పించుటకు వచ్చినాము. నీవు కూడా ఇచటి గణమని తలంచి నిన్ను సంహరించలేదు. లేనిచో నీవీ పాటికి సంహరింపబడి యుండెడి వాడవు. నీ అంతట నీవే దూరముగా పొమ్ము. మృత్యువును ఏల గోరు చున్నావు?

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తోఽపి గణేశశ్చ గిరిజాతనయోఽ భయః ।
నిర్భర్త్స్య శంకర గణాన్న ద్వారం ముక్తవాంస్తదా ॥
తే సర్వేఽపి గణాశ్చైవాస్త త్రత్యా వచనం తదా ।
శ్రుత్వా తత్ర శివం గత్వా తద్వృత్తాంత మథాబ్రువన్ ॥
తతశ్చ తద్వచశ్రుత్వాద్భుతలీలా మహేశ్వరః ।
వినిర్భర్త్స్య గణానూచే నిజాన్ లోకగతిర్మునే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వారిట్లు పలికిననూ పార్వతీ తనయుడగు గణేశుడు భయము లేనివాడై ఆ శివగణములను భయపెట్టినాడే గాని, ద్వారమును వీడలేదు. అచట నున్న ఆ శివగణములందరు ఆ మాటను విని శివుని వద్దకు వెళ్లి ఆ వృత్తాంతమును చెప్పిరి. ఓ మహర్షీ! లోకాచారముననుసరించి అద్భుతమగు లీలలను ప్రదర్శించే మహేశ్వరుడు వారి మాటలను విని ఆ తన గణములపై కోపించి గద్దించి వారితో నిట్లనెను.

మహేశ్వర ఉవాచ ।

కశ్చాయం వర్తతే కిం చ బ్రవీత్యరివదుచ్ఛ్రితః ।

కిం కరిష్యత్యసద్బుద్ధి స్స్వమృత్యుం వాంఛతి ధ్రువమ్ ॥

దూరతః క్రియతాం హ్యేష ద్వారపాలో నవీనకః ।

క్లీబా ఇవ స్థితాస్తస్య వృత్తం వదథ మే కథమ్ ॥

స్వామినోక్తా గణాస్తే చాద్భుతలీలేన శంభునా ।

పునరాగత్య తత్రైవ తమూచుర్ద్వార పాలకమ్ ॥

మహేశ్వరుడిట్లు పలికెను -

ఈ కుర్రవాడెవడు? ఏమీ పలుకుచున్నాడు? గొప్పవాని వలె మాటలాడు చున్నాడు. ఈ దుష్టబుద్ధి ఏమి చేయగలడు? తన చావును తాను కోరి తెచ్చుకొనుచున్నాడు. ఇది నిశ్చయము. ఈ కొత్త ద్వారపాలకుని దూరముగా త్రోసి వేయుడు. మీరు నపుంసకులవలే నిలబడి వాని గాథను నాకు ఎట్లు చెప్పగలుచున్నారు?. అద్భుతమగు లీలలు గల శంభుస్వామి ఇట్లు పలుకగా ఆ గణములు మరల అచటకు వచ్చి ఆ ద్వారపాలకునితో నిట్లనిరి.

శివగణా ఊచుః ।

రే రే ద్వారప కస్త్వం హి స్థితశ్చ స్థాపితః కుతః ।

నైవాస్మాన్ గణయ స్యేవం కథం జీవితుమిచ్ఛసి ॥

ద్వారపాలా వయం సర్వే స్థితః కిం పరిభాషసే ।

సింహాసన గృహీతశ్చ శృగాలశ్శివ మీహతే ॥

తావద్గర్జసి మూర్ఖత్వం యావద్గణ పరాక్రమః ।

నాను భూతస్త్వయాత్రైవ హ్యానుభూతః పతిష్యసి ॥

ఇత్యుక్త స్తైస్సు సంక్రుద్ధో హస్తాభ్యాం యష్టికాం తదా ।

గృహీత్వా తాడయామాస గణాంస్తాన్పరి భాషిణః ॥

శివగణములిట్లు పలికిరి -

ఓరీ! ద్వారపాలకా! నీవెవరివి ? నిన్ను ఇక్కడ నిలబెట్టుటకు కారణమేమి? నీవు మమ్ములను లెక్క చేయుటనే లేదు. బ్రతుకు మీద తీపి గలదా? మేమందరము ద్వారపాలకులమే. ఏమి చెప్పెదవు? నీవు నిలబడుటకు కారణమేమి? సింహాసనము నెక్కిన నక్క మంగళములను కోరినట్లున్నది. ఓరీ మూర్ఖా! నీవు గణముల పరాక్రమమును దర్శించనంతవరకు మాత్రమే గర్జించెదవు. నీవు గణముల పరాక్రమమును దర్శించి ఇచటనే నేలగూలెదవు. వారు ఇట్లు అవమానకరమగు మాటలను పలుకగా మిక్కిలి కోపించి గణేశుడు కర్రను చేతబట్టి ఆ గణములను కొట్టెను.

ఉవాచాథ శివాపుత్రః పరిభర్త్స్య గణేశ్వరాన్ ।

శంకరస్య మహావీరన్ నిర్భయస్తాన్ గణేశ్వరః ॥

పార్వతీ తనయుడగు గణేశుడు అపుడు మహావీరులైన ఆ శంకరుని గణనాయకులను భయపెట్టు చున్నవాడై ఇట్లు పలికెను.

శివాపుత్ర ఉవాచ ।

యాత యాత తతో దూరే నో చేద్వో దర్శయామి హ ।

స్వపరాక్రమమత్యుగ్రం యాస్య థాత్యుపహాస్యతామ్ ॥

ఇత్యాకర్ణ్య వచస్తస్య గిరిజా తనయస్య హి ।

పరస్పరమథోచుస్తే శంకరస్య గణాస్తదా ॥

పార్వతీ తనయుడిట్లు పలికెను –

ఇచట నుండి దూరముగా పొండు. పొండు. పోనిచో నా మిక్కిలి భయంకరమగు పరాక్రమమును మీకు చూపెదను. మీరు నవ్వుల పాలగుదురు. పార్వతీ తనయుని ఆ మాటలను విని, శంకరుని గణములు వారిలో వారు ఇట్లు మాటలాడు కొనిరి.

శివగణా ఊచుః ।

కిం కర్తవ్యం క్వ గంతవ్యం క్రియతే స న కిం పునః ।

మర్యాదా రక్ష్యతేఽ స్మాభిరన్యథా కిం బ్రవీతి చ ॥

శివగణము లిట్లు పలికెను –

ఏమి చేయవలెను ? ఎచటకు పోవలెను? ఆ బాలుని మనమేల దండించుట లేదు? మనము మర్యాదను రక్షించు చున్నాము. అట్లు గానిచో, ఆ దేవి ఏమనును?

బ్రహ్మోవాచ ।

తతశ్శంభుగణా స్సర్వే శివం దూరే వ్యవస్థితమ్ ।

క్రోశమాత్రం తు కైలాసాద్గత్వా తే చ తథాబ్రువన్ ॥

శివో విహస్య తాన్ సర్వాన్ త్రిశూల కర ఉగ్రధీః ।

ఉవాచ పరమేశో హి స్వగణాన్ వీరసంమతాన్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

కైలాసము నుండి క్రోసెడు దూరములో నిలబడి యున్న శివుని చూచి, ఆ శివగణములందరు ఆయన వద్దకు వెళ్లి జరిగిన వృత్తాంతమును చెప్పిరి. త్రిశూలమును చేతబట్టి యున్న పరమేశ్వరుడు మనస్సులో మిక్కిలి క్రోధమును పొంది వీరులని పేరు పొందిన తన గణముల ఎదుట నవ్వి ఇట్లు పలికెను.

శివ ఉవాచ ।

రే రే గణాః క్లీబమతా న వీరా వీరమానినః ।
మదగ్రే నోదితుం యోగ్యా భర్త్సితః కిం పునర్వదేత్ ॥
గమ్యతాం తాడ్యతాం చైష యః కశ్చిత్ ప్రభవేదిహ ।
బహునోక్తేన కిం చాత్ర దూరీకర్తవ్య ఏవ సః ॥

శివుడిట్లు పలికెను -

ఓరీ గణములారా! మీరు నపుంసకులు. మీకు వీరులనే అభిమానముగలదు. కానీ మీరు వీరులు గాదు. మీరు నా ఎదుట నుండుటకు అర్హులు గారు. మీరు భయపెట్టినచో వాడేమి మాటలాడగలుడు? వెళ్లుడు. మీలో సమర్థుడెవడైననూ వానిని కొట్టుడు. ఇన్ని మాటలేల? వానిని ఇచట నుండి తరిమి వేయవలసినదే.

బ్రహ్మోవాచ ।

ఇతి సర్వే మహేశేన జగ్ముస్తత్ర మునీశ్వర ।
భర్త్సితాస్తేన దేవేన ప్రోచుశ్చ గణసత్తమాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! దేవ దేవుడగు మహేశ్వరుడు ఇట్లు గద్దించగా, శ్రేష్టులగు ఆ గణములందరు అచటకు వెళ్లి వానితో నిట్లునిరి.

శివగణా ఊచుః ।

రే రే త్వం శృణు వై బాల బలాత్కిం పరిభాషసే ।
ఇతస్త్వం దూరతో యాహి నో చేన్మృత్యుర్భవిష్యతి ॥

శివగణములిట్లు పలికిరి -

ఓరీ! బాలకా! నీవు వినుము. నీవు మమ్ములను మిక్కిలి అవమానించి ఏల మాటలాడు చున్నావు? ఇచట నుండి నీవు దూరముగా పొమ్ము లేనిచో, నీకు చావు మూడినది.

బ్రహ్మోవాచ ।

ఇతి శ్రుత్వా వచస్తేషాం శివాజ్ఞా కారణాం ధ్రువమ్ ।

శివాసుతస్తదాసీత్స కిం కరోమీతి దుఃఖితః ॥

ఏతస్మిన్నంతరే దేవీ తేషాం తస్య చ వై పునః ।

శ్రుత్వా తు కలహం ద్వారి సఖీం పశ్యేతి సాబ్రవీత్ ॥

సమాగత్య సఖీ తత్ర వృత్తాంతం సమబుధ్యత ।

క్షణమాత్రే తదా దృష్ట్వా గతా హృష్టా శివాంతికమ్ ॥

తత్ర గత్వా తు తత్సర్వం వృత్తం తద్వ్యద భూన్మునే ।

అశేషేణ తయా సఖ్యా కథితం గిరిజాగ్రతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

అపుడు శివుని ఆజ్ఞను పాలించే వారి ఈ మాటలను విని ఆ పార్వతీ పుత్రుడు ఏమీ చేయవలెనో తెలియక దుఃఖితుడాయెను. ఇంతలో వానికి ఆ గణములతో జరుగుచున్న కలహమును గాంచి, పార్వతీదేవి తన చెలికత్తెను ద్వారము వద్ద చూడుమని పంపెను. చెలికత్తె అచటకు వచ్చి జరిగిన వృత్తాంతమునెరిగి క్షణకాలము అచటనే ఉండి ఆ వాగ్వాదమును గాంచి ఆనందించి పార్వతి వద్దకు మరలి వెళ్లాను. ఓ మునీ! ఆ చెలికత్తె అచట జరిగిన వృత్తాంతమునంతను పూసగుచ్చినట్లుగా పార్వతి యెదుట చెప్పెను.

సఖ్యువాచ ।

అస్మదీయో గణో యో హి స్థితో ద్వారి మహేశ్వరి ।

నిర్భర్త్సయంతి తం వీరాశ్శంకరస్య గణా ధ్రువమ్ ॥

శివశ్చైవ గణాస్సర్వే వినా తేఽవసరం కథమ్ ।

ప్రవిశంతి హఠాద్గేహే నైతచ్ఛుభతరం తవ ॥

సమ్యక్ కృతం హ్యనేనైవ న హి కోఽపి ప్రవేశితః ।

దుఃఖం చైవాను భూయాత్ర తిరస్కారాదికం తథా ॥

అతః పరం తు వాగ్వాదః క్రియతే చ పరస్పరమ్ ।

వాగ్వాదే చ కృతే నైవ తర్హ్యాయాంతు సుఖేన వై ॥

చెలికత్తె ఇట్లు పలికెను –

ఓ మహేశ్వరీ! ద్వారము వద్ద నిలబడి యున్న మనవాడైన గణేశుని వీరులగు శివగణములు గద్దించి బెదిరించుచున్నారు. సందేహము వలదు. శివుడు గాని, గణములుగాని ఎవరైననూ నీ అనుమతి లేకుండగా హఠాత్తుగా ఇంటిలోనికి చొచ్చుకొని వచ్చుట నీకు శుభము కాదు. ఈ బాలుడు దుఃఖమును, తిరస్కారమును, అవమానమును పొందియూ ఎవ్వరినీ లోపలికి రానీయలేదు. ఆతడు చేసిన పని చాల బాగున్నది. తరువాత ఒకరితో నొకరు వాదులాడుకొనుచున్నారు. వాగ్వాదము జరిగినంత వరకు వారు లోపలికి రాజాలరు. ఆ తరువాత వారు సుఖముగా రావచ్చును.

కృతశ్చైవిత్ర వాగ్వాదస్తం జిత్వా విజయేన చ ।

ప్రవిశంతు తథా సర్వే నాన్యథా కర్హిచిత్ప్రియే ॥

అస్మిన్నే వాస్మదీయే వై సర్వే సంభర్త్సితా వయమ్ ।

తస్మాద్దేవి త్వయా భద్రే న త్యాజ్యో మాన ఉత్తమః ॥

శివో మర్కట వత్తేఽద్య వర్తతే సర్వదా సతి ।

కిం కరిష్యత్యహం కారమానుకూల్యం భవిష్యతి ॥

ఓ ప్రియురాలగు పార్వతీ! ఆతడు వారితో వాగ్వాదమును చేసినాడు. వారందరు అతనిని జయించిన తరువాతనే లోపలకు ప్రవేశించవలెను. మరియొక ఉపాయము లేదు. ఈ మన కుర్రవానీ యందు మేమందరము ఆధారపడి యున్నాము. ఓ దేవీ! మంగళస్వరూపురాలా! కావున నీవు ఉత్తమమగు అభిమానమును విడిచిపెట్టకుము. ఓ పతివ్రతా! శివుడు నీ విషయములో ఎల్లవేళలా మర్కటము వలె ప్రవర్తించు చున్నాడు. ఏమి చేయగలడు? అతని అహంకారము తగ్గి మనకు అనుకూలము కాగలదు .

బ్రహ్మోవాచ ।

అహో క్షణం స్థితా తత్ర శివేచ్ఛా వశతస్సతీ ।

మనస్యువాచ సా భూత్వా మానినీ పార్వతీ తదా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు పతివ్రత, అభిమానవతి యగు ఆ పార్వతి శివుని ఇచ్ఛకు వశురాలై అచట క్షణకాలము ఉండి తన మనస్సులో నిట్లు తలపోసెను.

శివోవాచ ।

అహో క్షణం స్థితో నైవ హఠాత్కారః కథం కృతః ।

కథం చైవాత్ర కర్తవ్యం వినయేనాథ వా పునః ॥

భవిష్యతి భవత్యేవ కృతం నైవాన్యథా పునః ।

ఇత్యుక్త్వా తు సఖీ తత్ర ప్రేషితా ప్రియయా తదా ॥

సమాగత్యా బ్రవీత్సా చ ప్రియయా కథితం హి యత్ ।

తమాచష్ట గణేశం తం గిరిజాతనయం తదా ॥

పార్వతి ఇట్లు పలికెను -

అహో! ఆయన క్షణకాలము నిలబడి నాడు కాడు. పైగా హఠమును ఎట్లు చేయగల్గినాడు? ఈ విషయములో వినయమునకు భంగము కలుగకుండగా ప్రవర్తించుట ఎట్లో గదా! జరుగవలసినది జరిగితీరును. మరియొక విధముగా జరుగబోదు. ఆమె ఇట్లు తలపోసి తన ప్రియసఖిని గణేశుని వద్దకు పంపెను. ఆమె పార్వతీ తనయుడగు గణేశుని వద్దకు వచ్చి ప్రియసఖియగు పార్వతి చెప్పిన వచనములను ఆతనికి చెప్పెను.

సఖ్యువాచ ।

సమ్యక్ కృతం త్వయా భద్ర బలాత్తే ప్రవిశంతు న ।

భవదగ్రే గణా హ్యేతే కిం జయంతు భవాదృశమ్ ॥

కృతం చేద్వాకృతం చైవ కర్తవ్యం క్రియతాం త్వయా ।

జితో యస్తు పునర్వాపి న వైరమథ వా ధ్రువమ్ ॥

సఖి ఇట్లు పలికెను -

ఓయీ కుమారా! నీవు చేసిన పని బాగున్నది. వారు బలాత్కారముచే ప్రవేశించకుండునట్లు చేయుము. నీ ముందు ఈ గణములెంత? నీ వంటి వానిని వారు జయించగలరా యేమి? వారు తమ కర్తవ్యమును చేసిననూ మానిననూ నీ కర్తవ్యమును నీవు చేయుము. నీవు జయించిననూ వైరమును పూనవలదు. ఇది నిశ్చయము.

బ్రహ్మోవాచ ।

ఇతి శ్రుత్వా వచస్తస్యా మాతుశ్చైవ గణేశ్వరః ।

ఆనందం పరమం ప్రాప బలం భూరి మహోన్నతిమ్ ॥

బద్ధ కక్షస్తథోష్ణీషం బద్ధ్వా జంఘోరు సంస్పృశన్ ।

ఉవాచ తాన్ గణాన్ సర్వాన్ నిర్భయం వచనం ముదా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

గణేశుడు ఆ తల్లి మాటలను చెలికత్తె ద్వారా విని మిక్కిలి ఆనందమును, గొప్ప బలమును మరియు మహోత్సాహమును పొందెను, ఆతడు నడుము బిగించి తలపాగా చుట్టి మోకాళ్ల వరకు పంచెను బిగించి తొడ చరచి నిర్భయముగా ఆనందముతో ఆ గణములనందరినీ ఉద్దేశించి ఇట్లు పలికెను.

గణేశ ఉవాచ ।

అహం చ గిరిజా సూను ర్యూయం శివగణాస్తథా ।
ఉభయే సమతాం ప్రాప్తాః కర్తవ్యం క్రియతాం పునః ॥
భవంతో ద్వారపాలాశ్చ ద్వారపోహం కథం న హి ।
భవంతశ్చ స్థితాస్తత్రాహం స్థితో త్రేతి నిశ్చితమ్ ॥
భవద్భిశ్చ స్థితం హ్యత్ర యదా భవతి నిశ్చితమ్ ।
తదా భవద్భిః కర్తవ్యం శివాజ్ఞా పరిపాలనమ్ ॥
ఇదానీం తు మయా చాత్ర శివాజ్ఞా పరిపాలనమ్ ।
సత్యం చ క్రియతే వీరా నిర్ణీతం మే యథోచితమ్ ॥

గణేశుడు ఇట్లు పలికెను -

నేను పార్వతీ పుత్రుడను. మీరు శివుని గణములు. మనమిద్దరము సమానస్థాయి◌కి చెందిన వారమే. కావున ఎవరి కర్తవ్యమును వారు చేసెదము. మీరు ద్వారపాలకులు. నేను. ద్వారపాలకుడను ఏల కాజాలను? మీరచట, నేనిచట నిలబడి యున్నాము. ఇది నిశ్చయము, మీరు పూర్వము ఇచట నిలబడిన వారే, మీ కర్తవ్యము మీకు నిశ్చితమైన వెంటనే అమలు చేయుడు. శివుని ఆజ్ఞను పాలించుడు. ఇపుడు నేనిచట పార్వతీ దేవి యొక్క ఆజ్ఞను యథార్థముగా అమలు చేయుచున్నాను. ఓ వీరులారా! నా నిర్ణయము యథాయోగ్యముగ నున్నది.

తస్మాచ్ఛివ గణాస్సర్వే వచనం శృణుతాదరాత్ ।
హఠాద్వా వినయాద్వా న గంతవ్యం మందిరే పునః ॥

కావున ఓ శివగణములారా! మీరందరు నా మాటను శ్రద్ధగా వినుడు. బలాత్కారముగా గాని, వినయముతో గాని మీరు మరల మందిరములో అడుగు పెట్టవద్దు.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తాస్తే గణేనైవ సర్వే తే లజ్జితా గణాః ।
యయుశ్శివాంతికం తం వై నమస్కృత్య పురస్స్థితాః ॥
స్థిత్వా న్యవేదయన్ సర్వే వృత్తాంతం చ తదద్భుతమ్ ।
కరౌ బద్ధ్వా నతస్కంధా శ్శివం స్తుత్వా పురస్స్థితాః ॥
తత్సర్వం తు తదా శ్రుత్వా వృత్తం తత్స్వ గణోదితమ్ ।
లౌకికీం వృత్తి మాశ్రిత్య శంకరో వాక్యమబ్రవీత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

గణేశుడిట్లు పలుకగా ఆ గణములందరు సిగ్గుపడి శివుని వద్దకు వెళ్లి ఆయనకు నమస్కరించి ఆయన యెదుట నిలబడిరి. వారు చేతులు జోడించి తలలు వంచి శివుని స్తుతించి ఆయన ఎదుట నిలబడి ఆ అద్భుతమగు వృత్తాంతమును విన్నవించిరి. శంకరుడు తన గణములు చెప్పిన ఆ వృత్తాంతము నంతనూ విని లోకాచారము ననుసరించి ఇట్లు పలికెను.

శంకర ఉవాచ ।

శ్రూయతాం చ గణాస్సర్వే యుద్ధం యోగ్యం భవేన్న హి ।

యూయం చాత్రాస్మదీయా వై స చ గౌరీ గణస్తథా ॥

వినయః క్రియతే చేద్వై వశ్యశ్శంభు స్త్రియా సదా ।

ఇతి ఖ్యాతిర్బ వేల్లోకే గర్వితా మే గణా ధ్రువమ్ ॥

కృతే చైవాత్ర కర్తవ్యమితి నీతిర్గరీయసీ ।

ఏకాకీ స గణో బాలః కిం కరిష్యతి విక్రమమ్ ॥

భవంతశ్చ గణా లోకే యుద్ధే చాతివిశారదాః ।

మదీయాశ్చ కథం యుద్ధం హిత్వా యాస్యథ లాఘవమ్ ॥

శంకరుడిట్లు పలికెను –

గణములారా! మీరందరు వినుడు. యుద్ధము సముచితము కాదు. మీరు నాకు సంబంధించిన వారు. ఆ గణేశుడు గౌరికి సంబంధించిన వాడు. ఓ నా గణములారా ! నేనీ సమయములో వెనుకకు తగ్గినచో, శివుడు సర్వదా భార్యకు విధేయుడు అనే అపకీర్తి లోకములో నిశ్చయముగా స్థిరపడును. ఎదుటి వాని శక్తిని గమనించి ప్రతీకారమును చేయవలెననే గొప్ప నీతి గలదు. ఏకాకి, బాలుడు అగు ఈ గణేశుడు ఏమీ పరాక్రమమును చూపగలును? గణములారా! మీరు యుద్ధములో గొప్ప నిపుణులని లోకములో పేరు గాంచినారు. నా గణములై యుండియూ మీరు యుద్ధమును విడనాడి లోకములో తేలికయగుట ఎట్లు సంభవము?

స్త్రియా గ్రహః కథం కార్యో పత్యురగ్రే విశేషతః ।

కృత్వా సా గిరిజా తస్య నూనం ఫలమవాప్స్యతి ॥

తస్మాత్సర్వే చ మద్వీరా శ్శృణుతాదరతో వచః ।

కర్తవ్యం సర్వథా యుద్ధం భావి యత్తద్భవిష్యతి ॥

స్త్రీ మొండిపట్టు పట్టరాదు. భర్త యెదుట మొండిపట్టు అసలే పనికి రాదు. గిరిజా దేవి అట్లు చేసినచో దాని ఫలమును నిశ్చయముగా అనుభవించగలదు. కావున నా వీరులైన మీరందరు నా మాటను శ్రద్ధతో వినుడు. మీరు యుద్ధమును నిశ్చయముగా చేయవలెను. ఏది జరిగిననూ జరుగనిండు.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా శంకరో బ్రహ్మన్ నానాలీలా విశారదః ।

విరరామ మునిశ్రేష్ఠ దర్శయన్ లౌకికీం గతిమ్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే గణవివాద వర్ణనం నామ చతుర్దశోఽధ్యాయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ నారదా! మునీశ్వరా! అనేక లీలలలో నిపుణుడగు శంకరుడు లోక గతిని ప్రదర్శిస్తూ ఇట్లు పలికి విరమించెను.

15 గణేశయుద్ధము

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా విభునా తేన నిశ్చయం పరమం గతాః ।
సన్నద్ధాస్తు తదా తత్ర జగ్ముశ్చ శివామందిరమ్ ॥
గణేశోఽపి తథా దృష్ట్వా హ్యాగతాన్ గణసత్తమాన్ ।
యుద్ధాటోపం విధాయైవ స్థితాశ్చైవా బ్రవీదిదమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివ విభుడిట్లు పలుకగా గణములు దృఢనిశ్చయము చేసుకొని సర్వసన్నద్ధులై పార్వతీ ీమందిరమునకు వెళ్లిరి. గణాధ్యక్షులందరు యుద్ధమునకు సన్నద్ధులై వచ్చి యుండుటను గాంచి గణేశుడు వారితో నిట్లనెను.

గణేశ ఉవాచ ।

ఆయాంతు గణపాస్సర్వే శివాజ్ఞా పరిపాలకాః ।
అహ మేకశ్చ బాలశ్చ శివాజ్ఞా పరిపాలకః ॥
అథాపి పశ్యతాం దేవీ పార్వతీ సూనుజం బలమ్ ।
శివశ్చ స్వగణానాం తు బలం పశ్యతు వై పునః ॥
బలవద్బాల యుద్ధం చ భవానీ శివపక్షయోః ।
భవద్భిశ్చ కృతం యుద్ధం పూర్వం యుద్ధ విశారదైః ॥
మయా పూర్వం కృతం నైవ బాలోఽస్మి క్రియతేఽధునా ॥

గణేశుడిట్లు పలికెను -

శివుని ఆజ్ఞను పాలించు గణాధ్యక్షలందరికీ స్వాగతము. బాలుడు, ఏకాకి అగు ు నేను పార్వతీ దేవి ఆజ్ఞను పాలించెదను. పార్వతీదేవి తన కుమారుని బలమును చూచుగాక! శివుడు కూడా తన గణముల బలమును చూడగలడు. ఈ యుద్ధములో భవాని పక్షమున బాలుడు, శివుని పక్షమున బలవంతులగు గణములు ఉన్నారు. మీరు పూర్వము అనేక యుద్ధములలో రాటు దేలిన యుద్ధ నిపుణులు. నేను పూర్వము యుద్ధమును చేయనే లేదు. బాలుడనగు నేను ఇప్పుడు యుద్ధమును చేయబోవు చున్నాను.

మమైవం తు భవేన్నైవ వైపరీత్యం భవిష్యతి ।
మమైవ భవతాం లజ్జా గిరిజా శివయోరిహ ॥
ఏవం జ్ఞాత్వా చ కర్తవ్యస్సమరశ్చ గణేశ్వరాః ।
భవద్భి స్స్వామినం దృష్ట్వా మయా చ మాతరం తదా ॥
క్రియతే కీదృశం యుద్ధం భవితవ్యం భవిత్వితి ।
తస్య వై వారణే కోఽపి న సమర్థస్త్రిలోకకే ॥

ఈ సందర్భములో నాకు కలుగబోయే వినాశమేమియూ లేదు. పార్వతీ పరమేశ్వరులు సిగ్గుపడినచో, అది నాకు మీరు కూడ సిగ్గుపడదగిన విషయమే యగును. ఓ గణనాథులారా! మీరీ సత్యమునెరింగి యుద్ధమునకు దిగుడు. మీరు మీ ప్రభువు ముఖమును, నేను నా తల్లి ముఖమును చూచి , యుద్ధమును చేసెదము. ఎట్టి యుద్ధము జరుగవలసియున్నదో అట్టి యుద్ధము జరుగుగాక! దానిని అపగల సమర్థుడు ముల్లోకములలో లేడు.

బ్రహ్మోవాచ ।

ఇత్యేవం భర్త్సితాస్తే తు దండభూషిత బాహవః ।
వివిధాన్యాయు ధాన్యేవం ధృత్వా తే చ సమాయయుః ॥
ఘర్షయంత స్తథా దంతాన్ హుంకృత్య చ పునః పునః ।
పశ్య పశ్య బ్రువంతశ్చ గణాస్తే సముపాగతాః ॥
నందీ ప్రథమమాగత్య ధృత్వా పాదం వ్యకర్షయత్ ।
ధావన్ భృంగీ ద్వితీయం చ పాదం ధృత్వా గణస్య చ ॥
యావత్పాదే వికర్షంతౌ తావద్ధస్తేన వై గణః ।
ఆహత్య హస్తయోస్తాభ్యా ముత్క్షిప్తా పాదకౌ స్వయమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

దండములచే అలంకరింపబడిన బాహువులు గల ఆ గణములను గణేశుడిట్లు భయపెట్టగా, వారు వివిధములగు ఆయుధములను ధరించి ముందునకురికిరి. పళ్లను పటపట కొరకుచూ, అనేక పర్యాయములు హుంకరించి 'చూడు చూడు' అని పలుకుతూ, ఆ గణములు ముందునకురికిరి. మున్ముందుగా నంది వచ్చి కాలిని పట్టి లాగెను. భృంగి పరుగుతో వచ్చి గణేశుని రెండవ పాదమును లాగెను. వాళ్లిద్దరు పాదములను లాగ బోవునంతలో గణేశుడు తన చేతితో కొట్టి వారి పాదములను తన చేతులతో లాగి ఎత్తి పడవేసెను.

అథ దేవీసుతో వీరసంగృహ్య పరిఘం బృహత్ ।

ద్వారస్థితో గణపతి స్సర్వానాపోథయత్తదా ॥

కేషాంచిత్పాణయో భిన్నాః కేషించిత్ పృష్ఠకాని చ ।

కేషాంచిచ్చ శిరాంస్యేవ కేషాంచిన్మస్త కాని చ ॥

కేషాంచి జ్జానునీ తత్ర కేషాంచిత్ స్కంధకాం స్తథా ।

సమ్ముఖే చాగతా యే వై తే సర్వే హృదయే హతాః ॥

కేచిచ్చ పతితో భూమౌ కేచిచ్చ విదిశో గతాః ।

కేషాంచిచ్చరణౌ ఛిన్నౌ కేచిచ్చర్వాంతికం గతాః ॥

అపుడు వీరుడు, పార్వతీ తనయుడు, ద్వారపాలకుడు అగు గణపతి పెద్ద పరిఘను చేతబట్టి వారినందరినీ పాడిచెను. కొందరి చేతులు, కొందరి వీపులు, కొందరి తలకాయలు, మరికొందరి లలాటములు, కొందరి మోకాళ్లు, మరికొందరి భుజములు విరిగినవి. ఎదురుగా వచ్చిన వారందరికీ వక్షస్తలములో దెబ్బలు తగిలినవి. కొందరు నేల గూలిరి. కొందరు దిక్కులకు పరుగులు దీసిరి. కొందరి కాళ్లు విరిగినవి. మరికొందరు శివుని వద్దకు పరుగులెత్తిరి.

తేషాం మధ్యే తు కశ్చిద్వై సంగ్రామే సమ్ముఖో నహి ।

సింహం దృష్ట్వా యథా యాంతి మృగాశ్చైవ దిశో దశ ॥

తథా తే చ గణాస్సర్వే గతాశ్చైవ సహస్రశః ।

పరావృత్య తథా సోఽపీ సుద్వారి సముపస్థితః ॥

కల్పాంతకరణే కాలో దృశ్యతే చ భయం కరః ।

యథా తథైవ దృష్టస్స సర్వేషాం ప్రలయం కరః ॥

ఏతస్మిన్ సమయే చైవ సరమేశ సురేశ్వరాః ।

ప్రేరితా నారదే నేహ దేవాస్సర్వే సమాగమన్ ॥

సింహమును చూచిన మృగములు వలే వారిలో ఒక్కరైననూ యుద్ధములో ఆతనిని ఎదిరించలేక పది దిక్కులకు పరువులు దీసిరి. ఆ విధముగా వేలాది గణములు వచ్చిరి. వచ్చిన వారందరు వెనుదిరిగిరి. అయిననూ ఆతడు ద్వారము నందు గట్టిగా నిలబడి యుండెను. కల్పాంతమునందు భయమును గొల్పు యముడెట్లుండునో ఆతడు అట్లు కన్పట్టేను. వారందరికీ ఆ క్షణములో ప్రళయమును కలుగజేసెను. అదే సమయములో నారదునిచే ప్రేరేపింపబడినవారై విష్ణువుతో, ఇంద్రునితో గూడి దేవతలందరు అచటకు విచ్చేసిరి.

సమ బ్రువంస్తదా సర్వే శివస్య హితకామ్యయా ।

పురస్కృత్వా శివం నత్వా హ్యాజ్ఞాం దేహి ప్రభో ఇతి ॥

త్వం పరబ్రహ్మ సర్వేశస్సర్వే చ తవ సేవకాః ।

సృష్టేః కర్తా సదా భర్తా సంహర్తా పరమేశ్వరః ॥

రజస్సత్త్వ తమోరూపో లీలయా నిర్గుణస్స్వతః ।

కా లీలా రచితా చాద్య తామిదానీం వద ప్రభో ॥

అపుడు వారందరు శివునకు హితమును చేయగోరి ఆయనకు నమస్కరించి ఎదుట నిలచి ఇట్లు పలికిరి. హే ప్రభూ! ఆజ్ఞాపించుము. నీవు పరబ్రహ్మవు, సర్వేశ్వరుడవు. మేమందరము నీ సేవకులము. సృష్టి స్థితిలయ కారణుడగు పరమేశ్వరుడవు నీవే. నీవు స్వరూపములో నిర్గుణడవేయైననూ లీలచే రజస్సత్త్వ తమోగుణములతో రూపమును స్వీకరించెదవు. హే ప్రభూ! నీవీనాడు ఎట్టి లీలను వెలయించితివో చెప్పుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తేషాం మునిశ్రేష్ఠ మహేశ్వరః ।

గణాన్ భిన్నాం స్తదా దృష్ట్వా తేభ్యస్సర్వం న్యవేదయత్ ॥

అథ సర్వేశ్వరస్తత్ర శంకరో మునిసత్తమ ।

విహస్య గిరిజానాథో బ్రహ్మాణం మామువాచ హ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మునిశ్రేష్ఠా! మహేశ్వరుడు వారి మాటలను విని, తన గణములు చెల్లాచె◌ెదరగుటను గాంచి వారికి వృత్తాంతము నంతనూ విన్నవించెను. ఓ మునిశ్రేష్ఠా! సర్వేశ్వరుడు, గిరిజాపతి యగు శంకరుడు అపుడు నవ్వి బ్రహ్మ నగు నాతో నిట్లు పలికెను.

శివ ఉవాచ ।

బ్రహ్మన్ శృణు మమ ద్వారి బాల ఏకస్సమాస్థితః ।

మహాబలో యష్టిపాణిర్గేహావేశ నివారకః ॥

మహాప్రహార కర్తాసౌ మత్పార్షద విఘాతకః ।

పరాజయః కృతస్తేన మద్గణానాం బలాదిహ ॥

బ్రహ్మన్ త్వయైవ గంతవ్యం ప్రసాద్యోఽయం మహాబలః ।

యథా బ్రహ్మ న్నయస్స్యాద్వై తథా కార్యం త్వయా విధే ॥

శివుడిట్లు పలికెను –

ఓ బ్రహ్మా! వినుము. నా ద్వారము నందు మహాబలుడగు ఒక బాలుడు చేత కర్ర బట్టుు కొని నిలబడి ఇంటిలోనికి వెళ్లకుండగా అడ్డుపడుచున్నాడు. ఈతడు యుద్ధములో శత్రువును దెబ్బతీయుటలో దిట్ట. నా గణములను స్వీయబలముచే ఓడించి చెల్లాచెదరు చేసినాడు. ఓ బ్రహ్మా! నీవు మహాబలుడవు. ఆతని వద్దకు వెళ్లి ఆతనిని ప్రసన్నునిగా చేయుము. ఓ బ్రహ్మా! విధీ! నీవు సామరస్యముతో నీతిని ఉపయోగించి కార్యమును సాధించుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య ప్రభోర్వాక్య మజ్ఞాత్వాఽ జ్ఞానమోహితః ।

తదీయ నికటం తాత సర్వైః ఋషివరైరయామ్ ॥

సమాయాంతంచ మాం దృష్ట్వా స గణేశో మహాబలీ ।

క్రోధం కృత్వా సమభ్యేత్య మమ శ్మశ్రూణ్యవాకిరత్ ॥

క్షమ్యతాం క్షమ్యతాం దేవ న యుద్ధార్థం సమాగతః ।

బ్రాహ్మణోఽహమను గ్రాహ్యశ్శాంతి కర్తానుపద్రవః ॥

ఇత్యేవం బ్రువతి బ్రహ్మంస్తావత్పరిఘ మాదదే ।

స గణేశ మహావీరో బాలోఽ బాల పరాక్రమః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

కుమారా! అజ్ఞానముచే మోహితుడనైన నేను ప్రభువు యొక్క ఈ వాక్యమును వినిిభావమునెరుంగక మహర్షులందరితో గూడి ఆ బాలకుని వద్దకు వెళ్లితిని . మహాబలుడగు ఆ గణేశుడు సమీపమునకు వచ్చుచున్న నన్ను గాంచి కోపించి దగ్గరకు వచ్చి నా మీసములను పెరికి వేసెను. ఓ దేవా! క్షమించుము. క్షమించుము. నేను యుద్ధము కొరకు వచ్చినవాడను గాను. నేను బ్రాహ్మణుడను. శాంతికాముకుడను. ఉపద్రవమును చేయువాడను గాను. అనుగ్రహించుము. ఓ నారదా! మహావీరుడు, బాలుడే అయినా పెద్దల పరాక్రమము గల వాడు అగు ఆ గణేశుడు ఇట్లు నేను పలుకుచుండగనే పరిఘను చేత బట్టెను.

గృహీత పరిఘం దృష్ట్వా తం గణేశం మహాబలమ్ ।

పలాయనపరో యాతస్స్వహం ద్రుతతరం తదా ॥

యాత యాత బ్రువంతస్తే పరిఘేన హతాస్తదా ।

స్వయం చ పతితాః కేచిత్ కేచిత్తేన నిపాతితాః ॥

కేచిచ్చ శివసామీప్యం గత్వా తత్క్షణ మాత్రతః ।

శివం విజ్ఞాపయాం చక్రుస్తద్వృత్తాంత మశేషతః ॥

తథా విధాంశ్చ తాన్ దృష్ట్వా తద్వృత్తాంతం నిశమ్య సః ।

అపారమాదధే కోపం హరో లీలావిశారదః ॥

మహాబలుడగు గణేశుడు పరిఘను చేతబట్టుట గాంచి నేను వెంటనే పలాయనము చిత్తగించితిని, పొండు పొండు అని పలుకుతూ ఆతడు వారిని పరిఘాతో మోదెను. కొందరు వారంతట వారే క్రిందబడిరి. మరికొందరిని ఆతడు పడవైచేను. మరికొందరు క్షణములో శివుని దరిజేరి ఆ వృత్తాంతమును సర్వమును శివునకు విన్నవించుకొనిరి. లీలాపండితుడగు శివుడు. వారి ఆ దురవస్థను గాంచి ఆ వృత్తాంతమును విని పట్టజాలని కోపమును పొందెను.

ఇంద్రాదికాన్ దేవగణాన్ షణ్ముఖ ప్రవరాన్ గణాన్ ।

భూతప్రేత పిశాచాంశ్చ సర్వానాదేశయత్తదా ॥

తే సర్వే చ యథా యోగ్యం గతాస్తే సర్వతో దిశమ్ ।

తం గణం హంతుకామా హి శివజ్ఞాతో ఉదాయుధాః ॥

యస్య యస్యాయుధం యచ్చ తత్తత్సర్వం విశేషతః ।

తద్గణేశోపరి బలాత్సమాగత్య విమోచితమ్ ॥

హాహాకారో మహానాసీ త్రైలోక్యే స చరాచరే ।

త్రిలోకస్థా జనాస్సర్వే సంశయం పరమం గతాః ॥

అపుడాయన ఇంద్రుడు మొదలగు దేవగణములను, షణ్ముఖుడు మొదలగా గల గణములను, భూతప్రేత పిశాచములను అందరినీ ఆదేశించెను శివునిచే ఆజ్ఞాపించబడిన ఆ వీరులందరు ఆ గణేశుని సంహరించు కోరికతో ఆయుధములనెత్తి పట్టుకొని ఎవరి వీలును బట్టి వారు అన్నివైపులనుండియు ముట్టడించిరి. ఎవరెవరి వద్ద ఏయే ఆయుధములు గలవో వారు వారు ఆయా ఆయుధములను ఆ గణేశునిపై బలముగా ప్రయోగించిరి. స్థావర జంగమాత్మకమగు ముల్లోకములలో పెద్ద హాహాకారము చెలరేగెను. ముల్లోకములలోని జనులందరు సందేహమును పొందిరి.

న యాతం బ్రహ్మణోఽప్యాయుర్బ్రహ్మాండం క్షయమేతి హి ।
అకాలే చ తథా నూనం శివేచ్ఛా వశత స్స్వయమ్ ॥
తే సర్వే చాగతాస్తత్ర షణ్ముఖాద్యాశ్చ యే పునః ।
దేవా వ్యర్థాయుధా జాతా ఆశ్చర్యం పరమం గతాః ॥

బ్రహ్మ గారి ఆయుర్దాయము పూర్తికాలేదు గదా! శివుని ఇచ్ఛచే బ్రహ్మాండము కాలము కానీ కాలమందు తనంత తానుగా వినాశమును పొందుచున్నది , అచటకు విచ్చేసిన షణ్ముఖుడు మొదలగు గణములు మరియు దేవతలు, తమ ఆయుధములు వ్యర్థము కాగా పరమాశ్చర్యమును పొందిరి .

ఏతస్మిన్నంత దేవీ జగదంబా వీబో ధనా ।
జ్ఞాత్వా తచ్చరితం సర్వమపారం క్రోధమాదధే ॥
శక్తి ద్వయం తదా తత్ర తయా దేవ్యా మునీశ్వర।
నిర్మితం స్వగణస్యైవ సర్వసాహాయ్య హేతవే ॥
ఏకా ప్రచండరూపం చ ధృత్వాతిష్ఠన్మహా మునే ।
శ్యామపర్వత సంకాశం విస్తీర్య ముఖగహ్వరమ్ ॥
ఏకా విద్యుత్స్వరూపా చ బహుహస్త సమన్వితా ।
భయంకరా మహాదేవీ దుష్ట దండవిధాయినీ ॥

ఇంతలో ప్రకాశ స్వరూపురాలు, జ్ఞానస్వరూపురాలు అగు జగన్మాత ఆ వృత్తాంతమునంతనూ ఎరింగి అంతులేని కోపమును పొందెను. ఓ మహర్షీ! అపుడామెతన గణమునకు అన్ని విధములుగా సహాయతను చేకూర్చుటకై అచట రెండు శక్తులను నిర్మించెను. ఓ మహర్షీ! నల్లనీ పర్వతమువలెనున్న ఒక శక్తి గుహవంటి నోటిని విస్తరింపజేసి భయంకరమగు ఆకారమును ధరించి నిలబడెను. రెండవ శక్తి విద్యు ద్రూపములో నుండెను. ఆమె అనేక హస్తములను కలిగియుండెను. దుష్టులను శిక్షించు ఆ మహాదేవీ భయమును గొల్పు చుండెను.

ఆయుధాని చ సర్వాణి మోచితాని సురైర్గణైః ।
గృహీత్వా స్వముఖే తాని తాభ్యాం శీఘ్రం చ చిక్షిపే ॥
దేవాయుధం న దృశ్యేత పరిఘః పరితః పునః ।
ఏవం తాభ్యాం కృతం తత్ర చరితం పరమాద్భుతమ్ ॥
ఏకో బాలోఽఖిలం సైన్యం లోడయామాస దుస్తరమ్ ।
యథా గిరివరేణైవ లోడితస్సాగరః పురా ॥
ఏకేన నిహతాస్సర్వే శక్రాద్యా నిర్జరాస్తథా ।
శంకరస్య గణాశ్చైవ వ్యాకులా అభవంస్తదా ॥

దేవతలు, గణములు ప్రయోగించిన ఆయుధములనన్నీటినీ తమ నోటితో గ్రహించి ఆ శక్తులు మరల వాటిని వెంటనే వారిపై విసిరినవి . వజ్రాయుధమునకు ఆ గతి పట్టగా పరిఘ వంటి ఆయుధమును గురించి చెప్పునదేమున్నది? ఈ తీరున వారచట అత్యద్భుతమగు క్రియల నాచరించిరి .

పూర్వము గొప్ప కొండ సముద్రమును అడ్డగించిన తీరున, ఒకే ఒక బాలుడు జయింప శక్యము కానీ సైన్యమునంతనూ అడుకొనినాడు. ఒకే ఒక బాలుడు ఇంద్రాది దేవతలనందరినీ ఓడించి, శంకరుని గణములను చీకాకు పరిచినాడు.

అథ సర్వే మిలిత్వా తే నిశ్శ్వస్య చ ముహుర్ముహుః ।

పరస్పరం సమూచుస్తే తత్ప్రహారసమాకులాః ॥

అపుడు ఆతని ప్రహారములచే కలత చెందిన వారందరు అనేక పర్యాయములు నిట్టూర్చి ఒకరితో నొకరు ఇట్లు పలికిరి .

దేవ గణా ఊచుః।

కిం కర్తవ్యం క్వ గంతవ్యం న జ్ఞాయంతే దిశో దశ ।

పరిఘం భ్రామయత్యేష సవ్యాపసవ్యమేవ చ ॥

దేవతలు, గణములు ఇట్లు పలికిరీ –

ఏమి చేయవలెను? ఎచటకు పోవలెను? దిక్కులు పది తెలియకున్నవి. ఈతడు కుడి నుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి పరిఘను త్రిప్పుచున్నాడు .

బ్రహ్మోవాచ।

ఏతత్కాలే ఉప్సరశ్శ్రేష్ఠాః పుష్పచందన పాణయః ।

ఋషయశ్చ త్వదాద్యా హి యే ఒతి యుద్ధేతిలాలసాః ॥

తే సర్వే చ సమాజగ్ముర్యుద్ధ సందర్శనాయ వై ।

పూరితో వ్యోమ సన్మార్గస్తైస్తదా మునిసత్తమ ॥

తాస్తే దృష్ట్వా రణం తం వై మహావిస్మయమా గతాః ।

ఈదృశం పరమం యుద్ధం న దృష్టం చైకదాపి హి ॥

పృథివీ కంపితా తత్ర సముద్ర సహితా తదా ।

పర్వతాః పతితాశ్చైవ చక్రుస్సంగ్రామ సంభవమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

అదే సమయములో అందమగు అప్సరసలు పుష్పములను, గంధమును చేతులయందు ధరించి యుద్ధమును చూడవలెననే ఉత్కంఠతో అచటకు వచ్చిరి. నీ వంటి ఋషులు కూడా వచ్చిరి. యుద్ధమును చూచుటకు వచ్చిన వారందరితో ఆకాశములోని నక్షత్రమార్గము ఆ సమయములో నిండియుండెను. ఓ మహర్షీ! వారా యుద్ధమును చూచి మహాశ్చర్యమును పొందిరి. ఇట్టి గొప్ప యుద్ధమును వారెన్నడునూ చూచియుండలేదు. ఆ సమయములో యుద్ధము వలన ఏర్పడిన పరిస్థితికి భూమి సముద్రముతో సహా కంపించెను. పర్వతములు నేల గూలినవి.

ద్యౌర్గ్రహర్క్ష గణై ర్ఘూర్ణా సర్వే వ్యాకులతాం గతాః ।
దేవాః పలాయితాస్సర్వే గణాశ్చ సకలాస్తదా ॥
కేవలం షణ్ముఖస్తత్ర నాపలాయత విక్రమీ ।
మహావీరస్తదా సర్వానావార్య పురతస్స్థితః ॥
శక్తి ద్వయేన తద్యుద్ధే సర్వే చ నిష్ఫలీ కృతాః ।
సర్వాస్త్రాణి నికృత్తాని సంక్షిప్తాన్యమరై ర్గణైః ॥
యే ఽవవస్థితాశ్చ తే సర్వే శివస్యాంతిక మాగతాః ।
దేవాః పలాయితాస్సర్వే గణాశ్చ సకలాస్తదా ॥

గ్రహములతో, నక్షత్రముల గుంపులతో కూడియున్న ఆకాశము కంపించినది. అందరు కలవరపడిరి. సర్వదేవతలు మరియు సమస్తగణములు పలాయనము చిత్తగించిరి. అచట నున్న వారిలో షణ్ముఖుడు మాత్రమే పారిపోలేదు. మహావీరుడగు ఆతడు అందరినీ వెనుకకు త్రోసి ముందు నిలబడెను. ఇద్దరు శక్తులు ఆ యుద్ధములో శత్రుపక్షము వారి ప్రయత్నములనన్నిటినీ వమ్ము చేసిరి. దేవతలు, గణములు ప్రయోగించిన అస్త్రములనన్నిటినీ వారు భగ్నము చేసి మరల వారిపై ప్రయోగించిరి. అచటనున్న ఆ దేవతలు, గణములు అందరు పారిపోయి శివుని వద్దకు వచ్చి నిలబడిరి.

తే సర్వేమిలితాశ్చైవ ముహుర్నత్వా శివం తదా ।
అబ్రువన్వచనం క్షిప్రం కోఽయం గణవరః ప్రభో ॥
పురా చైవ శ్రుతం యుద్ధ మిదానీం బహుధా పునః ।
దృశ్యతే నశ్రుతం దృష్ట మీదృశం తు కదాచన ॥
కించిద్విచార్యతాం దేవ త్వన్యథా న జయో భవేత్ ।
త్వమేవ రక్షక స్స్వామిన్ బ్రహ్మాండస్య న సంశయః ॥
ఇత్యేవం తద్వచ శ్శృత్వా రుద్రః పరమకోపనః ।
కోపం కృత్వా చ తత్రైవ జగామ స్వగణైస్సహ ॥

వారందరు శివునకు అనేక పర్యాయములు నమస్కరించి ముక్తకంఠముతో శివునితో నిట్లు పలికిరి : ఓ ప్రభూ! ఈ గణశ్రేష్టుడు ఎవరు? పూర్వము జరిగిన ఎన్నో యుద్ధములను గూర్చి వినియుంటిమి. కాని ఇటువంటి యుద్ధమును ఏ కాలము నందైననూ చూడలేదు, వినలేదు. ఓ దేవా ! నీవు సావకాశముగా ఆలోచించుము. లేనిచో జయము లభించదు. ఓ స్వామీ! బ్రహ్మాండమునకు రక్షకుడవు నీవే అనుటలో సందేహము లేదు. వారి ఈ మాటలను విని పరమ కోపి యగు రుద్రుడు కోపించి వెనువెంటనే తన గణములతో గూడి ఆ స్థానమునకు వెళ్లెను .

దేవసైన్యం చ తత్సర్వం విష్ణునా చక్రిణా సహ ।

సముత్సవం మహత్కృత్వా శివస్యాను జగామ హ ॥

ఏతస్మిన్నంతరే భక్త్యా నమస్కృత్య మహేశ్వరమ్ ।

అబ్రవీన్నారద త్వం వై దేవదేవం కృతాంజలిః ॥

దేవసైన్యమంతయు చక్రధారియగు విష్ణువుతో గూడి గొప్ప ఉత్సవమును చేసి శివుని వెంబడించిరి. ఓ నారదా! ఇంతలో నీవు దేవదేవుడగు మహేశ్వరునకు భక్తితో చేతులు జోడించి నమస్కరించి ఇట్లు పలికితివి.

నారద ఉవాచ ।

దేవ దేవ మహాదేవ శృణు మద్వచనం విభో ।

త్వమేవ సర్వగస్స్వామీ నానాలీలా విశారదః ॥

త్వయా కృత్వా మహాలీలాం గణగర్వోఽపహారితః ।

అస్మై దత్త్వా బలం భూరి దేవగర్వశ్చ శంకర ॥

దర్శితం భువనే నాథ స్వమేవ బలమద్భుతమ్ ।

స్వతంత్రేణ త్వయా శంభో సర్వగర్వ ప్రహారిణా ॥

నారదుడిట్లు పలికెను - దేవ దేవా! మహాదేవా! విభూ! నా మాటను వినుము. సర్వ వ్యాపియగు నీవు అనేక లీలలను చేయుటలో నిపుణుడగు ప్రభుడవు. నీవు గొప్ప లీలను నెరపి గణముల గర్వమునడంచితివి. ఓ శంకరా! ఈ గణేశునకు మహాబలము నిచ్చి దేవతల గర్వమునడంచితివి. ఓ నాథా! శంభూ! స్వతంత్రుడవగు నీవు అందరి గర్వము నడంచి అద్భుతమగు నీ బలమును లోకమునకు చాటి చెప్పితివి.

ఇదానీం న కురుష్వేశ తాం లీలాం భక్తవత్సల।

స్వగణానమరాంశ్చాపి సుసమ్మాన్యాభి వర్ధయ ॥

ఇమం న ఖేలయేదానీం జహి బ్రహ్మ పదప్రద ।

ఇత్యుక్త్వా నారద తం వై హ్యంతర్ధానం గతస్తదా ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్ర సంహితాయాం కుమార ఖండే గణేశయుద్ధ వర్ణనం నామ పంచదశోఽధ్యాయః.

ఓ భక్తప్రియా! ఈశా! ఈ లీలను ఇంకనూ కొనసాగింపకుము. నీ గణములను, మరియు దేవతలను ఆదరించి వర్ధిల్ల జేయుము. బ్రహ్మ పదమునిచ్చు దేవా! ఈ క్రీడను ఇప్పటితో విడిచి పెట్టుము. ఓ నారదా! ఆయనతో నీ విట్లు పలికి అంతర్ధానము జెందితివి.

16 గణేశ శిరశ్ఛేదము

బ్రహ్మోవాచ।

ఇతి శ్రుత్వా మహేశానో భక్తాను గ్రహకారకః ।

త్వద్వాచా యుద్ధ కామో౽ భూత్తేన బాలేన నారద ॥

విష్ణుమాహూయ సంమంత్ర్య బలేన మహతా యుతః ।

సామరసమ్ముఖస్తస్యాప్య భూద్దేవ స్త్రిలోచనః ॥

దేవాశ్చ యుయుధుస్తేన స్మృత్వా శివపదాంబుజమ్ ।

మహాబలా మహోత్సాహా శ్శివసద్దృష్టి లోకితాః ॥

యుయుధే౽థ హరిస్తేన మహాబలపరాక్రమః ।

మహాదివ్యాయుధో వీరః ప్రవణ శ్శివరూపకః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ నారదా! భక్తులనను గ్రహించు మహేశ్వరుడు ఈ నీ మాటను విని నీ మా◌ాటచే ఆ బాలునితో యుద్ధమును చేయుటకు నిశ్చయించెను . ముక్కంటి దేవుడు విష్ణువును పిలిచి ఆయనతో సంప్రదించి పెద్ద సైన్యముతో దేవతలతో గూడి గణేశుని ఎదుటనిలబడెను మహాబలము గలవారు, గొప్ప ఉత్సాహము గలవాడు, శివుని మంచి చూపు ప్రసరించిన వారు అగు దేవతలు శివుని పాదపద్మములను స్మరించి వానితో యుద్ధమును చేసిరి. మహాబలపరాక్రమ శాలి, గొప్ప దివ్యమగు ఆయుధములు గలవాడు, వీరుడు, సమర్థుడు, శివస్వరూపుడు అగు విష్ణువు అపుడు ఆతనితో యుద్ధమును చేసెను .

యష్ట్యా గణాధిపస్సో౽ థ జఘనామర పుంగవాన్।

హరిం చ సహసా వీరశ్శక్తి దత్త మహాబలః ॥

సర్వే౽మర గణాస్తత్ర వికుంఠితబలా మునే ।

అభూవన్విష్ణునా తేన హతా యష్ట్యా పరాఙ్ముఖాః ॥

శివో౽పి సహ సైన్యేన యుద్ధం కృత్వా చిరం మునే ।

వికరాలం చ తం దృష్ట్వా విస్మయం పరమం గతః ॥

శక్తిచే ఈయబడిన మహాబలము గల ఆ గణాధిపుడు అపుడు కర్రతో దేవ శ్రేష్ఠులను మరి◌ియు విష్ణువును వెంటనే కొట్టెను, ఓ మునీ! విష్ణువుతో సహా దేవతలందరు ఆ వీరునిచే కర్రతో కొట్ట బడిన వారై మొక్క వోయిన బలము గల వారై వెనుకకు దిరిగిరి. ఓ మునీ! శివుడు కూడా సైన్యముతో గూడి చిరకాలము యుద్ధము చేసి, భయమును గొల్పుచున్న ఆ గణేశుని గాంచి మిక్కిలి ఆశ్చర్యమును పొందెను .

ఛలేనైవ చ హంతవ్యో నాన్యథా హన్యతే పునః ।
ఇతి బుద్ధిం సమాస్థాయ సైన్యమధ్యే వ్యవస్థితః ॥
శివే దృష్టే తదా దేవే నిర్గుణే గుణరూపిణి ।
విష్ణౌ చైవాథ సంగ్రామే ఆయాతే సర్వదేవతాః ॥
గణాశ్చైవ మహేశస్య మహోహర్షం తదా యయుః ।
సర్వే పరస్పరం ప్రీత్యా మిలిత్వా చక్రురుత్సవమ్ ॥
అథ శక్తి సుతో వీరో వీరగత్యా స్వయస్థితః ।
ప్రథమం పూజయామాస విష్ణుం సర్వసుఖావహమ్ ॥

వీనిని మోసముతో మాత్రమే సంహరింప వచ్చును. మరియొక విధముగా దీ◌నీని సంహరించుట సంభవము కాదు. శివుడు ఈ విధముగా నిశ్చయించుకొని సైన్యమధ్యములో నిలబడెను, నిర్గుణుడే యైననూ సగుణడై రూపమును స్వీకరించి యున్న శివదేవుడు, మరియు విష్ణువు కూడ యుద్ధములోనికి రాగానే, సర్వదేవతలు మరియు మహేశునీ గణములు కూడ గొప్ప హర్షమును పొందిరి. వారందరు ఒకరితో నొకరు కలుసుకొని ఉత్సవమును చేసిరి. అపుడు శక్తి పుత్రుడు, వీరుడు అగు గణేశుడు వీరగతిని ప్రదర్శించి మున్ముందుగా సుఖములన్నింటికీ నిలయుడగు విష్ణువును తన కర్రతో పూజించెను.

అహం చ మోహయిష్యామి హన్యతాం చ త్వయా విభో ।
ఛలం వినా న వధ్యోఽయం తాపసోఽయం దురాసదః ॥
ఇతి కృత్వా మతిం తత్ర సుసమ్మంత్ర్య చ శంభునా ।
ఆజ్ఞాం ప్రాప్యా భవచ్చైవీం విష్ణుర్మోహ పరాయణః ॥
శక్తిద్వయం తథాలీనం హరిం దృష్ట్వా తథావిధమ్ ।
దత్త్వా శక్తి బలం తస్మై గణేశాయా భవన్మునే ॥
శక్తిద్వయేఽథ సంలీనే యత్ర విష్ణుస్స్థి తస్స్వయమ్ ।
పరిఘం క్షిప్తవాంస్తత్ర గణేశో బలవత్తరః ॥

ఓ విభూ! నేనీతనిని మోహింప జేసిన సమయములో నీవాతనిని వధించుము. ఈ తపశ్శాలిని సమీపించుట సంభవము కాదు. ఈతనిని మోసము లేకుండగా వధింప జాలము . ఇట్లు నిశ్చయించి శంభునితో సంప్రదించి ఆయన అనుమతిని పొంది విష్ణువు గణేశుని మోహింపజేయు ప్రయత్నములో లీనమయ్యేను. ఓ మహర్షీ! ఆ విధముగా మోహింప జేయుటలో నిమగ్నమై యున్న విష్ణువును గాంచి శక్తి మాత లిద్దరు తమ శక్తి బలమును ఆ గణేశునకు ఇచ్చిరి. ఆ శక్తి మాతలిద్దరు అంతర్ధానము కాగానే ఇనుమడించిన బలము గల గణేశుడు విష్ణువు స్వయముగా నిలబడి యున్న స్థలమునకు పరిఘను విసిరి వేసెను.

కృత్వా యత్నం కిమప్యత్ర వంచయామాస తద్గతిమ్ ।

శివం స్మృత్వా మహేశానం స్వప్రభం భక్తవత్సలమ్ ॥

ఏకతస్తన్ముఖం దృష్ట్వా శంకరోఽ ప్యాజగామ హ ।

స్వత్రిశూలం సమాదాయ సక్రుద్ధో యుద్ధ కామ్యయా ॥

స దదర్శాగతం శంభుం శూలహస్తం మహేశ్వరమ్ ।

హంతు కామం నిజం వీరశ్శివాపుత్రో మహాబలః ॥

శక్త్యా జఘన తం హస్తే స్మృత్వా మాతృపదాంబుజమ్ ।

సగణేశో మహావీరశ్శివశక్తి ప్రవర్ధితః ॥

విష్ణువు తనకు ప్రభువు, భక్తవత్సలుడు, మహేశ్వరుడు అగు శివుని స్మరించి చా◌ాల కష్టపడి ప్రయత్నించి ఆ పరిఘ యొక్క మార్గము నుండి తప్పించు కొనెను . శంకరుడు విష్ణువు యొక్క ముఖమును చూచి కోపించి తన త్రిశూలమును చేత బట్టి యుద్ధమును చేయుకోరికతో ఒకవైపు నుండి ముందునకు వచ్చెను. మహేశ్వరుడగు శంభుడు శూలమును చేతబట్టి తనను సంహరించగోరీ మీదకు వచ్చుచుండుటను మహాబలుడు, వీరుడు అగు పార్వతీ తనయుడు గాంచెను, శివుని శక్తిచే వర్ధిల్లినవాడు, మహావీరుడు అగు ఆ గణేశుడు తల్లి పాదపద్మములను స్మరించి శక్తితో శివుని చేతిపై గొట్టెను.

త్రిశూలం పతితం హస్తాచ్ఛివస్య పరమాత్మనః ।

దృష్ట్వా సదూతికస్తం వై పినాకం ధనురాదదే ॥

తమస్యపాతయద్భూమౌ పరిఘేణ గణేశ్వరః ।

హతాః పంచ తథా హస్తాః పంచభి శ్శూల మాదదే ॥

అహో దుఃఖతరం నూనం సంజాతమధునా మమ ।

భవేత్పునర్గణానాం కిం భవాచారీ జగావితి ॥

ఏతస్మిన్నంతరే వీరః పరిఘేణ గణేశ్వరః ।

జఘాన సగణాన్ దేవాన్ శక్తిదత్త బలాన్వితః ॥

మంచి లీలలను ప్రదర్శించే శివపరమాత్మ త్రిశూలము చేతి నుండి క్రిందపడుటను గాంచి పినాక ధనస్సును తీసుకొనెను. గణేశుడు పరిఘతో దానిని కూడ నేలపై పడవేసెను. మరియు శివుని అయిదు చేతులను పరిఘతో కొట్టేను. అపుడు శివుడు ఇంకో అయిదు చేతులతో శూలము బట్టెను . లోకాచారము ననుసరించిన శివుడు ఇట్లు పలికెను : అహో! ఈనాడు నాకు పెద్ద దుఃఖము సంప్రాప్తమైనది. ఇది నిశ్చయము. ఇపుడు గణముల గతియేమగును? ఇంతలో శక్తి మాతలిచ్చిన బలముతో కూడియున్న వీరుడగు ఆ గణేశుడు పరిఘతో గణములను, దేవతలను మోదెను.

గతా దశ దిశో దేవాసగణాః పరిఘార్ధితాః ।

న తత్ను స్సమరే కేఽపి తేనాద్భుత ప్రహారిణా ॥

విష్ణుస్తం చ గణం దృష్ట్వా ధన్యోఽయమితి చాబ్రవీత్ ।

మహాబలో మహావీరో మహాశూరో రణప్రియః ॥

బహవో దేవతాశ్చైవ మయా దృష్టాస్తథా పునః ।

దానవో బహవో దైత్యా యక్షగంధర్వ రాక్షసాః ॥

నైతేన గణనాథేన సమతాం యాంతి కేఽపి చ।

త్రైలోక్యేఽప్య ఖిలే తేజోరూపశౌర్య గుణాదిభిః ॥

పరిఘచే పీడింపబడిన దేవతలు, గణములు పదిదిక్కులకు పరుగెత్తితిరి. అద్భుతమగు ప్రహారమునిచ్చే ఆ గణేశుని ఎదుట యుద్ధములో ఎవ్వరైననూ నిలువలేకపోయిరి. ఆ గణేశుని చూచి విష్ణువు ఇట్లనెను ఈతడు ధన్యుడు, మహాబలుడు, మహావీరుడు, మహాశూరుడు. ఈతనికీ యుద్ధమునందు ప్రీతి మేండు . నేను దేవతలను దానవులను, రాక్షసులను, యక్షులను, గంధర్వులను, దీతీపుత్రులను అనేక మందిని చూచితిని. తేజస్సు, రూపము, శౌర్యము, గణములు మొదలగు వాటిలో ఈ గణేశునితో సరిదూగ గలవారు ముల్లోకములలో ఒక్కరైననూ లేరు.

ఏవం సంబ్రువతేఽ ముష్మై పరిఘం భ్రామయన్ స చ ।

చిక్షేప విష్ణవే తత్ర శక్తి పుత్రో గణేశ్వరః ॥

చక్రం గృహీత్వా హరిణా స్మృత్వా శివపదాంబుజమ్ ।

తేన చక్రేణ పరిఘో ద్రుతం ఖండీకృత స్తదా ॥

ఖండం తు పరిఘ స్యాపి హరయే ప్రాక్షిపద్గణః ।

గృహీత్వా గరుడేనాపి పక్షిణా విఫలీకృతః ॥

ఏవం విచరితం కాలం మహావీరావుభావపీ ।

విష్ణుశ్చాపి గణశ్చైవ యుయుధాతే పరస్పరమ్ ॥

విష్ణువు ఇట్లు పలుకుచుండగనే పార్వతీ తనయుడగు గణేశుడు పరిఘను త్రిప్పి విష్ణువు పైకి విసిరెను. అపుడు విష్ణువు శివుని పాదపద్మములను స్మరించీ చక్రమును చేత బట్టి ఆ చక్రముతో వెంటనే పరిఘను ముక్కలు చేసెను. ఆ గణేశుడు పరిఘ ముక్కను విష్ణువుపైకి విసిరెను. గరుడపక్షి దానిని పట్టుకొని వ్యర్థము చేసెను. ఈ విధముగా మహావీరులగు విష్ణుగణేశులిద్దరు ఆయుధములను ఒకరిపై నొకరు ప్రయోగించుచూ చిరకాలము యుద్ధమును చేసిరి.

పునర్వీర వర శ్శక్తి సుత స్మృత శివో బలీ ।

గృహీత్వా యష్టి మతులాం తయా విష్ణుం జఘాన హ ॥

అవిషహ్యా ప్రహారం తం స భూమౌ నిపపాత హ।

ద్రుతముత్థాయ యుయుధే శివాపుత్రేణ తేన వై ॥

ఏతదంతర మాసాద్య శూలపాణి స్తథోత్తరే ।

ఆగత్య చ త్రిశూలేన తచ్ఛిరో నిరకృంతతత ॥

ఛిన్నే శిరసి తస్యైవ గణనాథస్య నారద ।

గణసైన్యం దేవసైన్యమభవచ్చ సు నిశ్చలమ్ ॥

గొప్ప వీరుడు, బలశాలి అగు పార్వతీ తనయుడు తల్లిని స్మరించి సాటిలేని కర్రను మరల చేతబట్టి దానితో విష్ణువును కొట్టెను. ఆ దెబ్బకు తాళలేక ఆతడు నేలపై బడెను. ఆయన మరల వెంటనే లేచి పార్వతీ పుత్రునితో యుద్ధమును చేసెను. ఈ అవకాశమును పరికించి శివుడు శూలమును చేతబట్టి చొచ్చుకుని వచ్చి త్రిశూలముతో ఆతని శిరస్సును పెరికి వేసెను. ఓ నారదా! ఆ గణేశుని శిరస్సు నరుకబడుటను గాంచిన గణసైన్యము మరియు దేవసైన్యము లేశమైననూ కదలిక లేకుండ నుండెను.

నారదేన త్వయాగత్య దేవ్యై సర్వం నివేదితమ్ ।

మానిని శ్రూయతాం మానస్త్యాజ్యో నైవ త్వయాధునా ॥

ఇత్యుక్త్వాంతర్హితస్తత్ర నారద త్వం కలిప్రియః ।

అవికారీ సదా శంభుర్మనో గతికరో మునిః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే రుద్రసంహితాయాం కుమారఖండే గణేశ శిరశ్ఛేదన వర్ణనం నామ షోడశోఽధ్యాయః॥

అపుడు నీవు వెళ్లి పార్వతీ దేవికి వృత్తాంతమునంతయూ విన్నవించితివి. ఓ మానవతీ! వినుము. ఇపుడు నీవు అభిమానమునుఎట్టి పరిస్థితులలోనైననూ వీడరాదు . ఓ నారదా! కలహప్రియుడవగు నీవు ఇట్లు పలికి అచట అంతర్హితుడవైతివి. నీవు వికారములు లేనట్టియు, ఎల్లవేళలా మనస్సులో శివుని స్మరించే మహర్షివి.

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో గణేశశిరశ్ఛేదమనే పదునారవ అధ్యాయము ముగిసినది.

17 గణేశుడు మరల జీవించుట

నారద ఉవాచ ।

బ్రహ్మన్ వద మహాప్రాజ్ఞ తద్వృత్తాంతేఽ ఖిలే శ్రుతే ।
కిమకార్షీన్మహా దేవీ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః ॥

నారదుడిట్లు పలికెను -

ఓ బ్రహ్మా! నీవు మహాజ్ఞానివి. చెప్పుము. ఇంతవరకు వృత్తాంతము నంతనూ వింటిని. ఆ మహాదేవి ఏమి చేసినది? ఈ వృత్తాంతమును యథా తథముగా వినగోరు చున్నాను.

బ్రహ్మోవాచ ।

శ్రూయతాం మునిశార్దూల కథయామ్యద్య తద్ ధ్రువమ్ ।
చరితం జగదంబాయా యజ్జాతం తదనంతరమ్ ॥
మృదంగాన్ పటహాంశ్చైవ గణాశ్చావా దయంస్తథా ।
మహోత్సవం తదా చక్రుర్హతే తస్మిన్ గణాధిపే ॥
శివోఽపి తచ్ఛిరశ్ఛిత్వా యావద్దుఃఖము పాదదే ।
తావచ్చ గిరిజా దేవీ చుక్రో ధాతి మునీశ్వర ॥
కిం కరోమి క్వ గచ్ఛామి హా హా దుఃఖము పాగతమ్ ।
కథం దుఃఖం వినశ్యేతాస్యాఽతి దుఃఖం మమాధునా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! వినుము. జగదంబ యొక్క చరితమును, తరువాత జరిగిన వృత్తాంతమును నీకు నిశ్చితముగా చెప్పెదను. ఆ గణేశుడు సంహరింపబడగానే, గణములు మద్దెళ్లను, పటహములను మ్రోగించి గొప్ప ఉత్సవమును చేసిరి, శివుడు గణేశుని శిరస్సును ఛేదించి దుఃఖమును పొందెను. ఓ మహర్షీ ! పార్వతీ దేవి ఆ వార్తను విని మిక్కిలి కోపించెను. నేనేమి చేయుదును? ఎచటకు వెళ్లెదను? అయ్యో! ఆపద వచ్చినది. ఇపుడు నా ఈ మహాదుఃఖము తొలగిపోవు ఉపాయమేది గలదు?

మత్సుతో నాశితశ్చాద్య దేవైస్సర్వైర్గణైస్తథా ।

సర్వాంస్తాన్నా శయిష్యామి ప్రలయం వా కరోమ్యహమ్ ॥

ఇత్యేవం దుఃఖితా సా చ శక్తీశ్శత సహస్రశః ।

నిర్మమే తత్క్షణం క్రుద్ధా సర్వలోక మహేశ్వరీ ॥

నిర్మితాస్తా నమస్కృత్య జగదంబాం శివాం తదా ।

జాజ్వల్యమానా హ్యవదన్ మాతరాదిశ్య తామితి ॥

తచ్ఛ్రుత్వా శంభుశక్తి స్సా ప్రకృతిః క్రోధతత్పరా ।

ప్రత్యువాచ తు తాస్సర్వా మహామాయా మునీశ్వర ॥

దేవతలు, గణములు అందరు కూడి నా కుమారుని ఈనాడు నా◌ాశనము చేసినారు. నే◌ేను వారినందరినీ నశింపజేసెదను. లేదా ప్రలయమును కలిగించెను. ఇట్లు దుఃఖించినదై సర్వలోకములకు అధీశ్వరియగు ఆమె కోపించి వెనువెంటనే లక్షల సంఖ్యలో శక్తులను నిర్మించెను. అట్లు నిర్మించ బడిన ఆ శక్తులు అగ్నిశిఖల వలె మండిపడుతూ జగన్మాత యగు ఆ పార్వతికి నమస్కరించి, 'తల్లీ! ఆదేశించుము' అని పలికెను. ఓ మహర్షీ! శంభుని శక్తి, ప్రకృతి, మహామాయ అగు ఆమె ఆ మాటను విని మిక్కిలి కోపించి వారందరితో ఇట్లు బదులిడెను.

దేవ్యువాచ ।

హే శక్తయోఽధునా దేవ్యో యుష్మాభిర్మన్ని దేశతః ।

ప్రలయశ్చాత్ర కర్తవ్యో నాత్ర కార్యా విచారణా ॥

దేవాంశ్చైవ ఋషీంశ్చైవ యక్షరాక్షసకాం స్తథా ।

అస్మదీయాన్ పరాంశ్చైవ సఖ్యో భక్షత వై హఠాత్ ॥

దేవి ఇట్లు పలికెను –

ఓ శక్తులారా! దేవీమూర్తులారా! నా ఆదేశముచే మీరిపుడు ఇచట ప్రలయమును చేయుడు. ఈ విషయములో ఏమియూ సందేహించకుడు. సఖులారా! దేవతలను, ఋషులను, యక్షులను, రాక్షసులను, మనవారిని, ఇతరులను కూడా తొందరగా భక్షించుడు.

బ్రహ్మోవాచ ।

తదాజ్ఞప్తాశ్చ తాస్సర్వా శ్శక్తయః క్రోధతత్పరాః ।

దేవాదీనాం చ సర్వేషాం సంహారం కర్తుముద్యతాః ॥

యథా చ తృణసంహారమనలః కురుతే తథా ।

ఏవం తాశ్శక్త యస్సర్వా స్సంహారం కర్తుముద్యతాః ॥

గణపో వాథ విష్ణుర్వా బ్రహ్మా వా శంకరస్త థా ।

ఇంద్రో వా యక్షరాజో వా స్కందో వా సూర్య ఏవ వా ॥

సర్వేషాం చైవ సంహారం కుర్వంతి స్మ నిరంతరమ్ ।

యత్ర యత్ర తు దృశ్యేత తత్ర తత్రాపి శక్తయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆమెచే ఇట్లు ఆజ్ఞాపించబడిన ఆ శక్తులందరు మిక్కిలి క్రోధముతో నిండియున్నవై దేవతలు మొదలగు వారినందరినీ సంహరించుటకు ఉద్యుక్తలయ్యెను. అగ్ని గడ్డిన కాల్చిన విధముగా ఆ శక్తులందరూ వారిని సంహరించుట ఆరంభించెను. గణనాయకుడు గానీ, విష్ణువు గాని, బ్రహ్మ గాని, శంకరుడు గానీ, ఇంద్రుడు గాని, కుబేరుడు గాని, స్కందుడు గాని, సూర్యుడే అయినా, వారు అందరినీ భేదము లేకుండగా సంహరించుచుండిరి. ఎక్కడ చూచిననూ ఆ శక్తులే కొనవచ్చెను .

కరాలీ కుబ్జకా ఖంజా లంబశీర్షా హ్యనేకశః ।

హస్తే ధృత్వా తు దేవాంశ్చ ముఖే చైవాక్షిపం స్తదా ॥

తం సంహారం తదా దృష్ట్వా హరో బ్రహ్మా తథా హరిః ।

ఇంద్రాదయో ఒఖిలా దేవా గణాశ్చ ఋషయస్తథా ॥

కిం కరిష్యతి సా దేవీ సంహారం వాప్యకాలతః ।

ఇతి సంశయమాపన్నా జీవనాశా హతాఒభవత్ ॥

సర్వే చ మిలితాశ్చేమే కిం కర్తవ్యం విచింత్యతామ్ ।

ఏవం విచారయంతస్తే తూర్ణ మూచుః పరస్పరమ్ ॥

భయంకరాకారము కల్గిన వారు, పొట్టివారు, కుంటివారు, వ్రేలాడు తలలు గలవారు అగు శక్తి మూర్తులు అనేకులగు దేవతలను చేతితో పట్టి నోట్లో వేసుకొని నమిలి వేసిరి. శివుడు, బ్రహ్మ, విష్ణువు, ఇంద్రాది సమస్త దేవతలు, గణములు, మరియు ఋషులు అపుడా సంహారమును గాంచి, 'ఆ దేవి ఏమీ చేయునో! అకాలమునందీ సంహారమును చేయుచున్నది' అను సంశయమును పొందిరి. వారికి తాము బ్రదికియుందు మనే ఆశ లేకుండెను . మనమందరము కలిసి ఏమి చేయవలెనో ఆలోచించవలెను. ఇట్లు వారు తల పోసి ఒకరితో నొకరు ఇట్లు మాటలాడు కొనిరి.

యదా చ గిరిజా దేవీ ప్రసన్నా హి భవేదిహా ।

తదా చైవ భవేత్ స్వాస్థ్యం నాన్యథా కోటియత్నతః ॥

శివోఽపి దుఃఖమాపన్నో లౌకికీం గతి మాశ్రితః ।

మోహయన్ సకలాంస్తత్ర నానాలీలా విశారదః ॥

సర్వేషాం చైవ దేవానాం కటిర్భగ్నా యదా తదా ।

శివా క్రోధమయీ సాక్షాద్గంతుం న పుర ఉత్సహేత్ ॥

స్వీయో వా పరకీయో వా దేవో వా దానవోఽపి వా।

గణో వాపి చ దిక్ పాలో యక్షో వా కిన్నరో మునిః ॥

విష్ణుర్వాపి తథా బ్రహ్మా శంకరశ్చ తథా ప్రభుః ।

న కశ్చిద్గిరిజాగ్రే చ స్థాతుం శక్తోఽ భవన్మునే ॥

ఇపుడు గిరిజా దేవి ప్రసన్నురాలైనచో మనకు స్వస్థత చేకూరును. లే నిచో కోటి ప్రయత్నములను చేసిననూ ప్రయోజనము లేదు. శివుడు కూడా లోకపు పోకడను అనుసరించి దుఃఖితుడాయెను. అనేక లీలలను నెరపుటలో పండితుడగు శివుడు ఆ సమయములో అందరినీ మోహింపజేసెను. దేవతలందరి నడుము విరిగెను. క్రోధముతో మండిపడుతున్న పార్వతీ యెదుటకు వచ్చుటకు వారెవ్వరూ సాహసించలేదు ఓ మునీ! తనవాడు గాని, పరాయి వాడు గాని, దేవత గాని, రాక్షసుడు గానీ, గణములు గానీ, దికపాలకుడు గాని, యక్షుడు గానీ, కిన్నరుడు గాని, మహర్షి గాని , విషువు గానీ, బ్రహ్మ గానీ, శంకర ప్రభుడు గానీ ఒక్కడైననూ గిరిజా దేవి యెదుట నిలబడుటకు సమర్థుడు కాలేకపోయెను .

జా జ్వల్యమానం తత్తేజస్సర్వతో దాహి తేఽఖిలాః ।

దృష్ట్వా భీతతరా ఆసన్ సర్వే దూరతరం స్థితాః ॥

ఏతస్మిన్నంతరే తత్ర నారదో దివ్యదర్శనః ।

ఆగతస్త్వం మునే దేవగణానాం సుఖహేతవే ॥

బ్రహ్మాణం మాం భవం విష్ణుం శంకరం చ ప్రణమ్య ।

సమాగత్య మిలిత్వోచే విచార్య కార్యమేవ వా ॥

సర్వే సంమంత్రయాం చక్రుస్త్వయా దేవా మహాత్మనా ।

దుఃఖ శాంతిః కథం స్యాద్వై సమూచుస్తత ఏవ తే ॥

మండిపడుతూ సర్వమును కాల్చివేసే ఆ తేజస్సును చూచి వారందరు మిక్కిలి భీతిల్లి బహుదూరములో నిలబడిరి. ఓ నారదమునీ! ఇంతలో దివ్యమగు దర్శనము గల నీవు దేవతలకు, గణములకు సుఖమును కలిగించుట కొరకై అచటకు వచ్చితివి బ్రహ్మనగు నాకు, శివునకు, విష్ణువునకు ప్రణమిల్లి దగ్గరకు వచ్చి నీవు అందరినీ కలిసి కర్తవ్యమును గూర్చి విచారించితివి. దేవతలందరు మహాత్ముడవగు నిన్ను సంప్రదించిరి. వారు నిన్ను ఈ దుఃఖము శాంతిచు విధమెయ్యది? అని ఏకకంఠముతో ప్రశ్నించిరి.

యావచ్చ గిరిజా దేవీ కృపాం నైవ కరిష్యతి ।

తావన్నైవ సుఖం స్యాద్వై నాత్ర కార్యా విచారణా ॥

ఋషయో హి త్వదాద్యాశ్చ గతాస్తే వై శివాంతకమ్ ।

సర్వే ప్రసాదయామాసుః క్రోధశాంత్యై తదా శివామ్ ॥

పునః పునః ప్రణేముశ్చ స్తుత్వా స్తోత్రైరనే కశః ।

సర్వే ప్రసాదయన్ ప్రీత్యా ప్రోచుర్దేవ గణాజ్ఞయా ॥

ఎంతవరకు గిరిజాదేవి దయను చూపదో, అంతవరకు సు ఖము కలిగే ప్రసక్తియే లేదు. ఈ విషయములో చర్చించదగినది లేదు. ఋషులు నిన్ను ముందడు కొని పార్వతి వద్దకు వెళ్లిరి. అపుడు వారందరు ఆమె యొక్క క్రోధమును శాంతింపజేసి ప్రసన్నురాలిని చేయుటకు యత్నించిరి. వారు దేవతల మరియు గణముల ఆజ్ఞచే ఆమెకు అనేక పర్యాయములు ప్రణమిల్లి అనేక స్తోత్రములతో స్తుతించి ప్రీతితో ప్రసన్నురాలిని చేసి ఇట్లు పలికిరి.

సురర్షయ ఊచుః ।

జగదంబ నమస్తుభ్యం శివాయై తే నమోఽస్తు తే ।

చండికాయై నమస్తుభ్యం కల్యాణ్యై తే నమోఽస్తు తే ॥

ఆదిశక్తి స్త్వమేవాంబ సర్వసృష్టికరీ సదా ।

త్వమేవ పాలినీ శక్తి స్త్వమేవ ప్రలయంకరీ ॥

ప్రసన్నా భవ దేవేశి శాంతిం కురు నమోఽస్తు తే।

సర్వం హి వికలం దేవి త్రిజగత్తవ కోపతః ॥

దేవర్షులు ఇట్లు పలికిరి -

జగన్మాతా! నీకు నమస్కారము. శివపత్నివగు నీకు వందనములు. చండీకవగు నీకు నమస్కారము. మంగళములనిచ్చు నీకు నమస్కారము (32), అమ్మా! ఆది శక్తివి నీవే. సదా సర్వసృష్టిని చేయునది నీవే. జగత్తును పాలించు శక్తివి నీవే. ప్రలయమును చేయుదానవు నీవే. ఓ దేవదేవీ! ప్రసన్నురాలవు కమ్ము, శాంతిని పొందుము. నీకు నమస్కారమగు గాక! దేవి! నీవు కోపించుటచే ముల్లో కములలో సర్వము అల్లకల్లోలమాయెను.

బ్రహ్మోవాచ ।

ఏవం స్తుతా పరా దేవీ ఋషిభిశ్చ త్వదాదిభిః ।

క్రుద్ధదృష్ట్యా తదా తాంశ్చ కించిన్నో వాచ సా శివా ॥

తదా చ ఋషయస్సర్వే నత్వా తచ్చరణాంబుజమ్ ।

పునరూచుశ్శివాం భక్త్యా కృతాంజలి పుటాశ్శనైః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

నీ చేత, ఇతర మహర్షుల చేత స్తుతించబడిన పరాదేవియగు ఆ పార్వతి వారిని క్రోధ దృష్టితో చూచి మిన్నకుండెను. అపుడు ఋషులందరు పార్వతి పాదపద్మములకు నమస్కరించి చేతులు జోడించి భక్తితో మెల్లగా మరల ఇట్లనిరి .

ఋషయ ఊచుః ।

క్షమ్యతాం దేవి సంహారో జాయతేఽ ధునా ।
తవ స్వామీ స్థితశ్చాత్ర పశ్య పశ్య తమంబికే ॥
వయం కే చ ఇమే దేవా విష్ణు బ్రహ్మాదయస్తథా ।
ప్రజాశ్చ భవదీయాశ్చ కృతాంజలి పుటాస్స్థితాః ॥
క్షంతవ్యశ్చాపరాధో వై సర్వేషాం పరమేశ్వరి ।
సర్వే హి వికలాశ్చాద్య శాంతిం తేషాం శివే కురు ॥

ఋషులిట్లు పలికిరి -

ఓ దేవీ! ఇపుడు సంహారము కొనసాగుతున్నది. నీ భర్త ఇచట ఉన్నాడు. అమ్మా◌ా! ఆయనను చూడుము. చూడుము. మేము, విష్ణువు, బ్రహ్మ మొదలగు ఈ దేవతలు ఎంతటి వారము? మేము నీ సంతానమే. నీ యెదుట చేతులు జోడించి నిలబడినాము. ఓ పరమేశ్వరీ! శివపత్నీ అందరి అపరాధమును క్షమించుము. ఈ నాడందరు దుఃఖితులై ఉన్నారు. వారికి శాంతిని కలిగించుము.

బ్రహ్మోవాచ।

ఇత్యుక్త్వా ఋషయస్సర్వే సుదీనతరమాకులాః ।
సంతస్థిరే చండికాగ్రే కృతాంజలి పుటాస్తదా ॥
ఏవం శ్రుత్వా వచస్తేషాం ప్రసన్నా చండికా భవత్ ।
ప్రత్యువాచ ఋషీంస్తాన్ వై కరుణావిష్టమానసా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు ఋషులందరు మిక్కిలి దీనముగా దుఃఖముతో నిట్లు పలికి చేతులు జోడించి చండిక యెదుట నిలబడిరి. వారి ఈ మాటలను విని ప్రసన్నురాలై కరుణతో నిండిన హృదయము గల చండిక ఋషులకు ఇట్లు బదులిడేను .

దేవ్యువాచ ।

మత్పుత్రో యది జీవేత తదా సంహరణం న హి ।
యథా హి భవతాం మధ్యే పూజ్యోఽయం చ భవిష్యతి ॥
సర్వాధ్యక్షో భవేదద్య యూయం కురుత తద్యది ।
తదా శాంతిర్భవేల్లోకే నాన్యథా సుఖమాప్స్యథ ॥

దేవి ఇట్లు పలికెను -

నా కుమారుడు జీవించినచో ఈ సంహారము ఆగిపోవును. నా కుమారుడు మీ అందరి మధ్యలో పూజ్యుడు కాగలడు. మీరు అట్లు చేసినచో ఆతడు సర్వమునకు అధ్యక్షుడు కాగలడు. అపుడు లోకమునందు శాంతి కలుగును. అట్లు గానిచో, మీకు సుఖము ఉండబోదు.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తాస్తే తదా సర్వే ఋషయో యుష్మ దాదయః ।
తేభ్యో దేవేభ్య ఆగత్య సర్వం వృత్తం న్యవేదయన్ ॥
తే చ సర్వే తథా శ్రుత్వా శంకరాయ న్యవేదయన్ ।
న త్వా ప్రాంజలయో దీనాశ్శక్ర ప్రభృతయస్సురాః ।
ప్రోవాచేతి సురాన్ శ్రుత్వా శివశ్చాపి తథా పునః।
కర్తవ్యం చ తథా సర్వలోక స్వాస్థ్యం భవేదిహ ॥
ఉత్తరస్యాం పునర్యాత ప్రథమం యో మిలేదిహ ।
తచ్ఛిరశ్చ సమాహృత్య యోజనీయం కలేబరే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దేవి ఇట్లు పలుకగా, నీవు మరియు ఇతర ఋషులు అందరు అపుడు ఆ దేవతలవద్దకు వచ్చి వృత్తాంతము నంతయు నివేదించిరి. ఇంద్రుడు మొదలగు దేవతలు ఆ వృత్తాంతమును విని దీనులై శంకరునకు నమస్కరించి చేతులు జోడించి విన్నవించుకొనిరి. దేవతల విన్నపమును విని శివుడు మరల వారితో నిట్లనెను: అటులనే చేయుడు. లోకములన్నియు అపుడు స్వస్థతను పొందగలవు. ఉత్తరదిక్కున వెళ్లుడు. ముందుగా ఏ ప్రాణి కనబడునో దాని శిరస్సును తీసుకొని వచ్చి ఈ దేహము నందు సంధానము చేయుడు.

బ్రహ్మో వాచ।

తతస్తై స్తత్కృతం సర్వం శివాజ్ఞా ప్రతిపాలకైః ।
కలేవరం సమానీయ ప్రక్షాల్య విధివచ్చ తత్ ॥
పూజయిత్వా పునస్తేవై గతాశోద ఙ్ముఖాస్తదా ।
ప్రథమం మిలితస్తత్ర హస్తీ చాప్యేక దంతకః ॥
తచ్ఛిరశ్చ తదా నీత్వా తత్ర తేఽయోజయన్ ధ్రువమ్ ।
సంయోజ్య దేవతాస్సర్వాశ్శివం విష్ణుం విధిం తదా ॥
ప్రణమ్య వచనం ప్రోచుర్భవ దుక్తం కృతం చ నః।
అనంతరం చ తత్కార్యం భవతాద్భవ శేషితమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివుని ఆజ్ఞను పాలించు ఆ దేవతలు సర్వమును అటులనే చేసిరి. దేహమును తీసుకు వచ్చి దానిని యథావిధిగా కడిగిరి. వారు శివుని మరల పూజించి ఉత్తరదిక్కుగా వెళ్లిరి. అపుడు మున్ముందుగా వారికి ఒక దంతము గల ఏనుగు కనబడెను. అప్పుడు వారు దాని శిరస్సును దెచ్చి ఆ దేహమునందు జోడించిరి. తరువాత దేవతలందరు బ్రహ్మ విష్ణుమహేశ్వరులకు నమస్కరించి ఇట్లు పలికిరి మీరు చెప్పినట్లు చేసితిమి. ఓ శివా! మిగిలిన కార్యమును మీరు పూర్తి చేయుడు.

తతస్తే తు విరేజుశ్చ పార్షదాశ్చ సురాస్సుఖమ్ ।

అథ తద్వచనం శ్రుత్వా శివోక్తం పర్యపాలయన్ ॥

ఊచుస్తే చ తదా తత్ర బ్రహ్మ విష్ణు సురాస్తథా।

ప్రణమ్యేశం శివం దేవం స్వప్రభుం గుణవర్జితమ్ ॥

యస్మాత్త్వత్తేజస స్సర్వే వయం జాతా మహాత్మనః।

త్వత్తేజస్తత్స మాయాతు వేద మంత్రాభియోగతః ॥

ఇత్యేవమభి మంత్రేణ మంత్రితం జలముత్తమమ్ ।

స్మృత్వా శివం సమేతాస్తే చిక్షిపుస్తత్కలేవరే ॥

అట్లు చెప్పి గణములు మరియు దేవతలు. సుఖమును పొంది ప్రకాశించిరి. వారు శివుని మాటను విని దానిని పాటించిరి . అపుడు బ్రహ్మ, విష్ణువు మరియు దేవతలు తమ ప్రభువు, నిర్గుణుడు, పాలకుడు అగు శివదేవునకు నమస్కరించి ఇట్లు పలికిరి. మహాత్ముడవగు నీ తేజస్సు నుండియే మేమందరము జన్మించితిమి. వేదమంత్రముల ప్రభావముచే నీ ఆ తేజస్సు ఇచటకు వచ్చుగాక! ఇట్లు పలికి వారు ఉత్తమమగు జలమును మంత్రములతో అభిమంత్రించి శివుని స్మరించి, వారందరు కలిసి ఆ జలమును ఆ దేహముపై చల్లిరి.

తజ్జలస్పర్శ మాత్రేణ చిద్యుతో జీవితో ద్రుతమ్ ।

తదోత్తస్థౌ సుప్త ఇవ స బాలశ్చ శివేచ్ఛయా ॥

సుభగస్సుందరతరో గజవక్త్ర స్సురక్తకః ।

ప్రసన్నవదనశ్చాతి సుప్రభో లలితాకృతిః ॥

తం దృష్ట్వా జీవితం బాలం శివాపుత్రం మునీశ్వర ।

సర్వే ముముదిరే తత్ర సర్వం దుఃఖం క్షయం గతమ్ ॥

దేవ్యై సందర్శయామాసుస్సర్వే హర్ష సమన్వితాః ।

జీవితం తనయం దృష్ట్వా దేవీ హృష్ట తరాఽభవత్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే గణేశ జీవన వర్ణనం నామ సప్త దశోఽధ్యాయః॥

అపుడా బాలకుడు శివుని సంకల్పముచే ఆ జలము తగిలిన వెంటనే చైతన్యమును పొంది జీవించి నిద్రలేచిన వానివలె లేచి నిలబడెను. భాగ్యవంతుడు, మిక్కిలి అందగాడు, ఏనుగు మోమువాడు, ఎర్రని దేహచ్ఛాయ గలవాడు, ప్రసన్నమగు ముఖము గలవాడు, గొప్ప కాంతి గలవాడు, సుందరాకారుడు అగు జీవించిన ఆ పార్వతీతనయుడగు బాలకుని చూచి వారందరు ఆనందించిరి. ఓ మహర్షీ! వారి దుఃఖమంతా నాశమును పొందెను. వారందరు జీవించిన ఆ పార్వతీ తనయుని పార్వతీ దేవికి హర్షోల్లాసముతో చూపించిరి. ఆ దేవి జీవించిన పుత్రుని చూచి అతిశయించిన ఆనందమును పొందెను.

శ్రీ శివమహాపురాణములో రుద్ర సంహిత యందలి కుమార ఖండలో గణేశుడు మరల జీవించుట అనే పదిహేడవ అధ్యాయముముగిసినది.

18 గణేశ వ్రత వర్ణనము

నారద ఉవాచ ।

జీవితే గిరిజాపుత్రే దేవ్యా దృష్టే ప్రజేశ్వర।
తతః కిమభవత్తత్ర కృపయా తద్వదాధునా ॥

నారదుడిట్లు పలికెను -

ఓ ప్రజాపతీ! పార్వతీ తనయుడు జీవించేను. ఆమె తన పుత్రుని చూచెను. ఆ తరువాత అచట ఏమాయెను? అ విషయమును దయతో ఇప్పుడు చెప్పుము.

బ్రహ్మోవాచ ।

జీవితే గిరిజాపుత్రే దేవ్యా దృష్టే మునీశ్వర ।
యజ్జాతం తచ్ఛృణుష్వాద్య వచ్మి తే మహదుత్సవమ్ ॥
జీవితస్స శివాపుత్రో నిర్వ్యగ్రోఽవికృతో మునే ।
అభిషిక్త స్తదా దేవైర్గణాధ్యక్షై ర్గజాననః ॥
దృష్ట్వా స్వతనయం దేవీ శివా హర్ష సమన్వితా ।
గృహీత్వా బాలకం దోర్భ్యాం ప్రముదా పరిషస్వజే ॥
వస్త్రాణి వివిధానీహ నానాలంకరణాని చ ।
దదౌ ప్రీత్యా గణేశాయ స్వపుత్రాయ ముదాంబికా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! పార్వతీ తనయుడు జీవించెను. దేవి ఆతనిని చూచెను. ఆ తరువా◌ాత జరిగిన మహోత్సవమును గురించి నీకిపుడు చేప్పెదను. ఓ మునీ! జీవించిన ఆ పార్వతీ పుత్రుడు చింత గాని, వికారము గాని లేకుండ నుండెను. అపుడా గజాననుని దేవతలు, గణనాయకులు అభిషేకించిరి. పార్వతీదేవి తన కుమారుని చూచి ఆనందముతో నిండిన మనస్సు గలదై ఆ బాలకుని చేతులతో దగ్గరకు తీసుకోని ఆ లింగనము చేసుకొనేను . ఆ జగన్మాత తన పుత్రుడగు ఆ గణేశునకు వివిధ వస్త్రములను, అనేక అలంకారములను ప్రీతితో ఇచ్చెను.

పూజయిత్వా తయా దేవ్యా సిద్ధిభిశ్చాప్యనేకశః ।

కరేణ స్పృశితస్సోఽథ సర్వదుఃఖహరేణ వై ॥

పూజయిత్వా సుతం దేవీ ముఖమాచుంబ్య శాంకరీ ।

వరాన్ దదౌ తదా ప్రీత్యా జాతస్త్వం దుఃఖితోఽధునా ॥

ధన్యోసి కృతకృత్యోఽసి పూర్వపూజ్యో భవాధునా ।

సర్వేషామమరాణాం వై సర్వదా దుఃఖ వర్జితః ॥

ఆననే తవ సిందూరం దృశ్యతే సాంప్రతం యది ।

తస్మాత్త్వం పూజనీయోఽసి సిందూరేణ సదా నరైః ॥

ఆ దేవి గణేశుని ఆదరించి అనేక సిద్ధులను ఇచ్చి దుఃఖములనన్నిటినీ పోగొట్టే తన చేతితో ఆతనిని స్పృశించేను. శాంకరీ దేవి కుమారుని ఆదరించి ముఖమును ముద్దాడి ప్రీతితో వరములనిచ్చేను. ఆమె ఇట్లు పలికెను : నాయనా! నీకు ఇపుడు పుట్టుటతో డనే ఆపద కలిగినది, నీవు ధన్యుడవు. కృతకృత్యుడవు. నిన్ను దేవతలందరు ముమ్ముందుగా పూజించెదరు. నీవు సర్వకాలముల యందు దుఃఖరహితుడవై ఉండెదవు . ఇపుడు నీ ముఖమునందు సిందూరము కనబడుచున్నది. కావున మానవులు నిన్ను సర్వదా సిందూరముతో పూజించెదరు.

పుష్పైర్వా చందనైర్వాపి గంధేనైవ శుభేన చ ।

నైవేద్యేన సురమ్యేణ నీరాజనేన విధానతః ॥

తాంబూలైరథ దానైశ్చ తథా ప్రక్రమణైరపి ।

నమస్కార విధానేన పూజాం యస్తే విధాస్యతి ॥

తస్య వై సకలా సిద్ధిర్భవిష్యతి న సంశయః ।

విఘ్నాన్యనేకరూపాణి క్షయం యాస్యంత్య సంశయమ్ ॥

ఇత్యుక్త్వా చ తదా దేవీ స్వపుత్రం తం మహేశ్వరమ్ ।

నానా వస్తుభిరుత్కృష్టం పునరప్యర్చయత్తథా ॥

పుష్పములు, శుభమగు గంధము, నైవేద్యము, యథావిధిగా రమ్యమగు నీరాజనము . తాంబూలము నిచ్చుట, ప్రదక్షిణ నమస్కారములు అను విధానముచే ఎవరు నిన్ను పూజించెదరో, వారికి నిస్సంశయముగా సర్వము సిద్ధించును. అనేక రకముల విఘ్నములు నిశ్చితముగా నశించును. ఆ దేవి తన పుత్రునితో మరియు మహేశ్వరునితో ఇట్లు పలికి, అపుడు మరల విఘ్నేశ్వరుని అనేక వస్తువులతో అలంకరించి పూజించెను.

తతస్స్వాస్థ్యం చ దేవానాం గణానాం చ విశేషతః ।

గిరిజాకృపయా విప్ర జాతం తత్ క్షణమాత్రతః ॥

ఏతస్మింశ్చ క్షణే దేవా వాసవాద్యా శ్శివం ముదా ।

స్తుత్వా ప్రసాద్య తం దేవం భక్త్యా నిన్యుశ్శివాంతికమ్ ॥

సంసాద్య గిరిశం పశ్చాదుత్సంగే సన్న్యవేశయన్ ।

బాలకం తం మహేశాన్యాస్త్రీ జగత్సుఖహేతవే ॥

శివోఽపి తస్య శిరసి దత్త్వా స్వకరపంకజమ్ ।

ఉవాచ వచనం దేవాన్ పుత్రోఽయమితి మే ఽపరః ॥

ఓ విప్రా! అపుడు దేవతలకు మరియు గణములకు పార్వ◌ృతి కృపచే వెనువెంటనే అధిక స్వస్థత చేకూరెను. ఆ సమయములో ఇంద్రాది దేవతలు శివదేవుని ఆనందముతో స్తుతించి ప్రసన్నుని చేసి భక్తితో పార్వతి వద్దకు దోడ్కొని వెళ్లిరి. మహేశ్వరుని ప్రక్కన మహేశ్వరిని కూర్చుండబెట్టి, తరువాత ముల్లోకములకు సుఖము కలుగుట కొరకై ఆ బాలకుని ఆమె ఒడిలో కూర్చుండబెట్టిరి. శివుడు కూడా ఆ బాలుని శిరస్సుపై పద్మము వంటి తన చేతిని ఉంచి దేవతలతో ఓ దేవతలారా ! వీడు నా రెండవ కుమారుడు అని పలికెను.

గణేశోఽపి తదో త్థాయ నమస్కృత్య శివాయ వై।

పార్వత్యై చ నమస్కృత్య మహ్యం వై విష్ణవే తథా ॥

నారదాద్యానృషీన్ సర్వాన్ న త్వాస్థాయ పురోఽ బ్రవీత్ ।

క్షంతవ్యశ్చాపరాధో మే మానశ్చైవేదృశో నృణామ్ ॥

అహం చ శంకరశ్చైవ విష్ణుశ్చైతే త్రయస్సురాః।

ప్రత్యూచుర్యుగపత్ప్రీత్యా దదతో వరముత్తమమ్ ॥

త్రయో వయం సురవరా యథాపూజ్యా జగత్త్రయే ।

తథాయం గణనాథశ్చ సకలైః ప్రతిపూజ్యతామ్ ॥

అపుడు గణేశుడు లేచి శివునకు, పార్వతికి, నాకు, విష్ణువునకు, మరియు నారదాది ఋషులందరికీ నమస్కరించి వారి ఎదుట నిలబడి ఇట్లు పలికెను : నా అపరాధమును మన్నించుడు. ఇట్టి అభిమానము (అహంకారము) ను కలిగియుండుట మానవుల లక్షణము. నేను, శంకరుడు మరియు విష్ణువు అనే త్రిమూర్తులు ఉత్తమ వరములనిచ్చి ఒక్క సారిగా ప్రీతితో నిట్లు పలికితిమి. త్రిమూర్తులమగు మేము ముల్లోకములలో ఎట్లు పూజింపబడుచున్నామో, అదే విధముగా సర్వులు ఈ గణనాథుని కూడా పూజించెదరు గాక!

వయం చ ప్రాకృతాశ్చాయం ప్రాకృతః పూజ్య ఏవ చ ।

గణేశో విఘ్న హర్తా హీ సర్వకామఫలప్రదః ॥

ఏతత్పూజాం పురా కృత్వా పశ్చాత్పూజ్యా వయం నరైః।

వయం చ పూజితాస్సర్వే నాయం చాపూజితో యదా ॥

అస్మిన్నపూజితే దేవాః పరపూజా కృతా యది ।

తదా తత్ఫలహానిస్స్యాన్నాత్ర కార్యా విచారణా ॥

ఇత్యుక్త్వా స గణేశానో నానా వస్తుభిరాదరాత్ ।

శివేన పూజితః పూర్వం విష్ణునాను ప్రపూజితః ॥

మేము ప్రకృతి నుండి పుట్టితిమి. ఇతడు కూడా ప్రకృతి నుండి పుట్టి◌ిసాడు గాన నిశ్చయముగా పూజ్యుడు. గణేశుడు విఘ్నములను పారద్రోలి, కోర్కెలనన్నిటినీ ఈడేర్చును మానవులు ముందుగా ఇతనిని పూజించి తరువాత మమ్ములను పూజించవలెను. ఇతనిని పూజించనిచో, మాలో ఎవ్వరినైననూ పూజించినట్లు గాదు. ఇతనిని పూజించకుండగా ఇతర దేవతలను పూజించినచో, ఆ ఫలములభించదు. ఓ దేవతలారా! ఈ విషయములో సందేహించకుడు. ఇట్లు పలికి ముందుగా శివుడు, తరువాత విష్ణువు ఆ గణేశుని ఆదరముగా అనేక వస్తువులతో పూజించిరి.

బ్రహ్మణా చ మయా తత్ర పార్వత్యా చ ప్రపూజితః ।

సర్వై ర్దేవైర్గణైశ్చైవ పూజితః పరయా ముదా ॥

సర్వైర్మిలిత్వా తత్రైవ బ్రహ్మ విష్ణు హరాదిభిః ।

స గణేశశ్శివాతు ష్ట్యై సర్వాధ్యక్షో నివేదితః ॥

పునశ్చైవ శివేనాస్మై సుప్రసన్నేన చేతసా ।

సర్వదా సుఖదా లోకే వరా దత్తా హ్యనేకశః ॥

బ్రహ్మ (నేను), పార్వతి, సమస్త దేవతలు మరియు సమస్త గణములు పరమానం◌ందముతో ఆయనను పూజించిరి. బ్రహ్మ, విష్ణువు, ఇతర దేవతలందరు కలిసి పార్వతిని ఆనందంపజేయుట కొరకై ఆమెతో ఆ గణేశుడే సర్వాధ్యక్షుడని విన్నవించిరి . మిక్కిలి ప్రసన్నమైన మనస్సు గల శివుడు సర్వకాలముల యందు సుఖము నిచ్చే అనేకవరములను గణేశునకు మరల ఇచ్చెను.

శివ ఉవాచ ।

హే గిరీంద్ర సుతాపుత్ర సంతుష్టోఽహం న సంశయః।

మయి తుష్టే జగత్తుష్టం విరుద్ధః కోఽపి నో భవేత్ ॥

బాలరూపోఽపి యస్మాత్త్వం మహావిక్రమ కారకః।

శక్తి పుత్రస్సుతేజస్వీ తస్మాద్భవ సదా సుఖీ ॥

త్వన్నామ విఘ్న హంతృత్వే శ్రేష్ఠం చైవ భవత్వితి ।

మమ సర్వగణాధ్యక్ష స్సంపూజ్యస్త్వం భవాధునా ॥

ఏవముక్త్వా శంకరేణ పూజా విధిరనేకశః ।

ఆశిషశ్చాప్యనేకా హి కృతాస్తస్మింస్తు తత్ క్షణాత్ ॥

శివుడిట్లు పలికెను -

ఓ పార్వతీ పుత్రా! నేను సంతసించితిని. సందేహము లేదు. నేను సంతసించినచో జగత్తు సంతసించును. విరోధులు ఎవ్వరూ ఉండరు. నీవు శక్తి పుత్రుడవు. గొప్ప తేజశ్శాలివి. నీవు బాలుడవే అయిననూ మహాపరాక్రమమును ప్రదర్శించితివి గాన, సర్వదా సుఖముగా నుండుము. విఘ్నములను పోగొట్టుటలో నీ పేరు ప్రసిద్ధి గాంచును. నీవు నా గణములన్నింటికీ అధ్యక్షుడవై పూజలను గైకొనుము. శంకరుడిట్లు పలికి వెంటనే పూజా విధిని నిర్ణయించి, అనేకములగు ఆశీర్వచనములను గణేశునకు పలికెను.

తతో దేవగణాశ్చైవ గీత వాద్యం చ నృత్యకమ్ ।

ముదా తే కారయామాసుస్త థైవాప్సరసాం గణాః ॥

పునశ్చైవ వరో దత్తస్సు ప్రసన్నేన శంభునా ।

తస్మై చ గణనాథాయ శివేనైవ మహాత్మనా ॥

చతుర్థ్యాం త్వం సముత్పన్నో భాద్రే మాసి గణేశ్వర ।

అసితే చ తథా పక్షే చంద్రస్యోదయనే శుభే ॥

ప్రథమే చ తథా యామే గిరిజాయాస్సు చేతసః ।

ఆవిర్బభూవ తే రూపం యస్మాత్తే వ్రతముత్తమమ్ ॥

అపుడు దేవతలు, గణములు మరియు అప్సరసలు ఆనందముతో వాద్యములను మ్రోగించి ి ఆడి పాడిరి, అపుడు మహాత్ముడు, మంగళకరుడు అగు శంభుడు మిక్కిలి ప్రసన్నుడై ఆ గణేశునకు మరల వరము నిచ్చెను. ఓ గణేశా! నీవు భాద్రపద కృష్ణచతుర్థి నాడు చంద్రోదయ శుభకాలమున జన్మించితివి. పవిత్ర మనస్కురాలగు గిరిజ నుండి మొదటి జాములో నీ రూపము ఆవిర్భవించెను గాన, నీ వ్రతము ఉత్తమమైనది.

తస్మాత్తద్దిన మారభ్య తస్యామేవ తిథౌ ముదా ।

వ్రతం కార్యం విశేషేణ సర్వసిద్ధ్యై సుశోభనమ్ ॥

యావత్పునస్సమాయాతి వర్షాంతే చ చతుర్థికా ।

తావద్వ్రతం చ కర్తవ్యం తవ చైవ మమాజ్ఞయా ॥

సంసారే సుఖమిచ్ఛంతి యే ఒతులం చాప్యనేకశః ।

త్వాం పూజయంతు తే భక్త్యా చతుర్థ్యాం విధి పూర్వకమ్ ॥

మార్గశీర్షే తథా మాసే రమా యా వై చతుర్థికా।

ప్రాతస్స్నా నం తదా కృత్వా వ్రతం విప్రాన్ని వేదయేత్ ॥

కావున సర్వము సిద్ధించుట కొరకై అదే తిథినాడు ఆరంభించి శుభకరమగు వ్రతమును ఆనందముతో శ్రద్ధతో అనుష్ఠించవలెను. నా ఆజ్ఞచే, మరల సంవత్సరము తరువాత చతుర్థీతిథి వచ్చువరకు నీ ఈ వ్రతమును చేయవలెను. సంసారము నందు సాటిలేని అనేక సుఖములను ఎవరు గోరెదరో, వారు నిన్ను చవితి నాడు భక్తితో యథావిధిగా పూజించవలెను. మార్గశీర్ష కృష్ణ చతుర్థినాడు ఉదయమే స్నానము చేసి వ్రతమునాచరించి బ్రాహ్మణులకు భోజనము నీడవలెను.

దూర్వాభిః పూజనం కార్యముపవాసస్తథా విధః।

రాత్రేశ్చ ప్రహరే జాతే స్నాత్వా సంపూజయేన్నరః ॥

మూర్తిం ధాతుమాయీం కృత్వా ప్రవాల సంభవాం తథా ।

శ్వేతార్క సంభవాం చాపి మార్దికాం నిర్మితాం తథా ॥

ప్రతిష్ఠాప్య తదా తత్ర పూజయేత్ప్రయతః పుమాన్ ।

గంధైర్నానా విధైర్దివ్యైశ్చందనైః పుష్పకైరిహ ॥

వితస్తి మాత్రా దూర్వా చ వ్యంగా వై మూలవర్జితాః ।

ఈదృశానాం తద్బలానాం శతేనైకోత్తరేణ హ ॥

ఉపవాసముండి దూర్వలతో పూజించవలెను. రాత్రి యొక్క మొదటి యామము◌ు నందు స్నానముచేసి మానవుడు పూజించవలెను. లోహమూర్తిని గాని, పగడముల మూర్తిని గాని, తెల్ల జిల్లేడుతో చేసిన మూర్తిని గాని, మట్టితో చేసిన మూర్తినీ గానీ పూజించవలెను. మానవుడు అట్టి మూర్తిని ప్రతిష్ఠించి నానావిధములగు దివ్యచందనముతో మరియు సుగంధ ద్రవ్యములతో, పుష్పములతో శ్రద్ధగా పూజించవలెను. దూర్వలు పన్నెండు అంగుళముల పొడవు గలవై వ్రేళ్లు లేనివిగా ఉండవలెను. వాటికి ఉపాంగములు ఉండరాదు. దూర్వలు గట్టిగా నుండవలెను. నూట ఒక్క దూర్వాలతో ఆ ప్రతిమను పూజించవలెను.

ఏక వింశతికేనైవ పూజయే త్తృతిమాం స్థితామ్ ।

ధూపైర్దీపైశ్చ నైవేద్యైర్వివిధైర్గణ నాయకమ్॥

తాంబూలాద్యర్ఘ సద్ద్రవ్యైః ప్రణిపత్య స్తవైస్తథా ।

త్వాం తత్ర పూజయిత్వేత్థం బాల చంద్రం చ పూజయేత్ ॥

పశ్చాద్ద్వి ప్రాంశ్చ సంపూజ్య భోజయేన్మధురైర్ముదా ।

స్వయం చైవ తతో భుంజ్యాన్మధురం లవణం వినా ॥

గణనాయకుని ప్రతిమను ఇరవై ఒక్క పత్రములతో పూజించి ధూపదీపములను, వివిధ నైవేద్యములను సమర్పించవలెను. ఆ ప్రతిమయందు నిన్ను ఈ విధముగా తాంబూలముతో, పవిత్ర పూజాద్రవ్యములతో పూజించి ప్రణమిల్లి స్తుతించి బాలచంద్రుని కూడా పూజించవలెను. తరువాత బ్రాహ్మణులను చక్కగా పూజించి, మధుర పదార్థములతో ఆనందముగా భోజనము నీడవలెను. తరువాత తాను కూడా ఉప్పులేని మధురమగు ఆహారమును భుజించవలెను.

విసర్జయేత్తతః పశ్చా న్నియమం సర్వమాత్మనః ।

గణేశస్మరణం కుర్యాత్సంపూర్ణం స్యాద్వ్రతం శుభమ్ ॥

ఏవం వ్రతేన సంపూర్ణే వర్షే జాతే నరస్తదా।

ఉద్యాపన విధిం కుర్యాద్వ్రత సంపూర్తి హేతవే॥

ద్వాదశ బ్రాహ్మణస్తత్ర భోజనీయ మదాజ్ఞయా ।

కుంభమేకం చ సంస్థాప్య పూజ్యా మూర్తిస్త్వదీయికా ॥

స్థండిలేష్ట ఫలం కృత్వా తదా వేదవిధానతః ।

హోమశ్చైవాత్ర కర్తవ్యో విత్త శాఠ్యవివర్జితైః ॥

తరువాత వ్రత నియమములనన్నిటినీ విడిచి పెట్టి గణేశుని స్మరించినచో, ఈ శుభవ్రతము పూర్తియగును. ఈ వ్రతమును మానవుడు ఆచరించి ఒక సంవత్సరము తరువాత వ్రతపూర్తి కొరకై ఉద్యాపనమును అనుష్ఠించవలెను. దానియందు పన్నెండు గురు బ్రాహ్మణులకు భోజనము నీడవలెను. ఇది నా ఆజ్ఞ, ఒక కలశమును స్థాపించి నీ మూర్తిని పూజించవలెను. అపుడు వేద విధానము ననుసరించి అష్ట దళ పద్మములను ముగ్గువేసి అదే స్థలములో హోమమును చేయవలెను. ఈ వ్రతమును చేయుటలో ధనలో భమును విడువవలెను.

స్త్రీద్వయం చ తథా చాత్ర బటుక ద్వయమాదరాత్।

భోజయేత్పూజయిత్వా వై మూర్త్యగ్రే విధిపూర్వకమ్ ॥

నిశి జాగరణం కార్యం పునః ప్రాతః ప్రపూజయేత్ ।

విసర్జనం తత్తశ్చైవ పునరాగమనాయ చ ॥

బాలకాచ్చాశిషో గ్రాహ్యాస్స్వస్తి వాచనమేవ చ ।

పుష్పాంజలిం ప్రదద్యాచ్చ వ్రతసంపూర్ణ హేతవే ॥

నమస్కారాంస్తతః కృత్వా నానాకార్యం ప్రకల్పయేత్ ।

ఏవం వ్రతం కృతం యేన తస్యేప్సితఫలం భవేత్ ॥

మరియు అచట మూర్తి యెదుట ఇద్దరు స్త్రీలను, ఇద్దరు బాలకులను పూజించి ఆదరముతో యథావిధిగా భోజనమునీడవలెను. రాత్రి జాగరమును చేసి మరల ఉదయము పూజను చేయవలెను. తరువాత మరల మరల రావలెనని ప్రార్థించి ఉద్వాసన చెప్పవలెను, వ్రతము పూర్ణమగుట కొరకై ఒక బాలకునకు దోసెడు పువ్వులను సమర్పించి వాని నుండి ఆశీస్సులను గ్రహించి స్వస్తి మంత్రములను పఠించవలెను. తరువాత నమస్కరించి మిగిలిన కార్యముల నన్నిటినీ పూర్తి చేయవలెను. ఇట్లు వ్రతము చేసిన వానికి కోరిన ఫలము లభించును .

యో నిత్యం శ్రద్ధయా సార్ధం పూజాం చైవ స్వశక్తితః ।

కుర్యాత్తవ గణేశాన సర్వకామఫలాప్తయే ॥

సిందూరైశ్చందనైశ్చైవ తండులైః కేతకై స్తథా।

ఉపచారైరనేకైశ్చ పూజయేత్త్వాం గణేశ్వరమ్ ॥

ఏవం త్వాం పూజయేయుర్యే భక్త్యా నానోపచారతః ।

తేషాం సిద్ధిర్భవేన్నిత్యం విఘ్ననాశో భవేదిహ ॥

సర్వైర్వర్ణైః ప్రకర్తవ్యా స్త్రీభిశ్చైవ విశేషతః।

ఉదయాభి ముఖైశ్చైవ రాజభిశ్చ విశేషతః ॥

ఓ గణేశా! నిన్ను నిత్యము శ్రద్ధతో యథాశక్తి పూజించు వాని కోర్కెలన్నియూ ఈడేరును గణేశుడవగు నిన్ను సిందూరము, గంధము, బియ్యము, మొగలి పువ్వులు మరియు వివిధ ఉపచారములతో పూజించవలెను. ఎవరైతే ఈ విధముగా నిన్ను భక్తితో అనేక ఉపచారములను సమర్పించి పూజించెదరో, వారికి సిద్ధి కలుగును. వారిని విఘ్నములు ఏనాడైననూ బాధించవు. అన్ని వర్ణములవారు, మరియు స్త్రీలు కూడ ఈ వ్రతమును ప్రత్యేకముగా చేయవలెను. అభివృద్ధిని గోరు రాజులు ఈ వ్రతమును విశేషముగా చేయవలెను.

యం యం కామయతే యో వై తం తమాప్నోతి నిశ్చితమ్ ।

అతః కామయమానేన తేన సేవ్య స్సదా భవాన్ ॥

ఎవరెవరు ఏయే కోర్కెలను కలిగియుందురో వారు వారు నిన్ను నిత్యము పూజించి ఆయా కోర్కెలను నిశ్చితముగా పొందవచ్చును.

బ్రహ్మోవాచ ।

శివేనైవం తదా ప్రోక్తం గణేశాయ మహాత్మనే ।
తదానీం దైవతైశ్చైవ సర్వైశ్చ ఋషిసత్తమైః ॥
తథేత్యుక్త్వా తు తై స్సర్వై గణేశ్శంభు ప్రియైర్మునే ।
పూజితో హి గణాధీశో విధినా పరమేణ సః ॥
తతశ్చైవ గణాస్సర్వే ప్రణేముస్తే గణేశ్వరమ్ ।
సమానర్చుర్విశేషణ నానావస్తుభిరాదరాత్ ॥
గిరిజాయాస్సముత్పన్నో యశ్చ హర్షో మునీశ్వర ।
చతుర్భి ర్వదనై ర్వై తమవర్ణ్యం చ కథం బ్రువే ॥

ఇట్లు పలికెను -

మహాత్ముడగు గణేశునకు శివుడు ఇట్లు చెప్పెను. అపుడు సమస్త దేవతలు, మహర్షులు శివునకు ప్రియులగు సర్వగణములు అటులనే చేసెదము అని పలికి గణేశుని శ్రద్ధతో యథావిధిగా పూజించిరి. అపుడు సర్వగణములు ఆ గణేశునకు ప్రణమిల్లి అనేక వస్తువులతో ఆదరముగా ప్రత్యేక పూజను చేసిరి. ఓ మహర్షీ! అపుడు పార్వతి పొందిన హర్షమును నేను నాల్గు ముఖములతోనైననూ వర్ణింపజాలను.

దేవదుందుభయో నేదుర్ననృతుశ్చాప్సరో గణాః ।
జగుర్గంధర్వముఖ్యాశ్చ పుష్ప వర్షం పపాత హ ॥
జగత్ స్వాస్థ్యం తదా ప్రాప గణాధీశే ప్రతిష్ఠితే ।
మహోత్సవో మహానాసీత్సర్వం దుఃఖం క్షయం గతమ్ ॥
శివాశివౌ చ మోదేతాం విశేషేణాతీ నారద ।
ఆసీత్సుమంగలం భూరి సర్వత్ర సుఖదాయకమ్ ॥
తతో దేవగణాస్సర్వే ఋషీణాం చ గణాస్తథా।
సమాగతాశ్చ యే తత్ర జగ్ముస్తే తు శివాజ్ఞయా ॥

దేవదుందుభులు మ్రోగినవి. అప్సరసలు నాట్యమాడిరి. గంధర్వశ్రేష్ఠులు గానము చేసిరి. పుష్పవృష్టి కురిసెను. గణేశుడు ఈ విధముగా పునరుజ్జీవితుడై పూజింపబడగా జగత్తు స్వస్థతను పొందెను. గొప్ప ఉత్సవము జరిగెను. అందరి దుఃఖము తొలగిపోయెను. ఓ నారదా! పార్వతీ పరమేశ్వరులు మిక్కిలి సంతసించిరి. అంతటా సుఖకరమగు మంగళోత్సవము విస్తారముగా జరిగెన. అపుడు అచటకు విచ్చేసిన సమస్త దేవతా గణములు, మరియు ఋషి బృందములు శివుని అనుమతిని పొంది తమ నెలవులకు వెళ్లిరి.

ప్రశంసంతశ్శివాం తత్ర గణేశం చ పునః పునః ।

శివం చైవ తథా స్తుత్వా కీదృశం యుద్ధమేవ చ ॥

యదా సా గిరిజా దేవీ కోపహీనా బభూవ హ ।

శివోఽపి గిరిజాం తత్ర పూర్వవత్సంప్రపద్య తామ్ ॥

చకార వివిధం సౌఖ్యం లోకానాం హితకామ్యయా ।

స్వాత్మారామోఽపి పరమో భక్త కార్యోద్యతస్సదా ॥

విష్ణుశ్చ శివమాపృచ్ఛ్య బ్రహ్మాహం తం తథైవ హి ।

ఆగచ్ఛావ స్వధామం చ శివౌ సంసేవ్య భక్తితః ॥

పార్వతిని, గణేశుని చాల సార్లు ప్రశంసించి, శివుని స్తుతించి యుద్ధమును గురించి సవిస్మయముగా వర్ణిస్తూ వారు వెళ్లిరి, పార్వతీ కోపమును విడనాడగానే శివుడు ఆమెను పూర్వము నందు వలెనే ప్రేమతో ఆదరించెను. శివుడు ఆత్మారాముడైన పరబ్రహ్మయే అయినా భక్తుల కార్యమును నెరవేర్చి లోకములకు హితమును చేయగోరి వివిధ సుఖముల ననుభవించెను. నేను, విష్ణువు పార్వతీ పరమేశ్వరులను భక్తితో సేవించి, శివుని అనుమతిని పొంది మా ధామములకు చేరుకొంటిమి.

నారద త్వం చ భగవాన్ సంగీయ శివయోర్యశః ।

ఆగమో భవనం స్వం చ శివౌ పృష్ట్వా మునీశ్వర ॥

ఏతత్తే సర్వ మాఖ్యాతం మయా వై శివయోర్యశః ।

భవత్పృష్టేన విఘ్నేశయశస్సంమిశ్ర మాదరాత్ ॥

ఇదం సుమంగలాఖ్యానం యశ్శృణోతి సుసంయతః ।

సర్వమంగల సంయుక్తస్స భవేన్మంగలాలయః ॥

అపుత్రో లభతే పుత్రం నిర్ధనో లభతే ధనమ్ ।

భార్యార్థీ లభతే భార్యాం ప్రజార్థీ లభతే ప్రజామ్ ॥

ఓ నారదా! మహర్షీ! పూజనీయా! నీవు పార్వతీ పరమేశ్వరుల కీర్తిని గానము చే◌సి వారి వద్ద సెలవు తీసుకొని నీ భవనమునకు చేరుకొంటివి. నేనీ తీరున నీవు ప్రశ్నించగా పార్వతీ పరమేశ్వరుల యశస్సునకు విఘ్నేశ్వరుని కీర్తిని జోడించి సాదరముగా సర్వమును వివరించితిని. ఎవడైతే మనస్సును బాగుగా లగ్నము చేసి ఈ పరమపవిత్ర గాథను వినునో, వాడు మంగళములనన్నింటినీ పొంది మంగళములకు నిధానమగును. పుత్రుడు లేని వారికి పుత్రుడు కలుగును, భార్యను గోరువాడు భార్యను పొందును. సంతానమును గోరువాడు సంతానమును పొందును .

ఆరోగ్యం లభతే రోగీ సౌభాగ్యం దుర్భగో లభేత్ ।

నష్టపుత్రం నష్టధనం ప్రోషితా చ పతిం లభేత్ ॥

శోకావిష్ట శ్శోకహీనస్స భవేన్నాత్ర సంశయః।

ఇదం గణేశ మాఖ్యానం యస్య గేహే చ తిష్ఠతి॥

సదా మంగల యుక్త స్స భవేనాత్ర సంశయః ।

యాత్రా కాలే చ పుణ్యాహే యశ్శృణోతి సమాహితః ॥

సర్వాభీష్టం స లభతే శ్రీ గణేశ ప్రసాదతః ।

ఇతి శ్రీ శివ మహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే గణేశ వ్రతవర్ణనం నామ అష్టాదశోఽధ్యాయః॥

రోగి ఆరోగ్యవంతుడగును. దురదృష్ట వంతుడు భాగ్యవంతుడగును. పోయిన పుత్రుని, ధనమును పొందును. స్త్రీ పరదేశమునందున్న భర్తను తిరిగి పొందును. శోకముతో బాధపడువాని శోకము తొలగిపోవును. దీనిలో సందేహము లేదు. ఈ గణేశోపాఖ్యానము ఎవనీ గృహమునందుండునో, వాడు నిత్యమంగళముగా నుండుననుటలో సందేహము లేదు. ప్రయాణ కాలము నందు, పర్వదినముల యందు ఎవడైతే దీనిని సావధాన చిత్తుడై వినునో, వాడు గణేశుని అనుగ్రహముచే ఇష్టఫలములనన్నింటినీ పొందును.

శ్రీ శివమహాపురాణములో రుద్ర సంహితయందలి కుమార ఖండలో గణేశ వ్రత వర్ణనమనే పదునెనిమిదవ అధ్యాయము ముగిసినది.

19 గణేశుడు బుద్ధిశాలి

నారద ఉవాచ ।

గణేశస్య శ్రుతా తాత సమ్యగ్జనిరనుత్తమా ।
చరిత్ర మపి దివ్యం వై సుపరాక్రమ భూషితమ్ ॥
తతః కిమభవత్తాత తత్త్వం వద సురేశ్వర ।
శివాశివయశశ్శ్రీతం మహానంద ప్రదాయకమ్ ॥

నారదుడిట్లు పలికెను -

తండ్రీ! సర్వోత్తమమగు గణేశ జన్మ గాథను, గొప్ప ప్రరాక్రమముతో ప్రకాశించు ఆయన దివ్య చరితమును చక్కగా వింటిని. తండ్రీ! దేవ దేవా! తరువాత ఏమాయెను? మహానందమును కలిగించునది, గొప్ప ప్రకాశము గలది అగు పార్వతీ పరమేశ్వరుల కీర్తిని వర్ణించి శివతత్త్వమును వివరించుము.

బ్రహ్మోవాచ ।

సాధు పృష్టం మునిశ్రేష్ఠ భవతా కరుణాత్మనా।
శ్రూయతాం దత్త కర్ణం హి వక్ష్యేఽహం ఋషిసత్తమ ॥
శివా శివశ్చ విప్రేంద్ర ద్వయోశ్చ సుతయోః పరమ్ ।
దర్శందర్శం చ తల్లీలాం మహత్ప్రేమ సమావిశత్ ॥
పిత్రోర్లాలయతోస్తత్ర సుఖం చాతి వ్యవర్ధత ।
సదా ప్రీత్యా ముదా చాతిఖేలనం చక్రతుస్సుతౌ ॥
తావేవ తనయౌ తత్ర మాతాపిత్రో ర్మునీశ్వర ।
మహాభక్త్యా యదా యుక్తౌ పరిచర్యాం ప్రచక్రతుః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! దయా స్వభావము గల నీవు చక్కగా ప్రశ్నించితివి. చెవులను అప్పగించి వినుము. ఓ ఋషిశ్రేష్ఠా! నేను చెప్పెదను. ఓ విప్రశ్రేష్ఠా! ఇద్దరు కుమారుల పరమ లీలలను చూడగా చూడగా పార్వతీ పరమేశ్వరులకు వారిపై గొప్ప ప్రేమ ఏర్పడెను. తల్లి దండ్రులు సర్వదా ప్రేమతో లాలించు చుండగా ఆ ఇద్దరు బాలకులు మిక్కిలి సుఖముగా పెరుగుతూ, ఎక్కువగా ఆటల నాడుచుండిరి. ఓ మహర్షీ! వారిద్దరు బాలకులు గొప్ప భక్తితో గూడిన సమయములో తల్లి దండ్రులకు పరిచర్యలను కూడ చేసిరి.

షణ్ముఖే చ గణేశ చ పిత్రో స్తదధికం సదా ।
స్నేహో వ్యవర్ధత మహాన్ శుక్లపక్షే యథా శశీ ॥
కదాచిత్తౌ స్థితౌ తత్ర రహసి ప్రేమసంయుతౌ ।
శివా శివశ్చ దేవర్షే సువిచార పరాయణౌ ॥

ఆ తల్లి దండ్రులకు కుమార స్వామి యందు మరియు గణేశుని పైన మహా ప్రేమ శుక్లపక్ష చంద్రుని వలె దినదినాభివృద్ధి గాంచెను. ఓ దేవర్షి! ఒకప్పుడు ప్రేమ స్వరూపులైన పార్వతీ పరమేశ్వరులు ఏకాంతము నందుండి దీర్ఘముగా ఆలోచించుచుండిరి.

శివాశివావూచతుః ।

వివాహయోగ్యౌ సంజాతౌ సుతావితి చ తావుభౌ ।

వివాహశ్చ కథం కార్యః పుత్రయోరు భయోశ్శుభమ్ ॥

షణ్ముఖశ్చ ప్రియతమో గణేశశ్చ తథైవ చ ।

ఇతి చింతా సముద్విగ్నౌ లీలానందౌ బభూవతుః ॥

స్వపిత్రోర్మత మాజ్ఞాయ తౌ సుతావపి సంస్పృహౌ ।

తదిచ్ఛయా వివాహార్థం బభూవతురథో మునే ॥

అహం చ పరిణేష్యామి హ్యాహం చైవ పునః పునః ।

పరస్పరం చ నిత్యం వై వివాదే తత్పరావుభౌ ॥

పార్వతీ పరమేశ్వరులిట్లు పలికిరి –

బాలకు లిద్దరు వివాహమునకు యోగ్యమగు వయస్సును పొందిరి. ఈ ఇద్దరు కుమారులకు శుభకరమగు వివాహమును చేయుట ఎట్లు? కుమార స్వామి అత్యంత ప్రీతి పాత్రుడు. గణేశుడు కూడా అంతే. లీలలతో ఆనందించే ఆ దంపతులు వారి గురించి ఈ తీరున ఆలోచించు చుండిరి. ఓ మునీ! ఆ ఇద్దరు కుమారులు తమ తల్లి దండ్రుల మనోగతము నెరింగి వారి ఇచ్ఛచే వివాహము కోరకు తహతహలాడ జొచ్చిరి. 'నేను వివాహమాడెదను' అని ఒకరు అంటే, 'నేను వివాహమాడెదను' అని మరియొకరు అంటూ వారిద్దరు ఒకరితో నొకరు నిత్యము వివాదపడు చుండిరి.

శ్రుత్వా తద్వచనం తౌ చ దంపతీ జగతాం ప్రభూ।

లౌకికాచార మాశ్రిత్య విస్మయం పరమం గతౌ ॥

కిం కర్తవ్యం కథం కార్యో వివాహ విధిరేతయోః ।

ఇతి నిశ్చిత్య తాభ్యాం వై రచితా యుక్తి రద్భుతా ॥

కదాచిత్సమయే స్థిత్వా సమాహూయ స్వపుత్రకౌ ।

కథయా మాసతుస్తత్ర పుత్రయోః పితరౌ తదా ॥

జగత్తునకు తల్లి దండ్రులగు ఆ దంపతులు వారి మాటలను విని ఆచ్చెరువు నందిరి. వారు లోకాచారమునను సరించు చుండిరి. 'ఏమి చేయవలెను? వీరిద్దరి వివాహకార్యమును ఎట్లు నెరవేర్చవలెను?' అని ఆలోచించి వారిద్దరు ఒక అద్భుతమగు యుక్తిని పన్నిరి. ఆ యుక్తి ప్రకారంగా ఒకనాడు ఆ తల్లిదండ్రులు పుత్రులనిద్దరినీ పిలిచి ఇట్లు పలికిరి.

శివాశివావూచతుః।

అస్మాకం నియమః పూర్వం కృతశ్చ సుఖదో హి వామ్ ।

శ్రూయతాం సుసుతౌ ప్రీత్యా కథయావో యథార్థకమ్ ॥

సమౌ ద్వావపి సత్పుత్రౌ విశేషో నాత్ర లభ్యతే ।

తస్మాత్పణః కృత శ్శుందః పుత్రయోరుభయోరపి ॥

యశ్చైవ పృథివీం సర్వాం క్రాంత్వా పూర్వముపా వ్రజేత్ ।

తస్యైవ ప్రథమం కార్యో వివాహశ్శుభ లక్షణః ॥

పార్వతీ పరమేశ్వరులిట్లు పలికిరి -

మీకిద్దరికీ సుఖమును కలిగించే నియమము నొకదానిని మేము పూర్వము ఏర్పాటు చేసితిమి. ఓ పుత్రులారా! వినుడు. మీకు ప్రీతితో సత్యమును చెప్పెదము. మీరిద్దరు పుత్రులు సద్గుణములలో సమానులు. మీలో భేదము లేదు. కావుననే మీకిద్దరికీ సుఖమునిచ్చే పోటీని ఒక దానిని నిశ్చయించితిమి. మీ ఇద్దరిలో ఎవరైతే భూమినంతనీ చుట్టి ముందుగా ఇచటకు చేరునో, వానికి మాత్రమే ముందుగా శుభకరమగు వివాహము ఏర్పాటు చేయబడగలదు.

బ్రహ్మోవాచ ।

తయోరేవం వచశ్శ్రుత్వా శరజన్మా మహాబలః।

జగామ మందిరాత్తూర్ణం పృథివీ క్రమణాయ వై ॥

గణనాథశ్చ తత్రైవ సంస్థితో బుద్ధిసత్తమః ।

సుబుద్ధ్యా సంవిచార్యేతి చిత్త ఏవ పునః పునః ॥

కిం కర్తవ్యం క్వ గంతవ్యం లంఘితుం నైవ శక్యతే ।

క్రోశమాత్రం గతస్స్యాద్వై గమ్యతే న మయా పునః ॥

కిం పునః పృథివీమేతాం క్రాంత్వా చోపార్జితం సుఖమ్ ।

విచార్యేతి గణేశస్తు యచ్చకార శృణుష్వ తత్ ॥

స్నానం కృత్వా యథాన్యాయం సమాగత్య స్వయం గృహమ్ ।

ఉవాచ పితరం తత్ర మాతరం పునరేవ సః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

మహాబలుడగు కుమారస్వామి వారిద్దరి ఆ మాటను విని పృథివిని చుట్టి వచ్చుట కొరకై వెంటనే మందిరము నుండి బయలు దేరెను. బుద్ధిమంతుడు గణేశుడు అచటనే ఉన్నవాడై తెలివి తేటలను ఉపయోగించి మనస్సులో తీవ్రముగా ఆలోచించేను. ఏమి చేయవలెను? ఎచటకు వెళ్లవలెను? పెద్దల ఆదేశమును ఉల్లంఘించ శక్యము కాదు. నేను రెండు మైళ్ల కంటే అధిక దూరమును పయనించ జాలను . పృథివినంతనూ ఎట్లు చుట్టి రాగలను? నేను ఈ పరీక్షలో ఎట్లు సుఖముగా గెలువవలెను? గణేశుడు ఇట్లు ఆలోచించి ఏమి చేసెనో చెప్పెదను. వినుము. అతడు స్నానమును చేసి స్వయముగా తల్లిదండ్రుల దగ్గరకు వచ్చి యథోచితముగా నిట్లు పలికెను .

గణేశ ఉవాచ ।

ఆసనే స్థాపితే హ్యత్ర పూజార్థం భవతో రిహా।
భవంతౌ సంస్థితౌ తాతౌ పూర్యతాం మే మనోరథః ॥

గణేశుడిట్లు పలికెను -

తల్లిదండ్రులారా! మీ పూజ కొరకు ఇచట ఆసనము నేర్పాటు చేసినాను. మీరు ఇచట కూర్చుండి నా కోరికను నెరవేర్చుడు .

బ్రహ్మోవాచ।

ఇతి శ్రుత్వా వచస్తస్య పార్వతీ పరమేశ్వరౌ ।
అస్థాతామాసనే తత్ర తత్పూజా గ్రహణాయ వై ॥
తేనాథ పూజితౌ తౌ చ ప్రక్రాంతౌ చ పునః పునః ।
ఏవం చ కృతవాన్ సప్త ప్రణామాస్తు తథైవ సః ॥
బద్ధాంజలి రథోవాచ గణేశో బుద్ధిసాగరః ।
స్తుత్వా బహు తిథస్తాత పితరౌ ప్రేమ విహ్వలౌ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

పార్వతీ పరమేశ్వరులు గణేశుని ఆ మాటను విని ఆతని పూజను స్వీకరించుటకై ఆ ఆసనమునందు కూర్చుండిరి. గణేశుడు అపుడు వారిని పూజించి ప్రణమిల్లి ఏడు ప్రదక్షిణములను చేసెను. వత్సా! అపుడు మహాబుద్ధి శాలియగు గణేశుడు చేతులు జోడించి ప్రేమతో నిండియున్న తల్లిదండ్రులను బహుతెరంగుల స్తుతించి ఇట్లు పలికెను .

గణేశ ఉవాచ।

భో మాతర్భో పితస్త్వం చ శృణు మే పరమం వచః ।
శీఘ్రం చైవాత్ర కర్తవ్యో వివాహ శ్శోభనో మమ ॥

గణేశుడిట్లు పలికెను -

ఓ తల్లీ! ఓ తండ్రీ! మీరు నా యథార్థ వచనము నాలకింపుడు. మీరు నొకప్పుడు శీఘ్రమే శుభకరమగు వివాహమును చేయవలెను .

బ్రహ్మోవాచ ।

ఇత్యేవం వచనం శ్రుత్వా గణేశస్య మహాత్మనః ।
మహాబుద్ధి నిధిం తం తౌ పితరావూచతుస్తదా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

మహాత్ముడు, గొప్ప బుద్ధి శాలి యగు గణేశుని ఈ మాటలను విని ఆ తల్లిదండ్రులు ఆతనితో నిట్లనిరి.

శివాశివావూచతుః ।

ప్రక్రమేత భవాన్ సమ్యక్ పృథివీం చ సకాననామ్ ।

కుమారో గతవాంస్తత్ర త్వం గచ్ఛ పుర ఆవ్రజ ॥

పార్వతీ పరమేశ్వరులిట్లు పలికిరి -

నీవు వనములతో గూడియున్న భూమిని చుట్టి రావలెను. కుమార స్వామి అట్లు చేయుటకై వెళ్లినాడు. నీవు కూడ వెళ్లి భూమిని చుట్టి అతని కంటే ముందు రమ్ము.

బ్రహ్మోవాచ।

ఇత్యేవం వచనం శ్రుత్వా పిత్రోర్గణపతి ర్ద్రుతమ్ ।

ఉవాచ నియతస్తత్ర వచనం క్రోధసంయుతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

తల్లి దండ్రుల ఈ మాటను విని గణపతి వెంటనే కోపమును పొందెను. కానీ ఆతడా కోపమును నియంత్రించుకోనీ ఇట్లు పలికెను .

గణేశ ఉవాచ ।

భోమాతర్భో పితర్ధర్మరూపౌ ప్రాజ్ఞౌ యువాం మతౌ ।

ధర్మత శ్శ్రూయతాం సమ్యక్ వచనం మమ సత్తమౌ ॥

మయా తు పృథివీ క్రాంతా సప్తవారం పునః పునః ।

ఏవం కథం బ్రువాతే వై పునశ్చ పితరావిహ ॥

గణేశుడిట్లు పలికెను

ఓ తల్లీ! ఓ తండ్రీ! మీరిద్దరు ధర్మ స్వరూపులు, సత్స్వరూపులు మరియు జ్ఞా◌్ఞానులు అని అందరు ఎరుంగుదురు. నేను ధర్మబద్ధ మగు మాటను పలికెదను. సావధానులై వినుడు . నేను ఏడు సార్లు పృథివిని చుట్టి వచ్చితిని. మీరు తల్లిదండ్రులై యుండి ఇట్లేల పలుకుచున్నారు?

బ్రహ్మోవాచ ।

తద్వచస్తు తదా శ్రుత్వా లౌకికం గతిమాశ్రితౌ ।

మహాలీలాకరౌ తత్ర పితరావూచతుశ్చ తమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను —

గొప్ప లీలను ప్రదర్శిస్తూ లోకపు పోకడను అనుకరించే ఆ తల్లి దండ్రులు అపుడాతని ఆ మాటను విని ఆతనితో నిట్లనిరి .

పితరా వూచతుః ।

కదా క్రాంతా త్వయా పుత్ర పృథివీ సుమహత్తరా ।

సప్తద్వీపా సముద్రాంతా మహద్భిర్గహా నైర్యుతా ॥

తల్లి దండ్రులిట్లు పలికిరి –

ఓ పుత్రా! చాల పెద్దది, ఏడు ద్వీపములు గలది, సముద్రముల వరకు వ్యాపించి యున్నది, దాటశక్యము కాని పెద్ద ఆటంకములతో గూడినది అగు పృథివిని నీవు ఎప్పుడు చుట్టివచ్చితివి?

బ్రహ్మోవాచ।

తయోరేవం వచశ్శ్రుత్వా శివా శంకరయోర్మునే ।

మహాబుద్ధి నిధిః పుత్రో గణేశో వాక్యమబ్రవీత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మునీ! పార్వతీ పరమేశ్వరుల ఈ మాటను విని, వారి పుత్రుడు, మహాబుద్ధి శాలియగు గణేశుడు ఇట్లు పలికెను.

గణేశ ఉవాచ ।

భవతోః పూజనం కృత్వా శివాశంకరయోరహమ్ ।

స్వ బుద్ధ్యా హి సముద్రాంత పృథ్వీకృత పరిక్రమః ॥

ఇత్యేవం వచనం వేదే శాస్త్రే వా ధర్మ సంచయే ।

వర్తతే కిం చ తత్తథ్యం నహి కిం తథ్య మేవ వా ॥

పిత్రోశ్చ పూజనం కృత్వా ప్రక్రాంతిం చ కరోతి యః ।

తస్య వై పృథివీ జన్యఫలం భవతి నిశ్చితమ్ ॥

అపహాయ గృహే యో వై పితరౌ తీర్థ మావ్రజేత్ ।

తస్య పాపం తథా ప్రోక్తం హననే చ తయోర్యథా ॥

గణేశుడిట్లు పలికెను –

పార్వతీ పరమేశ్వరులగు మిమ్ములను పూజించిన నేను సముద్రము వరకు వ్యాపిం◌ిచియున్న భూమిని చుట్టి వచ్చినట్లే యగునని నా బుద్ధికి తోచుచున్నది, ధర్మమునకు నిదానములగు వేదశాస్త్రములలో ఇటులనే చెప్పబడియున్నది. అది సత్యమా? కాదా? ఎవడైతే తల్లిదండ్రులను పూజించి ప్రదక్షిణము చేయునో వాడు భూమిని ప్రదక్షిణము చేసిన ఫలమును పొందుట నిశ్చయము. ఎవడైతే తల్లిదండ్రులను ఇంటిలో విడిచి పెట్టి తీర్థయాత్రలకు వెళ్లునో, వాడు తల్లి దండ్రులను హింసించిన వానికి కలిగే పాపమును పొందునని చెప్పబడెను .

పుత్రస్య చ మహత్తీర్థం పిత్రోశ్చరణ పంకజమ్ ।

అన్యతీర్థం తు దూరే వై గత్వా సంప్రాప్యతే పునః ॥

ఇదం సంనిహితం తీర్థం సులభం ధర్మసాధనమ్ ।

పుత్రస్య చ స్త్రియాశ్చైవ తీర్థం గేహే సుశోభనమ్ ॥

ఇతి శాస్త్రాణి వేదశ్చ భాషంతే యన్నిరంతరమ్ ।

భవద్భ్యాం తత్త్వ కర్తవ్య మసత్యం పునరేవ చ ॥

భవదీయం త్విదం రూపమసత్యం చ భవేదిహ ।

తదా వేదోఽప్యసత్యో వై భవేదితి న సంశయః ॥

పుత్రునకు తల్లిదండ్రుల పాదపద్మములే గొప్ప తీర్థము. మరియొక తీర్థమును పొందవలెనన్నచో దూరప్రయాణము చేయవలసి యుండును. ఇది దగ్గరలో నున్న, తేలికగా లభించే, ధర్మమునకు సాధనమైన తీర్థము. పుత్రునకు తల్లిదండ్రులు, స్త్రీకి భర్త, ఇంటిలో లభ్యమయ్యే మంగళకరమగు తీర్థములు వేదశాస్త్రములు నిరంతరముగా ఇట్లు చెప్పుచున్నవి. మీరిద్దరు ఆ వచనములను అసత్యము చేయవలయును గాబోలు! అట్టి స్థితిలో మీ ఈ రూపము అసత్యమగును. అపుడు వేదము కూడా అసత్యమగును. ఈ విషయములో సందేహము లేదు .

శీఘ్రం చ భవితవ్యో మే వివాహః క్రియతాం శుభః ।

అథ వా వేదశాస్త్రం చ వ్యలీకం కథ్యతామితి ॥

ద్వయోశ్శ్రేష్ఠ తమం మధ్యే యత్ స్యాత్సమ్యగ్విచార్య తత్ ।

కర్తవ్యం చ ప్రయత్నేన పితరౌ ధర్మరూపిణౌ ॥

నాకు వెంటనే శుభవివాహమును జరిపించవలెను. లేదా, వేదశాస్త్రములు అసత్యమని చెప్పుడు. మీరు ధర్మ స్వరూపులగు తల్లి దండ్రులు. ఈ రెండు పక్షములలో ఏది ఎక్కువ శ్రేష్టమైనదీ అను విషయమును చక్కగా విచారించి ప్రయత్నపూర్వకముగా అనుష్ఠించుడు.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా పార్వతీపుత్రస్స గణేశః ప్రకృష్టధీః ।
వీరరామ మహాజ్ఞానీ తదా బుద్ధిమతాం వరః ॥
తౌ దంపతీ చ విశ్వేశౌ పార్వతీ శంకరౌ తదా ।
ఇతి శ్రుత్వా వచస్తస్య విస్మయం పరమం గతౌ ॥
తతశ్శివా శివశ్చైవ పుత్రం బుద్ధి విచక్షణమ్ ।
సుప్రశస్యోచతుః ప్రీత్యా తౌ యథార్థ ప్రభాషిణమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు, మహాజ్ఞాని, మంచి స్ఫూర్తి గలవాడు, పార్వతీతనయుడు అగు ఆ గణేశుడు ఇట్లు పలికి విరమించెను. జగత్తునకు తల్లి దండ్రులు, ఆది దంపతులు అగు ఆ పార్వతీ పరమేశ్వరులు గణేశుని ఈ వచనములను విని పరమాశ్చర్యమును పొందిరి. అపుడు పార్వతీ పరమేశ్వరులు బుద్ధిమంతుడు, మరియు సత్యభాషియగు తమ పుత్రుని ప్రేమతో మిక్కిలి ప్రశంసించి ఇట్లు పలికిరి.

శివాశివావూచతుః ।

పుత్ర తే విమలా బుద్ధి స్సముత్పన్నా మహాత్మనః ।
త్వయోక్తం మద్యద్ధాశ్చైవ తత్తశ్చైవ చ నాన్యథా ॥
సముత్పన్నే చ దుఃఖే చ యస్య బుద్ధిర్విశిష్యతే ।
తస్య దుఃఖం వినశ్యత సూర్యే దృష్టే యథా తమః ॥

పార్వతీ పరమేశ్వరులిట్లు పలికిరి –

పుత్రా! మహాత్ముడవగు నీకు స్వచ్ఛమగు బుద్ధి కలిగినది. నీవు చెప్పిన మాట యథార్థము. సందేహము లేదు. కష్టము వచ్చినప్పుడు ఎవని బుద్ధి పని చేయునో వాని కష్టము సూర్యోదయము కాగానే చీకటి తొలగినట్లు తొలగిపోవును.

బుద్ధిర్యస్య బలం తస్య నిర్బుద్ధేస్తు కుతో బలమ్ ।
కూపే సింహో మదోన్మత్త శ్శశకేన నిపాతితః ॥
వేద శాస్త్ర పురాణేషు బాలకస్య యథోదితమ్ ।
త్వయా కృతం తు తత్సర్వం ధర్మస్య పరిపాలనమ్ ॥
సమ్యక్కృతం త్వయా యచ్చ తత్కే నాపి భవేదిహ ।
ఆవాభ్యాం మానితం తచ్చ నాన్యథా క్రియతేఽ ధునా ॥

బుద్ధి గల వానిదే బలము. బుద్ధి లేని వానికి బలమెక్కడిది? మదించిన సింహమును కుందేలు నూతిలో పడద్రోసినది. వేదశాస్త్ర పురాణములు పుత్రునకు ఏ ధర్మమును విధించినవో, నీవా ధర్మమును పూర్ణముగా పాలించితివి. నీవు చేసిన కర్మ ధర్మ బద్ధమైనది. లోకములో ఎవరైననూ దానిని పాలించవలెను. నీవు చేసిన కర్మను మేమిద్దరము ఆదరించు చున్నాము. దీనిలో సందేహము లేదు .

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా తౌ సమాశ్వాస్య గణేశం బుద్ధిసాగరమ్ ।

వివాహకరణే చాస్య మతిం చక్రతురుత్తమామ్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమార ఖండే గణేశ వివాహోపక్రమో నామ ఏకోన వింశోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వారిద్దరు ఇట్లు పలికి బుద్ధిశాలియగు గణేశుని కొనియాడి, ఆతనికి మాట ఇచ్చి, అతనికి వివాహమును చేయవలెననే ఉత్తమమగు నిర్ణయమును చేసిరి.

శ్రీమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో గణేశ వివాహోపక్రమమనే పందొమ్మిదవ అధ్యాయము ముగిసెను.

20 గణేశుని వివాహము

బ్రహ్మోవాచ ।

ఏతస్మిన్నంతరే తత్ర విశ్వరూపః ప్రజాపతిః ।

తదుద్యోగం సంవిచార్య సుఖమాప ప్రసన్నధీః ॥

విశ్వరూప ప్రజేశస్య దివ్యరూపే సుతే ఉభే।

సిద్ధిర్బుద్ధిరితి ఖ్యాతే శుభే సర్వాంగ శోభనే ॥

తాభ్యాం చైవ గణేశస్య గిరిజాశంకరౌ ప్రభూ ।

మహోత్సవం వివాహం చ కారయామాసతుర్ముదా ॥

సంతుష్టా దేవతాస్సర్వాస్తద్వివాహే సమాగమన్ ।

యథా చైవ శివస్యైవ గిరిజాయా మనో రథః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఇదే సమయములో విశ్వరూపుడనే ప్రజాపతి గణేశుని ప్రయత్నమును గురించి చక్కగా విచారించి ప్రసన్నమనస్కుడై సుఖమును పొందెను. విశ్వరూప ప్రజాపతికి దివ్యమగు రూపము గలవారు, శుభాకారము గలవారు, సర్వావయముల యందు సౌందర్యముగలవారు, సిద్ధి బుద్ధి అను పేర ప్రసిద్ధి చెందిన ఇద్దరు కుమార్తెలు గలరు. పార్వతీ పరమేశ్వరులు గణేశునకు వారిద్దరితో వివాహ మహోత్సవమును ఆనందముతో చేయించిరి. దేవతలందరు ఆనందముతో ఆ వివాహమునకు వచ్చిరి. పార్వతీ పరమేశ్వరుల మనోరథము ఈడేరెను.

తథా చ విశ్వరూపోఽసౌ వివాహం కృతవాంస్తథా ।

తథా చ ఋషయో దేవా లేభిరే పరమాం ముదమ్ ।

గణేశోఽపి తదా తాభ్యాం సుఖం చైవాప్తి చింతకమ్ ।

ప్రాప్తవాంశ్చ మునే తత్తు వర్ణితుం నైవ శక్యతే ॥

కియతా చైవ కాలేన గణేశస్య మహాత్మనః ।

ద్వయోః పత్న్యోశ్చ ద్వౌ దివ్యౌ తస్య పుత్రౌ బభూవతుః ॥

సిద్ధేర్గణేశపత్న్యా స్తు క్షేమనామా సుతోఽ భవత్ ।

బుద్ధేర్లా భాభిధః పుత్రో హ్యాసీత్పరమ శోభనః ॥

విశ్వరూపుడు ఆ వివాహమును చేసి ఆనందించెను. ఋషులు దేవతలు కూడ పరమానందమును పొందిరి. గణేశుడు కూడ వారిద్దరినీ పొంది ఆ కాలములో గొప్ప సుఖమును పొందెను. ఓ మహర్షీ! ఆ సుఖమును వర్ణించుట సంభవము కాదు. కొంత కాలము తరువాత మహాత్ముడగు గణేశునకు ఇద్దరు భార్యలయందు ఇద్దరు దివ్యపుత్రులు జన్మించిరి, సిద్ధి యను గణేశుని భార్యకు క్షేముడను కుమారుడు కలిగెను. బుద్ధికి పరమ సుందరుడైన లాభుడనే కుమారుడు కలిగెను.

ఏవం సుఖమచింత్యం వై భుంజానే హి గణేశ్వరీ ।
ఆజగామ ద్వితీయశ్చ క్రాంత్వా పృథ్వీం సుతస్తదా ॥
తావచ్చ నారదేనైవ ప్రాప్తో గేహే మహాత్మనా ।
యథార్థం వచ్మి నోఽసత్యం న ఛలేన న మత్సరాత్ ॥
పితృభ్యాం చ కృతం యచ్చ శివయా శంకరేణ తే।
తన్న కుర్యాత్పరో లోకే సత్యం సత్యం బ్రవీమ్యహమ్ ॥
నిష్కాస్య త్వాం కుక్రమణం మిషముత్పాద్య యత్నతః ।
గణేశస్య వరో ఒకారి వివాహః పరమశోభనః ॥

ఈ విధముగా గణేశుడు ఊహకు అందని సుఖము ననుభవించు చుండగా, రెండవ కుమారుడు భూమిని చుట్టి తిరిగి వచ్చెను. అంతలో మహాత్ముడగు నారదుడు ఆతని ఇంటికి వచ్చి ఇట్లు చెప్పెను : నేను సత్యమును చెప్పుచున్నాను. నేను మోసపు బుద్ధితో గాని, ఈర్ష్య వలన గానీ అసత్యమును చెప్పుట లేదు, నీ తల్లి దండ్రులగు పార్వతీ పరమేశ్వరులు నీకు చేసిన దానిని లోకములో ఇతరులెవ్వరూ తమ పుత్రులకు చేయరు. నేను ముమ్మాటికీ సత్యమును చెప్పుచున్నాను. భూమిని చుట్టి వచ్చుట అను మిషనుకల్పించి నిన్ను ప్రయత్న పూర్వకముగా బయటకు పంపి గణేశునకు మిక్కిలి శోభాకరము, శ్రేష్ఠము అగు వివాహము చేయబడెను .

గణేశస్య కృతో ద్వాహో లబ్ధవాన్ స్త్రీ ద్వయం ముదా ।
విశ్వరూప ప్రజేశస్య కన్యా రత్నం మహోత్తమమ్ ॥
పుత్రద్వయం లలాభాసౌ ద్వయోః పత్న్యోశ్శుభాంగయోః ।
సిద్ధే క్షేమం తథా బుద్ధేర్లభం సర్వసుఖప్రదమ్ ॥
పత్న్యోర్ద్వయోర్గణేశోఽసౌ లబ్ధవాన్ పుత్రద్వయం శుభమ్ ।
మాతాపిత్రోర్మతేనైవ సుఖం భుంక్తే నిరంతరమ్ ॥
భవతా పృథివీ క్రాంతా ససముద్రా సకాననా ।
తచ్ఛలా జ్ఞావశాత్తాత తస్య జాతం ఫలం త్విదమ్ ॥

గణేశుడు విశ్వరూప ప్రజాపతి యొక్క కుమార్తెలగు అతిశయించిన అందముగల ఇద్దరు కన్యలను ఆనందముతో వివాహమాడెను. ఆతనికి సుందరాంగనలగు ఆ ఇద్దరు పత్నులయందు ఇద్దరు పుత్రులు కలిగిరి. సిద్ధి అను నామెకు క్షేముడు, బుద్ధి అను నామెకు సర్వసుఖముల నిచ్చే లాభుడు కలిగిర. ఈ గణేశుడు ఇద్దరు భార్యలయందు ఇద్దరు శుభపుత్రులను పొందినాడు. తల్లి దండ్రుల అంగీకారముతో నాతడు ఎడతెరపి లేని సుఖము ననుభవించుచున్నాడు. కుమారా! నీవు వారి మోసపూరితమగు ఆజ్ఞకు బద్ధుడవై సముద్రములతో అడవులతో కూడి యున్న భూమినీ చుట్టి వచ్చితివి. దానికి లభించిన ఫలము ఇది .

పితృభ్యాం క్రియతో స్మైవ చ్ఛలం తాత విచార్య తామ్ ।

స్వస్వామిభ్యాం విశేషేణ హ్యన్యః కిం న కరోతి వై ॥

అసమ్యక్చ కృతం తాభ్యాం త్వత్పితృభ్యాం హి కర్మ హ ।

విచార్యతాం త్వయాపీహ మచ్చిత్తే న శుభం మతమ్ ॥

దద్యాద్యది గరం మాతా విక్రీణీయాత్పితా యది ।

రాజా హరతి సర్వస్వం కస్మై కిం చ బ్రవీతు వై ॥

యే నైవేదం కృతం స్యాద్వై కర్మానర్థకరం పరమ్ ।

శాంతి కామస్సుధీస్తాత తన్ముఖం న విలోకయేత్ ॥

కుమారా! నీవు ఆలోచింపుము. వ్యక్తికి ప్రభులగు తల్లిదండ్రులే మోసమును చేసినచో, ఇతరులు కూడ మోసమును ఎట్లు చేయకుందురు? నీ తల్లి దండ్రులు చేసిన పని యోగ్యముగా లేదు. నీవు కూడ ఆలోచించుము. నామనస్సునకు వారు చేసిన పని శుభకరమని తోచలేదు, తల్లి విషమునిచ్చినచో, తండ్రి అమ్మివేసినచో, రాజు సర్వస్వమును అపహరించినచో, వారికి ఏమి చెప్పవలెను? కుమారా! ఎవరైతే ఇట్టి గొప్ప అనర్థమును కలిగించే కర్మను చేయుదురో, అట్టి వారి ముఖమును శాంతిని గోరు బుద్ధిశాలి చూడకుండుట మేలు .

ఇతి నీతిశ్శ్రుతౌ ప్రోక్తా స్మృతౌ శాస్త్రేషు సర్వతః ।

నివేదితా చ సా తే ఽద్య యథేచ్ఛసి తథా కురు ॥

వేదశాస్త్రములు, మరియు స్మృతులు ఇట్టి నీతిని దృఢముగా బోధించు చున్నవి. ఆ నీతిని నేను నీకు విన్నవించితిని. నీకు నచ్చిన రీతిని ఆచరింపుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా నారద త్వం తు మహేశ్వరమనో గతిః ।

తస్మై తథా కుమారాయ వాక్యం మౌనముపాగతః ॥

స్కందోఽపి పితరం నత్వా కోపాగ్ని జ్వలితస్తదా ।

జగామ పర్వతం క్రౌంచం పితృభ్యాం వారితోఽపి సన్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ నారదా! మహేశ్వరుని మనస్సులో ధ్యానించే నీవు ఆ కుమారునితో ఈ వాక్యము ను పలికి, మౌనమును వహించితివి. కోపమనే అగ్నితో మండిపడుచున్న స్కందుడు తండ్రికి నమస్కరించి, తల్లిదండ్రులు వారించిననూ వినక, క్రౌంచపర్వతమునకు వెళ్లాను.

వారణే చ కృతే త్వద్య గమ్యతే చ కథం త్వయా ।

ఇత్యేవం చ నిషిద్ధోఽపి ప్రోచ్య నేతి జగామ సః ॥

న స్థాతవ్యం మయా తాతౌ క్షణమప్యత్ర కించన ।

యద్యేవం కపటం ప్రీతిమపహాయ కృతం మయి ॥

ఏవముక్త్వా గతస్తత్ర మునే సోఽ ద్యాపి వర్త తే।

దర్శనేనైవ సర్వేషాం లోకానాం పాపహారకః ॥

తద్దినం హి సమారభ్య కార్తికేయస్య తస్య వై ।

శివపుత్రస్య దేవర్షే కుమారత్వం ప్రతిష్ఠితమ్ ॥

నీవు ఇపుడు ఎట్లు వెల్లెదవు? అని వారించి నిషేధించిననూ ఆతడు 'కుదరదు' అని బదులిడి వెల్లిపోయెను. తల్లిదండ్రులారా! నేను ఇచట క్షణకాలమైననూ ఉండరాదు. ఏలయన, మీరు ప్రేమను ప్రక్కన బెట్టి నా యందు కపటమును చేసితిరి . ఓ మునీ! ఇట్లు పలికి ఆతడు అచటకు వెల్లెను. ఇప్పటికినీ అచటనే యున్నాడు. ఆయన దర్శన మాత్రముచే సర్వమానవుల పాపములను పోగొట్టును. ఓ దేవర్షి! ఆ దినమునుండి శివపుత్రుడగు కార్తికేయుని బ్రహ్మ చర్యము స్థిరముగా నుండెను.

తన్నామ శుభదం లోకే ప్రసిద్ధం భువనత్రయే ।

సర్వపాపహరం పుణ్యం బ్రహ్మ చర్య ప్రదం పరమ్ ॥

కార్తిక్యాం చ సదా దేవా ఋషయశ్చ సతీర్థకాః ।

దర్శనార్థం కుమారస్య గచ్ఛంతి చ మునీశ్వరాః ॥

కార్తిక్యాం కృత్తికా సంగే కుర్యాద్యస్స్వామి దర్శనమ్ ।

తస్య పాపం దహేత్సర్వం చిత్తేప్సిత ఫలం లభేత్ ॥

ఉమాపి దుఃఖమాపన్నా స్కందస్య విరహే సతి ।

ఉవాచ స్వామినం దీనా తత్ర గచ్ఛ మయా ప్రభో ॥

కార్తికేయుని నామము ముల్లోకములలో ప్రసిద్ధమైనది. ఆ శ్రేష్ఠ పవిత్ర నామము ు సర్వపాపములను పోగొట్టి బ్రహ్మచర్యమునిచ్చును. ప్రతి సంవత్సరములో కార్తీక మాసము నందు దేవతలు, శిష్యులతో గూడి ఋషులు, మరియు మునిశ్రేష్ఠులు కుమారుని దర్శనముకొరకు వెళ్లు చుందురు. ఎవడైతే కార్తీక మాసములో కృత్తికానక్షత్రమునాడు కుమారస్వామిని దర్శించునో, వాని పాపములన్నియు భస్మమై, మనస్సులో కోరిన ఫలములు లభించును. స్కందుడు దూరమగుటచే దుఃఖమును పొందిన ఉమాదేవి కూడా దీనురాలై శివునితో 'ప్రభూ! నన్ను అచటకు తీసుకొని వెళ్లుడు' అని పలికెను.

తత్సుఖార్థం స్వయం శంభుర్గతస్సాంశేన పర్వతే ।

మల్లికార్జున నామాసీజ్జ్యోతిర్లింగం సుఖావహమ్ ॥

అద్యాపి దృశ్యతే తత్ర శివయా సహితశ్శివః ।

సర్వేషాం నిజభక్తానాం కామపూరస్సతాం గతిః ॥

తమాగతం స విజ్ఞాయ కుమారస్సశివం శివమ్ ।

స విరజ్య తతోఽన్యత్ర గంతుమాసీ త్సముత్సుకః ॥

దేవైశ్చ మునిభిశ్చైవ ప్రార్థితస్సోఽపి దూరతః ।

యోజనత్రయ ముత్సృజ్య స్థితస్స్థా నే చ కార్తీకః ॥

ఆమె సుఖము కొరకు శంభుడు ఆమెతో గూడి స్వయముగా ఆ పర్వతమునకు వెళ్లి మల్లికార్జునుడు అను పేర అచట జ్యోతిర్లింగమై వెలసి జనులకు సుఖములనిచ్చు చున్నాడు. ఈనాటికీ శివుడు పార్వతితో గూడి అచట దర్శనమిస్తూ, తన భక్తులందరి కోర్కెలనీడేర్చుచూ సత్పురుషులకు శరణమై ఉన్నాడు. పార్వతీ పరమేశ్వరులు వచ్చి నారని తెలిసిన ఆ కుమారస్వామి విరక్తుడై మరియొక చోటకు పోవుటకు సంసిద్ధుడాయెను. దేవతలు, మునులు ప్రార్థించగా ఆతడు కూడా మూడు యోజనముల దూరమును విడచి అచటనే ఉండెను. ఇట్లు అదే స్థానములో కార్తికుడు కూడ ఉన్నాడు.

పుత్ర స్నేహాతురౌ తౌ వై శివౌ పర్వణి పర్వణి ।

దర్శనార్థం కుమారస్య తస్య నారద గచ్ఛతః ॥

అమావాస్యాదినే శంభుః స్వయం గచ్ఛతి తత్ర హ।

పూర్ణ మాసీ దినే తత్ర పార్వతీ గచ్ఛతి ధ్రువమ్ ॥

యద్వృత్తస్య చ వృత్తాంతం భవత్పృష్టం మునీశ్వర ।

కార్తికస్య గణేశస్య పరమం కథితం మయా ॥

ఏతచ్ఛ్రుత్వా నరో ధీమాన్ సర్వపాపైః ప్రముచ్యతే ।

శోభనాన్ లభతే కామానీప్సితాన్ సకలాన్ సదా ॥

పార్వతీ పరమేశ్వరులు పుత్ర స్నేహముచే ఆర్ద్రమైన హృదయము గల వారై ప్రతి పర్వమునందు కుమారస్వామిని చూచుటకు అచటికి వెళ్లు చుందురు. ఓ నారదా! అమావాస్య నాడు శంభుడు, పూర్ణిమనాడు పార్వతి తప్పని సరిగా అచటకు స్వయముగా వెళ్లుచుందురు. ఓ మహర్షీ! నీవు ప్రశ్నించిన విధముగా నేను కార్తీక గణేశుల పరమ పవిత్ర గాథను వివరించితిని. ఈ గాథను వినిన బుద్ధిమంతుడగు మానవుడు పాపములన్నిటి నుండియూ విముక్తుడై తాను కోరుకునే శుభకామనలనన్నింటినీ పొందగలడు .

యః పఠేత్ప్రాతయే ద్వాపి శృణుయాచ్ఛ్రావయేత్తథా ।

సర్వాన్ కామానవాప్నోతి నాత్ర కార్యా విచారణా ॥

బ్రాహ్మణో బ్రహ్మ వర్చస్వీ క్షత్రియో విజయీ భవేత్ ।

వైశ్యో ధన సమృద్ధస్స్యాచ్ఛూద్ర స్సత్సమతామియాత్ ॥

రోగీ రోగాత్ప్రముచ్యేత భయాన్ముచ్యేత భీతియుక్ ।

భూతప్రేతాది బాధాభ్యః పీడితో న భవేన్నరః ॥

ఏతదాఖ్యానమనఘం యశస్యం సుఖవర్ధనమ్ ।

ఆయుష్యం స్వర్గ్య మతులం పుత్రపౌత్రాది కారకమ్ ॥

ఎవరైతే ఈ గాథను పఠించెదరో, పఠింపజేసెదరో, వినెదరో, వినిపించెదరో వారు కోర్కెలనన్నిటినీ పొందెదరనుటలో సందేహము లేదు. బ్రాహ్మణుడు బ్రహ్మతేజస్సును, క్షత్రియుడు విజయమును, వైశ్యుడు ధనసమృద్ధిని పొందెదరు. శూద్రుడు సత్పురుషులతో సమానుడగును. రోగి ఆరోగ్యవంతుడగును. భయపడినవాడు భయవిముక్తుడగును. అట్టి మానవుడు భూతప్రేతాది బాధలచే పీడింపబడడు. ఈ గాథ పుణ్యమును, కీర్తిని, సుఖమును, ఆయుర్దాయమును వర్ధిల్ల జేయును. సాటిలేని ఈ గాథ పుత్ర పౌత్రాదులనిచ్చి స్వర్గప్రాప్తిని కలిగించును.

అపవర్గ ప్రదం చాపి శివజ్ఞాన ప్రదం పరమ్ ।

శివాశివప్రీతి కరం శివభక్తి వివర్ధనమ్ ॥

శ్రవణీయం సదా భక్తైర్నిష్కామైశ్చ ముముక్షుభిః ।

శివాద్వైత ప్రదం చైతత్సదా శివమయం శివమ్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే రుద్రసంహితాయాం కుమారఖండే గణేశ వివాహ వర్ణనం నామ వింశోఽధ్యాయః ॥

॥ ఓం నమశ్శివాయ ॥

ఈ గాథ ముక్తిని ఇచ్చును. శ్రేష్ఠ మగు శివ జ్ఞానము నిచ్చును. పార్వతీ పరమేశ్వరులకు ప్రీతికరమగు ఈ గాథ శివభక్తిని వర్ధిల్ల జేయును. భక్తులు, మరియు కామనలు లేని ముముక్షువులు ఈ గాథను సర్వదా వినవలెను. సదాశివ స్వరూపము, మంగళకరమునగు ఈ గాథ శివాద్వైతము నిచ్చును.

శ్రీ శివమహాపురాణములో రుద్ర సంహితయందు కుమారఖండలో గణేశ వివాహము అనే ఇరువదియవ అధ్యాయము ముగిసినది.

కుమార ఖండము ముగిసినది.

ఓం నమశ్శివాయ